
మధుసాసేరాగము



శ్రీరస్తు.


మిథునానురాగము.

[చరిత్రవిషయిక నవల]



ఇది

శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి ప్రణీతము.



రాజమహేంద్రవరమునందలి

యస్. పి. యె. యల్. వారిచే ప్రకటితము.

మొదటి కూర్పు.

రా య న ర ము

శ్రీ షేరీ ముద్రాక్షరశాలయందు ముద్రితము.

౧౯౨౪.

వెల ౦-౫-౦

పీఠిక.



నవల, పాశ్చాత్యభాషా సంపర్కమువలన [illegible]ంధ్రభాషా వఘుంటికి లభించిన నవీనాలం[illegible]రమని కింవదంతి. ఆఖ్యాయికా శబ్దార్థ[illegible]ముచలన నిది ప్రవాదమని తోంచుచున్న లక్షణములనుబట్టి యాఖ్యాయికా నవల [illegible] స్వల్పభేదము కాన్పించుచున్నది. [illegible] [illegible]లపరిగ్రహనమువలనం గలిగిన [illegible] పూర్వులు [illegible]చెప్పడినవనుట [illegible]. [illegible]కారపర[illegible] విరచితము కళాపూర్ణో[illegible]యము పద్యాత్మకము నాఖ్యాయిక యని [illegible]ంధ్రమహా[illegible]కవుల యభిప్రాయము. పా[illegible]శ్చాత్యభాషా [illegible]సంపర్కమువలన నాఖ్యాయికా [illegible] ఆంగ్లేయ భాషా [illegible]సంబను [illegible] [illegible] ప్రచారమునకు వచ్చి [illegible] [illegible]గ్రంథ[illegible] రచనకంకె నిప్పు[illegible] [illegible] [illegible]ంచుచున్నది

[illegible]న్పించుచున్నది. నవ్యులకు ప్రాత్రికా[illegible]నమును నున్నాశయములను గమించి [illegible]ధ్రజాతీయ ఘనతను లోకమునకు [illegible] కా[illegible]నేయనెంచు నాంధ్ర[illegible] కాఖ్యా[illegible]యికా రచన మవశ్యక ర్తవ్య[illegible]

ఆంధ్రమున నింతవరకు [illegible] కాఖ్యా[illegible]క[illegible] వెలసినవిగాని యవి [illegible]టిరం. నా[illegible]ధ్రుల వైభవములను ప్ర[illegible]కటించునది లే[illegible] ఇది యెంతయు విచారకరము. [illegible]యున్నటు[illegible] అను నాంధ్రదేశచరిత్రము ప్రకటింపం[illegible]డకపోవుట దీనికిం గారణమని [illegible]ప్పారు. కాని యిదియంత [illegible]ని చెప్పుటకు వీలులేదు.

నే నాఖ్యాయికారచనము నేయందలంచ[illegible]గొనినప్పుడు [illegible] నాంధ్రుల కథల[illegible] నాం[illegible]

...ఖ్యాయిక యీ గ్రంథ పరిమా
...ణించుగ నేడెనిమిది వందల పు

నా మిత్రుండగు శ్రీయుత మ
...గారు యీ కథను జూచి యిది ముఖ్య
...వ్రాయఁదగిన దేయనియు, నేను కోరుట
...రాంధ్రుల చరిత్రములనే గాని మఱి
యొక చరిత్రముల నాఖ్యాయికలుగా వ్రా
...యను మా శపథము కళంకితము కాఁజాలద
నియుఁ, గథ చిన్నదగుటవలన స్వల్పకాలము
నందే పూర్తియగును గావున బొబ్బిలియుద్ధ
చరిత్రమును బూర్తిగఁ దెలిసికొను లోపున
ముందుగ నీకథ వ్రాయుఁడని బలవంతపెట్టుట
వలననల్లయని నేను గ్రంథమును ౧౫-౮-౧౨
తేదీనిఁ బ్రారంభించితిని. కాని యీనడు
మసంభవించిన యనారోగ్యమువలనను, నిరు
త్సాహమువలనను నింకను గొన్ని కారణముల
... నవలసి నీచిన్ని గ్రంథమున గూ

ప్పటికిఁ జాలఁ బొందికలు గలిగెను. అక్క...
తన నింద నేక దోషములుండవచ్చును. సన్ని
ధిలేకపోవుటవలన నింకను ముద్రాస్ఖాలిత్య
ములుగూడఁ జాలనున్నవి. కొన్నిటినిఁ ద
ప్పొప్పులపట్టికలోఁ జూపితిని. అర్థానుస్వా
రశకటరేఫాదికములగునవి యింకను గొన్నియు
న్నవి. వాని నన్నిటిని సవరించికొని చదువు
టకుఁ బాఠకులను బ్రార్థించుచున్నాఁడను.
రెండవకూర్పునం దన్నియు సవరించెదను.

హైందవాలంకారికుల శాసనమునకు వ్య
తిరేకముగ నీకథ కేవలనాయకనాశముతో ముగి
సినది. కాలక్రమమున నభిరుచులు మాఱుట
యు, నూతనాభిరుచులు గలుగుటయు సహజ
ము. పరిణామసిద్ధాంతము ననుసరించి యిట్లు
స్వతంత్రించినందులకు క్షమింపఁ బండితులు
ప్రార్థితులు.

ఇఁక బొబ్బిలియుద్ధమను నాఖ్యాయికను
మఱలఁ బ్రారంభించెదను. అనారోగ్యము,
నిరుత్సాహము, నింక... గొన్ని సాంసారికము
లగు ... ...చో, ధనాభా...

తప్పొప్పుల పట్టిక.



పుట	దొంతి	పంక్తి.	తప్పు	ఒప్పు.
౩	౨	౧౭	యీపడవను	యాపడవను
,,	,,	౨౨	మంటపముగరి	మంటపము
౪	౨	౧౭	ధనుర్వ్యాము [illegible]లను	ధనుర్వ్యామ
౫	౨	౨౬	మూర్ధ్నము	మూర్ధః
౭	౧	౫	మూర్ధ్నము	మూర్ధ
౮	౧	౧	సిదమత్తు	ని[illegible]
౧౨	౨		పరిశిక్తము	ప[illegible]
౧౯			యాత్మ	

౧౩	ఎవరో	ఎతఁడో
౧౦	అలంలరించు	అలంకరించు
౯	సించి	నించిభాస్కరుఁడు
౧౨	యోవనుఁడు	యౌవనుఁడు
౨౮	భోజనమైనదనే	భోజనమైనదనియే
౨౯	విసికివేసారి	విసిగివేసారి
౧	బరిణమగుట	బరిణయమగుట
౪	మింగకుండ	మ్రింగకుండ
	బ్రచండు	[illegible]
	బకటపటు.	
	అదియూ	
	[illegible]	

శ్రీ ర స్తు.

మి థు నా ను రా గ ము.

ప్రథమ ప్రకరణము.

దేవీ గ్రామమున నొక తటాకము కలదు. అది విశాలమును వినీల జల గంభీరమునై యుండెను. ఆ పుష్కరిణీ తీరమున గుజ్జు లేమావిగున్నలును, బోగడ చెట్లును, నట నట వకుళ వృక్షములును వరుసలు దీరి దర్శనీయములై యుండెను. పడమటి యొడ్డున నొక [illegible] సౌధ రాజమును, తూర్పు తీరమున మండపమును. దక్షిణపు టొడ్డున సామాన్య గృహస్థుల పర్ణ కుటీరములు గలవు. ఆ పుష్కరిణీ తీరములు నీల శిలా నిర్మిత సోపాన పరంపరా విలసితములై మనోహరములై యుండెను.

ఇయ్యది వసంత వాసరములు. పుష్కరిణీ [illegible] మండనాయమానము లగు గుజ్జు లే [illegible] వకుళ వృక్షములును, జక [illegible]

లై హృదయాకర [illegible]

పాటల కుసుమజాల [illegible]

రిత బాల రసా [illegible]

తారా పరివ్యా [illegible] ము వలె వెలుంగుచుండెను. కాని తారా సముదయము నిర్గంధము. రసాల కుసుమ విసరమో? సుగంధ సహితము. మరంద భరితము. కావుననే చూత కుసుమము మీన కేతనుని పంచ బాణములలో నొకటి యైనది.

ఒకనాటి సాయంకాలమున నా కాసారము వాయు విక్షేపముచే దరంగ మాలికాభిరామమై యుండెను. తరంగాగ్రముల యందలి ఫేన రేఖా పరంపరలు వినీలాకాశము నందలి తారా గణముల వలెను, గామినీ మణి కటి స్థలమునై నడయాడుచు మ [illegible] మధుకర సందోహాముందల [illegible] ఆ గుంపునం [illegible] వ్యాప్తము [illegible] సుగంధ కుట్మలముల వలెను, [illegible] కగం;

క్తిక రాశుల వలెను పుష్కరిణీ కాల జలమునఁ బ్రతిబింబితములగు చూత కుసుమ గుచ్ఛకముల వలెను బ్రకాశించు చుండెను. కుసుమాసవము నాని మద బంభరములు ఝుంకార ధ్వనులు సేయు చుండెను. వకుళ శాఖలపైఁ గూరుచుండి హరిత పత్రముల మాటునఁ దమ శరీరములను గోపనము గావించుకొని వసంత కోకిలలు "కుహూ, కుహూ" కూజితములచే దిక్కుహరములు ముఖరితములు సేయు చుండెను. తరంగ సంఘట్ట ప్రఘాతములగు మర్మర ధ్వనులు మృదంగ రావముల ననుకరించుచు నావ్యంగ్య గీతములకుఁ బ్రాణము వోయుచుండెను.

అప్పుడా మేడ దరినుండి యొక చిన్న నౌక మండపము దెసకుఁ బ్రయాణము సేయుచుండెను. అందొక బాలకుఁడు నిరువురు బాలికలు నుండిరి. బాలకుని పేరేసాజీ. ప్రాయము పదునాలు వత్సరములు. ఒక బాలిక రు సరోజిని. రెండవ బాలిక పేరు

ఇరువురు సవయస్కలు. ప్రా

... ఏసాజీ కర్ణధా

ము

ం

గు చుండెను. అంత కంతకుఁ దరంగోద్రేకము హెచ్చుచుండెను. తద్గుణముగఁ బడవయు బంతివలెఁ దేలియాడుచుండెను. కాని వారెంత మాత్రమును భయపడుట లేదు. వారికి నౌకా విహారము ప్రతిదిన పరిచితము. అక్కటన వారి యుత్సాహ మినుమడించెను. ఉత్సాహాతిశయముచే బాలికలు లోక గీతముఁ బ్రారంభించిరి. ఆ గీతధ్వనులు షట్పద ఝుంకారాదులతో మిళితములై మనోమోహనముగ వినవచ్చుచుండెను.

గానము మానినుల కొఱకుద్దేశింపఁ బడినది. కానిచో వారి కంఠముల యందంత మార్దవ మేల యుండును? మనోహరమగు కలవాణి శబ్దము స్త్రీలకే చెంద నేల? ఒక గానమే కాదు. ఎల్లవిద్యలు స్త్రీల వలన మిగులఁ బ్రకాశించును. సర్వ విద్యాధి దేవత యొక యబలయైనప్పుడు మా సిద్ధాంత మేల మృష యగును. శ్రీకృష్ణుని గాన లహరిచే బృందావన మ...లిత మగుట నిజమే. కాని శ్రీకృష్ణుఁడు మురళీధరుఁడు, గానము సేయునప్పుడా నయన చలనము, నా దంత శ్రేణి సొబగు, ...యధర విలాసము, గం

...శము మీఁది యా తా

...విడంబనము, స్వేదో

ద బింకు సందోహ విలసిత మగు నా స్నిగ్ధోజ్జ్వల ఫాలతలము తీరు, నా మృదు మధుర స్వర కల్పనము, నా గంభీర రాగాలాపము నే పురుషున కుండును?

అద్వితీయ మగు నా బాలికల గాన మాలకించి విమోహితుఁడై పోయి యేసాజీ పడవ నడుపుట మఱచి పోయెను. ఆ నౌకయుఁ దరంగముల తోఁ గూడ మారు దారి వట్టెను. ఇట్లు కొన్ని నిముసములు కడచి పోయెను. ఇంతలో దక్షిణ తీరము నుండి యొక బాలిక "త్వరగ రం" డని కేకవైచి చెప్పెను. ఆ కేక విని యేసాజీ ప్రబోధితుఁడై మఱలఁ బడవ నడపఁ దొడఁగెను. ఆలస్య మగుచున్నదని గీత యూపి కమలయుఁ బడవ నడపఁ బ్రయత్నించెను. కాని సరోజిని వారించి "నౌకను మా యన్న నడపు చున్నాఁడు. చాలదా? నీవు నేల శ్రమ పడ వలెను? కమలా! చూడు. ఈ తరంగాగ్రముల యందలి ఫేన రేఖ యెంత మనోహరమై యున్నదో" యని పలికెను. కమల తన ప్రయత్నమును విడిచెను.

నావ యూఁగుచుఁ దూఁగుచు గమ్య స్థానమునకుఁ బోవు చుం[illegible] కిరణములు లెట [illegible] ట్టుకొను చుండెను. సరోజినీ కమలలు తరంగ మాలికపై దృష్టి సారించిరి. అస్తగామి యగు సూర్య భగవానుని యరుణ కిరణములు ప్రసరించుటం జేసి యాఫేనరేఖ యీషద్రక్తికమై యుండెను. ఆహా! సృష్టి వైచిత్ర్యము! వినీల జలములనుండి ధవళ మగు ఫేనరేఖ యుద్భవించుచున్నది! ఆ తెల్లని ఫేనరేఖ తరణికిరణప్రసారముచే రక్తిమమై సొంపులు గులుకుచున్నది! దానిందిలకించి మానవు లానంద పరవశులై పోవుచున్నారు!

ఇంతలో నావ తీరమును సమీపించెను. తరంగ హతిచేఁ బావంచలకుఁ దగిలి పగులకుండ నేసాజీ నావ నతి భద్రముగఁ దీరముఁ జేర్చెను. ఏసాజీ యింటఁ బని చేయు పరిచారకుండొకఁ డట నుండి యీ పడవను నిరపాయముగ నుండు నట్లు కట్టి వైచెను. నౌకావతరణము గావించి సరోజినీ కమల లేసాజీ వెంట మంద మంద గమనములతో నొడ్డెక్కిరి. అంతకు మున్నే మంటపము దరిఁ జేరి యున్న కుముదిని, రతి సుందరి, మోహిని, చంద్రిక, మృణాలిని మున్నగు బాలిక లెదురుగ వచ్చి వారి నత్యుత్సాహముతో గమ్య స్థానమునకుఁ దీసికొని పోయిరి.

[illegible]మున కెదురుగ నున్న [illegible] స్తాల తలము మీఁదికి [illegible]

గి వంగి యున్న వకుళ శాఖ కెనిమిది దారములు కట్టఁబడి వ్రేలు చుండెను. కన్నియ లెనమండ్రు నా దారములం దొకొక్కటి గ్రహించి కంఠములు మేళవించి తారక స్థాయిని గానము చేయుచుఁ జిఱుతలతోఁ దాళము వేయుచు లయ తప్పకుండఁ బదవిన్యాసముఁ గావించుచు జడ కోలాటముఁ బ్రారంభించిరి.

ఆ బాలికా మణుల సుకుమార పద పల్లవములు మృదుల మగు నా పచ్చికపై వృక్ష చ్యుతము లగు కోమల కుసుమముల వలె నతి మృదువుగ విన్యస్తములగు చుండెను. వకుళ శాఖకుఁ గట్టఁబడి యున్న దారము లెనిమిదియు నా బాలికల పరివర్తనముచే జడ యల్లుకొని పోవు చుండెను. ఆ కన్నియల కర కంకణముల హృద్యా రావములును, మంజీరముల యవ్యక్త మధుర ధ్వనులును, జిఱుతల చిట చిట ధ్వానములును [illegible] గానమును గలిసి భృంగ ఝ్ఝాంకృతుల తోడను, కోకిల కుహూ కూజితముల తోడను పుష్కరిణీ తరంగ మర్మర ధ్వనుల తోడను మిళితములై గంధ వహునిపై స్వారి వెడలి యెటకో పోవు చుండెను. మండప వేదికపై నున్న యేసాజీ యానం దాతిశయముచేఁ బారవశ్యము నంది యుండెను.

ఏసాజీ యానంద పరవశుఁడై యుండె ననుటలో నాశ్చర్య మేమి యున్నది? కోయిల కూఁతలును, వీచీ మర్మర ధ్వనులును, షట్పద గీతములును, గలిసి శ్రవణానందము సేయుచుండఁ, దరంగ తుషార సముదయమ్ములం జలకమాడి సహకార వకుళ కుసుమ సౌరభములం గొల్లలాడి మలయ పవమానుఁడు హాయిగ వీచుచుండ, జడ కోలాటము వేయుచున్న బాలికల కర కంకణ పద మంజీరముల మధుర ధ్వనులును, జిఱుతల హృద్యా రావములును, మనోహర మగు గానమును నాలకించిన నెవరు ప్రహృష్ట హృదయులు కాకుందురు? అత్యద్భుత మగు నా జడ యల్లికం గాంచి యెవ రాశ్చర్య చమత్కృతులు కాకుందురు? ధనుర్విముక్తలగు పంచ బాణుని కుసుమ సాయకముల వలెఁ జరియించు చున్న యా బాలికలం గని యెవరు విమోహితులు కాకుందురు?

ఆనంద పరవశుఁడై తా నట్లెంత తడవు కూర్చుండెనో యేసాజీ యెఱుఁగఁడు. తదేక దృష్టితోఁ దా నెంత కాల మట్లు కోలాటము గావించిరో బాలిక లంతకన్న నెఱుఁగరు. ఏసాజీ యట్లే కూర్చుండి యుండెను. బాలికలు కోలా[illegible]యుచునే యుండిరి.

అంతలో సూర్య భగవానుఁ డంతర్హితుం డయ్యెను. గంభీర నీలాకాశమునఁ దారక లటనట నస్పష్ట రూపులతో మిణుకు మిణుకు మనుచుండెను. ఏసాటికి వైలక్షణ్య మేమియుఁ గలుగలేదు. బాలిక లట్లే యాడుచుండిరి. చంద్రోదయ మయ్యెను. క్రమక్రమముగ జ్యోత్స్న లహరిచే బ్రహ్మాండ భాండ మంతయుఁ బ్రపూరిత మయ్యెను. ఇంకను వా రట్లే యుండిరి. అకలుష చంద్రికా క్రీడచే బాలికల యుత్సాహ మినుమడించెను. వారి గానమున కొక నూతన మాధుర్య మెనఁ గూడెను. ఏసాటికిఁ బారవశ్య మతిశయించెను. బాలిక లింక నట్లే యుండిరి. జడ పూర్తి యగుచుండెను. కాని యంతలో నొక్కాలిని కాలు తగిలి కమల పడి పోయెను. ఆ పడుటలో నామె లలాటము చంద్రిక పాద మంజీరమునకు గాఢముగఁ దగిలెను. దుర్భర వాయు విక్షేపము వలన నాశ్రయ విముక్తయై భూమిపైఁ బడి యున్న వార్షికేలా లతిక వలెఁ గమల యా శాద్వల తలమునఁ బడిపోయి యుండెను.

కమల పడుట తోడనే యా ప్ర[illegible] హఠాత్తుగ నిశ్శబ్ద మయ్యెను. రని యొక కేక విన వచ్చెను. ఎవరును బ్ర[illegible] విరామము[illegible]. [illegible]క తెల్లబోవుచు గమల చుట్టును నిల్చి కూర్చుండి చూచి విస్మయ మందిరి. సరోజని "కమలా!" యని పలుకరించెను గాని యామె పలుక లేదు. ఇస్సారి నిట్టూర్పు విడిచి కమల బాలికల దెసకుఁ జూచెను. కాని కమల పలుక కుండుటచే సరోజని హృదయమున విచారము పొంగి పొరలి పోయెను. ఆ విచారము నాపుకొన లేక యతి ప్రయత్నముతో సరోజని "యోసాజీ! కమల పడిపోయిన" దని గద్గద స్వరముతోఁ బలికెను.

బాలికలు గానము మానుట తోడనే యోసాజి పారవశ్యమునకు భంగము గలిగెను. కాని యింత హఠాత్తుగ నింత నిశ్శబ్దత యేల కలుగ వలెనని యోసాజీ విస్మయం పడెను. ఆ విస్మయమునకుఁ దోడు సరోజని పలుకు వినిన తోడనే యాతనికి శిరస్సుపైన వజ్రాఘాతమై నట్లగుటచే క్షణ కాలము దిగ్భ్రమఁ జెంది యేమి యేమి యని యత్యాత్రముతోఁ గమల చెంతకు వచ్చి యుపవిష్టుఁడై యామె మూర్ధ్నమును దన యంకతలమున నిడికొని దుఃఖముతోఁ "గమ

సరోజినికి దుఃఖ మధికముగు చుండెను. పొంగి పొంగి వచ్చుచున్న దుఃఖముచేఁ గనుఁగొలుకుల నుండి ధారలు నవిరళాశ్రు బిందుప్రవాహంబుచే నామె వలె పాటుగ నైచికొనిన వలిపము తడిసి పోవు చుండెను. వికల హృదయుఁడై యేసాజీ కమల నెమ్మొగము నవలోకింప నా పండు వెన్నెలలో నామె యలిక భాగమున వ్రేలెడంత బొప్పియు, దర్పణ ప్రతి మానములగు కపోలములపై నవిరళాశ్రు ధారలు నాతనికిఁ గాన్పించెను.

వెంటనే యాతని హృదయ ఫలకము సహస్రధా విదారితం బయ్యెను. దుఃఖ భరముచే నాతని కంఠము రుద్ధమై పోయెను. ఆతని కనుఁగొలుకుల నుండి యొక్క మాఱుగ నాలుగైదు బాష్ప బిందువులు కమల మోమున బడెను. అది గని కమల "యేసాజీ! విచారించు చుంటివా?" యని హీన స్వరముతోఁ బ్రశ్నించెను. అది విని సరోజిని మఱింత యేడ్వసాగెను. ఆమెను జూచి కుముదిని యేడ్వసాగెను. కుముదినిం జూచి, చంద్రిక, చంద్రికను జూచి యిందిర, యిట్లందఱు నేడ్వం దొడంగిరి. ఆహా! క్షణము క్రిందట నానంద భరితమై యున్న రంగస్థల మిప్పు డెట్టి స్థితిలో నున్నది! ము.

ఈ స్థితి యంతయుం జూచి యచ్చెరు వడి కమల, యేసాజీ కంఠము నవలంబనము గావించుకొని లేచి కూరుచుండి విచారింప వలదని యందఱను వారించెను. కాని వారు విచారించుట మానలేదు. "కమలా! రక్తము వచ్చుట లేదుగద" "కట్టా! యెంత దెబ్బ తగిలినది?" యని యందఱు నన్ని విధములఁ బ్రశ్నింప సాగిరి. "చెలులారా! యింత మాత్రమునకే యింత విచారమా? నా కేమియు బాధ లేదు. లెండు. ప్రొద్దు పోయినది యింటికిఁ బోద" మని కమల లేచి నిలువఁబడెను. కాని వారల్లే యుండిరి. కమల యొకింత తడవట్లే యుండి తుదకు సరోజినిం జేయి పట్టి లేవఁదీసి విచారింప వలదని బతిమాలెను. ఇక విచారించుట వలనఁ బ్రయోజనము లేదని తలంచి లేచి యేసాజీ యింటికిఁ బోవల్లర నాజ్ఞాపించి కమలాసరోజినులతోఁ బడవ దెసకు బయలుదేరెను.

ద్వితీయ ప్రకరణము.

ఏసాజీ సరోజినులు కైదండ నొసంగి మెల్లగ సోపానావతరణముఁ గావించి కమలను పడవ నెక్కించిరి. సరోజిని కమలను బరుండఁ జేసి యామె మూర్ధమును దన యంకమునఁ జేర్చికొని కూరుచుండెను. ఏసాజీ మెల్లగఁ బలకం జేకొని తరంగోద్రేకముచేఁ గల్లోలమై యున్న యా తటాకమున నా చిన్ని పడవను నడపింప సాగెను.

కాని యా చిన్ని నావను నడుపుట కా యానావనుకుఁ గష్టముగా నుండెను. కేవలము తరంగోద్రేకము వలనఁ గష్టముగ నుండె నని చెప్పుటకు వీలులేదు. నాలుగు గడియల క్రిందట నీ చిన్న పడవ యాతని యిచ్ఛవచ్చినట్లు ప్రవర్తించినదే. అదియే తటాకము. అల లట్లే యుండెను. కోయిలలు కూయుచునే యుండెను. షట్పద గానములు సెలంగుచునే యుండెను. చల్లగాలి హాయిగ వీచుచునే యుండెను. సహకార వకుళ కుసుమ సౌరభములు మిళితములై ఘ్రాణేంద్రియము దనుపుచునే యుండెను. పయిం బయిగ ధరాతలం బంతయు వసంత చంద్ర చంద్రికా పరివ్యాప్తంబై మనోహరమై యుండెను. స్వయముగ నాతం డద్వితీయ నౌకా విహార నైపుణ్యముం గలిగియే యుండెను. కాని యన్ని యుండిన నేమి లాభము? ఇవన్నియు నెద్దాని ప్రభవమునకుఁ గారణములో, జీవయాత్రకేది ముఖ్యమో యట్టి యుత్సాహము నాతఁడు గోలుపోయి యుండెను. దేనిం గాంచిన ననిర్వాచ్య మనస్సమాహ్లాదానందము కలుగునో, దేనిం జూడకున్న దుర్భర క్షోభాతిశయముచే హృదయ వైకల్యముందునో, యా కమలా ముఖ మండల మా విమల కౌముదిలో మంజీరా ఘాత గ్రంధియుత మై సుకుమార కర పల్లవా చ్ఛాదిత మై, దీర్ఘ నిశ్వాస పరంపరా [illegible]ప్త బింబాధర మై, బాష్ప జల పరివ్యాప్త నయన యుగళ మై, ఘర్మ కణాలంకృత కపోల ద్వంద్వ మై, వ్యజన తాంచిత [illegible]రోజినీ చేలాంచల చాంచల్య [illegible] కుంతల సందోహ మై [illegible] యొగాన్పించు చుండ నాత[illegible] కు[illegible] మెట్లుండును?

ఉత్సాహ భంగము వలనను బల హైన్యము వలన నేసాజి చక్కఁగ నడప [illegible] కుండె

ఘ మగు నిద్ర మత్తుచేఁ జేయుచున్న
వని మాని .యంతలోఁ బ్రబోధితుఁ
లై మఱల చేసి మఱల మానువాని వ
లె నాతఁడు సంక్షుభిత చిత్తుఁడై యొ
కొక్కప్పుడు పడవ నడుపుట మాని
మఱల నడిపి, మఱల మాని, మఱల న
డుపు చుండెను. ఇప్పుడు పడవ తటా
(మధ్యమున నున్నది. అంతలి వారి
కా సంగతి తెలియదు. తెప్పలోఁ దేకి
మల వలన, స్త్రీలోయ మానమై యున్న
గా స్తోఁ నున్న సంగతి వారికిఁ దెలియనే
లేదు.

ఎవరును మాట్లాడుట లేదు. వి
గాతిశయము వలననో దీర్ఘాలోచన
వల్లనో, భయము వలననో, మరే
కారణము వలననో వారు నిశ్శబ్దముగ
రి. కాని యంతలో ,, వహూవా!
చ్చినది వచ్చిన " దని కమల హాఠా
లేచి కూర్చుండెను. అవ్వ మన
లై యున్న యేసాజీయు సరోజిని
విస్మితులైరి.

, కమలా! ఏమి వచ్చినది? "

ఏసాజీ! ఎఱుఁగవా? నీవేగాదా బె
గ్గిఁ గొట్టితివి! "

కల ప్రత్యుత్తర మిచ్చెను.
ని యా మాట కర్థము చే
పోయెను. ఏసాజీ కీ మా
గాన్పించెను. పుష్కరిణి

లో నౌకా విహారముఁ గావించు చుండు
టేమి? మహారణ్యమునఁ బులిని వేటా
డు టేమి? ఆతఁడు పలవరించుచుంటివా?
యని కమల నడిగెను గాని యది నిజ
ముగాదు. ఇందలి నిజ మేమున? సరో
జిని యంక తల ముపధానముగఁ బరుం
డి యున్న కమల వానంతిక వాత పో
త స్పర్శచే నిద్రం దవిలి యొక స్వప్న
ముం గాంచెను. ఆ స్వప్న వృత్తాం
త మిది.

కమల యొక భయంకర రారణ్యము
న నిలిచి యుండెను. తానట కెట్లు వ
చ్చెనో కమల యెఱుంగదు. ఆమె చు
ట్టును వానరములు కుప్పి గంతులు వే
యు చుండెను. ఒక్కొక్కప్పుడు కొ
న్ని మీఁదికి దుముక నుంకించు చుండె
ను. ఇంతలో ఫెళ ఫెళ మని యొక
మేఘ గర్జనము విన వచ్చెను. ఆకస
మున నొక్క మేఘ శకల మైనను లే
దు. కడవలతోఁ గుమ్మరించి నట్లు వ
ర్షము కురియు చుండెను. కాని భూ
మిపై నొక్క చినుకైనఁ బడుట లేదు.
ఆ వర్ష ధారలన్నియు నేమైపోవుచున్న
వో తెలియదు. కమల మీఁదను నొ
క్క చినుకు పడుట లేదు. కాని వా
నరములు మాత్రము తడిసిపోవు చుం
డెను. చూడఁగా వాని ముఖములు
మూరెఁడేసి గడ్డములు గల భయంక

ద్వితీయ ప్రకరణము.

గములగు మహామహనీయ ముఖములు గా మాఱిపోయెను. ఇంతలో వనమంతయు దగ్ధమై పోఁజొచ్చెను. మంటలాకస మంటు చుండెను. అరణ్యమంతయు ధూమావృతమై పోయెను. గాని యా పొగ పరిమళమును వెదచల్లు చుండెను. ఆ దావానలముం జూచి కమల భయకంపిత కాఁజొచ్చెను. ఇంతలోఁ "కమలా! వెఱవకుము. వెఱవకు" మని యొక గంభీర వాక్యము విన వచ్చెను. ఆమె నలుగడలం బరికించి చూచెను. పొగయు మంటయు నదృశ్యము లై పోయెను. కాని ప్రక్క నొక సాంద్ర నికుంజాంతరమున నొక తపస్విం [illegible] యేసాజీ కూర్చుండి యుండెను. కమల యొక్కింత ధైర్య[illegible] తెచ్చికొనెను గాని ముందు [illegible] నట్టి యొసట [illegible] [illegible] [illegible]ండి [illegible]. [illegible] చుచు లేచి కూర్చుండెను.

ఇట్టి స్వప్నముం గాంచిన కమల "పలవరించు చుంటివా?" యను నేసాజి ప్రశ్నమున కేమి ప్రత్యుత్తర మీయఁ గలదు? ఆ ప్రశ్నమున కామె కర్థము తెలియ లేదు. ఆలోచించి చూచెను. ఏమియుఁ దోఁపలేదు. అప్పటికిఁ దాను నౌకపై నుంటినని తెలిసికొని కలఁ గాంచితినని నవ్వుచు నా స్వప్న వృత్తాంతము వారికిఁ జెప్పెను.

ఇది యంతయు నాలకించి యేసాజీయు సరోజినియు నవ్వఁ జొచ్చిరి. కమల యేమియు మాట్లాడ లేదు. ఈ సందర్భమున నేసాజి పడవను నడపుట [illegible]ను. అక్కడ నది తరంగ[illegible] నుత్తర తీరమును సమీపించెను. అందలి [illegible] తెలి[illegible] గాని యుత్తరపు [illegible] [illegible] యుండిన [illegible] [illegible]చెను. అది విని యే[illegible] పులివేఁట

తృతీయ ప్రకరణము.

వారు ముప్పురును బడవఁ దిగిరి. అంతకు మున్నే యటఁ జేరి యున్న పరిచారకుఁ డా నానను యథా స్థానమునకుం గొంపోయెను. కమలా సరోజిను లౌకరి చేయి నొకరు గైకొని యేసాజీ పులివేఁటను గుఱించి నవ్వుకొనుచు నేసాజీ వెనువెంట మెలమెల్లగ నాసోపా నారోహణముఁ గావించు చుండిరి. ఇంతలో నా చతుర్భూమికా సౌధము నుండి "తాతా! పిల్ల లింకను రాలేదు. చూచిరా" యను నొక మాట వారికి విన వచ్చెను.

వెంటనే వారికిఁ బూర్వ స్మృతి కలిగెను. "విహారమునకుఁ బోవు నపు డానందముతో నరిగితిమి. [illegible] దెబ్బ తగులుటచే నా యానందమును గోలు పోయి వచ్చు చున్నారము. కమల ముఖమును గాంచి యమున యేమనుకొనునో? జనని యేమన[illegible] యని యేసాజీ[illegible] యొకింత యుత్సాహమును గోలు పోయెను. "ఈ స్వల్పమునకై వీ రింత గ విచారింప నేల? నా కిప్పు డెంతమాత్రమును బాధ లేదు. నేఁడో రేపో బొప్పి కూడ మాయమై పోవును. భూమిపై మనుజుల కింత మాత్రము కష్టమైనఁ గలుగ కుండునా?" యని యూను యనుకొన సాగెను.

ఈ విధముగ వారు ముప్పురును యోచనా ధీన మనస్కులై యెట్టకేలకా మేడ గుమ్మము సమీపించిరి. వీరినిఁ గాంచి యొక బాలుఁడు "వచ్చినారు, వచ్చినారు" రని పరుగు పరుగున వచ్చి యేసాజీ చంక కెగఁ బ్రాకెను. [illegible] యేసాజీ యొక్క[illegible] దీసి నడుపసాగెను. [illegible] ఆక[illegible] కొనక [illegible] యున్న బాలకు నతి [illegible] కమల యెత్తి[illegible]

యున్నారు. సరోజిని యేదీ? కమలా! మీ యమ్మ నీ కొఱ కిటకే వచ్చిన ” దని పలికెను.

తార యిట్లెందులకనెనో గాని యీ మాటలవలన నేసాజీ సరోజినుల యాందోళన మధికం బయ్యెను. “ మా యమ్మయు యమునయుఁ గమల మొగ మొక్క మాటె చూచెదరు. యమున విచారింపక మానదు. కమల దెబ్బను గాంచియు యమున విచారము నరసియు మా యమ్మ యేమి చేయునో ” యని వారు తహ తహ పడఁ జొచ్చిరి. ఏసాజీ సరోజినులలో [illegible]రును గమలం బడఁ ద్రోసి యుండ [illegible]. కమలకు వారి వలన దెబ్బ తగిలి యుండ లేదు. ఇఁక వారి కా విచారమేల? ఈ సందేహమే మమ్ముఁ బీడించు చున్నది.

తన చంక నున్న మురళీ ధరుని[illegible] [illegible] తా[illegible] టలను విస్పష్టముగ నాలకింపనే లేదు. అక్క తన నామె తిన్నగ వారి వా[illegible] వెంట నరుగు చుండెను. ఒండేమియు మాట్లాడక వా రెల్లరు నా మేడ గుమ్మమును దాటి లోనఁ బ్రవేశించిరి.

ఇట వేతాళ విషయము చెప్ప వలసి యున్నది. దేవీ గ్రామమున నారాయణరా వను నొక పెద్దమనుష్యుఁ డుండెను. అతఁడు విశేష ధనవంతుఁడు. వీరుఁడు. న్యాయవంతుఁడు. పరోపకార పారీణుఁడు. అంతటి సంపన్నుఁ డా యూర లేఁడు. ఆతని కా గ్రామమునఁ జక్రవర్తి యన్నంత గౌరవము గలదు. ఆతని మాట కెం దేరు నెదురాడు వారు లేరు. ఆ గ్రామ వాసుల నాతఁ డాత్మ బంధువులు గాఁ దలంచు చుండును. ఆతఁ డభిమాన శాలి యగు మహారాష్ట్రుఁడు. కమలా సరోజినులు నేసాజీయుఁ బ్రవేశించిన యా చతుర్భూమికా సౌధరాజ మాతనిది. ఏసాజీ యాతని జ్యేష్ఠ పుత్త్రుఁడు. మురళీ ధరుఁడు కడగొట్టు కొడుకు. సరోజిని యాతని యేక పుత్త్రిక. కమల పొరుగింటి వారి బిడ్డ.

కమలా సరోజినులు నేసాజీయు నట్లు తారతో ద్వారము దాటి లోపలఁ బ్రవేశించి ప్రక్క వసారాలో నున్న సో[illegible]డ మీఁది కెక్కి రెండవ యంగణమునఁ బ్రవేశించిరి. అట నున్న మెట్ల మీఁద నుండి రెండవ యంతస్తుఁ బ్రవేశించిరి. అట కరుగు నప్పటి కేసాజీ సరోజినుల యాందోళనము మఱింత వృద్ధి యయ్యెను.

సుగంధమును వెద చల్లుచు నొక

దీపిక యీ యంగణమునఁ దేజః పుంజములచే విరాజమానము గావించుచుండెను. పుష్కరిణీ తరంగ లుపైన జలమ్ముల జలకమాడి సహకార వకుళ కుసుమ సౌరభములం గొల్లలాడి హాయిగ వీచు మంద మారుతమున కానందించుచు నిరుపురంగన లాయంగణమునఁ గూర్చుండి యేవో ముచ్చటించుకొనుచుండిరి. అందొక యామె పుణ్యస్త్రీ. రెండవ స్త్రీ వితంతువు. పుణ్యస్త్రీ పేరు శారద. వితంతువు పేరు యమున. [illegible] రమా [illegible] [illegible] [illegible] పయస్సుండెను. శారద [illegible] తల్లి. యమున కమల జనని.

కమలయు [illegible] [illegible] [illegible] పటుఁ [illegible] తోడనే కమల చెంకనుండి [illegible] [illegible] ధరఁ "అమ్మా! అన్న [illegible] [illegible] తల్లి [illegible] [illegible] [illegible] [illegible] [illegible] దేల?" యని ప్రశ్నించెను.

"[illegible] వేయుచుం[illegible] కమల పడి [illegible] [illegible] నించు క [illegible] [illegible] దని యూరేడు ప్రత్యుత్తర[illegible].

"ఏల పడితెను? దెబ్బ తగులలేదు కదా!" యని శారద యతి రభసమునఁ [illegible] మలను దగ్గరకుఁ దీసి "కమలా! దెబ్బ తగుల లేదు గదా?" యని యామె ముఖము వంకఁ జూచెను. కమల యింక నేమియు మాట్లాడక ముస్నే "ఏమిరా? ఇంతయు నిస్పృహ తోలిన దెబ్బ [illegible]?" యని యామాత్రమునకే [illegible] యడిగెను. [illegible] [illegible] [illegible] [illegible] యున్నట్లుగ "నా" నని [illegible]. ఇంతలో యమున గద్గద స్వరముతో "నేల?" యని కమల ముఖముం జూచి [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] శాప్ప [illegible] ములయ్యెను.

ఇం [illegible] [illegible] [illegible]? ఏ బాలికామణి ముఖ చంద్ర మండలము [illegible] [illegible] [illegible] [illegible] చుందునో, [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ములు చిలుక పలుకుల [illegible] [illegible] త్రవ్యములై యుండునో, యే [illegible] [illegible] కంఠ స్వరము కోకిల [illegible] కూజితముల తోడను, [illegible] [illegible] [illegible] కారముల తోడను మిళితమై [illegible] ర్వాచ్య మగు మహా దానందము [illegible] లిగించునో, యే బాలిక తుంబుర [illegible]

గ్రీష్మ [illegible] గమనమునందు [illegible] మను విచారించు [illegible] లం జరిగించు నప్పుడు [illegible] లుప్త [illegible] [illegible] చున్నట్టు [illegible], [illegible] [illegible] బాలికను తన ప్రియుని ప్రత్యేక [illegible] ను [illegible] గను తన [illegible] స్వామిగను భావించి యుండెనో, [illegible] బాలిక సుఖము కొఱకు కనుండానుండ లపించ సాగెను.

ముతో తన జీవితమును ధారపోయు చున్నదో యా బాలిక [illegible] ధాల తెలియున [illegible] గాఢ్చించి [illegible] యడుగు [illegible] [illegible] [illegible]? [illegible] [illegible] ? [illegible] తన తల్లి విచారించుచుం [illegible] విచారించ సాగెను. [illegible] తన [illegible] [illegible] గాంచియుం [illegible] వినయ విధేయ [illegible] దిలికించియు [illegible] తన సౌమనస్య [illegible] [illegible] చున్నదో, యే మ [illegible] లలాము తన సౌశీల్య సంతోష ములకొఱకు స్వకీయ జీవితమును ధారవోయు చున్నదో, యే కామినీ మణి తక్కుం దన కింకొకను దిక్కు లేదో, యే కాంతా మతల్లిక తనకుం బరమ పూజ్యయో యా తన ప్రియ జనయిత్రి విచారించు చుండుటచేం గ

ఇట్లు [illegible] [illegible] యము [illegible] [illegible] నా [illegible] విచార [illegible] యు [illegible] [illegible] చ్చిన [illegible] చున్నది [illegible] కమల [illegible] యుటుం [illegible] రాల " వసి న [illegible] నొకింత కోప పడెను. అ ది గని [illegible] యగు సరో [illegible] [illegible] విచారించ సాగెను. [illegible] అక్కలైన యడుగు తన విచారమును [illegible] [illegible] " [illegible]! [illegible] రోజని వలన నేమైన " [illegible] ని [illegible] మునం గములయు [illegible] ను. ఇది సమయ యుమునా కమలల గించుటకుం బన్నిన శారద బహి రాత్రి యు టనే యు.

చతుర్థ ప్రకరణము.

నాలుగు సంవత్సరము లైన పిమ్మట వారల నీ యాఖ్యానము ప్రారంభ మయ్యెను.

యమున నివసించు గృహము పుష్కరిణీ దక్షిణ తీరమున నున్నది. అది యొక పర్ణ కుటీరము. ధనికుల గృహముల వలె వివిధానర్ఘ వస్తు పరి పూర్ణము గాకున్నను నయ్యది మనో హరమై వాస యోగ్యమై యుండెను. యమున ధనవతి గాదు. తాని గృహ కృత్య నిర్వాహణము నందు మిగులఁ బ్రవీణ. విదుషి. వినయవతి. ఆమె యొక పుత్త్రిక యగు కమలను గారాబముగఁ బెంచి కొనుచు గౌరవము పోకుండ నెల్ల కాలము గడుపు కొనుచుండెను.

యమున, కమల యారు సంవత్సరముల ప్రాయము కలిగి యున్నప్పుడు భర్త [illegible] ఖము నకుఁ [illegible] టి నుండియుఁ బూ [illegible] మణ నారాయణ రావు [illegible] కమలను స్వ కుటుంబము [illegible] వలె నన్ని విధములఁ [illegible] శారదయు నై [illegible] వారి సతి గౌర [illegible] డెను. అక [illegible]

తన నా రెండు కుటుంబముల వారికి సమమాన మగు స్నేహ బాంధవ్య మమరి యుండెను.

శారద యత్యంత సంపన్న యగుట వలనను యమున బీద రాలగుట వలనను వారి స్నేహమును గుఱించి మఱి యొక రీతిఁ దలంచుటకు వలను గాదు. యమున యత్యభిమానవతి. బీద రాలయినను యాత్మ గౌరవ భంజకము లగు పనుల నామె చేయునది గాదు. ఆమె సంపత్తు లేనిదే గాని గౌరవము లేనిది గాదు. శారద నైత మిక్కిలి సుగుణవతి. ధన మున్నదని యామె గర్వించి యెఱుఁగదు ఆమె కెంత ధన మున్నదో యంత కంటెఁ బెక్కు మడుంగులు సదసద్విచారణ శక్తి కలిగి యుండెను. ఆ [illegible] యగు నామె బీదరా లగు యమునను దనతో సమముగ భావించును. ఈ కారణము వలననే వా రిరువురకు నధిక స్నేహ మున్న దని మేము చెప్పితిమి. ఆశ్ర యాశ్రితులకుఁ గల సంబంధము స్నేహ మనఁ బడదు. శారదయు యమునయు నాశ్ర యాశ్రితలు గారు. వా రిద్దఱురు సమోన్నత్య

ము నచ్చెలులు. కావుననే మేము వారికి స్నేహ బాంధవ్య మమరి యున్న దంటిమి.

సంపన్నులకును బేద వారికిని స్నేహ మన నెట్టి దని మీరు మమ్మిపుడు ప్రశ్నింప వలదు. మే మిప్పుడు శారదా యమునలకుఁ గల సంబంధమును వివరింపఁ బూనితిమే గాని యా విషయమును గుఱించి చర్చింపఁ బూనుకొని యుండలేదు. ఆ విషయమును గుఱించి వేఱొక యెడ ముచ్చటింపఁ దలఁచి యిప్పుడు ప్రస్తుత మనుసరించుచున్నారము.

[illegible]ను మున [illegible]ఁ గూర్చుండి యాలోచ నాధీన యై యుండెను. ఆమె నయనములు నిశ్చలములై దృష్టులు భావ రహితములై యుండెను. ఇట్లుండ నామెకుఁ దెలియకుండగనే యైదా అశ్రు బిందువు లామె యొడిలోఁ బడెను. ఇప్పు డామె విచారించు చున్న దని మీకుఁ దెలిసియే యుండును. ఆమె విచారణ కారణ మిది.

కమల యిప్పుడు పదు నాఱు వత్సరముల జవ్వనియై యున్నది. వివాహ కాలము ప్రాప్తించినది. కమల రూప రాశి. సుగుణవతి. విదుషి. అగుటచే నామెను వివాహ మాడుట కనేకులు కాంక్షించి యున్నారు. ఆమె పెండ్లి యగుట కష్టము కాదు. కాని కమల తండ్రి యగు విశ్వనాథుఁడు తన మరణ సమయమున యమున కిట్లు చెప్పెను. "ఇఁక నీవు విచారింప వలదు. దేవుని యనుగ్రహము వలన నీ కేమియు లోటు కలుగఁ బోదు. నారాయణ రావు నిన్ను ప్రత్యక్ష దైవమై రక్షించు చుండును. ఇఁకఁ గమల నీకు సర్వస్వమును. ఈ పసి కూన నెట్లో పెంచి వివాహ యోగ్య యైనపు డామె యిచ్చ వచ్చిన వరున కిచ్చి యా[illegible]దింపుము. నా కుమార్తె మా యానందము [illegible] [illegible]కష్టము లేదు."

ఈ మాట లిప్పు డామెకు జ్ఞప్తికి వచ్చెను. కడపటి మాట లామె కిప్పుడు సారె సారెకు వినవచ్చు చున్నట్లుండెను. ఎప్పు డీ మాట లామెకు జ్ఞప్తికి వచ్చెనో యప్పు డామె హృదయ ఫలకము సహస్రధా విదారితమై పోయెను. "నా నాథుఁ డున్నచోఁ దన యనుంగుఁ బుత్రిక సుకుమార కరములతోఁ దన మనోహరుని మూర్ధమునఁ దలఁబ్రాలు వోయు నపుడు కని యెంత యానందించునో? కూఁతు నల్లుండ్ర యపాంగ వీక్షణములను దరహాస భాసురము లగు ముఖములను

గాంచిన నెంత యానందించునో, కనుల తన ప్రాణేశ్వరుని మంజుల కంఠస్వనమునుఁ గనుచు బాహువుచే నలంకరించు నపు డాతని నెంత సంతసించునో" యని యామె తలంచికొని విచారింపసాగెను.

లోకములో నెంత యబలలి ట్లేడ్చుచున్నారో, యెంతమంది సుందరుల కైహిక జీవనము కేవలము కుంభీపాక నరకము వలెఁ దోఁచుచున్నదో? యెందఱు స్త్రీల మానసిక వృత్తులు విధ్వస్తము లై పోయినవో యెవరు చెప్పఁగలరు? కర్మబద్ధులగు మానవులకిది యెంత మాత్రమును వ్యక్తము కాదు.

మృతుఁడైన భర్తను దలంచికొని [illegible] ముగఁ దోఁప వచ్చును. కాని ప్రేమ తత్త్వము నెఱింగిన వారు మాత్ర మట్లు తలంపఁ జాలరు. రమణీ మణులు తమ మనస్సు నే పురుషుని యధీనము గావింతురో యా పురుషుని వలన నుండి తమ మనస్సు మఱలించు కొనఁ జాలరు. వారికిఁ బతియే గతి. వారికిఁ బతి కంటె వేఱు దైవము లేదు. ఎవరు తమ మనస్సులను నిశ్చలములు సేసికొనఁ జాలరో, యెవరు కేవ లైహికానంత సుఖాపేక్ష గలవారో, యెవరు తమ పతులను మానవ సామాన్య బుద్ధితోఁ జూచుచుందురో, వారు రమణీ మణులు కాఁజాలరు. కేవలము స్త్రీ సామాన్యలు. వారి ప్రసక్తి మన కక్కఱ లేదు. ఎవరు విషయ సుఖ పరాయణులో యెవరు సదాచారము నం దశక్తులో, యెవరు ధర్మ బాహ్యులో, యెవ రజ్ఞానులో, వారు వారిని గుఱించి ప్రశంసించెదరు.

యమున యట్టిది గాదు. ఆమె పతియే దైవ మని నమ్మి త్రికరణ శుద్ధిగఁ బూజించు నమ్మాయిక. పతి గతించినను [illegible] త్తి విశ్వాసములు నశింప లేదు. ప్రాణనాథుఁడు గతించినను నాతని మోహన రూపము [illegible] హృదయ దర్పణము నందుఁ బ్రతిఫలించుచునే యున్నది. అల్లారుముద్దుగఁ బెంచుకొనుచున్న కమలను జేతి కందించు నపుడు కలిగిన యా మహా దానంద మింకను మఱపు రాలేదు. ఆహా! ఆ స్థితి యెంత పవిత్రమైనది! ఎంత ఘన మైనది! ఎంత యానంద మయ మైనది! ఆ స్థితి మఱల నమకూరునా? సరసంపు వచనముల నాలకించుటచే దరహాసాంచిత మైన యా భర్తృ ముఖ మండలమును జూచి యానందించు భాగ్యము మఱల ల

ఖించునా! ఆనంద పరీత హృదయుఁడైన నాథునిచేఁ "ప్రియా!" యని సంబోధింపఁ బడు మహా భాగ్యము మఱలఁ జేకూరునా? కలలోని వార్త. ఇఁక నా యదృష్టము కలుగఁ బోదు. ఆనంద పరీతము లగు నా దినములు మహా కాల ప్రవాహమునం బడి యెటకో కొట్టుకొని పోయినవి. ఆ యనిందిత సుఖారామము భస్మీభూతమైనది.

కష్టా! ఎంత కష్టము! ఈ కష్టమునకు సాటి లేదు. అనిర్వాచ్యము. [illegible] ధైకవేద్యము. మే మింత కం[illegible] మృత[illegible] ప్రియ నాథుని ముఖ మండలము హృదయాదర్శమునఁ బ్రతిఫలించి నపుడు;— నాతని సరస సంభాషణము స్మృతిపథము నధిగమించు నపుడు విషాదానలముచే మానసారామ మెట్లు దగ్ధమై పోవునో, యాతని ప్రేమాదరములు— నా యభీష్ట నిర్వాణము— నా నిఖిల సాంసారిక సౌఖ్యములును దలంపునకు వచ్చునపు డెట్లు కడఁపు చెరువై పోవునో, యెట్లా ప్రపంచ మంతయు నంధకార బంధురమై పోవునో యనుభవించిన వారే చెప్పవలెను.

యమున కా విచార మంత కంతకధిక మై పోయెను. రమణీ మణి యగు యమున యా విచారమును సహింప లేక మూర్ఛిత యై పడి పోయెను. అప్పు డా యింట నిం కెవ్వరును లేరు. యమునను విచా రోప శమనము గావించి ప్రబోధించు వా రెవ్వరు? ఆమె యట్లే పడి యుండెను.

ఆ యింటి దొడ్డిలో నాలు గైదు కొబ్బరి చెట్లుండెను. అం దొకటి ప్రక్క నున్న సూర్యాజీ యను వాని పర్ణ కుటీరము మీఁదికి వంగి యుండెను. అక్కతన నయ్యవసరమున [illegible] యు వశమున నొ[illegible] నారికేళ ఫల మ[illegible] బడి యము[illegible] కింత స్మృతిఁ గలిగించెను. ఇంతలో నా యింటి నుండి యేవో దూషణ వాక్యములు గూడ విన వచ్చెను. ఈ ధ్వనిచే యమునకు సంపూర్ణ స్మృతి కలిగెను. ఆమె విస్మిత యై లేచి కూర్చుండెను.

ఇంత వట్టి కిట్లు పలు తడవ లా చెట్టు కాయ లా యింటి పైఁ బడి యుండెను. కాని యెప్పుడును సూర్యాజీ యను నా యాపన్నుఁడు యమునను దూషించి యుండ లేదు. ఇప్పు డింతగా దూషించుటకు యమునకుఁ గారణము గోచరము కాలేదు. ఆమె మారు మా టాడక యచ్చోటు పాటు

తో నట నుండి కదలి వీధి లోనికి వచ్చెను.

యమున వీధి లోనికి వచ్చు నప్పటికి శారద సరోజిని కమలయు నటఁ బ్రత్యక్షమైరి. ఇట సూర్యాజీ లోపలఁ దన కేరును బ్రత్యుత్తర మీయమి నతి రుష్టుఁడై వీధి లోనికి వచ్చెను. వచ్చి చూడఁగా నట వానికి యమున కమల శారద సరోజినియుఁ గాన్పించిరి. అంత వాని దుర్భాషలు హెచ్చెను.

ఆ కేకలను విని యిరుగు పొరుగు వారందఱును వచ్చిరి. యమున వారెల్లరకును సంగతి యంతయుఁ జెప్పెను.

...ని సూర్యాజీకిఁ బ్ర... ...మును వ్యా...కము ...అదియుఁ ... వచ్చ... నొకరు కోపముతో నొకర సూయతో నొకరు మృదువుగ నొకరు మెల్లగ నిష్ఠెల్లను ననేక విధముల సూర్యాజీని మందలించిరి. యమున మాట్లాడ కుండుట, చూడ వచ్చిన వారు మందలించుట యరసి సూర్యాజీ యతి రుష్టుఁడై విన రాని దుర్భాషల నాడి యాడి తుదకు " యమునా! రెండు దినములలో నా చెట్టు కొట్టింప వేని నీ యిల్లు తగులఁ బెట్టెద " నని యెను. అచటి వారెల్లరును సూర్యాజీపై మండిరి. ఇంతలో " సూర్యాజీ! ప్రాణములపై నాశ లేదా? " యను గంభీర వచనము వారికి విన వచ్చెను. చూడఁగా నారక్తనేత్రుఁడై మండి పడుచు నేసాజీ యటకు వచ్చు చుండెను. ఆతనిం జూచి సూర్యాజీ యతి భయంబున నింటిలో దూరెను. యమునకు ధైర్యము చెప్పి యేసాజీ యటకో పోయెను. ఇరుగు పొరుగు వారెల్లరు నిజ నివాసముల కరిగిరి.

ఇప్పటి సూర్యాజీ ధార్ష్ట్యమునకు గారణ మింటిపై గొబ్బరి పండు పడుట యే యని మా చదువరులు తలంచు కొనరాదు. దాని కింకొక ప్రబల కారణ మున్నది.

నేఁటి ...య...దయమున ... స్నా...మై పుష్కరిణి ...యున్నపు డింట నొంటిగ వాకిట నున్న యువ్యేలలో గూరుచుండి కమల యేదో పుస్తకమును జదువు కొను చుండఁగా నా సమయమున సూర్యాజీ యట నుపస్థితుం డయ్యెను. కాని యాతని రాక కమల కయిష్టమై యుండెను. సూర్యాజీ జూదరి యనియు సురాపానము సేయు వాఁ డనియు దొంగల గుంపులోఁ జేరి యున్నాఁ డనియు నామె విని యుండెను. అక్కతన నామె సూర్యాజీని జూచి తిరస్కారముతో " నేల వచ్చితి? " వని యడిగెను.

సూర్యాజీ కమల యొక్కతెయే యింట నుండు నెప్పుడు తటస్థించునో యని మొగము చూచుచు యమున తటాకము నకుఁ బోవుటఁ జూచి యప్పు డా యింటఁ బ్రవేశించెను. ఇంత వఱకు సూర్యాజీ కమలకుఁ దన వాంఛితమును వ్యక్తము సేయుటెట్లో యని యూహించుచుండెను. ఇపుడు కమల ప్రశ్నమునకుఁ దన కోరికఁ దెలుపుటయే ప్రత్యుత్తర మని భావించి యిట్లు చెప్పెను.

"కమలా! నీ కొఱకు చిన్ని విన్నపమును గావించుకొన వలెనని చాలఁ గాలము నుండి తలంచికొని యుంటిని. ఒంటి పాటున నీ దివ్య దర్శన మెప్పుడు సమకూరునో యని కని పెట్టుకొని యుంటిని. నేఁటి కది సమకూరినది. ఓ రమణీమణీ! నిన్ను నేను సంపూర్ణముగఁ బ్రేమించి యుంటిని. నీ కన్న నా కికఁ బ్రపంచమున సుఖ దాయకమైన వస్తువు లే దనియు, నీవే నా ప్రాణమునకుఁ బ్రాణమ వనియుఁ దలంచి యుంటిని. నీవు గూడ నన్ను బ్రేమించి నా జన్మము సాఫల్యము జేయుము. కమలా! చూడు. నీకును నాకు నన్ని విషయముల సామ్యమున్నది. ఇరువురము నైశ్వర్యము నందు సములము. ఇరుగు పొరుగు వారము. దాంపత్యమున కనురూపమగు వయస్సున నున్నారము. ఎందును మనకు వ్యత్యాసము లేదు"

ఈ మాటల నాలకించి నపుడు కమల హృదయము జల్లు మనియెను. ఆమె చేత నున్న పుస్తకము క్రిందఁ బడి పోయెను. అప్పుడు వా రిరువురకు నిట్లు సంభాషణము జరిగెను.

"సూర్యాజీ! నీ యభిప్రాయము నెఱవేఱదు"

"ఏల?"

"నీ యాత్మ బంధువులు దీని కంగీకరింపరు"

"నా కాత్మ బం[illegible] నొక్కఁడకే గ[illegible]"

"సూర్యా[illegible] మృత్యు కామిని తన గృధ్ర బాహు బంధము నుండి నన్ను బెండ్లి యాడుటకు నిన్నిటకు రా నిచ్చునా?"

ఈ మాట కమల పలికిన తోడనే సూర్యాజీ తలపైఁ బిడుగు పడినట్లయ్యెను. ఆతఁడు కమలను సంపూర్ణముగఁ బ్రేమించి యుండుట యథార్థము. "కమల నన్ను బెండ్లి యాడినచో నామెకుఁ జరణ సేవ గావించెద" నని యాతఁ డనుకొను చుండెను. కాని కమల తన యెడలఁ బ్రణయిని యై యున్నదో లేదో నిశ

య మాత్రఁ డెఱుఁగఁడు. సూర్యాజీ కంటఁ బడినచోఁ గమల తన దృష్టులను మఱలించుకొను చుండెడిది. అది చూచి కమల తన యందుఁ బ్రేమ కలిగి యున్న దనియుఁ, దనపైఁ బ్రసరించి తిరిగి యంతలో మఱలు నా చూపులు ప్రేమ భరితములే యనియుఁ, గాని కమల ముగ్ధా సులభమగు లజ్జచే నా చూపులు మరలించు కొను చున్న దనియు నాతఁ డా చూపుల కర్థము చేసికొను చుండెను. అట్టి యర్థము చేసి కొని యా యజ్ఞానాంధుఁ డానంద సాగరమున నడుగంట మునిగి పోవు చుండెను. రూప రాశి యగు కమల తన కర్థాంగి యైనచో నిఁకఁ బ్రపంచమునఁ దన ప్రయత్నము నెవ్వరు విఫలము సేయఁ జాలరనియు, సౌఖ్యమున దిల్లీశ్వరుఁ డైనఁ దనకు సాటికాఁ జాలఁ డనియు నాతఁ డనుకొను చుండెను. మృణాల నాళ సన్నిభము లగు నామె బాహువులచే గాఢముగ బంధింపఁ బడి యనురాగ భరితము లగు నామె యపాంగ వీక్షణముల యందలి మాధుర్యమును గ్రోలుచుఁ గాలము నిమిష మాత్రమునఁ గడపి వైచెద నని యాతఁడు తలంచు చుండెను. కేవల మొక వ్యక్తి భావనా బలంబున సుఖసౌధ మెంత వఱ కధిరోహింపఁ గలుగునో యాతఁ డంత వఱకుఁ బోయెను. కాని యధిరోహించిన కొలఁది మనోహర మై యున్న యా సుఖసౌధము హఠాత్తుగఁ గూలి పోయినది. అనుమిష ప్రవర్ధమానము లగు నాతని యాశా లతికలు విచ్ఛిన్నము లై పోయినవి. అపార మగు నాతని యానంద సాగరము మందర ఘూర్ణితాంబు రాశి వలె సంక్షుభిత మై పోయినది. ఈ స్వప్నభంగము వలనను, నాశాభంగము వలనను నతి క్రుద్ధుఁ డై “ సరే. ఈ మాటయే జ్ఞాపక ముంచుకొను ” మని సూర్యాజీ శర వేగమున వెడలి పోయెను. ఇప్పటి సూర్యాజీ ధౌర్త్యమునకు ముఖ్య కారణ మిది. చదువరీ! ముం దే మగు నని మ మ్మడుగకుము. ఎవరు చెప్పఁ గలరు? భవితవ్యము దుర్గ్రాహ్యము. దురూహ్యము.

పంచమ ప్రకరణము.

రెండు జాముల రాత్రి వేళ జగమంతయు గాఢ సుషుప్తిం దవిలి యున్నపుడు దేవీ గ్రామ పరిసరమునఁ గల మహారణ్యము నందలి యిరుకు త్రోవ యం దొకచో నెవరో యిరువురు మనుష్యు లేదో పని చేయు చుండిరి. వా రేమేమో మెల్లగ మాట్లాడుకొను చుండిరి. బాగుగఁ బరికించి చూడఁగా నే కారణము వలననో వా రా పనినిఁ గడు తొందరగఁ జేయు చున్నట్లు తోఁచు చున్నది. నిశీథ సమయమున వా రీ మహారణ్యమున నుండుటకుఁ గారణ మేమో తెలియ వచ్చుట లేదు.

మహారణ్యము లతిభయంకరము లని విందుము. కాని వా రెంత మాత్రమును భయోపహతులైనట్లు తోఁపదు. వారు చేయు చున్న పనియందుఁ దన్మయులై యుండుట చే భయ మెఱుంగ కున్న వారో, సహజముగ నిర్భీక చిత్తులో తెలియదు గాని యరణ్య సంచారము నందు వారికిఁ జిర పరిచయ మున్నట్లు తోఁచు చున్నది. వారు చేయు చున్న పని యింకను ముగియ లేదు. ఇంకను జేయుచునే యుండిరి. ఇంతలో "నెవరు వా" రను నొక గంభీర భాషణము వారికి విన వచ్చెను. ఆ గంభీర ధ్వని కులికి పడి తల లెత్తి చూడ నా నక్షత్ర కాంతిలో నొక యాశ్వికుఁడును వెనుక మఱికొందఱు మనుష్యులును వారికిఁ గాన్పించిరి. వెంటనే వారు ప్రత్యుత్తర మీయక యా సాంద్రారణ్యమునం బడి యదృశ్యులైరి. [illegible]ను "పాదువ్రుఁడు, న[illegible]ర వాక్యములచే నా వనము ప్రతిశబ్దించెను. అప్పు డాశ్వికుఁ డత్యాత్రముతో నశ్వము నవరోహించి ముందునకు వచ్చి చూచి "యిట నొక మంచ మున్న" దని వెనుక వారికిఁ జెప్పెను. అంత వా రందఱు నా మంచము చుట్టు మూఁగిరి. చేతితోఁ దాకి చూచి వా రా మంచము పై నొక వ్యక్తి త్రాళ్లతోఁ గట్టఁ బడి యుండుటం జూచి నెమ్మదిగ నా కట్లను విప్పి వైచిరి. ఆశ్వికుఁడు ముఖము వంకఁ బరికించి "నోట గుడ్డలు క్రుక్కి" రని తీసి పార వైచెను. కాని యా వ్యక్తి మాట్లాడ లేదు. కదల లేదు.

ఇంతలో "ఢా" మ్మని యొక తుపాకి ప్రేలెను. ఆ ధ్వనికి వనమంతయుఁ బ్రతిశబ్దించెను. అందఱు ను

లికి పడిరి. వ్యాఘ్రాది హింస్ర పశువులు బొబ్బ రించెను. "హా" యను నార్త నాద మొకటి విన వచ్చెను. మంచము పైఁ బడి యున్న వ్యక్తి కళవళ పడుచు లేచి కూర్చుండెను. కాని ఆ కేకవేసిన వ్యక్తి దెసకుఁ జూడ లేదు. భయాతిరేకము వలన నా వ్యక్తి మూర్ఛిల్లి పడి పోయెను.

తుపాకి ధ్వని వినఁబడినతోడనే యాశ్వికుఁ డాశ్చర్యముతో వెనుదిరిగి చూడఁగా నట నొకఁడు కూర్చుండి యుండెను. ఆతనిం దడవుచు నేల కూర్చుంటివని యాశ్వికుఁ డడిగెను.

"మామా! తుపాకిఁ గాల్చుటకుఁ గూర్చుంటిని"

"నీవేనా తుపాకిఁ గాల్చితివి?"

"ఔను"

"ఏల?"

"సమీపమున నొక గుల్మాంతరము నుండి "యరరే" యను మాట మెల్లగ విన వచ్చెను. అక్కడనఁ బలాయితులైన వారిలో నొకఁ డుందున్నాఁడని తలంచి తుపాకిఁ గాల్చితిని"

""హా" యను నార్త ధ్వని విన వచ్చినది. వా డందుఁ బడి యుండ వచ్చును"

అని యాశ్వికుఁడు వెంట నున్న వారిలోఁ గొందఱిం బోయి చూచి రమ్మని యాజ్ఞాపించెను. ఆశ్వికుని యాజ్ఞాప్రకారము ముగ్గురు బయలు దేరిరి. వారి చేతుల యందు దతి నిశితము లగు భల్లము లున్నవి. వారా భల్లములతో డొంకలలోఁ బొడుచు కొనుచుఁ గొంత దూరము పోవు నప్పటి కొకని బల్లెమున కొక మెత్తని పదార్థము తగిలెను. వెంటనే వాఁడు "దొంగ దొరికె" నని కేక వైచెను. ఆ మాట విని సంతోషముతో మఱి యొకఁ డింకొక డొంకపైఁ బొడువ నందుండి "హాహా" యను నాక్రందనధ్వని బయల్వెడలెను. అది విని మూఁడవవాఁడు నా డొంకపైఁ బొడువ హీనస్వరము విన వచ్చెను. ఈసందర్భమున మంచముపైఁ బడియున్న వ్యక్తి మఱల లేచికూర్చుండి రోదనము సేయ నారంభించెను. ఆరోదన ధ్వని వలన నావ్యక్తి స్త్రీయని విస్పష్టమగుచుండెను.

ఆశ్వికుఁడామె రోదనము నాలకించి సందేహముతోఁ 'కమలా!' యని పలుకరించెను. ఆయబల నిజముగఁ గమలయే. కమలయు నాశ్వికుని మాట సవ్వడినిబట్టి గ్రహించి దుఃఖాతిరేకముచే గద్గదిక నొంది మాట్లాడఁ జాలక పోయెను. ఇంతలో నొకఁడు చెకుముకి రాయివలన నగ్నిఁ బుట్టించి యు

టనున్న రెండు టార్చిల కంటించి వె లుఁగు గలుగఁ జేసెను. ఆ వెలుఁగు లో నందఱి మొగములును విస్పష్టము గఁ గాన్పించెను. ఆశ్వికుఁడే రాజీ తండ్రి యగు నారాయణరావు. తుపాకిఁ గాల్చిన యువకుఁడే రాజీకి మేనమామ యగు భాస్కరరావు. తక్కిన వారు పరిచారకులు.

నారాయణరావు వేదో పనిమీఁద మేనల్లునితోడను బరిజనులతోడను నహమ్మదాబాదు నగరమున కరిగి వచ్చుచుండెను. భాగ్యవశమునఁ గమల నారాయణరావుని కంటఁబడి రక్షిత యయ్యెను. "మహాత్మా! నా యదృష్టవశమున మీ రీ మార్గమున వచ్చుట తటస్థించినది. లేకున్న నా గతి యేమై యుండునో" యని కమల విచారింపసాగెను.

నారాయణరావునకుఁ గూడ విషాదము కలిగెను. తండ్రి లేని బిడ్డ ల్లిచే నల్లారు ముద్దుగఁ బెంచ ...ది. ...కుటుంబ... నడి... పాం... విద్యావతి జూచి ×

పు "కమలా! విచారింపకుము. నా పుణ్య వశమున మహాపత్సముద్రమున మునుఁగనున్న నిన్ను సంరక్షించుట తటస్థించినది. నిన్ను గాపాడుట నా ప్రాణమును గాపాడుకొనుట. భవాని కరుణచేఁ దస్కరులు హతులైపోయిరి. ఇఁక నీ కేమియు భయము లే" దని యూరడించెను.

ఇంతలోఁ బరిజనులు కొందఱు దీపము కంపలను వెలిగించి డొంకలలోఁ జూడఁగా మృతులైయున్న తస్కరులు మహమ్మదీయులై యుండిరి. అది చూచి నారాయణరావు విస్మితుఁడై "కమలా! నీ వెట్లు దొంగిలింపఁ బడితివో. మహమ్మదీయు హ... చిరో, ... క్షించె...

కమలను మహమ్మదీయులు హరించుటకుఁ గారణము కమల రూపరాశి యగుటయే యని నారాయణరావు భావించెను. ఈ భావనను గొట్టివేయుటకు వీలులేదు. అప్పుడు హిందూ సుందరుల కిట్టి పాట్లు తఱచుగఁ దటస్థించుచుండెడివి. ఆ పాడుకాలములో నెందఱు హైంగవాంగనామణులు మహమ్మదీయులచే మానమును గోల్పోయిరో, యెందరు ప్రాణములను గోలుపోయిరో, యెంగరు మహమ్మదీయుల యిండ్ల దాసీలైపోయిరో, యెన్ని హిందూ కుటుంబములు విచ్ఛిన్నములై పోయినవో, యెందరు హిందూ యూవన
ఐహిక జీవితములు విధ్వస్తములై
గు తలిదండ్రుల హృదయఫలకములు సహస్రధావిదారితములై పోయినవో యెవరు చెప్పఁగలరు? ఎన్ని యుద్ధములు బరిగినవో, యెన్ని హిందూ సంస్థానము లడుగంటి పోయినవో, పవిత్రమగు హిందూదేశ మెంత సంక్షుభితమైపోయినదో యెవరు చెప్పఁగలరు? చరిత్రకారులు వ్రాయలేక విసిగిపోయినారు.

కమల కొఱకు యమున మున్నగువారు విచారించుచుందురనియు నానిశీథ సమయమున నా యరణ్యమున నిఁక నుండవలసిన పనిలేదనియుఁ దలంచి వారందఱు నట నుండి బయలుదేరిరి. నారాయణరాయని బలవంతము వలన సుకుమారియగు కమల నారాయణరాయని యశ్వము నెక్కి బయలుదేరెను.

వ ప్రకరణము.

నందింపుఁడు. తస్కరులకును ముఖ్యము
విరహిణులకును నిది యత్యంత చిం
ు. దీనివలన ననేకు లానందిం
గాని యా యనేకుల యా
యనుభవించు
నుండఁ జా

గుతించి
గేవ

ల పక్షప్రాబల్యమును గుఱించి యోచించెదరా? మా యభిప్రాయమును మీకు దెలియఁగోరకుఁడు. అది మీ కుపకరింపదు. చంద్రోదయమువలన మేము కష్టమును సుఖమును గూడ ననుభవించుచున్నారము. మా యనుభవమునకు భిన్నముగ మేము చెప్పఁజాలము. మా యభిప్రాయముతో మీరేకీభవించిన సరియే. లేకున్న మీరు మోహప్రభావము నెఱుంగనివారనుట నిశ్చయము. ఇట్లనుటచే మేము మిమ్ములను విరాగులుగా భావించితిమని తలంపవలదు. అది వేఱువిషయము.

వెన్నెలవలనఁ గష్టమా సుఖమా యను ప్రశ్నమునకు మేమీ సందర్భమున సుఖమనియే చెప్పెదము. వెన్నెల లేకున్నఁ గ్రూరజంతు సంతానమున కాకరమగు నీ సాంద్ర మహారణ్యమున సంచరించుట యెంతకష్టము! వెన్నెలవలనఁగలుగు సౌఖ్యమిపుడు నారాయణరాయాదులకు బాగుగఁదెలియును. ఇంతవఱకును వారు గాఢాంధకారబంధురమగు నా మహారణ్యమునఁ జాలఁగష్టముతోఁ బ్రయాణము సేసిరి. ఇప్పు డంధకారములోఁగూడ వారి కష్టమును బటాపంచలై పోయినది. వారి హృదయకహ్లారములు వికసించినవి. ఈ మార్పంతయుఁ గేవలము కమల దొరకుటవలననే జరిగినదని సిద్ధాంతము సేయుటకు వలనుపడదు. కమల దొరకుటవలనఁ గలిగినయానందమును, జంద్రోదయ మగుటవలనఁ గలిగిన యానందమును బరస్పర విజాతీయములు. ఆ రెండింటి సమ్మేళనము వలనను వారత్యంత సౌఖ్యవంతులైరి.

ఈ మహదానందమునకుఁ దోడుగ మఱియొక ప్రస్తావనలోఁ బ్రవృత్తులై యుండుటచే వారపుడు మహారణ్యమునఁ బ్రయాణముసేయుచున్న సంగతినే యెఱుంగరు. వారట్లే నడచుచుండిరి. కాని యింతలో గుఱ్ఱపుడెక్కల టక టక ధ్వనులు వారికి వినవచ్చెను. వారి నిశ్చలత్వమునకు భంగముకలిగెను. "ఎవరో కొందఱు రౌతు లతిరభసమున నీదారినివచ్చుచున్నారు. జాగ్రత్తగనుండుఁడని నారాయణరావు తోడివారిని బ్రబోధించెను. వెంటనే కమలను వెనుకకుఁబెట్టి భాస్కరరావును మఱికొందఱు పరిచారకులును ముందునకు వచ్చినిలిచిరి. అందఱును దమ తమ యాయుధములను యథారీతినుంచుకొని యవసరమైనఁ బోరాడుటకు సిద్ధముగ నిలువఁబడిరి.

గుఱ్ఱపుడెక్కల ధ్వని యంత కంతకు సమీపమున వినవచ్చుచుండెను. కాని వారెవ్వరు నధరస్పందమైనఁ జేయ

క నిలిచియుండిరి. కమలకాంక్షోభనము కలిగెను. "ఆ యాశ్వికు లెవరో, ఎం దులకీయర్ధరాత్రమున నీమహారణ్యమున సంచరించుచున్నారో, ఇప్పుడేమగునో" యని యామె కళవళపడసాగెను. ఇం తకు ముందొక గడియక్రిందట మహా పత్సముద్రమునంబడి కొట్టుకొనిపోవుచు దైవవశమున రక్షితయై యున్నదగుట చే నామె భయాతిరేకముచే వడఁకి పోవుచుండెను.

ఇంతలో నాశ్వికులు సమీపించిరి. నారాయణరాయాదులు నాశ్వికులుఁ బ రస్పరముఁ జూచికొనిరి. ఆశ్వికులు త మలోఁ దామేదో గొణఁగుకొనసాగిరి. వారు పూర్వాభిముఖులై యుండుటచే నారాయణరాయాదుల ముఖములు వా రికి స్పష్టముగ గోచరింపలేదు. కాని వారిముఖము లావిమలచంద్రికలో నా రాయణరాయాదులకు స్పష్టముగఁ గా న్పించెను. వెంటనే నారాయణరావు ను భాస్కరరావును గూడ నొక్కమా టుగ "నేసాజీ!" యని పిలిచిరి.

ఈ మాట నాలకించి కమలయు నా శ్వికులును విస్మితులైరి. కాని యా విస్మయమంతలోఁ దొలఁగిపోయెను. ఆ శ్వికులలోనగ్రేసరుఁడై యున్న యాతఁడు నిజముగ నేసాజీయే. తక్కినవారాత ని సహచరులు. "తండ్రీ! కమలనె వరో హరించిరి. మేము వెదకుటకు బోవుచున్నార" మని యేసాజీ య నెను. ఈమాట వినుటతోడనే కమ ల హృదయము జల్లుమనియెను. మే ను పులకరించెను. కనుఁగొలుకులనుం డి యశ్రువు లురలఁజొచ్చెను. నారా యణరావు సుతుని సత్వరయత్నమునకు సంతసించి "యేసాజీ! కమల మాకు దొరకిన" దని యుచ్చైస్స్వరముతోఁ బలికెను. వెంటనే యాశ్వికసంఘము నుండి "దొరకినదా? ఏదీ?" యను మాటలతోఁ బెద్దకోలాహల మారంభ మయ్యెను.

ఆనందపరీతమగు నాకోలాహలముచే వనమంతయుఁ బ్రకంపితమయ్యెను. క మల హృదయమున నప్పుడానందమో, సంభ్రమమో మఱేమో యుదయించె ను. తాము కమలను రక్షించితిమిగ దా యని నారాయణరాయాదుల కొ కింత గర్వముకలిగెను. ఏసాజీకిఁ గమ ల నొకమాఱు చూడవలెనని తొంద ర గలిగెను.

ఆతఁడిఁక నట నిలువలేక "కమల యెటనున్న" దని గుఱ్ఱమును దిగివచ్చి వెదకసాగెను. అంత భాస్కరరా వాత ని నామెచెంతకుఁ దీసికొనిపోవ గద్గద స్వరముతోఁ గమలా! యని పిలిచెను. పాపమాతనిఁ జూడఁగనే కమల హా యు

ని దుఃఖింపసాగెను. ఘోర విపత్సము ద్రమున మునిఁగిపోయిన వారికిని నాప త్తులనుండి రక్షితులైనవారికిని బంధువులను లేక యాప్తులను జూడఁగనే మఱల విచారము గలుగును. ఇది ప్రకృతిధర్మము. ముగ్ధయగు కమల మాత్ర మీప్రకృతిధర్మమునకు లోను గాకుండఁగలదా?

“కమలా! నీవు తస్కరుల చేఁజిక్కితివని తెలియఁగనే నాచెలికాండ్ర నందఱ నన్నిదిక్కులకు నిన్ను వెదకఁబంపితిని. మా యదృష్టవశమున దొరకితి” వని యేసాజీ యనెను. ఆతనికిఁ బ్రత్యుత్తరముగఁ గమల యేమో చెప్పఁబోయెను గాని యింతలో నారాయణరాయఁ డేసాజీని బిలిచి “నీ విట నిఁక జాగుసేయుకుము. త్వరగ గ్రామము నకుఁబోయి యమున కీయానందవార్త నెఱింగింపు” మని యాజ్ఞాపించెను.

తల్లిమాటవినినతోడనే కమలకు మఱల విచారమతిశయించెను. ఆ ప్రియ జనయిత్రి, యాపరమపూజ్య, యా ప్రేమస్వరూపిణి, తనకొఱకెంత విలపించుచున్నదో, యేమిసేయుటకు సాహసించుచున్నదో, యని యామె కళవళపడసాగెను. కాని సిత్రనావతి నేసాజీమఱల గుఱ్ఱము నారోహించిన తరువాత నామె విచారమొకింత యుపశమిల్లెను.

ఏసాజీ గుఱ్ఱము నెక్కి కదలుటతోడనే యందఱును బయలుదేరిరి. ఏసాజీ కళ్లెమునడలించి గుఱ్ఱమునుడాయించెను. వెంటనే యా యశ్వరాజము ఝుంఝామారుతోద్ధూతమగు దూదివలె నా యరణ్యమధ్యమున నాజ్యోత్స్నా ప్రకాశములో శరవేగమున పీ గ్రామమువంకఁ బరువెత్తసాగెను.

సప్తమ ప్రకరణము.

ఏసాజీ రాకమున్ను గ్రామములోని కొంతకథ నిటఁజెప్పవలసియున్నది.

నేఁటిరాత్రి జామున్నర యైన తరువాతఁ బుష్కరిణీతీరమున నొకటి రెండు కుక్కలు దిక్కటాహములు బ్రద్దలగునట్లు అవసాగెను. భీషణములగు నా యఱపులు [illegible] ప్రాకారవకుళశాఖలపై గాఢసుషుప్తిం దవిలియున్న శకుంత సందోహ ములికిపడి లేచి యా గాఢాంధకారమున నిటునటుఁ బఱవసాగెను. ఆ సమీపమున నున్న యిండ్లలోని వారెల్లరు మేల్కాంచిరి.

యమునకుఁగూడ మెలఁకువ గలిగెనని మేము వేఱుగ వ్రాయవలసిన యా

వశ్యకత లేదు. ఇంతరాత్రి వేళ గుక్క లిట్లు మొఱుగుటకుఁ గతిమేమోయని యమున లేచిచూడఁగా వీధితలుపు తెఱవఁబడి యుండెను. కారణమరయ నాత్రముతో నటునిటుచూడఁగా మంచముతోఁగూడఁ గమల యామెకుఁ గాన్పింపలేదు. తోడనే యామెగుండె గుభాలుమనియెను. కమలనెవరో దొంగలెత్తికొని పోయిరని తలంచి యామె గొంతెత్తి యేడ్వసాగెను.

నాఁటి సాయంకాలము తన తనయునికి నామకరణమహోత్సవమునకు సోదరిని భాగినేయునిఁ బిలిచికొనివెళ్లుటకు యమున సోదరుఁడగు మాధవరావు దేవీగ్రామమునకొకకోసు దూరముగ నున్న స్వగ్రామమగు నారాయణపురము నుండి వచ్చియుండెను. ఆతఁడు నావసారాయందే శయనించెను. కుక్కల యఱపులవలన నొకింత మేల్కాంచియున్న యాతఁడు తనసోదరి రోదనము నాలకించి యులికిపడి లేచి సంగతియంతయువిని యొకింతతడవేమియుఁ దోఁపక నిర్విణ్ణుఁడై యుండెను.

ఇంతలో నిరుగుపొరుగు వారందఱును వచ్చిచేరిరి. శారద సరోజినియుఁ గూడ వచ్చిరి. ఏసాజీయును వచ్చెను. అందఱును సంగతియంతయుఁ దెలిసికొని మిగుల విచారింపసాగిరి. కొంద ఱ "అన్నా! ఎంత కష్టము వచ్చె" ననిరి. మఱికొంద ఱ "జేక నే" ముక్కనిరి. ఇంకొక కొందఱు "యమున భాగ్యము విధ్వంసమైపోయిన" దనిరి. ఒకకొందఱు "దేవుఁడు లేఁడు. ధర్మాధర్మములు లే" వనిరి. ఇంకనొక కొందఱు "దేవునకు దయాదాక్షిణ్యములు లే" వనిరి. ఎవరికిఁ దోఁచినట్లు వారు విచారింపసాగిరి. కాని యముననూరడింపఁ బ్రయత్నించిన వారొక్కరును లేరు.

ఏమని యూరడింతురు? "యమునా! నీ దౌర్భాగ్యమువలనఁ గమల నెవరో యపహరించుకొని పోయిరి. ఎంత విచారించినను బ్రయోజనము లేదు, ఇఁక నూరడిల్లు" మని యెట్టి కిరాతకులైన ననఁగలరా? యమున విచారింపకుండ నుండఁగలదా? మాత తన సంతతి మంగళముకొఱకు అహోరాత్రములు నిద్రాహారములు మానుమనిన మానును. తన ప్రాణములను త్యజింప వలసి వచ్చినను సంతోషముతోఁ త్యజించును. ప్రపంచమంతయుఁ దలక్రిందైనఁ గానిందు. మాతకుఁ దనసంతానము సుఖముగ జీవించియుండినఁ జాలును. దీనికంతకు ననితరసులభమును, నవ్యాజమును, నఖండమును, నగు నాప్రేమయే కారణము.

మాతతన సంతతి.

ఖముగలిగినను దనజన

చెపని మహదానందము

న జన్మపుంబరమావధి

వించి యప్పింగి

సంతతికెంతమా

మాత

త్మములగు

లైపోవును.

మైపోయిన

పోయినద

ద్రుష్టము

దన బ్రతుక

ర్థమునియు

సాగర

మా

ను

౫౦

ము, వారి నేసాజీమున్న గువా
కొనుటయు మఱల మేమిట వ
వసరము లేదు.


నిరపాయముగ దొరకిన దని
కులు దేరిన మోసాజీ తీ
గాకి తీరమును సమీపించి
ంగల నిలిచియున్న
యానందమును బ
ొరకిన " దని మే
యొక్క కేక వై
గారెల్లరు నులికి
చ్చి గుఱ్ఱమును
వది? ఎవరు హా
ున నడుగు జన
ోసకివచ్చి క
ము య
ంతము
ణరా
ినిని,
గావ

ల
ను
లే
ల
ంo

చుచుండెను. తల్లినింజూచి కమల "హా" యని తల్లిపైఁబడి విలపింపసాగెను. యమునయుఁ దనయను బిగ్గఁగౌఁగిలించుకొని విచారింపఁజొచ్చెను.

అప్పుడచటివారెల్లరును వారి చుట్టును జేరిరి. ఒకింతతడవునకు కమల తల్లి కౌఁగిటినుండివిడివడి శారదను సరోజినిని జెలిమికత్తెను గౌఁగిలించికొని విచారించెను. మేనమామనుజూచి కమల యెంతవిచారించినదో మేము చెప్పఁజాలము. అందఱు నామెను యమునను నూరడించిరి.

అంత యమున నారాయణరాయుని పాదముల నవిరళాశ్రుధారలతోఁ గడిగివైచెను. ఆమె యాతని ననేకవిధముల మ్రొక్కసాగెను. అనేకవిధములఁ గొనియాడసాగెను. మేమావివరమంతయుఁ జెప్పఁజాలము. అప్పుడట నానందసాగరము తరంగితమైపోయెను.



అష్టమ ప్రకరణము.

ప్రభాతంబయ్యెను. బాలరసాలవకుళశాఖలపైఁ గూయుచుండి శకుంతసందోహము మహఃకీర్తన మారంభించెను. రసాలకుసుమమంజరులపై నృత్యము సేయుచున్న షట్పదముల వ్యంగ్యగీతములాశకుంతకూజితములతో మిళితములై పోవుచుండెను. రసాలవకుళశాఖలనుండి యవరోహించి పుష్కరిణీకూలజలమ్ముల నవగాహనముగావించి సమీరకుమారుండచ్చటఁ గ్రీడించుచుండెను. ఆతని మృదులశరీరమునుండి సహకారవకుళకుసుమసౌరభము గుబులుకొనుచుండెను.

అప్పుడు సూర్యభగవానుఁ డుదయపర్వతమ్ము నధిరోహించెను. బాలభానుని నవీనారుణతేజఃపుంజమాచిత్రితదర్పణప్రతిమానమగు పుష్కరిణీజలమ్మునం బ్రతిఫలించి హరితపత్రసముదయభాసమానంబగు రసాలవకుళతరుషండములపై బంగరపూఁతఁబూసి గంభీరానంతనీలాకాశమును విరాజమానము సేయుచుండెను. ప్రాచ్యగిరిం బ్రాపించియున్న యా ప్రభాకరుని నవీనతేజస్సునందొక మహాశక్తి యిమిడియున్నది. ఆ మహాశక్తిచే మానవహృదయసీమలయందు నిర్మలానంతభక్తిభావంబుదితంబగుచున్నది. అక్కారణమువలననే ప్రభాతము భక్తిపరీతహృదయులగు భారతీయుల కీశ్వరప్రార్థనాసమయమైయున్నది.

నిర్మలమగు నా ప్రభాతసమయమున నెవరి మానసికవృత్తులు నిర్మలములు కాకుండును? అప్పుడాతోటాకమునం గొండఱు ద్విజులు తమ దేహములనుదిమ్ములనఱకు గోపనముగాకించికొని ప్రాగభిముఖులై, నిమీలితనేత్రులై, సంఘటితాంజలులై, భక్తితత్పరులై, వేదమంత్రములం బఠియించుచు సూర్యోపాసనముం గావించుచుండిరి. పవిత్రములగు నావేదమంత్రముల శ్రావ్యస్వరము లాశకుంతకూజితములలో లీనమైపోవుచుండెను. బాలభానుని యరుణకిరణములు ప్రసరించుటచే నీషద్రక్తిమములైయున్న కాసారతరంగములా ద్విజన్ముల వక్షస్థలములపైం దాండవమాడుచు వారి నఖండ బ్రహ్మానంద పరవశులంగావించుచుండెను.

అప్పుడు యమునయుంగమలయు మాధవరాయుండును, నారాయణ పురంబరుగుటకుం బ్రయాణమై నారాయణరావు శిరకేయింటికివచ్చిరి. అప్పుడు నారాయణరావు పూజామందిరమున భవానినర్చించుచుండెను. శారదయు సరోజినియు నచ్చటనేయుండిరి. యమునను న్నగువారా సంగతిం దెలిసి యటకరుదెంచిరి. వీరింగాంచి శారద యుచిత మర్యాదలంగావించి దేవీ ప్రసాదమును స్వీకరించుటకుం గూర్చుండుండని చెప్పెను. దేవీపీఠముచుట్టు నెనిమిది దీపికలు వెలుంగుచుండెను. మల్లికా పారిజాతాది కుసుమరాజములతోడను, గుంకుమాక్షతలతోడను బూజితయై వి[illegible]ల్లు నాథవాసీ విగ్రహమునకు యమునయుం గమలయు మాధవరాయుండును సభక్తికంబుగ మ్రొక్కి యట నాసీనులైరి.

ఇంతలోం బూజావిధానము పూర్తియయ్యెను. అంగఱును దేవీప్రసాదమును స్వీకరించిరి.

మాధవరావు— అన్నగారు! నేండు యమునను గమలను మాగ్రామము తీసికొని వెళ్లుచున్నాండను. సెలవునయ సేయవలెను.

నారా— అవశ్యముగం దీసికొనివెళ్లుండు. ఇంతకంటె నెప్పుడు?

మాధ— అంతయు మీయనుగ్రహము. మీరు కమలను రక్షింపకున్న నేమగును?

నారా— కమలను రక్షించుటకు నేనేమిశ్రమపడితిని? నేనునిమిత్తమాత్రుండను. అంతయుభవానియనుగ్రహము.

యమున— అన్నా! నీ యనుగ్రహవలన మేమింతవఱకు జీవించియున్నాము. మాభారమంతయు నీపైనున్నది.

నారా— యమునా! నీవు సత్పథసంచారిణివి. నీకేమి లోపమొదవును.

శార— యమునా! నీకును మాకును భేదమేమి! నీవు మా కుటుంబములోని దానవు కావా?

యమున— శారదా! మీరట్లు కరుణింపకున్న మాకు మనుగడ యెక్కడిది?

నారా— యమునా! ఇఁక నీ సంభాషణముతో నేమిలాభము? ప్రొద్దెక్కుచున్నది. అంతకంతకుఁ గష్టము మెండగును. శీఘ్రముగ బయలుదేరుఁడు.

మాధ— చిత్తము. మీసన్నిధినిఁ బాయఁజాలకున్నారము.

నారా— మీసౌహార్దమునకు సంతోషము. మాధవరాయా! నీతో ముఖ్యముగ నొకటి చెప్పవలసియున్నది. ఇప్పటి స్థితి బాగుగలేదు. కమల నిప్పుడిల్లు కదుపుట యంతమంచిదిగాదు. అయినను తప్పదు. ఆమెను వెంటనే యిటకంపివేయవలెను. నేనిట్లంటినని మఱియొకరీతిని భావింపవలదు.

మాధ— ఏలభావించెదను! మీయాజ్ఞప్రకారము వర్తించెద.

ఈ సంభాషణ మైనపిదప యమునయుఁ గమలయు మాధవరాయఁడు నారాయణరాయనియొద్దను, శారదయొద్దను సెలవుగైకొని సరోజినితోడను నేసాజీ భాస్కరులతోడను జెప్పియటనుండి కదలిరి. వారిని విడువలేక తప్పని పనియగుటచే నెట్లోసహించి కొంతసాగనంపి వారు వెనుకకుమరలిరి. నారాయణరావు వారికొక పరిచారకుని సాయమిచ్చిపంపెను. వారొకరికొకరు కన్పడుచున్నంతవరకుఁ జరుగుచ[illegible]చ కొనుచు[illegible]

నవమ ప్రకరణము.

మనమిప్పుడొకతడవు నారాయణరావుశిరకే యింటికిఁబోవలసియున్నది. ఆ చతుర్భూమికాసౌధరాజ మనవరతము లక్ష్మీ విహార స్థలమువలెఁ గలకలలాడుచుండును. కాని యిప్పుడా ప్రకాశమున కొకింతలోపముగలిగినది.

ఏల? ఆ ప్రాసాదరాజము వివిధానర్ఘ విచిత్రవస్తు సముదాయముచే నలంకరింపఁబడియేయున్నది. కాని గృహము కేవలవిచిత్రవస్తువులవలనఁ బ్రకాశింపఁజాలదు. రామణీయకత యుండదని మాయభిప్రాయముకాదు. వెన్నెలమనోరంజకమైనదే. సౌఖ్య కరమైనదే. కాని కానఁగాచినవెన్నెల యెట్టిదో కేవలవిచిత్రవస్తు భూషణము వలనఁగలిగిన ప్రాసాదరామణీయకతయునట్టిద. సం

తోషపరీతహృదయులగు మానవులు వసియింపని గృహారామణీయకతకు లోపమున్నది. ఈ భేదమల్పబుద్ధులకుఁ దెలియదు.

ఆమేడయందలి శారదసరోజినిముగ్ధగువా రొకింత విచారముతో నుండిరని మా చదువరు లింతవఱకే గ్రహించియుందురు. వారి విచారమునకు రమణీమణులగు యమునా కమలల వియోగమే కారణము. వా రన్యోన్యముఁ బ్రాణస్నేహితులని యిదివఱకే వ్యక్తమైనది. మహాదైశ్వర్య సంపన్నమగు నారాయణరాయని కుటుంబమునకును యమునా కమలలకు నంతయధికస్నేహమెట్లుకలిగెనని కొందఱకుఁ దోఁపవచ్చును. కాని యట్టివారెవరైన నున్నచో వారు స్నేహతత్త్వముఁ జక్కఁగ నెఱుంగనివారని మేము ఘంటాపథముగఁ జెప్పుచున్నారము. మేమీప్రకరణమున స్నేహతత్త్వమును వర్ణింపఁ దలంచినారము.

ఈ గ్రంథమునఁ గథాకల్పనము రమణీయముగ లేదనిగాని, కథ స్వల్పముగనున్నదనిగాని, కథాగమనము మందముగనున్నదనిగాని మాచదువరులు కోపించినచో మే మేమియు ననఁజాలము. గాని « లోకోభిన్నరుచి » యను సిద్ధాంతమును మేమత్యాదరముతో విశ్వసించుచున్నారము. అయినను నొకింతయోపిక వహించుటవలనఁ బ్రయోజనమున్నది. ఏమన? త్వరపడినఁ బొరబడుట నిశ్చయము.

స్నేహ మనునది పరమపవిత్రమగు నొక మహాశక్తి. జీవకోటియంతయు నీమహాశక్తికి లోఁబడియున్నది. లోకములో నెట్టైన దీనికి లోఁబడనివ్యక్తియున్నచో నది కేవలము కరచరణాద్యవయవములుఁగల రాతిబొమ్మయని చెప్పుటకు సందియము లేదు. ప్రపంచమందలి సకలదేశములలోని వారును దీనిని నిర్మల భక్తిభావముతో గౌరవించుచున్నారు. అవసరమైనఁ డీదివ్యశక్తికిఁ బ్రాణములను గూడ నొసంగుచున్నారు.

ఎవరి మానసికవృత్తు లభేదములై యుండునో వారీమహాశక్తివలనఁ బరస్పరము బంధింపఁబడుచున్నారు. స్నేహమునందలి పరమరహస్యమిదియే. దరిద్రసంపన్నభేదము, దేశభేదము, జాతిభేదము, మత భేదము, స్త్రీపురుష భేదము, వయోభేదము మున్నగు భేదములేక కేవల భావైక్యత వలననే ప్రపంచమంతయు దీనికి లోఁబడిపోవుచున్నది. ఈ భేదములను బరిగణించుట యవివేకము. అట్టివారి మస్తిష్కము మృణ్మయము.

కుచేలు నంతటి దరిద్రుఁడు గలఁడా? శ్రీకృష్ణు నంతటి సంపన్నుఁడు గలఁడా? వారిరువురును ప్రాణస్నేహితులు. రుక్మిణీరమణితోడి సరససల్లాపముల నుజ్జగించి గోపాలకృష్ణుఁడు కుచేలునిఁ బ్రత్యుత్థానము సేసి తీసికొనివచ్చి హంసతూలికా తల్పమున నుపవిష్టునిఁ గావించినాఁడు. అర్ఘ్యపాద్యములిచ్చినాఁడు. శ్రీచందన మలఁదినాఁడు. స్వయముగ సకలోపచారములను గావించినాఁడు. తనపట్టమహిషిచే వీవన వేయించినాఁడు. పెద్దప్రొద్దిష్టసంభాషణముగావించినాఁడు. మహదైశ్వర్యవంతునిఁ గావించినాఁడనుట మనకిట నప్రస్తుతమగుఁగాక. దీనికంతకును గారణమేమి? చిన్నప్పుడే వారి మానసికవృత్తు లైక్యమైనవి. ఆ యైక్యము క్రమక్రమముగ దృఢమైనది. అక్కతన శ్రీకృష్ణుఁడు తన యైశ్వర్యము నంతను మఱచి పోయినాఁడు.

శ్రీరామచంద్రుఁడు వానరులగు సుగ్రీవాంగదాంజనేయాదులకు స్నేహితుఁడు. ఉత్తమ క్షత్త్రియులగు యుధిష్ఠిరాది పాండవులు దాసీపుత్త్రుఁడగు విదురునితోఁ బరమస్నేహము గావించినారు. పవిత్ర బ్రాహ్మణుఁడు చాణక్యోపాధ్యాయుఁడు మౌర్యుండగు చంద్రగుప్తునకుఁ బ్రాణస్నేహితుఁడు. స్నేహ... మనినందులకు సంశయింపకుఁడు. ప్రేమ, గౌరవము, భక్తి, స్నేహము మున్నగునవి పర్యాయపదములు.

రాజాతోడరు మల్లుఁడును నగ్బరును విమతస్థులు. అందొకఁడు విగ్రహారాధకుఁడు. ఒకఁడు మానసికారాధకుఁడు. వారిరువురును స్నేహితులు. అనవరత గోహింసాపరతంత్రులగు తురక జాతియందుఁ బుట్టిన తాన్‌షహాకును సంతత గోసంరక్షణ పరతంత్రమగు హైందవ సద్బ్రాహ్మణ వంశమునం దవతరించిన యక్కన్న మాదన్నగార్లకును నత్యంతస్నేహము.

స్త్రీ పురుషుల స్నేహమును గుఱించి మేము వేఱుగ నుదాహరణముల నుజూపనక్కఱలేదు. సంసారసౌఖ్యము నెఱుంగని వారెవరు? ఇది యిట్లుండుగాక.

రావణ విభీషణులు సోదరులు. వారిరువురకును బద్ధవైరము. విభీషణుఁడు రావణ సంహారమునకు రామునిఁ బ్రోత్సహించినాఁడు. భరతుఁడు కైకేయి కనుంగుఁదనయుఁడు. అతఁడు తల్లియిష్టమునకు భిన్నముగ రాజ్యమును విడి... ముని కొఱకు నందిగ్రామమునఁ ...ంచినాఁడు. జయచంద్రుఁడు రా...సంయుక్తకు జనకుఁడే. వారిరువురకును బద్ధవైరము. ఔరంగజేబు పి

తృభ్రాతృ హంతకుఁడు. శివాజీ యౌరంగజేబును దిద్దిమ్మని నాట్యమాడించినాఁడు. ఆతని తనయుఁడు శంభాజీ యౌరంగజేబున కిష్టుఁడై యాతనితో విరోధించెను. ఈ యాత్మ బంధువుల యీ ప్రబల వైరమునకుఁ గారణమేమి? వారి మానసికవృత్తుల కేకీభావము కలుగలేదు. ఒక్కతల్లికిఁ బుట్టిన బిడ్డలెట్లు భిన్నరూపు లగుదురో యట్లే వారు భిన్నాభిప్రాయులైరి. అక్కతన వారికి స్నేహము గలుగలేదు.

ఈ రహస్యము నెఱింగినవారు నారాయణరాయని కుటుంబమునకును యమునా కమలలకును గలిగిన స్నేహభావమునుగుఱించి సందియముగాని, యాశ్చర్యమును గాని పొందఁజాలరు. యమునయుఁ గమలయు నారాయణపురమరుగఁ బయనమై వచ్చుట చూడఁగనే నారాయణరాయని కుటుంబమునందలి వారి హృదయములయందు—ముఖ్యముగ నేసాజీ శారదా సరోజినుల హృదయముల యందు వియోగవహ్ని యావిర్భవించెను. కాని యది వారికిఁ దెలియకుండఁగనే యావిర్భవించెను. తూలరాశింబడిన విస్ఫులింగము చూచుచుండఁగనే క్షణములో నెట్లువృద్ధియై తూలరాశినంతను దగ్ధముగావించునో యట్లే వారి హృదయసీమల నుద్భవించిన యా వియోగవహ్ని ప్రవృద్ధమై దహించివేయందొడంగెను. అక్కతన శారదా సరోజినులు నేసాజీయు దీనాననులై యుండిరి. పాపమా యమునా కమల లీ వియోగము వలన నెంత బాధ ననుభవించు చున్నారో!

దశమ ప్రకరణము.

భాస్కరరావునకిప్పు డిరువది రెండు సంవత్సరముల వయస్సు కలదు. ఆతని తండ్రి యొకవీరుఁడు. ఆతఁడు ధనవంతుఁడు కాకున్నను నాతని వీరత్వమునకు మెచ్చి నారాయణరావు శిరకే తన సోదరి నొసంగి మహావైభవముతోఁ బెండ్లి గావించెను. పెండ్లియైన కొలఁది దినములలో నా దంపతులకు భాస్కరరావు జన్మించెను. ఆదంపతులీ సిసువు నతిగారాబముతోఁ బెంచుకొనుచుండిరి.

ఇట్లుండ నాతఁడొకనాఁటి రాత్రి యాయూరిలోని చక్కఁదనమున ముద్దులు మూటగట్టునొక బీద బ్రాహ్మణుని యవివాహిత పుత్త్రికనొక మహమ్మదీయుఁడపహరించుకొని పోవుచుండం గాం

చి యత్యాగ్రహముతో వానిపై దుమికి ప్రాణావశిష్టుంగావించి యాయబలం గలిదంత్రుల కప్పగించెను. అంత నా మహమ్మదీయుఁ డప్పటికిఁ జేయునది లేక మెల్లో తననివాసముం జేరికొని యొకింత దేహదారుఢ్యము కలుగఁగనే తనతోడివారిం జేర్చికొని యొకనాఁటిరాత్రి యావీరుని యింటిపైఁబడి గాఢనిద్రం దవిలియున్నప్పుడు చిత్రవధం గావించి యాతని ప్రాణములం గొనెను. వెంటనే నారాయణరాయని భగిని పతివధామర్షితయై తన నాథుని కరవాలముంగొని యాఁడుసింగము వలె నామహమ్మదీయులపై కుఱికి తనపతిపైఁ బగబట్టిన యామొఱకుతురకకను సంహరించెను గాని తక్కినవారామెనుగూడ సంహరించి తమదారిం బోయిరి.

అప్పటికి భాస్కరరావు నాల్గుసంవత్సరముల వయస్సున నుండెను. అత్యంత దుఃఖకరమైన యీవార్త తెలియఁగనే నారాయణరావు మిగుల విచారించి భగినీభావుకుల కుత్తరక్రియలం గావించి పసిపాపయగు భాస్కరునిఁ దన యింట నిడుకొని తనయునితో సమముగఁ గడుఁ గారాబముతోఁ బెంచుచు నాపాపని చిన్నియాస్తినిఁగూడఁ గాపాడెను.

భాస్కరుఁడును మేనత్తమేనమామలకుఁ గడువిధేయుఁడై తన మేనమఱది యగు నేసాజీతోఁ గలసిమెలసి విద్యలా బోధకుఁడై, తండ్రియంతటివీరుఁడై, సుగుణరత్నాకరుఁడై నేఁడు వివాహ గ్యమగు వయస్సు గలవాఁడ నారాయణరాయని య సరోజినియు, భాస్కరుఁడు, వివాహయోగ్యులై యుండిరి. రదానారాయణు లింతవఱకు వారి హములంగుఱించి యేమియు నాలోచ ముఁ గావించియుండలేదు. నారాయణరాయని విషయము చెప్పఁజాలముగాని సరోజినికిఁ బెండ్లియీడు వచ్చినదని శారద గ్రహించియుండునని మా నమ్మకము. యౌవనావిర్భావమువలన లావణ్యరాశియైయున్న సరోజినింగాంచి శారద యంతమాత్రము గ్రహింపలేకుండునా?

ఏదినమున యమునాకమలలు నారాయణపురమున కరిగిరో యా దినమున భాస్కరుని పైతృకస్థలమునుండి యాతని దగ్గఱిచుట్టమొకఁడు నారాయణరాయని యింటికివచ్చెను. భాస్కరుఁడాతనితోఁ గొంతతడవు తన పైతృకగ్రామమునందలివారి యోగక్షేమములం గనుఁగొనినతరువాత నాబంధుగుఁడాతనితో వివాహవిషయమై మాట్లాడఁదొ

డంగెను. "ఈవిషయమైనా కేమియుఁ దెలియదు. నాబాధ్యతయంతయు మా మేనమామగారిపై నున్నది. మీరా రాయనతో ముచ్చటించిన మంచి" యని భాస్కరుఁ డాబంధుగునకుఁ బ్రత్యుత్త
రను.

రునితో బంధువు మఱల నీ
మై ముచ్చటింపక భోజనసమయ
మున నారాయణరాయని నల్లన నీగొడవలోనికిఁ దింపెను.

"నేనావిషయమై యింతవఱకు నేమియు నాలోచించియుండలేదు. మీ చెంత వివాహయోగ్యలగు కన్యలున్నారా?"

"ఔను. నా యేకపుత్రిక యగు సరస్వతి యున్నది. ఆమెకిప్పుడు పదునాఱవయేఁడు నడచుచున్నది. ఆమెను భాస్కరుని కీయవలయునని మా యభిలాష"

బంధు వీమాట యనునప్పటికి భాస్కరునిహృదయమున సంతసమో, సంభ్రమమో, యేదో ప్రభవించెను. శారద మందహాసము గావించెను. సరోజినియు నేసాజీయు భాస్కరుని దెసకుఁ జూచి మందస్మితవదనులయిరి.

మీరీవిషయమై భాస్కరునితో ముచ్చటించితిరా!"

"మీరుండ నాపిల్లవానితో మాట్లాడిన నేమగును?"

నారాయణరావు భాస్కరుని దెసం జూచి "వరుఁడు, నింటిపెద్దయుఁ గూడ నాతఁడే కాఁడా?" యని పలికెను. ఇదివిని భాస్కరుఁ డవనతముఖుఁడై నవ్వుకొనెను. "భాస్కరా! నీకుఁ బిల్లనిచ్చు నభిలాషతో వారువచ్చినారు. నీ యభిప్రాయ మేమో తెలుపు" మని శారద భాస్కరునితోననియెను. పాపమానవయావనుఁ డిప్పుడేమిమాట్లాడనలయును? "భాస్కరా! సంశయింపకుము. వారికిఁ బ్రత్యుత్తర మి" మ్మని మఱల నారాయణరావు హెచ్చరించెను. అంత నాతఁడు మందహాసముతో నేసాజీదెసకుఁ జూచుచు "నాసంగతి నాకేమి తెలియు?" ననిపలికి తలవంచుకొనెను. అప్పుడు మఱల బంధు విట్లనియెను.

"మీపోషణ నందుచున్న భాస్కరునకుఁ బెద్దపెద్దలే పిల్లనీయఁజూతురు. అయినను నే నేల ప్రయత్నముసేయఁగూడదని వచ్చితిని"

"మీరశక్యము ప్రయత్నింపవచ్చును. కాని భాస్కరునకు నాపోషణము వలన నేమిఁ కలుగును?"

"అది మీకే తెలియును"

"నాయాస్తిలో నేమైన నాతనికిచ్చెదనని మీయభిప్రాయమా?"

"అట్లేల కాకూడదు? అదియుఁగాక భాస్కరునకుఁ బైతృకమగు కొంతయాస్తి కలదుగదా?"

"ఆతని పైతృకమగు నాస్తిఁజూచి పెద్దపెద్దలు పిల్ల నీయఁగలంతురా?"

"అదృష్టము ప్రధానమని యేల తలంపఁగూడదు?"

"అయినచో భాస్కరుని మేనత్త నడుగుఁడు. మేనత్తయే భాస్కరునిఁ బెంచి పెద్దఁ జేసినది. ఆతనికిఁ బెండ్లి చేయవలసిన బాధ్యత నాకులేదు"

"అట్లే కావచ్చును. కాని మీకధికారము లేకుండునట్లు?"

"ఇది బాగుగనున్న" దని శారద నవ్వుచుఁ బలికెను.

ఈ విషయమును గుఱించి వారింక ను గొంతతడవు మాట్లాడిరి. కాని తుదకు నారాయణరావాలోచించి కబురంపెదనని చెప్పి యాతనిం బంపివైచెను.

భోజనమైన తరువాత శయనగృహమునఁ దమలము వేసికొనునపుడు భర్తతో శారద మఱల నీవివాహప్రస్తావనముగావించెను.

నారా— భాస్కరునకుఁ బెండ్లియాడవలయునను నభిలాషము కలిగినదేమో కనిపెట్టితివా?

శారద— లేదు. తెలిసికొనవలెను.

నారా— వానియభిప్రాయమును గని పె[illegible] తరువాత ముందు యోచింప[illegible]ని నారాయణరావనియెను. శారద మఱల [illegible] లేదు.

ఏకాదశ ప్రకరణము.

రెండవ యంతస్తుపైఁ గూరుచుండి వేసాజీ భాస్కరులు భోజన సమయమునజరిగిన వృత్తాంతమునుగుఱించి ముచ్చటించుకొనసాగిరి. మాటిమాటికి వేసాజీ యూరక భాస్కరునిఁ బ్రశ్నించుచుండెను. ఒకప్పుడు వేళాకోళముగను, నింకొకపుడు సరళముగను, వేఱొకప్పుడు సయుక్తికముగను నాతఁడా ప్రశ్నములను వేయుచుండెను. భాస్కరరావు నాతనికిఁ దగినట్లు జవాబొసఁగుచుండెను. ఇరువురలోఁ దీసిపోవువారెవరు?

ప్రకృతి ధర్మమేమనఁగా? ఒక వటువునకుఁగాని యొక కన్యకకుఁగాని పెండ్లి మాటలు జరుగునపుడును, బెండ్లియగునపుడును గూడఁ దోడివారు తఱచుగ నెకసక్కెము లాడఁజొత్తురు. ఆ యెకసక్కెయములు పృచ్ఛకులు వటువులైనచో నొకరీతిగను, వివాహితులైనచో

మఱియొక రీతిగనుండును. ఆవిజాతీయములగు నెకసక్కెము లొకదానికంటె నొకటి వింపుగనుండును. ఈ పద్ధతి సంపన్నులలోను, బీదవారిలోను నన్నిజాతుల వారియందునుగలదు. నాగరికతనుబట్టి భేదముండిన నుండుఁగాక. ఆయెకసక్కెములను విని యానందింపవలసినదేకాని వర్ణించుట కష్టము.

వీరిట్లు మాట్లాడుకొనుచుండు నంతలో నటకు శారదవచ్చి నిలిచెను. వారిరువురును మఱల నావృత్తాంతమును గుఱించి మాట్లాడలేదు. కాని శారద కీసంగతి తెలియకపోలేదు. తన్నుం గాంచి వారట్లూరకుండుటచే నొకమాటు మందహాసముంగావించి భాస్కరు నొక్కని నొకసారి తనతోఁగూడ రమ్మని పిలిచి పైయంతస్తునకుఁబోయెను.

భాస్కరుఁడామె యెందులకుఁ బిలిచెనో యొకింత గ్రహించితి ననుకొనియెను. కాని యందలి నిజానిజములను మేముచెప్పఁజాలము. భాస్కరునిఁ దీసికొని కడపటి యంతస్తుమీఁదికిఁ బోయి శారద యాతనితోఁ బెండ్లివిషయము మాట్లాడఁదొడఁగెను. ఆతని యభిప్రాయము గ్రహించుట కామె యనేకవిధముల మాట్లాడెను. భాస్కరుఁడు తుట్టతుద కిట్లు చెప్పెను. "మీకు వివాహము సేయ వలయునని యున్నఁ జేయవచ్చును. లేకున్నఁదొందరయేల? ఈ మాటలో నెంత యర్థమున్నదో, శారద యేమిగ్రహించినదో, గాని యామె నవ్వుకొనుచుఁ గ్రిందికి దిగిపోయెను.

ఇఁక భాస్కరుఁడట నుండవలసిన పనిలేకని రెండవ యంతస్తునకు వచ్చెను. కాని యట నేసాజీ లేకపోవుటచేఁ దిన్నఁగఁ బోయి గృహారామము నందలి కేళాకూళి చెంతనున్న నికుంజాంతమునఁ గూర్చుండి యోచింపఁదొడంగెను. ఆ యాలోచన మింతవఱకు నాతని హృదయ ప్రదేశమునఁ బ్రవేశము గాంచియుండలేదు. ఆ వయస్సునందది యత్యంత సుఖకరమైన యాలోచనము. పూర్ణిమనాఁటి రాత్రి చంద్రోదయమైన వెంటనే బ్రహ్మాండమంతయు నెట్లు జ్యోత్స్నాప్రపూరితమగునో యట్లే వైవాహికాలోచన ముదయించిన వెంటనే యాతని హృదయమానందపరీతమయ్యెను.

అంతలో మదనుండాతనిపై నొక్కమాఱుగ రివ్వివ్వమని కుసుమసాయకములను బుంఖానుపుంఖముగ గుప్పెను. మన్మథుని కుటిల నిరీక్షణము లాతనిపైఁ బ్రసరించుట కిదియే ప్రారంభము. ఈ కుసుమసాయకహతిచే నాతని హృదయము నావరించుకొనియున్న మాఢ్య

ఏకాదశ ప్రకరణము.

ప్రతిసీర తటాలున జాఱిపోయెను. అంత నాతనికిఁ బ్రపంచ మంతయు శృంగారమయముగఁ గాన్పింపఁదొడఁగెను. శృంగారమును బచ్చిగవర్ణించితిమని నవనాగరికులు మమ్మాక్షేపించిన నాక్షేపింతురుగాత. మేము ప్రకృతిధర్మమును బ్రకాశము సేయఁ దలఁచినారము. అప్పుడాతని మనోదర్పణమునఁ దలఁబ్రాల్వోయునపుడు గలుగు నాయానందము, నా యపాంగవిలోకనములు, నా హాస్య సంభాషణము, నా ప్రియ సంబోధనములు, నా కంట్లతో మాట్లాడుకొనుట, యామెముఖచుంబనములు, నా ప్రణయకలహము, క్రొంబతిమాలుటలు మున్నగునవన్నియుఁ బ్రతిబింబితములు గాఁజొచ్చెను. ఓహో! ఇఁక నాయానందమునకుఁ బారమెక్కడది? ఆయనిందిత సౌఖ్యమున కంతమెక్కడది?

ఈ యాలోచనమువలన నాతఁడా నికుంజమున నానంద పరవశుఁడై యుండెను. ఇంతలో " నోహో! " పెండ్లికొడుకు కాఁబోలు " ననియొక మృదుమధుర వాక్య మాతనికి వినవచ్చెను. వెంటనే యాతఁడులికిపడి చూచి " సరోజినీ! అప్పుడే హాస్య మారంభించితివా? " యని మందహాసముతోఁ బలికెను.

" నీవు పెండ్లికొడకవైనప్పుడు నే హాస్యమాడఁదగదా?

" అయినప్పుడాడుము. ఇప్పుడేల?

" ఇప్పుడుకాలేదా? " యని యామె యానికుంజమునఁ జేరి యాతని ప్రక్కఁ గూర్చుండెను.

" సరోజినీ! చూడు. ఆతఁ డేవో పనిమీఁగ వచ్చి యుబుసుపో కట్లనినాఁడు. కాని యది నిజమా? "

" ఏల కాఁగూడదు? "

" నమ్మకెట్లు? "

" దీని కేమిగాని భాస్కరా! మఱచితిని. నీ కాఁబోవు దేవియగు నామె పేరేమి? "

" ఏమో? నేను బాగుగవినలేదు. "

ఇది విని సరోజిని నవ్వుచు నిట్లనెను. " భాస్కరా! ఇంకను సంబంధము నిశ్చయముకాలేదే. పేరు చెప్పుట కింత సిగ్గేల? "

" నిశ్చయ మైనయెడల మాత్రము పేరు చెప్పుటకు సిగ్గేల? "

అప్పుడు నికుంజమువంకఁ జూచుచు నన్యమనస్కయై సరోజిని యిట్లనెను. " భాస్కరా! నీవు పెండ్లియాడకుము " ఇదివిని నవ్వుచు " బ్రహ్మచారిగ నుండుమందువా సరోజినీ? " యనియాతఁడు ప్రశ్నించెను. కాని సరోజిని మాటాడలేదు. ఆమె యేదోయాలోచనము గావించుచుండెను. భాస్కరుఁడు

రోజినీ యనిపిలిచెను. అంతఁ బ్రబోధితయై యామె యిట్లనియెను.

“ భాస్కరా! నీకాపేదవారి పిల్లను పెండ్లియాడ నిష్టమున్నదా! ”

“ నావంటి పేదవానికిఁ బేదవారుగాక సంపన్నులెట్లు పిల్లనిచ్చెదరు? ”

“ భాస్కరా! ఇచ్చెదరు. నీవు పెండ్లియాడకుము ”

“ సరోజినీ! నీమాట నాకుఁదెలియుటలేదు. ఎవతెం బెండ్లియాడవద్దు? ”

మఱల సరోజిని నవ్వుచు నిట్లనెను. “ భాస్కరా! సరస్వతి యందముగనున్నదా? ”

“ బీదలకందచందములతో నేమిపని ” మఱల సరోజిని యన్యమనస్కయై యిట్లనియెను.

“ నాకంటె నందముగనున్నదా? ”

“ సరోజినీ! పలవరించుచుంటివా? ”

ఈ మాట విని హర్షోత్ఫుల్లవదనయై సరోజిని యాతనిం దేఱిచూచి యాతని కంఠము నాలింగనము జేసికొని నెమ్మొగ మాతని వక్షస్థలమున నానించి యిట్లుపలికెను. “ భాస్కరా! నీవు పెండ్లియాడకుము ”



ద్వాదశ ప్రకరణము.

గోఘనసా

నారాయణపురమంత పెద్దగ్రామము గాదు. అందెవ్వరును విశేషధనవంతులుకారు. పూర్వమచ్చట నొక మహమ్మదీయుఁడు ధనవంతుఁడై యుండెను గాని యిప్పుడాతని యైశ్వర్యమంతయుఁ గాలప్రవాహమునంబడి కొట్టుకొని పోయినది. స్వమతాభిమాని యగు నౌరంగజేబు ఢిల్లీ సింహాసన మధిష్ఠించి పరిపాలించుచుండ మహమ్మదీయుఁడు నిర్భాగ్యుఁడై యుండె ననినందులకు మీ రాక్షేపింపవలదు. ఔరంగజేబు నెడలఁగల ద్రోహబుద్ధియే యాతని కట్టిగతి పట్టించినది. ఆతనికొక్క కుమారుండుండెను. ఆతనిగృహము గ్రామమధ్యమున నుండెను. విశాలమగు నాయింటి దొడ్డిలో నిపుడు పుష్పవృక్షములకును లతానికుంజములకును మాఱుగఁ గంటకవృక్షములును సాంద్రగుల్మములును బలిసియున్నవి. ఆ యింటి చుట్టును హిందువుల యావాసములున్నవి. వీధులలోఁగూడ నట నట గుల్మములు పెరిగి యుండెను. మాధవరాయని పర్ణగృహ మాయూరికి వెలుపలఁ దటాకతీరమున నున్నది. ఆయింటిసమీపమున నిండ్లులేవు. కానిశిథిలమైన భవాని యాలయము గలదు.

సాయంకాలమగుచుండెను. సూర్యభగవానుని సహస్రకిరణము లారుణ్యమందుచుండెను. వివిధ విహంగముల కలకలారావములు సెలరేఁగుచుండెను. ఆసమయమున నా దేవాలయ ప్రాకారమునంగల భగ్న మంటపవేదిపై నిరువురు తరుణు లాసీనలై యుండిరి. ప్రత్యఙ్ముఖులై యున్న వారి ముఖములపై హేమాభంబైన నీరెండ ప్రసరించి యుఽరించు చుండెను. మలయపవమానుఁడల్లనల్లన నరుదెంచి యాముద్దుగుమ్మల విసలచికురజాలములతోఁ గ్రీడించుచుండెను.

ఆ యిరువురలో నొకతె కమల. రెండవయామె దుర్గ. కమలకుఁ బెదతల్లి కూఁతురు. ఆమె కమలకంటెఁ గొంచెము పెద్ద. వివాహిత. దుర్గ నారాయణపురమున స్వామిచెంత నుండెను. ఆమెకత్తగారును వితంతువగునాఁడుబిడ్డయుఁ గలరు. అక్కటతన గృహకృత్య విషయములలో దుర్గ జోక్యము కలుగఁజేసికొనవలసిన యావశ్యకత యంతగ లేదు. వా రామె నతిప్రేమతోఁ జూచుచుండురు. స్వయముగ దుర్గ వినయవతి. వివేకవతి. గాయని. హాస్యప్రియ. ఆమె తఱచుగ భర్తతోడను నాఁడుబిడ్డతోడను హాస్య మాడుచుండును. నాల్గు దినములకుఁ బూర్వ మామెపతి యేదో పనిమీఁద నహామ్మదాబాదున కరిగియుండుటంజేసి యామె హాస్యమున కొకింత యంతరాయమొదవెను గాని యాలోపము కాన్పింపకుండ నిప్పుడొకయుపాయమొదవినది. అవివాహితయగు కమల యామె హాస్యమునకు గురియయ్యెను. కమలతో దుర్గ యిట్లనియెను.

« కమలా! నీకింకను బెండ్లికాలేదు. కారణమేమో చెప్పెదవా? »

« ఇప్పుడాగొడవ యేల? »

« పెండ్లికాని జవ్వనులకుఁ బెండ్లిగొడవ కాక మఱేమికావలెను? »

ఈ మాటవినుటవలనఁ గమల ముఖమునఁ జిఱునగవంకురించెను. లజ్జాతిశయముచే నామందస్మితమీషత్తిరోహితం బయ్యెను. మేఘశకలాంతరితం బగు శరత్పూర్ణిమాచంద్రబింబము వలె నాముఖము శోభిల్లుచుండెను. అవనతమై యున్న ముఖ మించుకయెత్తి తల యూఁపుచుఁ గమల యిట్లని చెప్పెను.

« నాకుఁ దెలియదు »

« నీకుఁ దెలియనిదేమి? పెండ్లియా? ఆ గొడవయా? »

కమల కొకవిధమైన యనిర్వాచ్యానందము కలిగెను. మఱల శిరమువంచి యిట్లనియెను.

« రెండును »

"కమలా! అట్లయిన నీవు పెండ్లి యాడవా?"

"నేను పెండ్లియాడను"

"బ్రహ్మచారిణి వయ్యెదవా? కమలా! అయిన నీ నెఱజవ్వన మంతయు నేవగకానికి మీఁదు కట్టెదవే?"

కమలకు నవ్వువచ్చెను. "నెఱజవ్వనము, వగకాఁడు, మీఁదుకట్టుట" యను మాటలయందలి యర్థమామెకు నిస్పష్టముగఁ దెలియలేదు. యోచింపఁదొడఁగెను. మాటిమాటికి నవియే జ్ఞాపకము వచ్చుచుండెను. ఎంతయోచించినను వీణారవముపగిది నా మాటలామెకు సువ్యక్తములు కాలేదు. ఆ మాటల కేమని ప్రత్యుత్తర మీయవలెనో యామెకుఁ దెలియలేదు. అక్కతన నామె మాఱుపల్కకుండ శిరమువంచికొనియుండెను. కాని దుర్గ యూరకుండక "మాటాడవేమే" యని ప్రశ్నించెను.

ఈ సంభాషణము కమల కానందప్రదమే. కమల యాయానందమును బ్రకటింపఁగలదా? సిగ్గుసిగ్గు! ఆమె కోపము నభినయింపఁబూనెను. కానిహృదయాహ్లాదకరముగ మాటలాడు వారిపైఁ గోపమెట్లువచ్చును? బొమలు ముడివైచెను. తీక్ష్ణముగఁ జూడసాగెను. కమల కోపలక్షణముల నన్నింటిని బ్రకటించెను. కానికోపముమాత్ర మామె ముఖమునఁ బ్రకటముకాలేదు. ఆ భ్రూభంగము, నాతీక్ష్ణదృక్కులును గూడ మహానంద సూచకములై యామె ముద్దుమొగమున నొక వింతతేజమును గలిగించెను. కోపముతోఁ బాటు కమల విసుగునుగూడఁ బ్రకటింపఁదలఁచెను. కాని యాప్రయత్నము గూడ వ్యర్థమయ్యెను. కమల దుర్గను ద్రోయుట నభినయించుచు నిట్లనియెను.

"అబ్బ! నీకెప్పుడు నదియేగొడవ. నీకుఁ బెండ్లియైనదిచాలదా?"

"అయిన నీకేమిలాభము?"

"ఏమిలాభమా? అంతయులాభమే. ఇదియొకలాభము"

"ఇదియేది?"


"అక్కా! ఒకపాటఁబాడవే"

"వలకందువేమో?"

దుర్గ యేమిపాటఁ బాడునోయని కమలకు సందియము తోఁచెను. కాని యానందియ మామె కేలకలుగవలెనో మాకు బోధపడకున్నది. దుర్గ మాటయందామెకు విపరీతార్థమేమైన స్ఫురించెనేమో తెలియదు. కాని కమల ప్రత్యుత్తర మీయకున్నను "అలుకేలనే? చటులేక్షణా! నీకు" అని దుర్గయొక పాటఁ బ్రారంభించెను.

అదివినిహఠాత్తుగలేచి కమల "దు

[illegible] నీవు పాడుకొనుచుండుము" యనియుం టిదాఁటఁబట్టెను. దుర్గయు వెంటనే లేచి "కమలా! ఇదేమే?" యని యామెను నిలుపఁదలఁచెను గాని యింకలాభము లేదని యూరకుండి యామెతోనె కసక్కెములాడుచు బయలు దేరెను. అప్పటికి చీకటి బాగుగ నలమికొనెను. కాని [illegible]శములం బ్రవృత్తులై యున్న వారాస గతి తెలిసికొనలేకపోయిరి. ఇప్పుడు కమల దుర్గా! ఎంత రాత్రి యైనదే? మాయమ్మ యేమనునో, యని వడిగ నడువసాగెను. ఆచీకటిలో వారి కెవరో యిరువురు పురుషులెదురుపడిరి. కాని వారు చూడలేదు. పురుషులు తమలోఁ దామేమో గొణగుకొని తమదారిం బోయిరి.



త్రయోదశ ప్రకరణము.

[illegible]త్రిగూడ దుర్గ మాధవరాయని యింటియుండెను. మాధవరాయని భోజన మైనతరువాత స్త్రీలెల్లరును భుజించిరి. మాధవరాయఁడు పడకటింటిలో శయ్యపైఁ బరుండి యేదో గ్రంథమును జదువుకొనుచుండెను. యమునయు, యమునతల్లియు, మాధవరాయనిభార్యయు, దుర్గయుఁ, గమలయు వాకిట శయ్య[illegible]ంచి లోకాభిరామాయణముం బ్రారంభించిరి. కమల యొక్క తెమ్మా[illegible] పరుండి యుండెను. దుర్గ యామె ప్రక్కం గూరుచుండి మాటలాడుచుండెను. ఆలోకాభిరామాయణములో ననేక గత వృత్తాంతములు [illegible]పోయెను. అందనేకులు విమర్శింపఁబడిరి. అనేకులు ప్రశంసింపఁబడి[illegible] అంత వర్తమాన వృత్తాంతములం బ్రారంభించిరి. తుట్టతుదకది కమలా నైవాహికాలోచనముగఁ బరిణమించెను.

ఇంతవరకును గమల సావధానముగ నాలోకాభిరామాయణము నాలకించెను. కాని తనవివాహమునుగుఱించి వార్త యోచింపఁగడంగఁగనే మెల్లగ ముసుఁగిడికొని నిద్ర నభినయించుచుండెను. అది యొక మాధవరాయని భార్యతప్ప మఱెవ్వరును గాంచియుండలేదు. "కమలా! మంచిపనిచేసితివి. నీవివాహ విషయికంబగు మా సంభాషణమునాలకించి యానందింపుము. నీయానందమునకు విఘాతము నేలకలిగింపవలెను?" అని యనుకొని యామె యూరకుండెను.

ముగ్ధలగు కన్యలు తమ వివాహము

లను గుఱించిగాని, తమ ప్రియులంగు ఱించిగాని, తమ సంసారములను గుఱించిగాని యొకరు ముచ్చటించుకొనునపు డా సంభాషణమును వినకుండజాలరు. కాని వినుట యెట్లు? ఓర్వలేని లజ్జాకామిని వారి నట నుండనీయదు. ఏదో మిషగల్పించి వారి నకరుణయై యెటకో బలవంతముగ లాగుకొనిపోవును. పాపమా తరుణులు లజ్జాకామిని నిర్బంధమునుండి తప్పించుకొనజాలక యేతలుపు చాటుననో, యే గోడ మాటుననో, యొదిగి యొదిగి యెట్లో యా సంభాషణము నాలకించి యనంత సంతోషమునందెదరు.

కాని యిప్పుడు లజ్జావతి కమలయెడల మాత్ర మంత కాఠిన్యమును వహింపలేదు. ఏదియో మిష పెట్టి కమల నట నుండి లేవదీసికొనిపోక లజ్జ కమలపైఁ గొంచెము కనికరించి ముసుఁగిడుకొని నిద్ర నభినయించుట కంగీకరించినది. పాపమా కమల యట్లు ముసుంగు వైచికొని తన వివాహ విషయికంబగు వారి సంభాషణము నాలకించి యెంతయానందించుచున్నదో !

యమునయు, నామె తల్లియు, మాధవరాయని గృహిణియు, దుర్గయుఁ గమల కొఱకనేక యౌవనులను గుఱించి యాలోచించిరి. కొందఱు నజ్ఞానులనిరి. కొందఱను మూర్ఖులనిరి. మఱికొందఱు నీతి చాలనివారనిరి. వేఱొక కొందఱు బెద్దవాండ్రనిరి. ఇంకొక కొందఱను రూపవతియగు కమలకుఁ దగరనిరి. ఇట్లందఱకన్ని వంకలం జూపిరి. చిట్టచివఱకు వారికిఁ గమలను బెండ్లియాడదగిన వరుఁడే కాన్పింపలేదు. తుదకు మాధవుని గృహిణి "వదినే! కమలకు నీవు వరుని వెదకకుము. ఆమెయే వెదకికొనును. పదియాఱేండ్ల జవ్వని. అంతమాత్రము తెలివిలేనిదా?" యని నవ్వుచుఁ బలికెను. యమునయు, యమునతల్లియు మందహాసముం గావించి యూరకుండిరి. "అత్తా! మా కమలను బెదిరించెదవా? కమలకుఁ జేతఁగానప్పుడు చూతము లే" యని మేనత్తకుఁ బ్రత్యుత్తరమిచ్చి "కమలా! చూడు" మని నవ్వుచు నామెపై ముసుఁగు దుర్గ దొలఁగించెను.

పాపమంతవఱకుఁ గమల తన వివాహ విషయికం బగు సంభాషణము నాలకించి యానందించుచుండెను. దుర్గ ముసుఁగుఁ దొలఁగించినంతనే యామె కన్నులు మూసికొనెను. కాని సంతోషమాగనది కాదు. ఆమె హృదయమునం గల యానందమంతయు ముఖమునఁ బ్రతిబింబితం బయ్యెను. అది చూచి దుర్గ "నవ్వుచుంటివి వదినే?" యని ప్రశ్నిం

చెను. అంతఁ గమలకు లజ్జ మిక్కుటం బయ్యె "అబ్బ! నన్ను నిద పోనీ యవా?" యనికనుఁగొనుట నభినయించుచు నామె రెండవ ప్రక్కకుఁ దిరిగి పండుకొనెను. అది విని దుర్గయు, మాధవుని గృహిణియు, యమున తల్లియుఁ గేలిసేసిరి. యమున నవ్వియూరకుండెను.

అంతలో నిది యంతయు విని చదువు మాని మాధవరావటకువచ్చి "ఏమి చేయుచున్నా" రనియడిగెను. యమునతల్లి యాతని కంతయుఁ జెప్పెను. వారు మఱల వరుని విషయమై యోచింపసాగిరి.

మాధవ— కమలను భాస్కరునకిచ్చిన బాగుండును.

యమున— సంపన్నుఁడగు [illegible] యణరావు తన మేనల్లునకు మనసిచ్చి జేసికొనునా? ఎంత వెఱ్ఱి

వృద్ధ— ఇది [illegible]సాగనిదే [illegible]ము.

మాధవ— యమునా! భాస్కరుఁడేమంత సంపన్నుఁడు?

యమున— భాస్కరుఁడంతసంపన్నుఁడు కాకపోవు[illegible]యణరావు సంపన్నుఁడుగా[illegible]

దుర్గ— నారాయణరావు భాస్కరునకుఁ దన కూఁతునిచ్చునేమో?

వృద్ధ— అదియు నబద్ధము.

మాధవుని గృహిణి— ఏమి? తనకంటె బీదవాఁడని యూరక పిల్లనియ్యనెడల నాతనికిఁ బిల్లతోఁ గూడఁ గొంత యాస్తికూడనిచ్చి తనంతవానిం జేయకూడదా?

దుర్గ— ఏది యెట్లున్న నను గమల కా సంబాధము[illegible] కష్టము.

వృద్ధ— అదినిజము. కమలకు మఱియొక సంబంధము చూడవలసినదే.

మాధవ— మనము చూచుట కాదు. యమునా కమలకు వరునిజూడిపెట్టుమని నారాయణరావుతోడనే చెప్పుదము. ఆతఁడేమిచేయునో చూతము.

ఈ యోచన బాగుగనున్నదని యెల్లరు నంగీకరించిరి. "నారాయణరావు శారదయుఁగూడఁ గమల నతిప్రేమతోఁ జూచుచున్నారు. ఈబాధ్యత వారిమీఁదఁ బెట్టినచో వారు మంచిసంబంధమే వెదకెదరు" అనియందఱుననుకొనిరి. అంత నిద్రాదేవికి వారిపైఁ బరిపూర్ణానుగ్రహము గలిగెను. ఆమె వారి నందఱఁ దన యంకతలమునఁ జేర్చికొని లాలింపఁదొడఁగెను.

నిద్రా! నీ ప్రజ్ఞయనన్యసాధారణమైనది. నీయధికారము నిరంకుశమైనది. ఈ విశాల ప్రపంచమున నీకెందునెదురులేదు. దుస్త్యాజ్యయగు సంసృతి వనితను వంచించి నిర్జనారణ్యముల యం

దూరగతమున్న మహామునిశీలశీలకులున్నైతము నీగాఢపరిరంభమువలనఁ గలిగిన సుఖముచేఁ బరవశులై పోవుచున్నారు.

కాని నీకెవరిపైఁ బరిపూర్ణానుగ్రహముగలుగునో వారు నిర్భాగ్యులై పోవుచున్నారని కొందఱందురు. నీవు పద్మాననియు, నినుపగ్జెల తల్లివనియుఁ గూడ వచించుచున్నారు. అది యెంతవఱకు నిజమో మేము చెప్పఁజాలము. కాని యుత్సాహమానసమునందియున్న వారు నిన్ను పరదేవతగ భావించుచున్నారు. అది నీ ఘనతకు వన్నె తెచ్చునది గాదా?

కాని నీవొక యక్రమము గావించుచున్నావు. అల్పశ్రద్ధతోఁ బాఠములను వల్లించుకొను విద్యార్థులకును, బరస్పరాలింగన సౌఖ్యము ననుభవించుచుఁ దనివోని ముద్దుల ముఱియు యువయువతులకును మహోపకృతిం గావించుచున్నావు. నీకది మంచిపనిగాదు. ఎవరు క్షుద్బాధాపీడితులై యుందురో, యెవరు దుశ్చింత గలవారై యుందురో, యెవరు విచారసాగర నిర్మగ్నులై యుందురో, యెవరు సోమరులో, వారిని శీఘ్రముగ జోకొట్టుము. నీ యధికారము నెవరు తిరస్కరింతురో, నిన్నెవరు నిందింతురో, నిన్నెవరు దూరముగఁ దఱుమఁబ్రయత్నింతురో, వారిపై నీప్రభావమంతయుఁ జూపుము. వారిపైఁ జలము సాధింపుము.

నిద్రా! నీనిరంకుశాధికారమును మేము త్రికరణశుద్ధిగ నంగీకరించుచున్నారము. నీపరిపాలనమున మేమెంతయు సుఖించుచున్నారము. నీయెడల మాకెట్టి ద్రోహబుద్ధియు లేదు. నిన్ను జయించుటకై మేము ధూమ్రపత్రచూర్ణమునుగాని, మఱి దేనినిఁగాని యుపయోగించుటలేదు. నీవిజయము కొఱకు మేమెల్లప్పుడును సర్వేశ్వరునిఁ బ్రార్థించుచున్నారము. కావుననిప్పుడు నీ యెడల మావిశేషప్రార్థన మేమనఁగా? ఇంకను రెండు గడియలవఱకు నమోఘములగు నీవాలుజూపులను మామీఁదికిఁ బఱుపకుము. ఎంతో యాసక్తి తోడను, నెంతయో ముచ్చట తోడను, నెంతయో కుతూహలముతోడను, నెంతయో యానందముతోడను గవితాలతాంగి యిప్పుడేవచ్చి మాతో ముద్దుముచ్చటలాడుచున్నది. ఈయవసరమున నీవు ప్రత్యక్షమైతివేనిఁ బాపమా కవితాలతాంగి హతాశయై, దీనవదనయై, పోవలసివచ్చును. కావున మాపైఁగొంతవఱకు దయయుంపుమని మఱల మఱలఁ బ్రార్థించుచున్నారము. నీవట్లుగావించితివేని నీ కనేకవందనములు గావిం

తుము. నిన్ను గులాబీ పూలఁ శించెదము. నీకూడిగముం జేయించెద బూజింతుము. అమృత హృదయయ ము. నిద్రా! నీకీర్తి దశ దిశల వ్యాగు కవితచే నీసామర్థ్యమును గొనియా పింపఁజేసెదము.



చతుర్దశ ప్రకరణము.

రాత్రి రెండు జాములయ్యెను. జగమంతయు గాఢసుషుప్తిం దవిలియుండెను. అంతటను గాంభీర్యము విరాజమానమగుచుండెను. ఇది సామాన్యముగఁ గవులంగఱును జెప్పుమాటకాని మేమట్లు చెప్పఁజాలము. ఈ భయంకరనిశాసమయమున నెంతమంది యులజవ్వనులు దుర్మార్గులచే నపహరింపఁబడుచున్నారో, యెందఱబలలు ప్రాణాధికమగు మానమును గోల్పోవుచున్నారో, యెందఱు ధనమును జోరులు హరించుకొని పోవుచున్నారో, యెందఱు దొంగల నెదిర్చి మడియించి మడియుచున్నారో, బందిపోటుగాండ్రెన్ని జనపదములను గొల్లగొనుచున్నారో, యెవరు చెప్పఁగలరు? యెందఱు రాజులు తమ సైన్యములను రహస్యముగఁ గొనిపోయి శత్రుదుర్గములను ముట్టడించుచున్నారో, ఎందఱు యువతులు ప్రియవియోగబాధ ననుభవింపఁజాలక సుక్కుచున్నారో, యెందఱభిసారికలత్యానందముతోఁ దమనాయకుల కొఱకు సంకేతస్థలముల కరుగుచున్నారో, యింక నెన్ని రహస్యకృత్యములు జరుగుచున్నవో యెవరు చెప్పఁగలరు?

కావున రాత్రిని మేము వర్ణింపఁజాలము. ఇఁక నంధకారమును వర్ణింపుమందురా? అది మావలనఁగాదు. ప్రజ్ఞాచక్షువులు చేయవలసిన పనినిఁజేయుమనిన మేమెట్లు సేయఁగలము? ప్రయత్నించుటకుఁగూడ మాకు మనస్కరించుటలేదు. ఏమన? ఒక్కొక్కప్పుడు చక్కఁగఁజూడఁగల మనకుఁగూడ నంధత్వమునుగలిగించు నీ యంధకారమును మనమేల పెద్దఁజేసి పొగడవలెను? ఈశ్వర నిర్మితమగు నీ ప్రపంచమునంతనునావరించి ప్రాణికోటికనిర్వాచ్యమగు నాందోళనమును భీతినిఁగలిగించు నంధకారమును మనమేల వర్ణింపవలెను? మేము పక్షపాతహృదయులమని లోకము మాపైనింద మోపిన మోపుఁగాక. ఒక్కొక్కప్పుడు గవాక్ష మార్గమునఁ జ[illegible]చి ధూర్తుఁడగు సమీరుఁడు దీపి[illegible]లాడించి యార్పివైచినప్పుడు త

టాలునఁ బిలువనిపేరంటముగఁ బ్రత్యక్షమై సుకుమారియగు మా కవితాసతి నడలఁజేసి, తన్మూలమున మా కానందభంగమును గావించు నంధకారమును వర్ణించుటకు మే మెట్లంగీకరింతుము?


ఈ కారణమువలన నంధకారము మాపైఁ గోపించినఁ గోపించునుఁగాక. మాపైఁగోపించి యంధకారము మాకు జేయు నష్టము లెవ్వియులేవు. పొగడినంతమాత్రమునఁ బ్రసన్నమై గలిగించు లాభములులేవు. చదువరీ! ఈ యర్ధరాత్రమున మనము దేవీగ్రామ పరిసరమునందలి మహారణ్యమునకు విహరింపఁ బోదమురమ్ము. మహారణ్యమని నీవు జంకవలదు. మమ్మాశ్రయించియున్నచో నీకేమియు భయము లేదు. సహజభీకరమగు నాగహన మంధకారము వలన మఱింత భయంకరమై యుండెను. కాని యీ యర్ధరాత్రమున నీమహారణ్యమున నెవరో కొందఱుమనుష్యులు కడునెమ్మదిగ నేదోయొకవస్తువు మోచుకొనిపోవుచుండిరి. వారు హిందువులో, మునల్మానులో, మఱెవ్వరో తెలియదు. వారు మోచికొనిపోవు వస్తువేదియో యెఱుకపడదు. వారెందలివారో, యెటకరుగుచున్నారో, తెలియదు. వెనుక నిరువురాశ్వికులు గూడనుండిరి. సాధారణముగ నిట్టివేళల నిట్టి స్థలములయందు సంచరించు వారు బందిపోటుగాండ్రో, చోరులో, హంతకులో, యైయుందురు. కాని వారిలో నెవ్వరును మాట్లాడుటలేదు. అతి గంభీరముగఁ బోవుచుండిరి. ఇంతలోఁ బ్రక్క నెవరో పరుగిడినట్లు ధ్వనియయ్యెను. అదివిని వారందఱు నులికిపడిరి. అందఱు నాగిపోయిరి. వారి హృదయములు కొట్టుకొనసాగెను. వా రాధ్వనికారణము ననేక విధములగా యోచింపసాగిరి. వారి హృదయసాగరమున ననేకయోచనాతరంగములు పుట్టెను. ఒకటి పెద్దది. మఱొకటి చిన్నది. పుంఖానుపుంఖితములగు శరములవలె నొకదాని వెనుక నొకటి బయల్వెడలి యొకదానిపైనొకటిపడి విచ్ఛిన్నములై పోవుచుండెను. అట్లు చాలఁదడవు జరిగెను. కట్టకడకు వారొక మృగమేదియో తమ యలికిడి విని పాఱిపోయి యుండునని యూహించిరి.

ధ్వని యంతటితో నాగిపోయెను. అక్కతన వారి యూహ మఱింతనిశ్చయమయ్యెను. మఱల వారు ధైర్యమువహించి నడువసాగిరి. శాస్త్రులయందరణ్యములలో సంచరించుట వారికిఁ జిరపరిచితమని తోఁచుచున్నది. కాకున్న భావనాబలసంపన్నులగు కవులకఁ దక్క

నట్టివారికి నట్టియరణ్యములయందు సంచరించుట శక్యమగును? వారాసమీపగ్రామవాసులనిగూడ మనము నిశ్చయింపవచ్చును.

ఎవరైననేమి? వారట్లే కొంతదూరము నడచిపోయిరి. ఇంతలో ముందరుగుచున్న వాని పాదముల కేదోయొక మెత్తని పదార్థముతగిలెను. అది బెబ్బులితోఁక. మీరెప్పుడైనఁ బల్లెటూరికిఁబోయి పరీక్షింపుఁడు. అవధానులుగారి గృహిణి నూతికిఁగాని తటాకమునకుఁగాని స్నానార్థమరిగి జలఘటమును భుజముపై నిడుకొని యపవిత్రవస్తువేదైనఁ గాళ్లక్రిందఁ బడునేమోయని వికారపు నడకతో బయలుదేరును. కాని యామెపాదము తప్పకుండ నేపొగచుట్టమీఁదనో, యేకుండపెంకుమీఁదనో పడితీరును. ఈ పథికులలోఁ బ్రథముఁడు నట్లే తా నేపాము మీఁదఁగాని తేలు మీఁదఁగాని లేక గాఢనిద్రం దవిలియున్న యే క్రూరజంతువు మీఁదనైనఁగాని పాదముంచెద నేమోయని భయపడుచు నడచుచుండెను. పాపమూభయోపహతుని కాలు సరిగఁ బెద్దపులి తోఁకమీఁదనే పడెను.

పాంథుని పాదము తనతోఁకమీఁద నెప్పుడుపడెనో యప్పుడు గాఢసుషుప్తిం దవిలియున్న శార్దూల ములికిపడి గాండ్రు గాండ్రుమని యఱచుచు లేచెను. ఆ బొబ్బల నాలకించి వారెల్లగును నడలిపోయి వెఱ్ఱికేకలువైచుచు నాయంధకారమున నాయరణ్యమునంబడి నలుదిక్కులు బాఱిపోయిరి. వారిభుజములపైనున్నవస్తువు పెద్దధ్వనిసేయుచు నాకటికి నేలపైఁబడి కొంతవఱకు శిథిలమైపోయెను. భీషణములగు బెబ్బులి బొబ్బరింతలనాలకించి యడలిపడి యశ్వములు శరవేగమున నామహారణ్యమున దిక్కుతెలియక రాతులం దోఁడుకొని పాఱిపోయెను. వ్యాఘ్రముగూడ నీగందరగోళమువలన దిక్కుహారములు బ్రద్దలగునట్లఱచుచు నెటకో పోయెను. పాపమూఢురదృష్టవంతుల ప్రయాణమిట్లు విచ్ఛిన్నమైపోయెను.



పంచదశ ప్రకరణము.

చంద్రిక వెల్లవెలఁ బోవుచుండెను. వివిధవిహంగముల [illegible]క్రమధురస్వనములచే నావనమంత[illegible] ప్రకంపితముకాఁజొచ్చెను. అందలి సాంద్రతరుపత్రముల యగ్రములనుండి తుహినబిందువులు టప టప మని రాలుచుండెను.

ఇంతలోఁ గర్మసాక్షి యగు సూర్యభగవానుఁ డుదయపర్వతము నధిరోహించి మృదులములగు సహస్రమయూఖములచే వృక్షాగ్రములకు బంగరు పూఁతఁ బూయుచుండెను. బాలభానుని బంగరు కిరణములు స్మృతిపథం బధిగమించినపుడును, దృగ్గోచరము లైనపుడును గూడ మాహృదయ కమలము వికసించుచున్నది. వానియందేదో మాహాత్మ్యమున్నదని మేము భావించుచున్నారము. కాకున్న దివాకరుఁడు నిరంతరనీరదప్రతినీరాతిరోహితుఁడై యున్నప్పుడు జగమంతయు నేల చిన్నఁబోయి యుండవలెను?

ఆయరణ్యమధ్యమున నొకచో నొక శిథిలమగు చతురంతయానము పడియుండెను. అందెవ్వరును లేరు. అది యటకెట్లువచ్చెనో మేముచెప్పఁజాలము. కడచినరాత్రి కొందఱు మనుష్యులుమోచికొనివచ్చిన వస్తువదియైయుండునా యని సందియము కలుగుచున్నది. కాని యా సమీపముననైన నెవరును లేరు. ఇంతటితో నీచతురంతయాన వృత్తాంతమునువిడిచి మన మొకసారి యాయరణ్యమునఁ బశ్చిమముగఁ బోదమురండు.

ఆస్థలమునకుఁ బడమట సమీపమున విశాలమగు నొక సెలయేరుండెను. అదిప్పుడు జలము ప్రవహించుట లేదు గాని యట నటఁ గొన్ని ప్రదేశములలో గుంటలయందు నీరున్నది. తక్కినచోరంతయుఁ బ్రభాకరకరప్రసారము వలనఁ దళ తళ మెఱయు గండ్రయిసుకచే నిండి యుండెను. అందొక గుంట చెంగట నొక యోధుఁడు శ్వేతోత్తరీయము నారవైచికొని యుండెను.

ఆయోధుని యువలగ్నబంధమునుండి యొక దీర్ఘకరవాలము వ్రేలుచుండెను. మొగమంతయుఁ గంటకములు గీచుకొనుటచే వికారమై, భయంకరమై యుండెను. అంగీకూడఁ గంటకములచేఁ జిరిగిపోయి యుండెను. చెంత నొక గుఱ్ఱము నిలిచియుండెను. ఆ యశ్వము గూడఁ గంటకబాధ ననుభవించినదో యుండెను. ఆయోధుఁడు గతరాత్రి యీయరణ్యమునఁ బ్రయాణముగావించిన యాశ్వికులలో నొకఁడు.

ఆతఁడపుడపుడా సైకతస్థలములఁ బ్రచారముగావించుచు హతాశునివలె దీర్ఘ నిశ్వాసములం బుచ్చుచు నొకసారి “నాలోటు లేకుండఁ బ్రయత్నించుచున్నాఁడను. నాప్రయత్నము లన్నియు విఫలములై పోవుచున్నవి. ఇంతవఱకు భవాని నాయెడల ననుగ్రహమును గాంచలేదు. కాని నేనీవిషయమున నిరుత్సాహము నందఁజాలను. కంఠములోఁ బ్రాణము లున్నచో నెప్పుడో యొకప్పు

డు నేను నా ప్రయత్నమున విజయము ? నందతీరెద " నని యనుకొనెను.

ఇట్లనుకొని యాతఁడు మొగమెత్తి చూడఁగా నలుగురు మహమ్మదీయులాతని దెసకు వచ్చుచుండిరి. అందొకని చేత నొక నిశితభల్లముండెను. వారి శరీరములుగూడఁ గంటకములు గీచుకొనుటచేఁ బుండ్లుపడియుండెను. ఆగుహ్యావిలంబితములగు బిగుసు గడ్డముల వలనను, గోరమీసములవలనను సహజభయంకరము లైయున్న వారి ముఖములు ముండ్లు గీచుకొనుటచే మఱింత భయానకములై యుండెను. వారు నల్వురును యోధుని సమీపించి సలాములు గావించి "అయ్యా! మీరింకను బ్రతికి యుంటిరా?" యని ప్రశ్నించిరి.

"ప్రాణములతో నున్నట్లున్నాఁడను. కంటకముల వలన నొడలంతయు గీచుకొనిపోయినది. మఱల నేను బ్రతికెదనని యనుకొనలేను. కరీమ్! ఇబ్రహీము కనఁబడెనా?"

"ఆయన బ్రతికియున్నాఁడో చనిపోయినాఁడోకూడ మేమెఱుంగము. మాలోఁగూడ నిరువురు కాన్పించుట లేదు"

"పల్లకిని మీరు వెతకితిరా?"

"చెట్టొక పిట్టయై పోతిమి. పల్ల వెదకుటకు మాకు శక్తియేదీ?"

ఇట్లు మాట్లాడుకొనుచుండఁగా నంతలో యోధుని యుత్తరీయము జాఱెను. ఆ శ్వేతోత్తరీయము నటనట రక్తపుమరకలుండెను. దాని నాతఁడు తలకుఁ జుట్టుకొని మందభాగ్యమగు నత్తురంగము నధిరోహించి "కరీమ్! రండు. పల్లకి నిబ్రహీమును వెదకఁబోద" మని కదలి యాయేఁటిపొడుగున నొకసారి దృష్టిసారించెను. అతని కొక తరుణి కాన్పించెను. ఆమె కమల. యోధుఁడు సూర్యాజీ!

ఇఁక సూర్యాజీయానందమునకు మితిలేదు. ఏయువతీమణి తన హృదయఫలకమునఁ బ్రస్ఫుటముగఁ జిత్రింపఁబడియున్నదో, యే బంగరుబొమ్మ ప్రతిక్షణము మనోనేత్రములయెదుట విలాసముగ నడయాడుచున్నదో, యేతరుణి యనుగ్రహింపకున్నఁ దనయైహిక జీవనమంతయు శ్రేయమును నిరర్థకమునని తలంచుచున్నాఁడో, యేవనితాతిలకము తన్ననుగ్రహించినఁ బదసేవసేయుటకుఁ గుతూహలపడుచున్నాఁడో, యే సుందరి లోకమోహన మూర్తిం దలంచుకొని సంతోషసాగరమున నోలలాడుచున్నాఁడో, యేబిత్తరిస్ఫృఢపరిరంభ సౌఖ్యము కొఱకువ్విళులూరుచున్నాఁడో, యేమదవతికొఱకు గతరాత్రి మహారణ్యమున నానాబాధలనందితపించెనో, యాకమల నేఁ

డేకాకినియై యా సికతాతలమున నాతని కంటెఁ బహుతోడనే యాతఁ డత్యధికామోహవశమున నొకింత తడవు పరవశుఁడై పోయెను.

పిదప నాతఁడు మహమ్మదీయులను వెనుకరండని నియోగించి యొక్క డాడున నా గుఱ్ఱమును గమల చెంతకుఁడాయించి దిగి యామె త్రోవనరికట్టెను. కమల యాతనిం జూచి బెబ్బులి కంటఁబడిన హరిణిగతి నులికిపడెను. హఠాత్తుగ నామె హృదయభావము లన్నియుఁ జెదరిపోయెను. నోట మాటరాక పుత్తడిబొమ్మవలె నామె నిలిచిపోయెను.

“కమలా! నాపై నీకింకను దయరాదా?”

“ఈ జన్మమునఁగాదు”

“కమలా! నీకిది న్యాయముగాదు. నీ యనుగ్రహముమీఁదనే నా బ్రతుకు నిలిచియున్నది. నన్ను వ్యర్థునిఁ జేసెదవా? నాయెడల దయార్ద్రహృదయవు కమ్ము. కాకున్న దుస్సహమోహానల జ్వాలచే భగ్నమైపోదును”

కమల కసవ్యాము హెచ్చెను. ఆమె హృదయమున రోషానలము ప్రజ్వలింపసాగెను. సూర్యాజీ ప్రార్థనలారోషాగ్ని కింధనములగుచుండెను. అక్కతన నా జ్వలనజ్వాలలు క్షణక్షణ ప్రవర్థమానము లగుచుండెను. ఆమె సువిశాలధవళనేత్రములనుండి రోషాగ్నికీలావిస్ఫులింగము లెగయుచుండెను. భ్రూభంగమువలన స్నిగ్ధోజ్జ్వల ఫాలతల [illegible] దుర్నిరీక్ష్యంబయ్యెను. అంతనామె “తుచ్ఛుఁడా! నీమృతివలన లోకమునకు లోటుకలుగఁబో” దని గర్జించుచుఁ బలికెను.

ఈ మాట వినుటవలన సూర్యాజీ హృదయము సంక్షుభితమై కోపావేగమువలనఁ గొట్టుకొనఁ జొచ్చెను. ఆతని చెక్కు లెఱ్ఱవడెను. నాసారంధ్రములు విరళితములు కాఁజొచ్చెను. ఆతనికిఁ గమల నొక్కసారిగ మ్రింగి వేయువలయుననినంత కోపమువచ్చెను. కాని యాకోపము నొకింత యుపశమింపఁజేసికొని “కమలా! నీవిప్పుడు నాచేఁ జిక్కియున్నావు. నేనునిన్ను బ్రార్థించుచున్నవాఁడను. అవిచారమ్మూలకమున నీ మేలుకొఱకుఁ జెప్పిన నామాటలను గ్రహింపఁజాలకున్నా” వని పలికెను. మఱలఁ గమలకుఁ గోపము హెచ్చెను.


“నీవు నాకేమియు మేలు చేయనక్కఱలేదు. అధమాధముఁడ వగు నీ సాయము నెవర పేక్షింతురు?”

“నిన్ను బలవంతముగఁబట్టిన నిప్పు డేమిచేయఁగలవు?”

అని సూర్యాజీ యామెనంటబోయెను. అంతనామె కుపితమరాళమువలెఁ

జూచుచుఁ జూచుచు "దురాత్మా! తొలంగు" మని యాఖలుని చేతుల కంటకుండఁ దప్పించుకొనియెను. కాని వెంటనే యతి దీనముగ నేడువసాగెను. ఆయేడ్పు సూర్యాజీ కేమైన దయగలిగించెనా? అదివేఱుమాట! ఆమాటకిప్పుడు ప్రసక్తియే లేదు. ఎప్పుడు సూర్యభగవానుఁ డపరాద్రిపై నుదయించునో, యెప్పు డగ్నిదేవుఁడు శైత్యముదాల్చునో, యెప్పుడు పట్టపగ లాకాశము తారాగణవిరాజితంబగునో యప్పు డామాటం గుఱించి ప్రశంసించుకొందము. మఱియు నెప్పుడు జలరాశి యింకిపోవునో, యెప్పుడు కులగిరులు క్రుంగిపోవునో, యెప్పుడు హిమగిరి నివాసులు వట్టివేళ్ల తడకల నాశింతురో, యెప్పుడు విష మమృతమగునో, యప్పు డామాటం గుఱించి ప్రశంసించుకొందము. ఇప్పుడుగాదు.

సూర్యాజీ కిప్పుడు సాహసము మఱింత హెచ్చెను. "కమల నేఁడ్పుట తక్క నింకేమిసేయుఁగల" దని యాతఁ డూహించి యామెపైఁబడ నుంకించుచుండెను. అంతలో "నాగు మాగు" మను నొక గంభీరభాషణము వినవచ్చెను. సాహసింపనున్న సూర్యాజీ నిర్విణ్ణుఁడైపోయెను. కమలకు ధైర్యము కలిగెను. ఇరువురు నాత్రముతో ధ్వనివచ్చిన దిక్కునకుఁ జూచిరి. ఎవరో యొక యౌవనుఁడు వారిదెస కతిరభసమునఁ బరువెత్తివచ్చుచుండెను. సూర్యాజీ నానినాననాలుపట్టి మఱల ధైర్యము తెచ్చికొనియెను. ఇంతలో నా యౌవనుఁ డొక్కదూఁకున వచ్చిచేరెను.



షోడశ ప్రకరణము.

సముద్రమునంబడి కొట్టుకొని పోవువాఁడు కాశకుశలుదొరకినను ప్రాణము సంరక్షించుకొనుటకత్యాత్రముతో వాని నందుకొనును. వాని వలన రక్షణము కాఁజాలదని యప్పు డామనుష్యుఁ డూహింపఁజాలఁడు. వాని బుద్ధి యప్పుడు మంద మైపోయియుండును. అట్లే యాపత్సముద్రమున మునిఁగియున్న కమల యాగంతకుఁడగు మహమ్మదీయ యౌవనునివలనఁ దన మానరక్షణ మగునని యూహించెను. కాని యది ఫలింపనిదనియు, సూర్యాజీవలెనే మహమ్మదీయ యౌవనుఁడుగూడ నవినీతుఁడనియు నామె యూహింపలేకపోయెను. సంక్షుభిత మనస్కయైయున్న కమల యా మహమ్మదీయు "నయ్యా! ఈ దురా

త్స్వేఁడు నన్ను వమానింపఁ జూచుచున్నాఁడు. సమయమునకు దైవముమిమ్ముం గనఁబఱచెను. ఓమహాత్మా! నన్ను ర క్షింపు, " మని ప్రార్థించెను.

కేసరియెడల మదపుటేనుంగు ప్రార్థనమువలెను, వ్యాఘ్రము నెడల హరిణము ప్రార్థనమువలెను, మహమ్మదీయుని యెడలఁ గమల ప్రార్థనము వ్యర్థంబయ్యెను. ఆమహమ్మదీయుఁడు సూర్యాజీ సహచరుఁడు. గతరాత్రి, యరణ్యములో సంచరించిన యాశ్వికులలో నొకఁడు. ఈసూరావనుఁడే యిబ్రహీము. సూర్యాజీయు నా ముసల్మానుఁడు గతరాత్రి శిథిలమై పడియున్న పల్లకిలోఁ గూర్చుండఁబెట్టి కమలను హరించికొని వచ్చిరి. ఇంతలోఁ బల్లకి మోసికొని వచ్చిన మహమ్మదీయులుగూడ నచ్చటి కువచ్చిరి. అప్పుడాయిబ్రహీము "కమలా! నీకు సూర్యాజీనిఁ బెండ్లియాడుట కిష్టములేదేని నాయంతఃపురమునకు ర " మ్మని నిర్భీకుఁడై పలికెను.

ఇది వినఁగనే కమల హతాశయై " హా " యని నేలఁగూలెను. సముద్రమునంబడి కొట్టుకొనిపోవునపు డొక కట్టె యవలంబనముగ దొరకెను. కానియది కాలభుజంగముగఁ బరిణమించెను. కడవలతోఁ గుమ్మరించినట్లు కురియు వర్షమునకోపలేక నిబిడమగు వటవృక్షము క్రిందికిఁజేర నా భూజము ఝంఝూమారుతహతిచే మీఁదఁబడిపోయెను. ఇప్పుడు కమలకట్టియవస్థ తటస్థించెను. కమల యవస్థను జూచి సూర్యాజీ " కమలా! రక్షింపఁబడితివా? " యని యెత్తిపొడిచెను.

కమలకు శిరముపై నశనిపాతంబైనట్లయ్యెను. తొలుతనాశ. పిదప నాశాభంగము. ఆపై సోత్ప్రాసము. ఈస్థితినిమేము వర్ణింపఁజాలము. ఆశాభంగమైనపుడును, సోత్ప్రాసమువలన హృదయఫలకము విదారితంబై పోయినపుడును, హతాశ్తుగ సంతాపాగ్ని యుద్భవించి ప్రత్యేనయనము నెట్లుదగ్ధముగావించునో, పిదపవిచారసాగర ముప్పొంగిపోయి యెట్లుక్కిరిబిక్కిరి గావించునో, ప్పుట రెండును మిళితమై యెంతయు యాతనపెట్టునో మేమూహింపలేకున్నారము. కేవలము మే మీరెండుమాటలంజెప్పెదము. ఎప్పు డఖండవృష్టిపాతమును, విద్యుత్ప్రకాశమునగునో యప్పుడు మేఘగర్జనము వెలువడును. యెప్పుడు సంతాపాగ్నికిఁబ్రకోపమును, విచారసాగరమున కుచ్ఛలనమును గలుగునో యపుడు భీషణదూషణ భాషణములు వెలువడును. కమల హృదయమున నిప్పుడు సంతాపాగ్ని ప్రజ్వలించి సువిశాలధవళనేత్రములను

దును, గండఫలకములమీఁదను ప్రతిబింబించెను. విచారార్ణవము తరంగితమై యవిరళాశ్రుబిందురూపమును దాల్చెను. వెంటనే కమల రూక్షేక్షణమై సూర్యాజీదెసఁ జూచుచుఁ జూచుచుఁ "గులువా! నోరుమూసికొను" మని పలికెను. కాని పాప మాకమల విచారము నాపుకొనఁజాలక వెంటనే యూవురు మని యేడువసాగెను.

అట్లు విచారించుచున్నను గమల ముఖమునఁ గోపము తాండవమాడుచుండెను. అక్కతన నిబ్రహీ మామెనం... టుట కొకింతభంకెను. కాని న... త ఘోరకృత్యమునందు జంక లేదు. అట్లగుట యసంభవము. జంకువాడమిన ఘోరకృత్యమగు రమణీహరణము నెవరు గావింపఁగలరు? ఎవరు కులకామినులను హరింతురో, యెవరు స్త్రీరత్నములను బలాత్కరింతురో వారిహృదయములు కఠినశిలాప్రకల్పితములు. కఠినశిలలు కరఁగవు. కామినీ హరుల హృదయములు మాత్రము కరఁగునా? శిలలు వ్రక్కలైపోవును. కాని వారి హృదయములు మాత్రము వ్రక్కలు కావు. వారిహృదయకాఠిన్యమునకే మైనవికారమున్నచో నదినాశనమే.

సూర్యాజీకి నిబ్రహీమునకు సంతంతకు మదనవికార మెక్కుడగుచుండెను. ఝంఝామారుతవశమున సంచలించుచున్నను గులాబిపూవెట్లు మనోహరమై యుండునో, యట్లే యాస్థితిలోఁ గూడఁ గమల దర్శనీయమైయుండెను. అత్యుపహృదయుఁడగు కాముకుఁడు ప్రణయకలహ కుపితయగు రమణీమణినిఁ గాంచి యెట్లానందించునో యట్లే బలాత్కార సోత్సాహములవలన సంతప్తచిత్తయై, కాలభుజంగినివలెనున్న కమలనుగాంచి యా యవనీతు లానందింపసాగిరి. తుదకుఁ "గమలయిప్పుడే కాకినిగా యున్నది. ... రించిన నే... ము" ... యిబ్రహీము "సూర్యాజీ! చూచెదవేల ?" యని యామె జేయిఁబట్టిలాగెను, కమల హా యని యఱచి యాయిసుకతిన్నెపై మూర్ఛితమై పడిపోయెను. ఇంతలో నాసెలయేటియొడ్డున నున్న సాంద్రారణ్యమునుండి "చచ్చితిరి చచ్చితి" రనిపలుకుచు నిరువురుయోధు లతిరభసమున నట కుఱికిరి. చూడఁగా బల్లెమును దాల్చియున్న వాహకుని శిరమూసికతాతలమున దొర్లుచుండెను.

సూర్యాజీయు నిబ్రహీమును దొలుత నొకింతతడవు నిర్విణ్ణులై యుండి వెంటనే తెలివితెచ్చికొని యొరలనుండి ఖడ్గములం బెఱికికొని క్రొత్తయోధులతోఁ దలపడిరి. నలువురఖడ్గకాంతులు

నాసూర్యతేజముతో మిళితమై మిఱుమిట్లు గొలుపసాగెను. మృత్యుదేవతాకరాళజిహ్వలగు నాకరవాలము లాయోధులశిరములపై నత్యుల్లాసముతో నృత్యముసేయఁదొడఁగెను. వారిలో సూర్యాజీయు నిబ్రహీము నెవరో, క్రొత్తయోధులెవరో, యెవరు జయింతురో యేర్పఱింపశక్యముగాకుండెను. వాహకులు స్తంభితులయిపోయిరి.

కమలకిప్పుడు సందిగ్ధావస్థ తటస్థించెను. "ఈక్రొత్తయోధులెవరు? ఇటకేలవచ్చిరి? ఏలపోరుచున్నా" రను యోచనలామెహృదయమునఁబుట్టెను. "తొలుత నొకఁడు దుర్భాషలనాడుచు బలాత్కరింపఁజూచుచుండ వేఱొకఁడటకు వచ్చెను. వానివలన మానరక్షణ మగునని యూహింప నాయిరువురుఁగలసి కారుకూఁతలు గూయఁజొచ్చిరి. ఇంతలో నీయిరువురు క్రొత్తయోధులువచ్చి వారితోఁ బోరుచున్నారు. వీరుగూడ నట్లుసేయుటకే వచ్చియుందురా?" యని కమల కళవళపడసాగెను. ఎట్లు నిర్ధారణము గావించుటకును వీలులేకుండెను. తుదకామె "యీయోధులు నత్పురుషులైనచో నేను రక్షితనగుదును. కాకున్న నేనాపత్సముద్రమున మునిఁగిపోవుటతప్ప" దని యూహించి ధైర్యమువహించి యొకింతతొలఁగినిలచి యావీరులపోరు చూచుచుండెను.

ఇంతలో సూర్యాజీఖడ్గము తుత్తునియలైపోయెను. వెంటనే యాతఁడు పడియున్న వాహకునిచేతనున్న భల్లమును దీసికొని యాశత్రునివక్షఃకవాటమును భేదింపఁజూచెను. కాని యోధుఁడాపోటు నతినిపుణముగఁ దప్పించుకొని యాబల్లెపుఁగామను రెండుముక్కలుగావించెను. సూర్యాజీ విఫలప్రయత్నుఁడై యతికుపితుఁడై తనచేతమిగిలియున్న యాబల్లెపుఁగామ నాప్రతియోధునివక్షముపై విసరివైచెను. పాపమా దెబ్బ హఠాత్తుగ గాఢముగఁ దగులుటచే నాక్రొత్తయోధుఁడు మూర్ఛితుఁడై పడిపోయెను. అంత సూర్యాజీ జయసంతోషముతో నామూర్ఛితయోధుని పైఁబడఁజూచెను గాని యింతలో రెండవ క్రొత్తయోధుఁ డిబ్రహీముని ద్రుంచి సూర్యాజీపైఁబడెను. ఆతని యౌద్ధత్యమునకోపలేక సూర్యాజీ పలాయితుఁడయ్యెను. క్రొత్తయోధుఁ డత్యుగ్రుఁడై వానివెంటఁ బఱువెత్తెను. మిగిలిన వాహకులంతకుఁబూర్వము పఱిపోయిరి.



సప్తదశ ప్రకరణము.

కమలచూపులు హఠాత్తుగ నామూర్ఛితయోధునిపైఁ బ్రసరించెను. వెంటనే యామెహృదయము జల్లుమనియెను. ధైర్యము చెదరిపోయెను. విచారరస ముప్పొంగిపోయెను. కన్నుల నుండి బాష్పబిందువులు జొటజొట రాలఁజొచ్చెను. ఇఁక నటనిలువలేక కమల "అయ్యో!" యని యాతనిచెంతఁ గూలఁబడిపోయెను. ఆయోధుఁడే సాజీ.

కమల యొకింతతడవునకుఁ దెలివి తెచ్చికొని యేసాజీముఖమువంక వీక్షించెను. ఆతనికింకను తెలివివచ్చు... ములు ... కన్నీటిచే నాతనిముఖమండలమును దడుపుచుఁ జేలాంచలముచే వీవఁదొడఁగెను.

కాని కమల యిప్పుడు బాలిక. ఇప్పుడో; పదియాఱేండ్లజవ్వని. అప్పటికి నిప్పటికిఁ జాలభేదమున్నది. ఏసాజీ యుత్సంగమునఁ దనశిరముంపఁబడి నపుడామె కెట్టివికారమ్మును గలుగలేదు. ఇప్పుడో; మేను పులకరించెను. చెవిలో లజ్జానతి యేమో చెప్పసాగెను. కమల యిప్పు డుత్సంగశయనసౌ... స్యగ...

కమల భయభ్రాంతయయ్యెను. ఏసాజీని స్వీయముగ స్పృశించెను. భయభ్రాంతయగుటకు మాఱుగ నీ విచారసమయమునఁగూడ సుఖపరవశయయ్యెను.

నిమీలితములగు నేసాజీ కనుఁదమ్ములమీఁది యనంతశోభను గోమలాధరమునందలి యనిందిత రాగమునుగాంచి యామె యానందింపసాగెను. కాని యుత్తరక్షణమునందే యేసాజీమూర్ఛావస్థస్ఫురించుటచే హృదయము బ్రద్దలగుచుండెను. అపుడప్పుడొకింత విరతి వహించుచున్నను నామె విచారమతిశయించుచునేయుండెను. అనంతనీలాకా [illegible] కుకు మని మెఱయు [illegible] కల

ళ యంకురించెను. దర్పణప్రతిమానములగు కమల నిద్దంపుఁజెక్కుటద్దములపై నొక నవీనతేజము ప్రతిఫలించెను. అప్పుడామెచూపు లేసాజీ ముఖముపైఁ బ్రసరించెను అప్పుడే యేసాజీ కనుఁదమ్ములు గూడ వికసించెను. ఆ యిరువురు చూపులు నైక్యమైనవి. ఎంత సౌఖ్యము! ఎంతలజ్జ!

కమల యిఁక నట్లుండలేకపోయెను. ఓర్వలేని లజ్జాసతి కమలను దూరముగ లాగివైచెను. అక్కటతన నామె తటాలున నేసాజీ మూర్ధము నాసికతాతలమునవిడి యొకింత దూరమున నిలిచెను. కుసుమకోమలమగు నుత్సంగోపధానము నుండి తన శిరము వాలుకొను ప్రదేశము [illegible]నొడనే యేసాజీ సం

న్నాఁ" యను విజయానందసూచకం బగు కంఠస్వరము వినవచ్చెను.

ఏసాజీ వెనుదిరిగి చూడఁగా మందస్మిత వదనారవిందుఁడై భాస్కరరావు వచ్చుచుండెను.

"ఏసాజీ! లెమ్ము! దుష్టులు మడసిరి"

"బావా! అంతయు బాగుగ జరిగినది. మనయదృష్టమువలనఁ గమల రక్షితయైనది"

ఈ మాట యనునప్పటికిఁ గమల కనుఁగొలుకులనుండియశ్రుబిందువులు జొటజొట మని యుఱికెను. అది గాంచి "కమలా! ఇఁక విచారింప నేల?" యని భాస్కరుఁ డామె నోదార్చెను.

ఇంతలో నాశైలపుపేటి పడమటిదియౌ ...ద్వారమునుండి గుఱ్ఱపు సకిలింపు వినవచ్చెను. వారు ముష్వాగ సరిదిడిరి. భాస్కరరాం వేసాజీ దెసకుఁజూచి తత్క్షణము నొరనుండి ఖడ్గమునుదీసి యెక్కడూఁకుచు సాంద్రారణ్యముఁ బ్రవేశించెను.

ఈ సందర్భమున నేసాజీ కమల దెసకుఁజూచెను. కాని కమల యేసాజీపై సహాంగవిలోకనములం బఱపుచు మందహాసాంచితవదనయై శిరము వంచికొనియుండెను. ఇప్పటి కమలాయేసాజీలస్థితి మాకెంతయు సందేహజనకముగనున్నది. మూర్ఛితుఁడై పడియున్న యేసాజీవీక్షణములును, స్పర్శసుఖపరవశయైయున్నకమలనిరీక్షణములు నెప్పుడైక్యమైనవో యప్పుడు వారిరువురుఁ బరస్పరము విమోహితులైరని తో న్నది.

పోయినదనియుఁ శాపపంకిలమైపోయినదనియు, నిరర్థకమైనదనియు భావించి యనంతవిచారసాగరమున మునిఁగి పోవుదురు.

దీనివిషయమై లోకమిట్లు భిన్నాభిప్రాయము గలిగియున్నది. కాని యెవరేమన్నను మేము దీనిని నిరంకుశమైనదందుము. ఇది యావేశించినతరువాత దుస్తరమగు దీనియాక్రమణమునుండి యెవరు తప్పించుకొనఁగలరు? ఎవరు తప్పించుకొనిరి? వాతాంబుపర్ణాశనులై, విజితేంద్రియులని మహాప్రఖ్యాతిని వహించిన విశ్వామిత్ర పరాశరాదిమహర్షులుసైతము దీనిని జయింపలేకపోయిరి. [illegible] హామునకు లోఁబడుదుగా [illegible] మయూరా హాలక్ష్మ్యంశాసంభూతయగు సీతామహాదేవిని మోహించి త్రిలోకవిజయుఁడగు రావణుఁడు సపుత్త్రమిత్త్రబాంధవముగ రణనిహతుఁడై పోయినాఁడు. పాండవ ధర్మపత్నియగు ద్రౌపదీదేవిని మోహించి సైంధవుఁడు పరాభవింపఁబడియెను. కీచకుఁడు ప్రాణములం గోల్పోయెను. సౌందర్యరాశియగు పద్మినీదేవిని మోహించిన యల్లాయుద్దీనుఁడును, జగన్మోహినియగు విమలాదేవిని మోహించిన యౌరంగజేబు ననేక మహాపాయములకుఁ బాల్పడిరి. ఇట్టి యుదాహరణము లనేకములు చూపవచ్చును. లావణ్యరాశియగు కమలను మోహించి సూర్యాజీయు నిబ్రహీమును ప్రాణము [illegible]

రు మాట్లాడుకొనలేను. మాట్లాడుకొనుటకు వాంఛమాత్రమున్నది. కాని యావాంఛకు ఫలము లేదు. ఇంతవఱకును గమలాయేసాజీ లింతటి యానందమును గాంచి యెఱుఁగరు.

ఇంతలో భాస్కరరా వాజానేయములగు రెండశ్వములఁ దీసికొనివచ్చెను. ఆతనిం జూచుటతోడనే కమలయు నేసాజీయు నులికిపడిరి. ఏసాజీ భాస్కరునకెదురుగ నేగి తనగుఱ్ఱమును మెల్లఁగ దువ్వుచు మెడపైఁ దట్టెను.

భాస్కరరావు—ఏసాజీ! ప్రొద్దెక్కుచున్నది. ఇంకనిచ్చట నుండుటెందులకు?

ఏసాజీ—పోదము.

భాస్క—కమలా! నీవు దొరకితివని చెప్పి నీజననిం దోడుకొనివచ్చెదను. నీవీగుఱ్ఱము నెక్కి యేసాజీతో దేవీగ్రామమునకుఁ బొమ్ము.

ఈమాట వినుటతోడనే కమలహృదయఫలకము సహస్రధావిదారితం బయ్యెను. అప్పు డామెకు యమున జ్ఞప్తికివచ్చెను. "అయ్యో! నిర్భాగ్యురాలనగు నాకొఱకు మాయమ్మ యెంత విచారించుచున్నదో" యని యామె విచారింపసాగెను.

భాస్క—కమలా! నీవింక విచారింపకుము. భవానికృపవలన నంతయు శుభముగఁ బరిణమించినది. నేనిప్పుడే నారాయణపురమేగెద.

కమల—మాయమ్మ యింతవఱకును జీవించియుండునా?

భాస్కర—విచారాతిశయమువలన నీవు మీయమ్మ కపాయమును శంకించుచున్నదానవు. కాని మీయమ్మను క్షణములోఁ దీసికొనివచ్చెద.

కమల—నేను నడచిపోయెదను. నీవు నీయశ్వము నెక్కి వెళ్లుము.

భాస్కర—వలదు వలదు. ఈయరణ్యమధ్యమునందలి సెలయేటిలో నీవు నడచిపోవలదు.

భాస్కరుని బలవంతమువలనఁ గమల యశ్వారోహణము గావించుటకు సమ్మతించెను. ఏసాజీముఖపద్మము వికసించెను. కమల మందగమనముతో నశ్వమును సమీపించి యధిరోహింపఁబోయెను గాని యట్లు చేయలేకపోయెను. కాళ్లు కంపింపసాగెను. హృదయము దడదడఁ గొట్టుకొనసాగెను. ఆమె ప్రియసఖియగు లజ్జవచ్చి మఱలనామె చెవిలో నేమేమో చెప్పఁదొడఁగెను. ఈసందర్భమున నామె తల్లిమాట మఱచిపోయెను. ఎట్లో కష్టపడి తుదకామె గుఱ్ఱము నెక్కెను. ఏసాజీహృదయసీమయందానందసాగర ముచ్ఛలితంబై పోయెను. కమల వ్రీడాభరంబున శిరము వంచుకొనెను. వెంటనే భాస్కరుండ

టనున్న సర్దార్యాజీయశ్వము నధిరోహించి దౌడుతీసి యానెలయేటికిఁ దూర్పుతీరమునఁగల మహారణ్యమున నగ్రగణ్యుఁడయ్యెను. ఏసాజీకూడ నశ్వారోహణము గావించెను. కాముకీకాముకులగు నాయువయువతులిరువురు నాసెలయేటియిసుకతిన్నెమీఁదనే యశ్వములను నడపించిరి.



ఏకోనవింశ ప్రకరణము.

మేమిప్పుడు కమలాంబాసాజీల ప్రయాణమును వర్ణించుటకుఁ జాల ముచ్చటపడుచున్నాము. కమలయు నేసాజీయు నెఱజవ్వనులు. సౌందర్యరాసులు. ఒకరి నొకరు మోహించుకొనియున్నారు. నిర్జనారణ్యమునందలి సెలయేటి యిసుకతిన్నెపై నేకాంతముగఁ బ్రయాణము గావించుచున్నారు. ఆకాముకీకాముకు లేమిమాట్లాడుకొందురో, యెట్లొండొరులం జూచుకొందురో, యింక నేమి గావింతురో వినుటకును గనుటకు నెవరు ముచ్చటపడకుందురు? కాని యీదుష్కరప్రయత్నమున మేమెంతవఱకుఁ గృతార్థులమగుదుమో చెప్పఁజాలము.

బయలుదేరుటకు ముందిరువురు నొకరినొకరుచూచికొనిరి. ఆచూపులయందుఁ బ్రయాణమునకు సమ్మతిద్యోతకమగుచుండెను. ఇరువురుబయలుదేరిరి. వ్రీడాభరమున నిరువురిమోములు గగుర్పొడిచెను. ఉల్లములు జల్లుమనియెను. ఏసాజీ గుఱ్ఱము ముందుఁ బోవుచుండెను. కమల యాతని ననుసరించి నడచుచుండెను. ఈసందర్భమున వారి యిష్టప్రకారము గుఱ్ఱములు నడచుచున్నవనుటకన్న నవి తీసికొనిపోవునట్లు వారగుచుండిరనిన సమంజసముగ నుండును. ఏమన? వారిప్పుడు భావనాప్రపంచమున విహరించుచున్నారు.

ఆహా! భావనాప్రపంచమెంతరమ్యమైనది! విశాలమగు నీసచరాచరప్రపంచమంతయు దానిముందు దివిటీముందు దీపమైపోవును. మేడలయందును, వీథులయందు నుపవనములయందు నంతట నానందమందునిబిడమై యుండును. అట్టి యానందపరీతమగు భావనాప్రపంచము నెవరువర్ణింపఁగలరు? ఎవరు చిత్రింపఁగలరు? అయ్యది యనంతము. వర్ణనాతీతము. అలేఖ్యము. వర్ణించుటకనేకమహాకవులు ప్రయత్నించిరి. చిత్రించుట కనేక చిత్రలేఖకులు ప్రయత్నించిరి. కాని వారు సంపూర్ణఫలమును గాంచలేకపోయిరి. అది కేవలము

నుభవైకవేద్యము. అట్టి భావనాప్రపంచమున విహరించు వారి యానందమునకుఁ బారమెక్కడిది?

ఇంతలో నేసాజీ వెనుదిరిగిచూచెను. అప్పుడే కమలయు నేసాజీ లోకమోహనరూపమును మోమెత్తిచూచెను. ఆ చూపులు వాంఛానురాగములతో నిండియుండెను. ఆ రెండు నైక్యమైనవి. మఱల నింతలో గిఱుక్కున మఱలిపోయినవి.

ఏల? రెండు గడియలక్రిందట నీప్రశ్నమున కే యవకాశము లేదు. ఈరెండు గడియలలో స్థితియంతయు సంపూర్ణముగ మాఱిపోయినది. రెండు గడియల క్రిందటి నేసాజీ కమలలే యిప్పటి యేసాజీ కమలలు. అప్పటి హృదయములే యిప్పటిహృదయములు. అవియుఁ బ్రేమభరితములే యివియుఁ బ్రేమభరితములే. కాని యాప్రేమకు నీప్రేమకుమాత్రము చాలభేదమున్నది. ఆప్రేమమున స్నేహములీనమైయున్నది. ఈ ప్రేమమున మోహము లీనమైయున్నది. కేవలమిదియేభేదము. భేదము [illegible]న నరుఁడు. లేకున్న మానుఁడు. [illegible]హ ప్రభావము నెఱింగిన వారు మా[illegible]ము లేదనఁజాలరు.

కమల ముగ్ధ. ఆమె మోహము మౌగ్ధ్యమునిండి సిబిడీకృతమైయున్నది. మౌగ్ధ్యమునకును లజ్జకును సార్వకాలికమగు నవినాభావ సంబంధమున్నది. ఏముగ్ధరాలు ప్రయత్నపూర్వకముగ దనమోహమును బ్రకటనగావింపఁగలదు? ముగ్ధాసులభమగులజ్జచేతనే కమల నేసాజీముద్దుమొగమునఁ బ్రసరించిన తన తరళనిరీక్షణములను గిఱుక్కున మఱలించుకొనినది. నేసాజీయు నవయౌవనుఁడు. అతఁడు లజ్జాతిరేకమువలననే కమల లోకమోహనమూర్తినిఁ జూడనాశించిన తన చూపులను మఱలించుకొనినాఁడు. ఆచూపులయైక్యమువలన వారి కెంతయానందము గలిగినదో!

పాపము వా రిరువురు బరస్పర ముఖవీక్షణము గావించుకొనుట కెంతముచ్చటపడిరో; అట్లుసేయుట కెంతతడవాలోచించుకొనిరో; యెంత యాశతో, నెంతసాహసముతో వారన్యోన్య ముఖావలోకనము గావించుకొనిరో గాని నిరంకుశాధికారిణియగు లజ్జవచ్చి యంతలోనే వారి కాశాభంగముగావించివైచినది. వారాలజ్జాసతి యాజ్ఞను జవదాఁటలేకపోయిరి.

ఓ లజ్జా! నీవు మంచిపని సేయుట లేదు. ఎవరు సురాసేవకులో, యెవరు వారకాంతాప్రియులో, యెవరువా క్రూరులో, యెవరు సోమరులో, యెవరు దాంభికులో, యెవరు పరపత్నాభి

మానులో, యాత్మ గౌరవశూన్యులో, యెవరాత్మస్తుతి పరనిందాపరాయణులో, యెవరఖర్వగర్వితచిత్తులో వారి జెనకైన నీవు సూచుటలేదు. వారి పేరే నీవు మఱచిపోయితివి. ప్రాణనాయకుల దృఢాలింగనముల నసఁగిపెనఁగుచు, లెక్కలేని ముద్దులందనియుచు, వారి సరళకటాక్షములతోఁ దమతరళనిరీక్షణముల నైక్యముచేసి సుఖింపవలెనని గంపెఁడాశతోనుండు ముద్దరాండ్రపై నీప్రభావమునుజూపుచున్నావు. నీకిది మంచిపనిగాదుసుమూ!

కాని బాగుగానాలోచించినచో నీవిషయమై నిన్నభినందింపవలసియే యున్నది. ఏమన? మోహావిష్టులగు యువయువతు లతిశీఘ్రసమావేశలాభమున పేక్షింతురు. అదియగునంతవఱకు వారికి గడియ యొక మహాయుగమువలెఁ గన్పట్టును. అప్పుడు వారొకరి కొఱకొకరు నిరీక్షించియుందురు. ఇంతలో వారికి రహస్య సమావేశలాభము గూడలభించును. అపుడు నీవు వారి స్మృతిపథము నధిగమింతువు. అయినను వారు మోహాతిరేకముచే నన్యోన్యకరగ్రహణము గావించుకొందురు. ఇంతలో వారికి నీవు సా[illegible]ంతువు. వారి మేనులు గగుర్పొ[illegible] హృదయములు దడ దడ కొ[illegible]నసాగును. కాళ్లు కంపింపఁదొడఁగును. ఇఁక వారచ్చట నుండలేరు. తటాలున నొకరి నొకరు వీడి యెటకో పాఱిపోదురు.

మఱల వారు రహస్యసమావేశము కొఱకుఁ బ్రతీక్షింతురు. పెన్నిధిఁ గోల్పోయిన పేదలవలె విచారింతురు. సాహసింపలేని దృఢని[illegible]ము గావించుకొందురు. మే[illegible]ము చెప్పుచున్నారము. వారచ్చట నిన్నొకింత నిందింతురు. అనిందకు నీవలుగకుము. నీ సాక్షాత్కారమువలనఁగ[illegible]గముచే వారి మోహానుబ[illegible]ధమగును. అనురాగము [illegible]చ్చును. అక్కతన వారికిఁగలుగు సౌఖ్యానందములకుఁ బారమెక్కడది? కావునఁ దరుణవయస్కులగు కాముకీ కాముకు[illegible]డలఁ దగునంతవఱకు నీప్రభావము జూపుము. అతిమాత్రిను చరింపకుము. అట్లయిన మోహానలము దు[illegible]మై వారిని దహించివేయును. [illegible] నీవు నిందితవై పోదువు.

కమలా యేసాజీ లింకను
ప్రపంచమునందే యుండిరి.
క శారికాదుల యవ్యక్త[illegible]
తో మిళితములై యమ్మృత[illegible]
పరస్పర సంబోధన వచనము[illegible]
గర్ణపేయములై వినవచ్చు

వారి తరళాపాంగవీక్షణము లైక్యమై పోవుచుండెను. ఆచూపులయందు గాఢానురాగము ప్రకట మగుచుండెను. వారి యానందసాగరము తరంగితమైపోయెను. క్షణికమగు నా చూపుల సమ్మేళనము నందింత ప్రభావమున్నది గాఁబోలు.

కాని వారికి భావనాప్రపంచమునఁ గూడ లజ్జాసతి ప్రత్యక్షమైనది. ఆ భావనాప్రపంచ మిప్పుడదృశ్యమైపోయినది. కేవలము వారి ముఖమండలములయం దిప్పుడు మందహాసరమా నృత్యము సేయుచున్నది. ఆమందహాసరమతో లజ్జాసతిగూడ నృత్యము సేయుచున్నది. ఓర్వలేని యాలజ్జాకామిని వారినింక విడిచిపెట్టనుగాఁబోలు.

దేవీ గ్రామము చేరునంతవఱకును వారితో మేము ప్రయాణము గావించితిమి. కాని వారేమియు మాట్లాడుకొనలేదు. సరసనల్లాపము లాడుకొనవలెనని ముచ్చటపడిరి. ప్రయత్నించిరి. కాని యంతలో లజ్జావిజితులై పోవుచుండిరి. ఆబాల్యపరివర్ధమానమై ప్రీతిగల వారి కంతటి వ్రీడ యేల వొడమెనో మా కాశ్చర్యకరముగనున్నది. వారి మనఃఫలకములయం దపుడపుడు బాల్యక్రీడలుగూడఁ బ్రతిబింబితము లగుచుండెను. లజ్జాముఖమెత్తికో యెఱుంగని యాబాల్యక్రీడలు స్మృతిపథమునకు వచ్చినపుడు సైతము దుస్తరమగు వ్రీడవొడమఁజొచ్చెను. అప్పటి వారి మానసికావస్థలను మే మింతకంటె నిరూపింపఁజాలము. మహదానందమునకు రంగస్థలములై యున్న వారిముఖములం గాంచి మేము నక్లేమైతిమి.



వింశ ప్రకరణము.

ఇప్పు డేసాజీ ప్రాయ మిరువది వత్సరములు. ఆతని శరీరము గౌరవర్ణమై, సముజ్జ్వలమై, సమున్నతమై, బలిష్ఠమై, ప్రకాశించుచుండెను. ఆతని నిరీక్షణములు సరళములై, కాంతిమంతములై, గంభీరములై యుండెను. స్నిగ్ధోజ్జ్వల ఫాలతలము వినీలకుటిలకుంతలములచే నీషదాచ్ఛాదితమై యలరుచుండెను.

ఇప్పు డాతఁడు మేడమీఁది మూఁడవయంతస్థులోనున్న యుయ్యాల మంచమున నేదియో యొకపుస్తకముఁ జదువుకొనుచుఁ బరుండియుండెను. ఆతని కఖండమై మష్యముగలదు. ఆతనిహృ

దయ మతిసరళమును గంభీరమునై యుండెను. ఆసరళతయు గంభీరతయు ముఖదర్పణమునఁ బ్రతిబింబితములగు చుండెను. ఆతఁడాపుస్తకమును బిగ్గఱగఁ జదువుటలేదు. కేవలము చూచుచు సమన్వయము జేసికొనుచుండెను. ఇంతలోఁ బైయంతస్తునుండి శ్రావ్యమగు గానము వినవచ్చెను.

ఒకానొక సంస్కృతకవి సంగీత సాహిత్యములకు సామ్యము వాక్రుచ్చినాఁడు. ఇది యవిచారమూలక మని మాయభిప్రాయము. సంగీత సాహిత్యములయందు మాకు సమధికప్రజ్ఞ లేకున్నను సత్యము చెప్పవలసి వచ్చినపుడు సంగీతము సాహిత్యమునకన్న లోకవ్యామోహనకరంబైన దనియే నిరభ్యంతరముగఁ జెప్పుచున్నారము. సాహిత్య మర్థప్రధానము. సంగీతము స్వరప్రధానము. ఇంతమాత్రముచే నీ రెండింటికి నఖండరుచి భేదముగలిగినది.

సాహిత్యము పండితసేవ్యము. దానికి జ్ఞానమే ప్రధానము. బాల్యయౌవనకౌమారవార్ధకములతోఁ దానికిఁ బనిలేదు. ఎవరు విజ్ఞానవంతులో వారికది మహదానందదాయకమగును. కానిచో నది యేవఁబుట్టించును. సంగీతమున కట్లుగాదు. దానికి జ్ఞానాజ్ఞానములతోఁ బనిలేదు. నరజంతుభేదము లేదు. శ్రవణేంద్రియసంపన్నమగు ప్రతిప్రాణికి నది సంతోషకరమైయున్నది. శ్రీకృష్ణుని మురళినుండి ప్రవహించిన గానలహరిచే బృందావనము చ్ఛలితమైనపుడు గొల్లచేడియలు విమోహితలైపోయిరి. గోవత్సములును గోబృందములును దన్మయతఁగాంచినవి. నాగరికతయన నెట్టిదో యెఱుఁగని కిరాతకామినులు ముగ్ధలైపోయిరి. అపస్వరభూయిష్ఠములైన కులకాంతల జోలపాటల నాలకించి పోరువెట్టియుండు వత్సలానందాతిరేకముచే మైమఱచి గాఢనిద్రం బవ్వలుచున్నారు. ఆనపకాయబుఱ్ఱనుండి వెలువడు నాహితుండికుని నాగస్వరము నాలకించి భీకరసర్పములు తలలూఁచుచున్నవి. కారణమేమి? సంగీతము స్వరప్రధానము.

సంగీతము గాజుపూసవంటిది. సాహిత్యమో; సానలుదీఱిన జాతిరత్నము. ఈ రెండింటికి నింతభేదమున్నది. ప్రభాకరుని కిరణజాలముగాని దీపికలతేజఃపుంజముగాని ప్రసరించినపుడు గాజుపూస మిలమిలలాడిపోవును. జాతిరత్నము తళుకుతళుక్కుమని మెఱయును. రత్నకాంతి సముజ్జ్వలమై, దర్శనీయమైయుండును. గాజుపూసతేజము కన్నులు మిఱుమిట్లుగొలిపివేయును. జాతిర[illegible] మహారాజలభ్యము. క్ష[illegible]

మో; సర్వజన సులభలభ్యము.

సంగీతమునందలి యాకర్షణశక్తి యప్రతిహతమైనది. ఎంతదూరమునుండి యైనను గానము శ్రవణపథము నతిక్రమించినపు డేవ్యక్తియు మైమఱవకుండ నుండఁజాలదు. తపోధనసంపన్నులగు నారదతుంబురాది మహర్షికులతిలకులు సైతమీగానసంగీతముచే నాకర్షింపఁబడిపోయినారు. సర్వవిద్యాధిదేవతయగు భారతి యనవరతవీణావాదనతత్పర.

ఏసాజీస్థితి మన కిపుడు ప్రత్యక్షనిదర్శనమైయున్నది. కోమలకంఠకలితము సంపాదితమయిన యామ్నాయ మధురస్వరలహరి మందరమధ్యమతారకస్థాయులం బ్రవహించుచు ధ్వనితరంగనిర్ఘోషముచే మానసము నానందపరీతముగావించుచుండెను. కేవలము సంగీతమే లోకమోహనమయినది. అది మలయమారుతము వీచునపుడు శ్రుతిపథమునతిక్రమించినచో నానందమున కంతమెక్కడది? పుష్కరిణీతీరమునందలి సహకారకుసుమసౌరభములం గొల్లగొని మందమారుత మిప్పుడచ్చట హాయిగవీచుచుండెను. అక్కడ తన సాహిత్యచక్రవర్తియగు నేసాజీ పుస్తకమును వదలి యనిమిషలోచనుఁడై గానము నాలకించుచుండెను.

ఇప్పు డేసాజీయంతరంగ మతినిర్మలమై నిశ్చలమై యుండెను. ఆతని యనిమిషత్వమునకు భంగపాటు గలుగదు. ఆతని మానస మాగానమునఁ లీనమగుటచేఁ గన్నులు మూఁతపడియెను. ఆతనికిరువాతల నాతని కాసంగీతము కొంచెము మెల్లఁగను, మఱియొకప్రక్కనుండిన తెరువాతి సంతతకంటె మెల్లఁగను వినవచ్చుచుండెను. తుదకది వినఁబడుటయే మానివైచెను. అప్పు డాతఁడు నిద్రాదేవి యుత్సంగమునలాలితుండగుచుండెను.

ఒక్కింతతడవునకుఁ బాట యాగిపోయెను. కాని మాకింకను నామృదుమధురస్వరము వినవచ్చుచునే యున్నది. గోడపై వ్రేలుపటమున సాక్షాత్కరించియున్న శారదకరకమలయుందలి విపంచిలో నాస్వరములు ప్రతిధ్వనించుచున్నవా?

ఇంతలోఁ బైయంతస్తునుండి యొకకాంత మెల్లఁగ సోపానావతరణము గావించుచుండెను. ఆమెపదతామరసములాదారుసోపానములపై నతిమృదువుగ విన్యస్తములగుచుండెను. ఆతరుణీవిశాలనయనములనుండి వెలువడు విద్యుత్కటాక్షములు వ్యాపించుటచే నామహాలంతయుఁ దేజఃప్రపూరితంబయ్యెను. అగాధమగు నా [illegible]రమున నేసాజీ తేలియాడుచుం[illegible] ఆయువతిచేత నొక నవమల్లి[illegible]మదామము వెలయుచుండెను. అప్పు[illegible]మె కుసుమ

ములను నర్తింపనున్న దివ్యకాంతవలె గన్పనీయమైయుండెను. ఆమె కమల.

కమల సోపానములన్నిటిని దాఁటి యంతస్సునకు బ్రవేశించి యుయ్యేలమంచముపైఁ బరుండియున్న యేసాజీని దిలకించెను. వెంటనే యామె చమత్కృతయయ్యెను. చూపులు చెదిరిపోయెను. ఒక్కనిమిషమామె నిశ్చేష్టయై నిలువఁబడిపోయెను.

ఏకాంతస్థలమునఁ బ్రియజనసముఖమున నున్నవారి మనమ్మున సంతోషమో, సంభ్రమమో, భయమో, లజ్జయో యుదయించి కలంచివేయును. అప్పుడెట్టి గభీరహృదయులయినను జలింపకుండనుండఁజాలరు. పాపమబలయగు కమల చలింపకుండనుండఁగలదా? అప్పుడామె క్రిందికిని మీఁదికినిగూడఁబోవఁజాలకపోయెను, లావణ్యనిలయుఁడును, మనోహరుఁడును, నిద్రాముద్రితుఁడునగు నేసాజీని దాఁటిపోవుట కామెకు ధైర్యము చాలినదిగాదు. అప్పుడామె హృదయమున సుఖమయంబగు నొక యాలోచనము పొడసూపెను. సంభ్రమాతిశయములోఁ గమల యుయ్యేలమంచమును సమీపించెను.

లజ్జ వెనుకకును నభిలాషము ముందునకును లాగుచుండుటచేఁ గమల యిప్పుడు చాలనలజడిఁ బొందసాగెను. హృదయమూవేగపడఁజొచ్చెను. చేతులు కంపింపఁదొడఁగెను. అట్టియవస్థలోనే కమల తనచేతనున్న నవమల్లికాకుసుమదామమును గాఢనిద్రం దవిలియున్న యేసాజీకంఠమునఁ గీలించెను.

కాని యాకీలించుటలోఁ బ్రకంపమానమగు నామెకరపల్లవ మేసాజీఫాలమునకుఁదగిలెను. ఆస్పర్శవలన నేసాజీకి నిద్రాభంగంబయ్యెను. కమలముఖంబోలు నాతని మనోహరనయనములు వికసించెను. అప్పుడిరువురదృష్టులునైక్యమయ్యెను. వెంటనే యేసాజీహఠాత్తుగఁ గమలచేయిపట్టుకొనియెను. వ్రీడాభరమ్మునఁ గమల పెనఁగులాడి చేయివిడిపించుకొని క్రిందికిఁబోవుటకు సోపానములకడకుఁబోయెను. కాని యట శారద నిలిచియుండుటచేఁ దెల్లవోయి బొమ్మవలె నిలువఁబడిపోయెను. ఆమె తత్తరపాటుంగాంచి మందహాసముంగావించుచు శారద "వెఱ్ఱిదానా! అంత సిగ్గెందులకే?" యని యాముద్దురాలిం బలుకరించెను.



ఏకవింశ ప్రకరణము.

ఏదో పనిమీఁద శారద సౌధాగ్రారోహణముగావించుచు నేతాజీని సమీపించు కమల ముఖమునఁ బ్రకటనగుచున్న లజ్జామిళితమగు నానందమును, విద్యుత్కటాక్షముల చాంచల్యమును బరికించి యామె మానసికవృత్తిఁ గ్రహించి యా సాహసకృత్యమును గలికించి యానందించుట కామెట్లపూనె నాగెను. కుసుమదామమును గంఠమునఁ గీలించినపుడు నిజకరపల్లవ సంస్పర్శచే నేతాజీ మేల్కాంచి కర గ్రహణము గావించుట వలనఁగలిగిన వ్రీడామయంబగు నానందంబునఁ గమల సోపానములదెసకుఁ బరువెత్తినపుడు శారద హృదయమున మహోన్నతమగు నొక యానందతరంగమావిర్భవించి "వెఱ్ఱినానా! అంత సిగ్గెందులకే?" యను మాటగాఁ బరిణమించెను.

ఏకాంతస్థలమున నేతాజీనిఁ గాంచినపుడే కమలకు లజ్జ వొడమెను. పూదండ నాతని కంఠగళసీమఁగీలింపఁ దలంపు వొడమినప్పుడును, నేతాజీ చెంతకరిగినప్పుడును, కుసుమమాల నాతనికంఠమున వైచినప్పుడును, కోమల కరాంగుళి స్పర్శచేమేల్కాంచి యేతాజీ తన చేయిఁబట్టుకొనినపుడును గూడఁ గమలకాలజ్జ మఱింత వృద్ధినొందెను. కాని యాలజ్జ యానందమయము. కాదేని జూచినప్పుడు గలిగినలజ్జ యట్టిది గాదు. దానివలన నాయానందము నశించిపోయినది. పయింబయిగ ననంత మనోవ్యథగూడఁగలిగినది.


తా నే యువతిని గాఢముగ మోహించియుండెనో యా లలనే ప్రాక విలియుండఁ దన కంఠమునఁ బుష్పమాలిక వైచెనని తెలిసికొనినపు డేతాజీ మిగుల నానందించెను. తానిట్టి యానంద మనుభవించుటకే కమల కరాంగుళీ స్పర్శచేఁ దనకు నిద్రాభంగముగావించెనని యాతఁడూహించుకొనెను. అక్కడ నాతని యానందము మఱింత యుప్పొంగిపోయెను. కాని తల్లిమాట వినుటవలనను, తెల్లవోయియున్న కమలను గాంచుటవలనను నేతాజీ యానందమంతయు విధ్వంసమైపోయెను. అనంతశోభాసిలయమైయున్న యాతనిముద్దు మొగమ్మున మేల్కాంచినతోడనే యనిర్వర్ణనీయంబగు మహదానంద తేజము నృత్యముగావించి విద్యుల్లతవలె క్షణములో నంతర్హితమైపోయెను. వెంటనే యాతని ముఖమతిదైన్యముచే సుస్థిరమయ్యెను.

కమలాయేసాజీల స్థితిం గాంచినంతనే శారద హృదయము భగ్నమై పోయెను. కమల యేసాజీకంఠమునఁ బూదండ వేయుట కెంతముచ్చటపడెనో, సమీపించినకొలఁదిఁ బ్రవృద్ధంబగు లజ్జవలన నా ముచ్చట యెంతయతిశయించెనో, పూదండఁ గీలించినప్పు డెంతయానందముగ లిగెనో, పల్లవసుకుమారకరస్పర్శచే మేల్కాంచి యేసాజీ తనచేయిం బట్టుకొనినపు డెంతసౌఖ్యముకలిగెనో, కమలసాహసకృత్యమువలన నేసాజీ కెంతసంతసముగవెనో, యా ముచ్చట, యాయానందము, నాసౌఖ్యము సప్రియభాషితమగు తన మాట వినుటతోడనే విధ్వంసమైపోయి వారిముఖసీమలయందు దైన్యము తాండవమాడు చుండుటవలన నామె కంతవిషాదము సంభవించెను.

ఆహా! వీరియానందము లెంతవింతగఁ బరిణమించినవి! కమల యానందమువలన నేసాజీ కానందము కలిగినది. ఏసాజీయానందమువలనఁ గమల యానందము మఱింత వృద్ధియయ్యెను. కమలాయేసాజీలయానందమువలన శారద కమందానందము గలిగెను. కాని క్షణక్షణ ప్రవర్ధమానంబగు శారదయానందమువలనఁ గమలాయేసాజీల యానందము పటాపంచలై పోయినది!

కట్టా! కమలాయేసాజీల కెంత కష్టము సంభవించినది! వారిరువురు నవివాహితులు. వారు పరస్పరము మోహించికొనియున్నారని యింతవఱకు నేరికిని దెలియదు. ఆ యువయువతులు మోహవ్యాపారము సంప్రవృత్తులగుట కిదియే ప్రారంభము. పాపమా యువయువతుల దురదృష్టవశమున నీప్రాథమిక మోహవ్యాపారమే బట్టబయలై పోయినది! అయ్యో! ఎంతసిగ్గు!

ఇఁక శారద యచ్చట నుండలేకపోయెను. తనయవిచారకృత్యమును నిందించుకొనుచు నామె క్రిందికిదిగిపోయెను. ఈవిచారభరమ్మున నామె చేయం దలంచికొనిన పని మఱచిపోయెను. కమలయు బిక్కమొగముతోఁ గ్రిందికి దిగిపోయెను. ఏసాజీ నిశ్చేష్టుఁడై యట్లె యుయ్యెలలోఁ గూర్చుండి యుండెను.



ద్వావింశ ప్రకరణము.

శారదకు మన స్తిమితములేదు. ఆమెకు విచారమధికముగాఁజొచ్చెను. కమలాయేసాజీల యెడలఁ దాను గావించినయుపకృతి నెట్లుతీర్చికొందునని యామె పరిపరివిధముల యోచింపసాగెను. ఈ సందర్భమున నామె కనేకాలోచనములుతట్టెను. తుదకామె వారిరువురకు వివాహముగావించుట లగ్గనిభావించెను. తోడనే యామె ముఖపద్మము వికసించెను.

ఈయాలోచనమునరియైనదగునా కాదాయని యామె యనేకవిధములఁ జర్చింపసాగెను. కాని యిందొక్కదోషమైనను గాన్పింపలేదు. అన్నివిధముల నీయాలోచనము సమంజసముగనున్నది. కమల విదుషీమణి వినయవతి. సద్గుణాలంకృత. సత్కులప్రసూత. అపరసౌందర్యరాశి. అట్టి కన్యాతిలకము తనకుఁ గోడలైనచో నదృష్టవంతురాలనని యామె భావించెను.

ఈయోచనయే సరళమైనదని స్థిరీకరించుట కామె కొక ప్రబలాధారము దొరకెను. కమలా యేసాజీ లింతవఱకుఁ బరస్పరము మోహించికొనియుందురు. కమల యేసాజీ యెడల నెంతవిమోహితయుఁగాకున్న నాతని కంఠమునఁ బూఁబండఁగీలింపఁగలదా? నిజకరాంగుళీస్పర్శచే మేల్కాంచి యేసాజీ చేయొడిసిపట్టినప్పు డానందముతోఁ జేయి విడిపించుకొని పాఱిపోఁగలదా? ఏసాజీ కమలను మోహింపకున్న నామె చేసిన సాహసకృత్యమున కానందించి చేయిపట్టుకొనునా? కావున వారిరువురుఁ దప్పక పరస్పరానురాగ బద్ధులైయుందురు. అట్టివారికిఁ బెండ్లిసేయకున్న నపాయము వాటిల్లును.

శారద భావన మాచదువరుల కొక కారణమువలన వింతగఁ గాన్పింపవచ్చును. ఆకారణము సరియైన దగుఁగాక కాకపోవుఁగాక. ఎట్లైన నది తోఁచుటకవకాశమున్నది. దాని మంచి చెడ్డలనుగుఱించి చర్చించుకొందము.

శారదకున్నంత యైశ్వర్య మాయూర నేరికిని లేదు. నారాయణరావు శిరకే యొక జమీందారుఁడుగను, శారద రాణిగను నా యూరివారిచేఁ జూడఁబడుచుండిరి. ఇఁక కమల విషయము విచారింతమా? నారాయణరాయనిసంసారస్థితికిని యమున సంసార స్థితికిని హిమమశకాంతరభేదముండెను. యమునకపారమగు ధనమొక్క కష్టములయే. కమల కేవలము విద్యావినయవివేకరూప

సంపన్న. ఏసాజీకి నివియన్నియునున్నవి. కాని యపారభాగ్యమువలనఁ గమలకంటె నాతఁడధికుఁడై యుండెను.

అంత మహదైశ్వర్యముగల శారద తన కోడుకున కోకవేదకన్నియను బెండ్లిగావించుట యెంతయుసందర్భముగనుండును! ఆచతుర్భూమికా సౌధరాజమునుండి నారాయణరావోక చిన్న పట్టణటీరమునకు మహావైభవముతోఁ దరలివెళ్లుట కలువురిలో నెంతచిన్నతనము గలిగించును! అదియుఁగాక, శారదకు విద్యుత్పటప్పనము లేమిజరుగును? సరోజిని కాఁడుబిడ్డ కట్నము లేమితీయును? ఏసాజీకి ముద్దుముచ్చట లెంతవైభవముగఁ దీఱును? ఇవన్నియుఁ గావలసియున్న నీవివాహంబగుటకవకాశమున్నదా? లోలుత శారదకీ శంకయే వొడమెను. కాని యది క్షణములోఁ బ్రతిహతమై పోయినది. శారద యిట్లుయోచించుకొనియెను.

"వైభవముల కంతములేదు. నిజముగ యమునకన్న మాకు వైభవమెక్కుడుగనేయున్నది. కాని మాకంటె నెక్కుడు వైభవముగలవా రనేకులున్నారు. కావున నీ భేదము పరిగణసీయముగాదు. కమల నాకుఁ గోడలు కాఁదగినది. కమల నాకోడలైనప్పుడు మాజతలేని సంపదయంతయు దానిదే. ఇఁకఁ గమల దరిద్రురాలెట్లగును? కమల భాగ్యవతియైనచో యమున మాత్రము బీదరాలెట్లగును? "

ఇట్లు యోచించుకొని మహదానందముచే శారదయుప్పొంగిపోయెను దరహాసభాసురమగు నామెముఖము ప్రఫుల్లశారదాంభోజము వలెఁ బ్రకాశించెను. రమణీమణియగు కమల తన కోడలని యామె గర్వించెను. అప్పుడామె భావనాప్రపంచమున విహరింపఁదొడఁగెను. అదియానందమయమై యుండెను. శారద కాభావనాప్రపంచకమున సుందరియగు కమల దృష్టిపథముఁ బడెను. లజ్జాహర్షములకాటపట్టయి కమల యాననమరవిచ్చినసత్తమ్మిక లెనుండెను. ఆసందర్భవశమైయున్న శారదకు మృదుమధురమగు "పత్తా" యను సబోధనము వినవచ్చెను. ఆ ముద్దుపలుకు కలకంఠకోమల కంఠస్వరముతో మిళితమైన మృదువిపంచీ నినాదమువలె హృదయాహ్లాదకరంబై యుండెను. అక్కటవ శారద యానందము మఱింతవృద్ధియయ్యెను. శారద యింతవఱకుఁ దన జీవితమున నంతటి యానందమును గాంచియెఱుంగదు.

మాచమువరులు శారద యాలోచనమునందలి పరమార్థమును గ్రహింపఁజాల్చిచో మేమీప్రకరణము వ్రాయుట

యంగనుభవించిన యీయానసమంతయు నడమింగాదిన వెన్నెలవలెఁ గేవలము నిరర్థకము. ఏ సద్భావము కమల దరిద్రస్థితినిఁ బరిత్యజించి కేవల మామె వినయము, వివేకము, సౌజన్యము, సౌందర్యము, మున్నగువానికిఁ బ్రాముఖ్యతఁ గలిగించెనో, యేసద్భావము మా హృదానందకరమయ్యెనో యీ శారద సద్భావ మిప్పటి మా సోదరీబృందము నలంకరించుఁగాతమని మా వాంఛ.

శారద కమల వినయ వివేకాదుల ముందుఁ దన యైశ్వర్యమంతయు రవి టక్రింది దీపము వంటిదని భావించెను. కమల తన గృహమును బ్రకాశింపఁ జేయు సమర్థురాలని యూహించెను. ఆమె కమల సాక్షాల్లక్ష్మియనియుఁ దన తనయుని కామెపటిం బెండ్లిసేయుటకు నిరాకరించుట సిరిరా మోకాలొడ్డుట వంటిదనియుఁ దలంచెను. కమల తన తరువాతఁ దన యింటి కధికారిణియగుట దైవేచ్ఛయని నిశ్చయించెను. ఆహా! శారద భావనలెంత యుదారములైనవి!

రమణీమణుల భాషణము లతిగంభీరములు. భావనలత్యుదారములు. చూడ్కులతినిశితములు. మానసికవృత్తులత్యంతకోమలములు. మఱియుఁ బరేంగిత జ్ఞానధురీణములు. అక్కతన శారద యమున తన యభిప్రాయమునకు వ్యతిరేకము సేయదని యూహించెను.

అంతటి భాగ్యవతియగు శారద యిట్లూహించునాయని కొందఱు వింతపడవచ్చును. కాని యది న్యాయ్యముగాదు. సుజనులకుఁ గలిమి లేములతోఁ బ్రసక్తియుండదు. అక్కతన శారద యభిప్రాయమునకు వింతపడు వారు సద్గుణతత్వము నెఱుంగని వారని మేము చెప్పుచున్నారము.

త్రయోవింశ ప్రకరణము.

కమలా యేసాజీలకుఁ బెండ్లి గావింపవలెనని తన భర్తతోఁ జెప్పుటకు శారద యతిత్వరితగతిం బయలువెడలెను. ఈ యూహ యామె కెప్పుడుతోఁచెనో యప్పుడామె ముఖమున మందహాసరమ తాండవమాడఁ దొడఁగెను. ఆ యానందాతిశయముచే నామె తటిల్లతవలె క్షణములోఁ బూజాకార్యమును నిర్వర్తించి కొని దేవీమందిరమునుండి వచ్చుచున్న నారాయణరాయని చెంతకు వచ్చి చేరెను. ఏసాజీ భాగ్యమును గుఱించియుఁ దమ యదృష్టమునుగుఱించి

యు నామె, తన నాథుని చెంతఁ బెద్ద యుపన్యాసము గావింపవలెనని సంకల్పించుకొనెను. కాని నారాయణరాయనిఁ గాంచుటతోడనే గలిగిన సంభ్రమాతిశయమువలన నా యుపన్యాసము సంగతి విస్మరించి “కమల మన కోడలు సుఁడీ!” యని యీ యొక్క మాట మాత్రమాడఁగలిగెను.

ఈ మాట నాలించి నారాయణరావొకింత మందహాసముగావించెను. యువతిరత్న మగు కమల కోడలగునని విని యానందించి యా యానందము నట్లు ప్రకటించెనో, శారద సంభ్రమము నారసి యచ్చెరుపడి యాయాశ్చర్యము నట్లు వెల్లడిచేసెనో, లేక యామందహాసమునకు మఱియొక కారణమేమైనఁ గలదో మేము చెప్పలేము గానియది క్షణములో నంతర్హిత మైపోయెను. నారాయణరాయని భావము శారద యెంతవఱకు గ్రహించెనోగూడ మేము చెప్పలేము గాని క్షణికమగు నాతని మందస్మితమునారసి యామె మఱింత యానందించెను. అంత నతిగంభీరముగ నారాయణరా వాకథ యేమో సవిస్తరముగఁ జెప్పుమని శారదనడిగెను.

అంత శారదయుఁ దాను కనినది, భావించినది, యోచించినది, నిశ్చయించినది, యంతయుఁ దన నాథునకెఱింగించెను. అంతయు విని నారాయణరావేమియు మాట్లాడలేదు. శారద తన భర్త యేమిచెప్పునో వినవలెనని కనిపెట్టుకొనియుండెను. ఇంతలో నాతఁడు దేవీమందిరకవాటమును బిహితము గావించి యేదో యాలోచించుచు గృహారామము దెసకుఁ జూచెను. తోడనేయాతఁ “దేమది?” యనుచు “శారదా! అటుచూడు” మని యంగుళినిర్దేశము గావించుచు నామె కొక నికుంజమును జూపెను.

నాథుని యాజ్ఞాప్రకారము శారద యటు చూచెను. చూడఁగా నుయ్యోలమంచమున సుప్తుఁడై యున్న యోసాజీ కంఠమునఁ గమల పుష్పమాలం గీలించి నప్పుడుకలిగిన యానందమున కంటె నామెకధికతరానందముగలిగెను. కారణము మే మెఱుంగుదుము. ఆ లతానికుంజమున సరోజినీ భాస్కరులున్నారు.

పాదములు క్రిందనానుకొని భాస్కరరావు పూర్వపుటీరము నంటలి వేదికపై నాసీనుఁడై లతాతన్వియగు సరోజినిలేఁ గౌను నెడమచేతఁ గౌఁగిలించికొని కుడిచేత మత్తమధుకర సందోహమ్ముం దలపించు నామె విసిలకుటిలకుంతలములను సవరించుచుండెను. సరోజినియుఁ దన కోమలోజ్జ్వల బాహువల్లరులచే భాస్కరుని కంఠమును బెనఁగొని యుని

మిషలోచనయై యాతని సొబగుఁజూపులతోఁ దన వాఁడిచూడ్కుల నైక్యము సేయుచుండెను. ప్రకాశమానమగు భాస్కరుని యోష్ఠపుటము నుండి యమృతబిందువులంబోలు పలుకులు వినిర్గతములగుచుండెనుగాని యాపలుకులు సరోజిని యాలకించుచున్నదో లేదో మేము నిశ్చయముగఁ జెప్పఁజాలము. ఆనందపారవశ్యముచే నామె మైమఱచి యున్నదని తోఁచుచున్నది.

సరోజినీ భాస్కరులంగాంచి యానందించుటచే వారి సమావేశము శారదకు సమ్మతమేయనితోఁచుచున్నది. శ్రీని నారాయణరావుగారి సంగతి మేము చెప్పఁజాలము. ఆతఁడతిగంభీరభావముతో మరుమాటాడక తిన్నగ భోజనశాలకరిగెను. శారద యచ్చటనేయుండెను.

ఆ యింటిలోని వారెల్లను సహపంక్తిని భుజించుట వాడుక. నారాయణరాయని పూజయైనతరువాత భోజనమునకిఁక నాలస్యముండదు. శారద సరోజినీ భాస్కరులను గుఱించి యోచింపసాగెను. భోజనసమయమైనదని వా[illegible]రు గ్రహించినట్లుకాన్పించుటలేదు. [illegible] ప్పుడేమిసేయవలెను? వా[illegible] గి యున్నపుడు పిలుచుట [illegible] అది సరసముగనుండునా? [illegible] ము జెప్పుచున్నారము. ఆసమయమునఁ బిలిచినయెడల వారు మాటలనొకరి కొకరు కాన్పించుట తటస్థింపదు.

శారద యిట్లే నిర్ధారణము గావించెను. అప్పుడు వారిని బిలిచినయెడల దుస్తరమగు సహాయము వాటిల్లునని శంకించి యేమియుననక యుపాయము నోపక పుత్తళిబొమ్మవలె [illegible] యుండెను.

ఇంతలో [illegible] య[illegible] నాలకించి సరోజినీ భాస్కరులులిక్కిపడిరి. ఇక సరోజిని భాస్కరుని కౌగిట నుండఁజాలకపోయెను. సంభ్రమచిత్తముతో నామె భాస్కరుని పరిరంభమునుండి తప్పించుకొని యా కుసుమిత లతానికుంజము నడుమనుండి సౌధముదెసకు [illegible]దేరెను. భాస్కరుఁడు మఱియొ[illegible]తో నంబోయెను. ధ్వని వినంబడినతోడనే యిరువురు మేడదెసకుఁ జూచిరి గాని భాస్కరున కెవరునుగాన్పింపలేదు. కొంతదూరము వచ్చిన తరువాత సరోజినికిఁ దల్లిగాన్పించెను.

శారదను గాంచినతోడనే సరోజిని భయసంభ్రమములతోఁ దటాలున నా పొదరింటి మాటునకుం బోయెను. ఆమె హృదయ మప్పుడు ప్రభంజనసంక్షుభితమగు జలరాశివలె కల్లోల

నైపోయెను. చెమ్మటబిందువులు ముఖమంతయు నావరించెను. ప్రకంపమానములగు సుకుమార కరపల్లవములతో నొక కుసుమమును గోసి ముక్కముక్కలుగఁ ద్రుంపివైచుచు సరోజిని యాలతానికుంజముచాటున మలయానిల సంచాలితమగు నేలాలతికవలెఁ గంపించుచు నిలువఁబడిపోయెను.

తన్ను బరికించి సరోజిని పూవుటీరము మాటునకుఁ బోయినతోడనే శారద మనస్సు చివుక్కుమనియెను. తన యవిచార భాషణము నాలకించి కనుల యేవస్థఁ గాంచెనో యాయవస్థనే తన్ను బరికించుటవలన సరోజినికి సంభవించెనని యామె పరిపరివిధముల వగవఁజొచ్చెను. పరస్పర పరిష్వంగసౌఖ్యము ననుభవించు సరోజినీ భాస్కరులం గాంచినప్పుడు గలిగిన యానందజన్యమగు సౌఖ్యము శారద కిప్పుడతిస్వల్పముగఁ దోఁచెను. సుఖదుఃఖముల రహస్యమేమనఁగా? సుఖమెంతయైనను మిగులస్వల్పముగఁదోఁచును. దుఃఖమెంతస్వల్పమైనను నతిభారముగఁదోఁచును. సుఖము హృదయకమలమును వికసింపఁజేయును. దుఃఖమో; అతిదారుణముగ దగ్ధము గావించివేయును. మేమిప్పుడింతకంటె సుఖదుఃఖభేదమును నిరూపింపఁజాలము.

శారద యిఁక నచ్చట నుండఁజాలక భోజనశాలకుఁబోయి సరోజిని రాక కెదురు చూచుచుండెను. ఏసాజీయును భాస్కరుఁడును వచ్చిరి. వడ్డన ప్రారంభమయ్యెను. పూవుటీరము చాటుననుండి, శారద లోనికిఁ బోవుటఁ గాంచి సరోజిని యతిత్వరితగతిం దన్నగసౌధోపరిభాగమునకరిగి “ నాకుఁ దలనొప్పిగానున్నది. భోజనమునకురానని చెప్పు ” మని యొక పరిచారికతోఁ జెప్పి యొక శయ్యపైఁ గన్నులు మూసికొని పరుండెను. పరిచారిక యా సమాచారమును భోజనశాలనున్న శారద కెఱింగించెను. నారాయణరాయని మనమును నేసాజీ హృదయమును జల్లుమనియెను. భాస్కరుని కనిర్వాచ్యమగు భారము కలిగెను. ఇంతలో సరోజినికిఁ దలనొప్పి యేలకలుగవలెనని యాతఁ డనేకవిధములఁ జర్చించుకొనసాగెను.

శారద యిది యబద్ధమని నిశ్చయించెను. లతానికుంజమునందు భాస్కరని గాఢాలింగనమున మైమఱచియున్నప్పుడు తానుచూచె నేమోయని యనుమానించి భయవ్రీడాతిశయమున తన కంటఁబడలేక యీ పన్నుగడఁ బన్నెనని శారద తలంచెను.

అక్కతన నామెకుఁ జిర్నగవువచ్చెను. వెంటనే శారద సరోజినిం దీసికొని [illegible]కు మేడమీఁదికిఁ బోయెను.

సరోజినికిఁ దలనొప్పివచ్చెననువిని శారద మందహాసముగావించుటచే నామె సరోజినియుఁ దానును బూవుఁదోఁటమున నున్నపుడు కాంచియుండునని యనుమానించి భయపడఁజొచ్చెను. అప్పుడాతనిహృదయము మందరఘూర్ణితమగు సంభోధివలెఁ గలఁగిపోవుచుండెను. శారద తమ్ముఁజూచుటయే నిజమైనయెడల నామెమందహాసము తన సహవాసమునకు సమ్మతిఁదెలుపుచున్నదని యూతఁడు గ్రహింపలేకపోయెను. భయవిహ్వలితచిత్తుండగు నాతని కాయూహయే పొడసూపలేదు. ఇదిభయప్రకృతి. ఎవరు భయవిహ్వలితచిత్తులగుదురో వారికిఁ దోఁచునవన్నియు భయకారణములే.

అంతలో శారద సరోజినిం జేయిపట్టుకొని తీసికొనివచ్చెను భోజనగృహముం బ్రవేశింపఁగనే సరోజినిహృదయమున నేదోయలజడి కలిగెను. భాస్కరునకుఁగూడ నట్టియవస్థయే కలిగెను. ఏసాజీ యొక్కసారి సరోజినివంకకుఁజూచి తలవంచికొనియెను. సరోజినింగాంచి నారాయణరావు "బాధ తీవ్రముగ నున్నదా?" యని ప్రశ్నించెను. ఈ ప్రశ్నవినఁగనే సరోజినీభాస్కరుల మనములు జల్లుమనియెను. "బాధ తీవ్రముగనేయున్నది. సరోజినిగుండియ వట్టిబెదరుగుండియ" యని చిర్నవ్వుతోఁ బలుకుచు శారదయుపవిష్టయై సరోజిని నొడిలోఁ గూర్చుండఁబెట్టుకొని యామె ఫాలతలమున మంచిగంధమలఁదెను. గంధమలఁదుచు నామె సరోజినివదనము పైకెత్తెను కాని యపుడు సరోజిని కన్నులు మూసికొనియెను. అక్క తన శారద మందహాసము మఱింతవృద్ధినొందెను. భాస్కరునియలజడిగూడ వృద్ధియయ్యెను.

కాని సరోజిని నిప్పుడుచెప్పుటకుఁ దీసికొనినచప్పుటయేమియు బాగుగలేదు. సరోజినీలలాటఫలకమున గంధమలందుట యంతకంతకు బాగుగలేదు. అదియామెకు మఱింత బాధాకరముగనుండెను. శారద మందహాసముతో నొక్కొక్కమాటయనునపుడు సరోజినికి గంధపుచుక్కపై నొక్కొక్క రోకటిపోటు పడినట్లగుచుండెను. భాస్కరునకు శిరముపై నొక్కొక్క పిడుగుపడినట్లగుచుండెను.

పరిహాసవిలసితములగు తనమాటల నాలకించి సరోజినీభాస్కరు లెట్టిబాధ ననుభవించుచున్నదియు శారద యెఱింగియేయుండెను. ఆసంగతి యెఱింగియుండియే యామె మఱలమఱల నొక్కొక్క పల్కుపల్కుచుండెను. భాస్కరునిమాట యటుండఁగాక, తన ముద్దుకూఁతురగు సరోజినిమనస్సునకుఁ గష్టముగనుండుననియైన నామె యట్లుమా

ల్లాడుట విరమింపలేను. ఆహా! ఇది స్త్రీస్వభావముగాఁబోలును! అతిగభీరమగు స్త్రీస్వభావము నెవరుగుర్తింపఁగలరు?

అహామికఁగల కొందఱుకవులు స్త్రీస్వభావమును ప్రకాశము సేయఁ బ్రయత్నించియున్నారు. కానివారిప్రయత్నము సఫలమైనట్లు మేముతలంపము. ఇతరులమాటకేమిగాని యగాధమగు స్త్రీస్వభావమును నిశ్చయముగ మేము వర్ణింపఁజాలము. ఈదుష్కరప్రయత్నమును ప్రారంభించి యనర్ఘమగు కాలమును మేము వ్యర్థముగఁ గడిపివేయఁజాలము

ముఖ్యముగ స్త్రీస్వభావము స్త్రీలకే తెలియువలెనుగాని యన్యులకుఁ దెలియఁబడదు. విధాత కవిరాజులకు సంపూర్ణముగు ప్రాపంచికజ్ఞానమొసఁగెను. సమస్తము కరతలామలకముగునట్లు వారికి దివ్యదృష్టినొసంగెను. అపరబ్రహ్మలను బిరుదముసుగూడనొసఁగెను. కాని స్త్రీస్వభావము నెఱుంగుటకుఁ దగినశక్తిమాత్రము ప్రసాదింపకపోయెను. అక్కటిన స్రష్ట పరశ్రేయమును సహింపలేనివాఁడనిగాని, కవిరాజులకు స్త్రీస్వభావము నెఱుంగుటకుఁ దగినజ్ఞానము నొసంగకపోవుట యాతని లోకలోపమనిగాని చెప్పుటకు మేముసాహసింపఁజాలము. స్త్రీస్వభావము విధాతకుఁగూడ సంపూర్ణముగఁదెలియదేమో?

తల్లిమాటలవలన సరోజినికిప్పు డెంతో కష్టముగనున్నదని మేమెఱుంగుదుము. కాని తానిప్పు డెంతో కష్టమనుభవించుచున్నదైయైనను సరోజిని గూఢసమయమైనప్పు డితరులయెడల నిర్లిప్త ప్రవర్తించునని తోఁచుచున్నది.

నారాయణరావేమియు మాట్లాడక దీర్ఘాలోచనము గావించుచుఁ గూర్చుండియుండెను. "తాము లతానికుంజమున నున్నప్పుడు శారద పరికించినది. ఆ స్వల్పాంతి మాటమె నారాయణరాయనితోఁ జెప్పమానను. అప్పుడాతఁ డేమిసేయునో" యని సరోజినీభాస్కరులాందోళనమందసాగిరి. కాని తమ సమావేశమును నారాయణరావు గూడఁ గాంచియుండెనని వారు తెలిసికొనఁజాలకపోయిరి. నారాయణరాయనివ్యానము వారి కనుమానముగలుగుట కవకాశమీయలేదు.

తెటెల్లతవలెఁ తళతళలాడు వెండిపాత్రలలో రుచ్యములగు భోజనపదార్థములు వడ్డింపఁబడియెను. నౌకరొకఁడు జేతఁబట్టుకొని వంటలక్క వడ్డించుటకుసిద్ధముగనుండెను. అందఱును భోజనము ప్రారంభించిరి.

యమునకుఁ గమలా వివాహవిషయికంబగు విచారము నానాఁటికి వృద్ధిఁబొంజొచ్చెను. కమల కీసంవత్సరము పెండ్లిచేసితీరవలెనని యమున దృఢసంకల్పము గావించుకొనియెను. కాని యెంతయన్వేషించినను దగినవరుఁడు కానిపింపకుండెను. విద్యావతి, సుగుణవతి, సౌందర్యవతియు నగు కమలను బురుషమాత్రునకిచ్చి వివాహముగావించుటకు యమున సమ్మతింపదు. కమల సౌఖ్యసంతోషములమీఁదనే తన వైవాహిక జీవన మాధారపడి యున్నదని యమున బాగుగ నెఱిఁగియున్నది.

తన సోదరుఁడొసంగియున్న సలహాప్రకారము కమల కనురూపుఁడగు వరునన్వేషించుభారము శారదానారాయణులపై నుంచుటకు యమున తిన్నగ నారాయణరాయని యింటికి బయలుదేరెను. అప్పుడే కమలయు నవనతముఖియై నారాయణరాయని యింటనుండి వచ్చుచుఁ దల్లికెదురుపడెను. అంతయమున కమలను సందిటం జేర్చికొని తనతో రమ్మని పిలిచెను. కాని కమల సమ్మతింప లేదు. మఱల శారద కంటఁబడిన నామె యేమనునోయని యించుక భీతిల్లుచుండెను. యమున కీసంగతి యంతయు నేమి తెలియును? తనతో రమ్మని యామె [illegible]ట్టుటచేఁ దప్పక కమల [illegible]డ బయలుదేరెను. [illegible]మల చేయిపట్టుకొని నడువ[illegible]ను.

వారు [illegible]ళ్లినప్పటికింకను నారాయణరాయాదుల భోజనము పూర్తికాలేదు. భోజన గృహద్వారము చెంతకు రాఁగానే కమలకు సరోజిని నోడిలోఁ గూర్చుండఁబెట్టుకొనియున్న శారదయు, శిరమువంచికొని భుజించుచున్న యేసాజీయుఁ గాన్పించిరి. తోడనే యామె హృదయము జల్లుమనియెను. అక్కతన నామె లోనికింబోవుటకు వెనుదీసెను గాని యమున చేయిపట్టుకొనియుండుటచేఁ దప్పినది కాదు. కమల వెనుకకేలలాఁగినదని యమున వెనుదిరిగిచూచెను గాని తుదకామె, కుచ్చెలకొంగు కాళ్లఁ బెనఁగొనుటచే నట్లుచేసె నేమోయని యూహించెను.

యమునం గని శారదానారాయణులు గౌరవభాషణములాడిరి. పిమ్మట శారద యూరకుండక కమలం గాంచి మందహాసముగావించెను. తోడనే కమల హృదయము చివుక్కుమనియెను. కమల వచ్చునప్పటికి కొంతవఱకు

చెనో యంతవఱకే యేసాజీకి భోజన మిష్టముగానుండెను. ఆమె వచ్చిన తరువాత నాతని కారుచ్యపదార్థములును, మృదులాన్నమును రుచి విహీనములై పోయెను. కారణము మేము చెప్పఁ దలఁచికొనలేము—

యమునను గమలను గాంచుటతోడనే సరోజినీభాస్కరుల కాందోళనము హెచ్చెను. తమ సమావేశవృత్తాంతము బహిరంగమగునేమో యని వారి యాందోళనము. సరోజినిముగ్ధ. భాస్కరుఁడు నవయౌవనుఁడు. వారెప్పుడు సిగ్గుపనిఁ జేసియుండలేదు. లజ్జాకలితహృదయులై యిట్టివ్యాపారములను వినియుందురు. కాని చూచియైనను డరు. అట్టివారట్లాందోళనమందుటలో వింతయేమున్నది?

తమ సమావేశమును శారద చూచియేయుండునని వారు నిశ్చయించుకొనియేయున్నారు. ఆమె నారాయణరావునకుఁ దెల్పకమానదనిగూడ నిర్ధారణముగావించుకొనిరి. నారాయణునకిదిన మ్మతిమైన నిబ్బందియే లేదు. లేకున్న శిక్షించియేతీరును. ఇఁకనిది బహిరంగమగునేమోయని వారి కాందోళనమేల యని మనమూహించుట కవకాశములేదు. ఏమన? ఇది బహిరంగమైనచో సిగ్గు! లజ్జాకామినివలని పోరు వారు సహింపఁగలరా? వారిం జూచినప్పుడెల్ల నచ్చెలులావృత్తాంతము నెత్తి వేళాకోళము సేయకమానరు. ఆ యెకసక్కియములఁ గోర్వఁగలరా? భాస్కరుఁడు మగవాఁడు. అతనిమాట యటుండఁగాక. సరోజిని హృదయకమలమిప్పుడిప్పుడే వికసించుచున్నది. పాపమా ముగ్ధరాలిది సహింపఁగలదా? అకరుణులై కొండఱు ముద్దరాండ్ర నేడ్పించెదరు. ఇది చాలఁ దప్పని. సభావము లగు కీర్తిగంటి చూపులు వెనచిమ్ముచు నవవికసితశిశిరపుండరీక పత్త్రములం బోలు ముగ్ధల సువిశాలధవళనేత్రముల నుండి యమితశీతాశ్రుబిందువులు జొటజొటమని రాలుచుండుట మేము చూడఁజాలము.

కాని సరోజినీభాస్కరులకిది యత్యంత కష్టసమయము. తా మొండొరుల సఁగిపెనఁగి యున్నప్పుడు శారద చూచెనని యొక భయము. ఏమి చేయునో యని యొక భయము. ఈ సమాచారము వెల్లడియగునేమోయని మఱియొక భయము! శారద మాటల నాలకించి సరోజిని యేమిచేయునోయని భాస్కరునకు వేఱొక క్రొత్తభయము. భాస్కరుఁడేమిచేయునోయని సరోజినికి భయము. ఇన్ని భయములవలన సరోజినియు భాస్కరుఁడును బ్రాపంచికజ్ఞాన వి

రహితులై పోవుచుండిరి.

యమునా కమలలం గాంచినతోడనే వంటలక్క రెండు పీటల నటవైచెను. వారిరువురు నుపవిష్టులైరి. శారదాయమునలకుఁ గొంతతడవు గృహకృత్యవిషయికమగు సంభాషణము జరిగెను. కమల శిరమువంచికొని యెంతో ముచ్చటతోడను, నెంతయో సిగ్గుతోడను, నెంతో భయముతోడను వేసాజీపై నపాంగ వీక్షణములం బఱపుచు మఱల క్షణములో మఱలించికొని యానందించుచుండెను. కమల యొక్కతీఱుగఁ దలవంచికొని యుండుటఁజూచి చిర్నవ్వుతో శారద "కమలా! పెండ్లికూఁతుపగిదిఁ దలవంచుకొని యుంటివేమే?" యని యడిగెను.

ఈ మాటవినఁగనే మఱలఁ గమలకు గుండెఝల్లుమనియెను. మేను గగుర్పొడిచెను. ఆమె కీమాట యెంతో భరమైతోఁచెను. అయిన నేమిసేయఁగలదు? అట్లేతలవంచికొనియుండెను. కాని వేసాజీ యొకింత తనలోఁ దాను నవ్వుకొనియెను. యమున మందహాసము గావించి కమలదెసకుఁజూచి యూరకుండెను. సరోజినీభాస్కరుల కీ మాట కర్థమే [illegible]యులేదు. ఈ సందర్భమున [illegible]ణరావు "యమునా! కమల[illegible] వరు నెందైనఁ జూచితివా?" యని ప్రశ్నించెను.

వెదకఁబోయినతీగ కాళ్లకుఁ దగిలెననట్లు తన ప్రయత్నవిషయమే యాతఁడు ప్రస్తాపించుటచే సంతసించి "అన్నా! నాకాసంగతి యేమి తెలియును? వరుని వెదకవలసిన భారము మీమీఁదనే యున్న" దని యమున వచియించి యూరకుండెను. ఇదివిని "చంకలో బిడ్డనుంచుకొని యూరంతయు వెదకినట్లున్న" దని కమల యనుకొనియెను. తన విషయమై వేసాజీకి సందియముగలిగెను. నారాయణరావేమియు మాట్లాడలేదు. అప్పుడు క్షణకాలమట నిశ్శబ్దముగనుండెను. ఈ సందర్భమున మఱల [illegible] యూరకుండక "యింతకును గమల యభిప్రాయమేమో?" యని[illegible].

లజ్జాతిశయమ్మున [illegible]నుండలేక తటాలునఁ గమల [illegible] ప్రయత్నించెను. గాని యమున చేలాంచలమునుబట్టి నిరోధించుట వలన వీలులేక యామె భుజముపై మోమునానించి కూర్చుండెను. కమల కృత్యమునుగాంచి సరోజిని చిర్నవ్వునవ్వెను. కానియది యెవ్వరును జూడలేదు. భాస్కర నారాయణులునుదరహసితవదనులైరి. ఈ చిర్నగ వేసాజీకిఁగూడ నంకురించెన మేము చెప్పకతప్పదు. అది బహి

గము గాకుండ నాఁచికొన నాతఁడనేక విధములఁ బ్రయత్నించెను. కాని యాతని ప్రయత్నము విఫలమయ్యెను. శరన్మేఘశకలముల నడుమునుండి స్వప్రముగ బహిర్గతమై విమలజ్యోత్స్న యెట్లు విలసిల్లునో యట్లే యోసాజీ ముఖమున నామందహాస మతిస్వల్పముగ సంకితమై విలసిల్లెను.

ముఖము నిర్మలమగు నాదర్శము. మనోభావములన్నియు నందుఁ బ్రతిఫలించును. ధారాళములగునవి విస్పష్టముగ గోచరించును. కృత్రిమభావములీషత్తిరోహితములై గోచరించును. ఇంతమాత్రము భేదముండిననుండవచ్చును. కాని భావములనితరగ్రాహ్యములగునట్లు కప్పిపుచ్చు టెవరికిని సాధ్యముగాదు.

కొందఱీవాదమువిచారమూలకమందురు. కాని వారితో మేమేకీభవింపఁజాలము. ఎదుటివారిభావములను గ్రహింపలేక వారి కృత్రిమభాషణములను నమ్మి యెంతమందినష్టపడుటలేదని వారు ప్రశ్నింపవచ్చును. వారివాదమువలెనే యీప్రశ్నముగూడ నిర్మూలము. ఎదుటివారిభావములను గ్రహింపలేక పోవుట పరీక్షకులబుద్ధిలోపము గాని ముఖమున భావములు ప్రతిఫలింపకపోవుట గాదు. పరేంగితజ్ఞానమునకు ముఖము లి భావప్రతిబింబరూపమగు సాధనమే లేకపోయినయెడల నీమహాకాలచక్రభ్రమణము మఱియొకరీతినుండియుండును.

కాని పరేంగితజ్ఞానధౌరేయత సామాన్యముగ నలవడునదిగాదు. అభ్యాసమున కదిసాధ్యముగాదు. ప్రాపంచికజ్ఞానమిళితమగు మహావైదుష్య మున్నవారికది లభించును. ఎవరికదలేదో వారు వేయేండ్లు తలక్రిందుగఁ దపము గావించినను లభ్యముగాదు. అట్టి వైదుష్యమున్నవారిలోఁ గవిరాజులగ్రేసరులు. కావుననే వారు పరేంగితజ్ఞానధురీణులై విలసిల్లుచున్నారు.


అతితరంబగు లజ్జవలన సవ్వాలకుఁబోఁ బ్రయత్నించి కమల తల్లిచే నిరోధింపఁబడినపుడు శారద యోసాజీమోము వంకఁబరికించెను. ఈషదవనతమగు నేహాజీమోమున నృత్యముగావించు నస్పష్టమందహాసచంద్రిక యామెకుఁ గాన్పించెను. అదిచూచి శారద మిగుల నానందించెను. ఆ యానందమువలన నామె యొకింతతడవు పరవశయయ్యెను.

అంతలో నందఱును భుజించిరి. ఈ ప్రస్తావనమునఁ బ్రవృత్తులైయున్న శారదానారాయణరాయాదులకుఁ దామేమేమి భుజించిరో తెలియదు. వంటలక్క చేతులుతోలచుకొనుట కిత్తడిచెంబులను జెంతనుంచువఱకు భోజనమైనదనే వారి

కీ తెలియదు. 'అందఱును లేచుటకు సిద్ధముగనుండిరి. అప్పుడే నేసాజీభాస్కరులను సంబోధించి నారాయణరావిట్లనియెను.

“భవాని యనుగ్రహమువలన మీరింతటి వారైతిరి. విద్యను, విజ్ఞానమును బడసితిరి. బలపరాక్రమములయందు నద్వితీయులయినారు. ఇంతవఱకు మీరు విద్యార్థులై యున్నారు. మీరొకింతకాలము శివాజీమహారాజునకు సేవఁ జేసిరందు. గణేశదైవజ్ఞునివలన ముహూర్తనిశ్చయము గావింపించితిని. నేఁడే మీరు పయనమైపోవలెను”

ఈమాటల నాలించి కమలానేసాజీలును, సరోజినీభాస్కరులు నెట్టియవస్థపాలైరో మేమువ్రాయనక్కఱలేదు. శారదముఖకళ యొకింత తగ్గిపోయెను. ఆమె నారాయణరాయని యభిప్రాయము నెంతవఱకు గ్రహించి[illegible] యొకే మొఱక. ఈ నియో[illegible]న [illegible]మున కుఁగూడ నొకింత [illegible] ఈ సంగతి యిట్లుండ[illegible] క[illegible]నేసాజీలకును, సరోజినీ[illegible]గులకును బన్నిల్లిన మోహ[illegible]ముల విషయము నారాయణ[illegible]ని యభిప్రాయమేమి?



పంచవింశ ప్రకరణము.

నారాయణరాయనిభావమేమో మాకు బోధపడినదికాదు. పెక్కుగడియలాలోచించితిమి. అనేకవిధములఁ జర్చించితిమి. మఱలమఱల నాలోచించితిమి. చర్చించితిమి. కాని మాకేమియుఁ దెలిసినది గాదు అనేకదైవజ్ఞులచే వివిధమార్గములగుణింపఁబడినపంచాంగములయందలి గ్రహగతుల నుపలక్షించి పరిశీలించితిమి. కాని దానివలన [illegible] ప్రయోజనము లేకపోయినది. తుదకు [illegible]వేసారి మేమొకవిధముగ నిశ్చయిం[illegible]తిమి. ఈ నియోగమువలన నేసాజీభాస్కరుల[illegible]కాలమున దుఃఖసాగరమున మునిఁగి[illegible]టయొండె, సుఖమమారామమున విహరించుటయొండెఁ గావలయును.

ముందుఁ గష్టమే కలుగునో సుఖమే కలుగునో తెలియదు. ఇప్పుడీనియోగమువలన నత్యంతకష్టము సంభవించినది. ఈ కష్టసమయమున భావిసంభావనము హాస్యాస్పదము. కావున నారాయణరాయని యభిప్రాయము లియకున్నపుడు మనకు భావిపరిణామట్లు తెలియును?

ఏదియెట్లున్నను నిప్పు డేసాజీభాస్కరులకుఁ బూనాకు. వెళ్లవలసివచ్చుటయేమియు బాగుగలేదు. ఈ ప్రవాసము వలనఁ గమలా యేసాజీలకును, సరోజినీ భాస్కరులకును గలిగిన మోహము గస్నేహమై[illegible]యునలముగఁ బరిణమించి వారి కోమలహృ[illegible]యాంతరముల నంకురించిన యాశా[illegible]కలను దూపుమాపివేయునేమో యని[illegible]నాకు భయముగుచున్నది. సౌభాగ్య[illegible]లతికలు దూపుమాసినచో నిఁక [illegible]శాలతికలు మాత్రము నిలుచునని చెప్పుట కాధారమేది?

ఈ విషయము నారాయణరాయఁ డాలోచింపకయే యిట్లు నియమించియుండునా? ఆతఁడు కమలా యేసాజీల మోహవ్యాపారమును జూడకుండుఁగాక. తన ముద్దుకూఁతురు భాస్కరుని దృఢబాహుపరిరంభమున మైమఱచియుండుటఁ గనులారఁ జూచియుండలేదా? మోహమెంతమేర మీఱకుండిన లజ్జావిజితమన్మథయగు ముగ్ధ తనమనోహరుని కౌఁగిటఁజిక్కి యానందాతిరేకమువలన మైమఱవకుండ నుండఁగలదు? అది చూచియు నాతఁడు వారి యన్యోన్యగాఢానురాగపరిమితిని గ్రహింపకుండునా? విశేషధీశాలియగు నాతఁడిది గ్రహించియే యుండును? అయిన నాతఁడనుంగుఁ దయ కీవ్యథను బుద్ధిపూర్వకముగనే గలింపనెంచియుండునా? ఆతఁడట్లు చేయుటకు సాహసించునంతటి కఠినుఁడా?

కమలా యేసాజీలును సరోజినీ భాస్కరులు నీ వియోగము నెట్లు సహింపఁగలరు? ఎంతకాల మోర్వఁగలరు? ప్రియావియోగవ్యథాఖిన్నులగు యేసాజీ భాస్కరులు ఛత్రపతి శివాజీకెంత హృదయంగమముగ సేవఁజేయఁగలరు? ఈ విషయము నారాయణరావు యోచించియుండునా? చెప్పఁజాలము. నారాయణరాయని యభిప్రాయమును దెలిసికొనుటకు మన మెన్నివిధములఁ బ్రయత్నించిన నన్ని సందేహములు తోఁచును.

కాని నారాయణరా వెప్పుడిట్లు నియోగించెనో యప్పటినుండియు భాస్కరుని మానసికవృత్తి యొకింత మారఁజొచ్చెను. "ఈనియోగమువలన నాకువిచారమేల? నా తలిదండ్రులు చిన్ననాఁడే గతించినారు. బాల్యమునఁ జేరఁదీసి నామేనమామయే నన్ను బెంచి పెద్దఁజేసెను. విద్యాబుద్ధులం గఱపెను. అత్యంతప్రేమతోఁ జూచెను. నా చిన్నియాస్తినిఁ గాపాడెను. కాని దనకన్నఁ జాలఁ దక్కువ యాస్తిగలనాకుఁ దనగారాబుకూఁతునొసఁగి పెండ్లిసేయునా? యౌవనోద్రేకముచేఁ గలిగినమాంద్యమువలన నే నీరహస్యమును గ్రహింపలేక సరోజిని ప్రేమను నేనంగీకరించి

పంచవింశ ప్రకరణము.

తిని. ఆమె ప్రణయ మనోహరోచితమని గ్రహింపలేకపోయితిని. ఆ ముగ్ధరాలి సుందరాపాంగ విలోకనములవల్లను మృదుమధుర వచనములవల్లను మనోధైర్యమును గోలుపోయి నే నామె కోమల బాహు లతాబంధమున కంగీకరించితిని. కావున నాయవిచారమువలననే యీవియోగదుఃఖముపొటమ్మించిన" దని యూతఁడు చర్చించుకొనెను. ఈ చర్చవలన నాతని వియోగదుఃఖమొకింత యుపశమిల్లఁజొచ్చెను. కాని యీ దుఃఖమొక్కనాఁటిగ నుపశమిల్లునదిగాదు. సంపూర్ణముగ నుపశమిల్లునది యెంతకంటెఁగాదు.

ఏమనఁ? విశేషభావభరితములగు సరోజిని యపాంగవిలోకనావలోకనములవలనను, సుకుమారబాహువల్లరీబంధనములవల్లను, మృదుతనుస్పర్శవలనను గలిగిన యామహానందమును, దానివలనఁగలిగిన యాయనిందితసుఖమును స్మృతిపథము నధిగమించినపుడు భాస్కరుఁడు నిశ్చయముచే నొక్కవేడినిట్టూర్పు విడువకుండఁగలఁడా? ఆ సరోజినీలోకమోహనరూపము మనోదర్పణమునఁ బ్రతిఫలించినపుడును, గాఁగిటఁజిక్కి యరగంట[illegible]చుచు సత్యప్రహృష్టయయి పలికిన [illegible] యా యవ్యక్తమధురభాషణములు జ్ఞప్తి[illegible]డును నిరాశానంతప్తహృదయుఁడై "యవస్థాయుఁ గల్గొ[illegible] చ్చటలు, ఈకురత్నప్తన [illegible] భాగ్యమా?" యని తన [illegible]మును నిందించుకొనకుండనుండఁగలఁడా?

మోసులు సహ్యాగము. అతఁడెంతవఱకు స్త్రీమోహిత సౌఖ్[illegible]భాసములని గ్రహింపలేకుం[illegible]సంసారమునారముసియు, [illegible]యు గ్రహింపలే[illegible]దనుక [illegible]ర్యాసఁగపరిత్యాగము[illegible]చి మహారణ్యావాటికలం ప్ర[illegible]రై యోగపుచే [illegible] యెంతవఱకు నాతఁ [illegible]కులువఁజాలఁడు. ఆయానందము నాసుఖమును విస్మరింపఁజాలఁడు. కాని నిరాశాపాతకుఁడగు నాతని [illegible]భాగ్యముకలుగునా యనినాప్రశ్న సందేహము.

భాస్కరుని[illegible] యావృత్తివలె నేసాజీ హృదయవృత్తి యెంతమాత్రము మారినది కాదు. భాస్కరునివలె [illegible]డు బీరపోఁదు కాఁడు. అనాధానుఁడత్యంతధనవంతుఁడై యుండెను నిశ్చయముగ నాతఁడు యువరాజనఁ జెల్లియుండెను [illegible] విల్లని

మి థు నా ను రా గ ము.

...యి! అక్కటా! తెన నాతఁ డెప్పుడు త స్త్రీ వియోగము నాలకించెనో యప్పటి నుండియు వియోగదుఃఖ మనుభవింపఁ జొచ్చెను.

“ అవివాహితులగు కమలానేసాజీ లకు [illegible]యోగమునేమి? ” యని మీరు [illegible] వలదు. వారిరువురు [illegible]రించిన వివాహితులు కా [illegible] స్త్రీలు, పురుషులు, పిన్నలు, పెద్దలు, ననేకులుగల సభలో శాస్త్ర ప్రకారము జరుపఁబడు వివాహ విధిలో వధూవరులెట్టి ప్రమాణములను గావించికొందురో యా ప్రమాణముల ను తమతమ హృదయములయందే గా వించికొనియున్నారు. వారి మానసిక వివాహ వృత్తాంతము శారదకుఁ దెలి సియేయున్నది. కావున వారు దంపతు లనుటకు మేము సాహసించుచున్నార ము. పాప మానూతనదంపతుల కప్పు డే వియోగము తటస్థించినది!

ఈ యౌవన పురుషుల సంగతి యి ట్లుండఁగాక. సరోజినిని మోహించు ట తన తప్పేయని భాస్కరుఁ డెట్టు ని శ్చయించుకొనియెనో యట్లే కమలయు నేసాజీని మోహించు[illegible] తప్పని నిశ్చ ...జీ యన్నివి ...ల్యాఁడు. ...ంపద్భాసు

రుఁడగు నాయేసాజీ నన్నుఁ బరిణయమగు ట కనంత వైభవముతో మా పర్ణకుటీర మునకుఁ దరలివచ్చుటా? సిగ్గు సిగ్గు! న లుగురిలో నాతని కంతకంటెఁ దలవం పు నేమియుండును? ఆతని సోదరియు న దృష్టవంతురాలునగు సరోజిని నా కాఁ డుబిడ్డయై ముద్దుముచ్చట లేమితీర్చుకొ నును? తోఁటివారిలో శారదానారాయ ణులెంత యపకీర్తిఁ గందురు? ఛీ! ఇ దంతయు నాలోచింపక యించుక చన వొసంగినంతనే యుబ్బిపోయి స్వపరతా రతమ్య జ్ఞానము లేక యా వగకానిని మోహించి యీ తీరని దుఃఖమునుస్వ యముగనే తెచ్చిపెట్టుకొంటి ” నని యాముద్దుగుమ్మ తన కృత్యమునకు సి గ్గుపడఁజొచ్చెను.

కాని మనోవ్యధమాత్ర ముపశమి ల్లలేదు. అదియే తీరనిది. ఆమె తా ను చేసిన దుష్కృత్యమని యెంతో సిగ్గు పడనిందు. ఆమె తనహృదయము న నేకవిధములఁ ద్రిప్పికొనఁ బ్రయత్నింప నిందు. ఏసాజీపైలగ్నమైన యాహృ దయము మాత్ర మామె కిఁక స్వాధీ నముగాదు. నిష్కళంకమగు నామె హృదయఫలకమునఁ బ్రకాశమాన మ గు నేసాజీ ప్రణయరూప మంకితమైన ది. ఆరూపమిఁక నశించిపోదు. ఆ హృదయఫలకమున మఱియొకరూపమం

కితనుగుట కవకాశమంతెులేదు. కావున నేంతవఱ కేసాజీ పొందుపలభింపదో యంతవఱకామె కామనోవ్యధ తీరదు. ఒక్క కమలకేగాదు. సరోజినికిఁగూడ నామనోవ్యధతీరదు.

ఇఁక సరోజిని యవస్థను వర్ణింపనక్కఱలేదు. లీలావాఁడగు భాస్కరుని మోహించిన యీ సరోజిని ప్రణయ మంతయున్నతమైనదో మీరేయూహించుకొనవలయును. నారాయణరావుని కేమియుఁ దోఁచుటలేదు. ఎవరును ప ట్లాడలేదు. అందఱును లేచిరి. ఇఁక గదుల యందుండలేక తమ్మి ము గ వీటికి వచ్చి యున్నవి నిశ్వాసముని డుచుచు శయ్యపైఁబడి యనునియు ఏది వర్తింపఁదొడఁగెను. సరోజినియు నట్లేనటించెను. ఇట్టి సమయములయందు శయ్యలే గుల సహాయకారి.

గడియ యుగముగాఁ గడచిన క్లిష్టకాలము గడచెను. ముహూర్తము సమీపించెను. విషాదఖిన్నులైయున్న యేసాజీ భాస్కరుల కీసంగతి తెలియదు. అంతయు సిద్ధమయ్యెను. ప్రయాణసన్నాహముతో రెండశ్వములు గుమ్మముచెంత నిలిచియుండెను. అంతలో నేసాజీ భాస్కరులువచ్చి గుఱ్ఱముల నధిష్ఠించిరి. ఏసాజీ వస్త్రధారణమొకింతవికారమైన యాంతరి మనోవ్యధను సంపూర్ణముగఁ బ్రకటనచేయుచుండెను. పెద్దలందఱుచెంత వృను ఈ సమయ పైఁగురుస్తుండె కఠాళ్ళంతయు లేకముచే క్కఁజూచుచునలో చము పైఁబడిపోఁ రోజినియు న వెంటనే నిరా తయై పడిపో

షష్ట్యంశ ప్రకరణము.

ఇఁక నారాయణరావటనుండక లోనికిఁబోయెను. శారద కొంతవఱకచ నేయు యేసాజీ భాస్కరులు ద్వ తిక్రమించువఱకు నాదిక్కు జూ యొక వేడినిట్టూర్పు విడిచెను! అప్పుడామె కనుఁగొ బింద్వులొక్క నుండి ము ఆశ్చర్యమేల! ము! ముం

బిడ్డలు దూరదేశమునకుఁ బోవునప్పుడే మాతృహృదయము బ్రద్దలు కాకుండును? ఏజనని దుఃఖాతిరేకమువలన నోటమాట రాక గుటకలు మింగకుండనుండఁగలదు? ఏతల్లి హఠాత్తుగఁ గంటఁదడి వెట్టకుండ నుండఁగలదు? ఏయమ్మ పరదేశమునఁ దనబిడ్డల సుఖముగోరి యమంగళశంకచేఁ దనకుఁగలిగిన యీ వియోగదుఃఖమునంతను దిగమ్రింగికొనకుండ నుండఁగలదు? ఏజనయిత్రి సంతోషముం

యిలువేల్పులకు మ్రొఁగు
ఁగలదు? ప్రేమస్వరూపిణి
రాజ్ఞయు, నగు సే
త్యాగమనమునకొలఁదిఁ బ్ర
ను యుగము చొప్పున
ముగడుపదు?
ను నీ ప్రపంచమున
ప్రష్టవస్తువు వేఱొకటి
తుః పరదేవతా" యను
పతీయులకంటె విజ్ఞాన
నా? మాతృగుణము లసిర్వా
మాతను సంతానము
ము మవ్యాజము. అఖం
డమము. అకృత్యము సే
మాతతః బిడ్డలను శిక్షించిన
కేవలము ప్రేమభరితము.
ంతటను బ్రేమకు జన్మ
ఁ బ్రకాశమునకు మిహి

రునివలె మాతయొక్క తెయే. తేజస్సు చంద్రాదులయందుఁ బ్రతిఫలించి విజాతీయముగఁ గాన్పించుచున్నను నా తేజస్సు మిహిరమండల సముద్భవమే. అట్లే ప్రేమము ప్రియురాలు మున్నగు నారియందు స్వార్థకాంక్షచే విజాతీయముగఁ దోఁచుచున్నను నయ్యది మాతృసముద్భవమే. మిహిరతేజమునంతము. సార్వకాలికము. అనిర్వర్ణనీయము. మాతృప్రేమయు నట్లే యనంతము. సార్వకాలికము. అనుభవైకవేద్యము.

పాప మస్వస్థశారదహృదయమెంత కలఁగుచుండవలెనో, విచారసాగర మెల్ల పొంగి పొరలిపోయెనో, ఎవరికెఱుక? ఆమె లోకప్రపంచమంతయుఁ దలక్రిందుగఁ దిరిగిపోవుచున్నట్లు తోఁచెనో, యామె యెంతయాతననుభవించెనో యెవరికెఱుక? ఆమెకే తెలియవలెను.

అప్పుడు యమునయునచ్చటనే యుండెను. ఆమెకుఁగూడ నీవిచార మొదవెను. అది యంతకంతకుఁ జంద్రోదయసమయమునఁ గలి సముద్రపుపోటి వలె నుబుకఁ జొచ్చెను. శారదకన్నులనుండి యశ్రుబిందువులు పడుట నామె చూడలేదుగాని శారదముఖకళఁ జూచి యామె పడుబాధను గ్రహించెను. అంత యమునకన్నులనుండి యొక్కమాఱుగ బాష్పబిందువులురలెను. అపుడయ

ల్నముగ శారద యమునవైపునకుఁ జూచెను. యమునకన్నీటిధార నామె చూచెను. వెంటనే యామెయొక్క దుఃఖము ముమ్మడిక్కలైపోయెను. ఇక దానిదుఃఖమును భరింపజాలక యమునకంఠము నాలింగనముగావించుకొని "యేలనే శారద" యని యడుగుచుం బెక్కొల్లువడి వాపోవఁదొడంగెను. ఇక నట్లుండుట మంచిదిగాదని తలంచి యమున శారదను కౌఁగిలించుకొని యోదార్చుచు లోనికిఁ గొనిపోయెను. అన్నా! మాతృప్రేమ యెంతటిది?

శారదను యముననుగాంచి పరిచారికలును, పరిచారకులును గూడ నేడ్వఁదొడంగిరి. ఆ యింటి నిండ నేడుపువినా లేదుగా? పడకటింట శయ్యపైఁబండి నారాయణరావు లోలోపల నెంత యేడ్చుచున్నాఁడో! ఇంతియగాక యారావుగారుతల్లి యెంతయేడ్చుచున్నదో? కష్టా! ఎంతకష్టము!

శారదయు యమునయు లోనికిఁబోయి చాలసేపేడ్చిరి. నడుమ నడుమ నొకరినొకరు ఓదార్చుకొనిరి. శారదం గాంచి యమునయు యమునం గాంచి శారదయు మఱలమఱల నేడ్చిరి. కన్నీటిధారచే వారిపయ్యెదచెఱఁగులు తడసిపోయెను. దుఃఖాతిరేకమ్మున ముఖము కందిపోయెను. కన్నులు రక్తపుముద్దలైపోయెను. అధరములు కంపించెను. నాసారంధ్రములు వికసితము లయ్యెను. శారద ధమ్మిల్లము విడిపోయెను. కుంతలములు చిక్కువడియెను. శారదా యమునలప్పుడుమూర్తీభవించిన శోకదేవతలవలెనుండిరి.

ఒకింతతడవునకు శారదకు సరోజిని జ్ఞప్తికివచ్చెను. వెంటనే యామెహృదయము కలఁగిపోయెను. అప్పుడామెకు సరోజినియెడ నపాయశంకవొడమెను. విచారభరమ్మున కోర్వలేక సరోజిని సాహసమేమైనఁజేసెనేమోయని కలవరపడుచుం దత్తరముతో నొకపరిచారికం జూచి "సరోజిని యెటనున్న" దని ప్రశ్నించెను. అది విని పరిచారిక భయపడుచు మేడమీఁద నున్నదేమోయనెను. అంత శారద "చూడలేదా చూడలేదా" యని తత్తరపడుచు మేడమీఁదికెక్కెను. ఎక్కుచు నామె తనవెంటవచ్చు యమునతో నింటికిఁ బొమ్మనిచెప్పెను. యమున శారదమాట వినక రెండు మూఁడు మెట్లామె వెనుకనే యెక్కెను గాని యేమితోఁచనోమఱల నింతలో వెనుకకు మఱలెను. బాల్యమునుండియు నతిస్నేహముతో మెలఁగుచున్న యేసాజీ భాస్కరులు దూరదేశమునకుఁ గొన్నినాళ్లుండుటకుఁబోవుటచే గమలగూడ విచారించుచుండునేమోయని

ని తలంచి యామె యింటికిఁబోయియుం డునని తోఁచుచున్నది. యమున యింటికిఁబోయిచూడఁగాఁ గమల శయ్యపైఁ బరుండియుండెను. యమున ‘‘కమలా’’ యని పిలిచెనుగాని కమల పలుకలేదు. కదలనులేదు. ఆమె నిద్రించుచున్నదేమోయని తలంచి యమున యూరకుండెను. అట శారద మేడపైకిఁబోయి రెండవ యంతస్తులోఁజూచెను. సరోజిని యామె కచటఁ గాన్పింపలేదు. శారద మూఁడవ యంతస్తునకుఁ బోయి చూచెను. అచ్చటఁగూడ లేదు. సరోజిని నాల్గవ యంతస్తునఁగూడఁ గాన్పింపలేదు. అక్కడ శారద సంభ్రమము హెచ్చెను. కాళ్లు కంపింపసాగెను. హృదయము దడదడఁ గొట్టుకొనసాగెను. సరోజిని యేమైపోయెనో యని యామె భయపడసాగెను.

అతిరభసమున నామె మఱలఁ గ్రిందికిఁబయలుదేరెను. ఇంతలో నొక పరిచారిక యెదురై సరోజిని రెండవయంతస్తులోనున్నదని చెప్పెను. అది విని యాశతో ‘‘నున్నదా? ఉన్నదా?’’ యని వగర్చుచు క్షణములో నటవచ్చి చూచెను. చూడఁగా నామె కా రెండవయంతస్తులో నాశ్రయవిముక్తయై ధరణిపైఁబడియున్న వార్నికలగనతె రన్న కంబళముపైఁబడియున్న సరోజిని కన్పట్టఁబడెను. వెంటనే శారద ‘‘సరోజినీ! సరోజినీ!’’ యని పిలుచుచుఁ జటాలున నామెపైఁబడి యామెను ప్రబోధింపసాగెను.

నారాయణరాయా! నీవు మంచిపనిఁ జేసితివి కావు. ఈ సందర్భమున నిక్కముగ నీవు పూర్తిగఁ బొరపడితివి. నిజముగ నిన్నును నీబుద్ధి పెడదారిఁబట్టినది. నీ యభిప్రాయమేమోగాని యింతసరళమైనదిగ మాకుఁ దోఁచుటలేదు. ఏసాజీ భాస్కరుల సంగతి నాలోచింపుము. కమల స్థితి నోచింపుము. నీ గృహిణీస్థితిఁ జూడుము. నీ నేకపుత్రియగు సరోజిని యవస్థఁ బరికింపుము. నీ నిర్ణయాగారాటమును తెలిసికొనుము. ఇంకను మించిపోలేదు. ఏసాజీ భాస్కరులు సమీపముననేయున్నారు. ఆలసింపకుము. వారినిఁదోడితేనాకొయిమ్ము. నారాయణరాయా! తెమ్ము. తెమ్ము. అయ్యో! నీకిది వినఁబడుటలేదా?

శ్రీరస్తు.

మిథునానురాగము

ద్వితీయ భాగము.

ప్రథమ ప్రకరణము.

ఔరంగజేబుచక్రవర్తి ఢిల్లీసింహాసనముపైఁ బ్రచండమార్తాండునికరణి వెలుంగుచుండెను. ప్రపంచమునం దెచ్చట నంతప్రాభవముగల చక్రవర్తియుండెనని మేము వినియుండలేదు. ఆతనికంటె దీర్ఘకాలము ప్రభుత్వముచేసినవారుండవచ్చును. ఆతనికంటె విశాలదేశము నేలినవారు, నాతనికంటె వైభవము లనుభవించినవారునుగూడనుండవచ్చును. కాని వారినేరి నాతనితోఁ బోల్చుటకు వీలులేదు. సమానులే లేనప్పు డధికు లెట్లుండెదరు?

నిరుపమానుఁడగు నౌరంగజేబుచక్రవర్తిని వర్ణించుటకు మేమిప్పుడు మిగుల ముచ్చటపడుచున్నారము. కాని యిది చాల దుష్కరప్రయత్నమని మే మెఱుంగుదుము. అయినను మానుటకు మామన మంగీకరించుటలేదు. మాశక్తికొలఁది బ్రయత్నించెదము. ఆతనికీర్తి దశదిశలవ్యాపించుటకు సాయము సేయువలయునని మేము చాలఁగాలమునుండి యభిలషించుచున్నారము. ఇంతవఱకును మాకవకాశము లభించినదికాదు. మే మింక లేనిపోనిమాటలతోఁ గాలము గడుపక మాయభీష్టకార్యమును నిర్వహించుకొందుము. ఇప్పుడు తప్పిన మఱల నీయవకాశ మెన్నిదినములకు లభించునో.

మాభాషాప్రౌఢిమం బంతయుఁ జూపి యిప్పు డీయౌరంగజేబుచక్రవర్తిని వర్ణించుటంగో బట్టులవలె నతిశయోక్తులను గుప్పించివేయుటకు మేము తలంచికొనియుండలేదు. మాకట్టిశక్తియును లేదు. చేతనైనంతవఱకు మేమున్నదియున్నట్లే వక్కాణింతుము. ఈసందర్భమున నాతని గుణములలో నేదియైనఁ బ్రకాశము కాకుండునేని యది మాలోపమే యని మేము ముందుగనే మనవిచేసికొనుచున్నారము.

చరిత్రకారులభిప్రాయానుసరించి యీ మహాచక్రవర్తి క్రీస్తుశకము ౧౬౧౮వ సంవత్సరమున జన్మించెననియు, ౧౬౫౮వ సంవత్సరమున సింహాసనారోహణముగా వించెననియు మేము వ్రాయఁజాలము. గుణకీర్తనము గావించుటయే మాపని గాని జన్మకాలాదులను దెలుపుట మాపని గాదు. మీకుఁగాలజ్ఞానము గావలసిన యెడలఁ జరిత్రములం జూచికొనుఁడు. మేము చరిత్రకర్తలము కాఁజాలము. ఆతని పరిపాలనమునందలి మంచిచెడ్డలను గూడ మేము తెలుపఁజాలము. దానిని గురించి రాజకార్యధురీణులు చెప్పెదరు.

ప్రప్రథమమున నౌరంగజేబు విరాగియైయుండెడివాఁడు. సార్వభౌమునిపుత్రుఁడైనను భూషణములను ధరించికొని యుండఁడు. వానివలన నేమియుఁ బ్రయోజనము లేదనియుఁ బాపహేతువులనియు నాతని నమ్మకము. సంసారమసారమని యాతఁడు చిన్ననాఁటనుండే తెలిసికొనియెను. రాజ్యము దుఃఖహేతువనియు, నరకకారణమనియు నమ్మి యాతఁడు తత్పరాఙ్ముఖుఁడై యుండెడివాఁడు. స్వల్పమూల్యలబ్ధములగు వస్త్రములను ధరించి తదేకనిష్ఠతో నూఁగులాడుచు నెల్లప్పుడును మహమ్మదీయ వేదమగు కురాను గ్రంథమును బఠించుచుండెడివాఁడు. కాని దీనికంతకును ముఖ్యకారణము రాజ్యాశ. ఇదంతయు బకధ్యానము గాని మఱియొకటి గాదు. ఇవన్నియు రాజ్యమునందలి వైముఖ్యమును బ్రకటించుచు రాజ్యసంపాదనార్థము చేసిన ప్రబలప్రయత్నములను రహస్యముగ నుంచుట కేర్పడిన సాధనములు.

షాహజహాను చక్రవర్తి నలుగురుపుత్రులలో నౌరంగజేబు మూఁడవవాఁడు. న్యాయముననుసరించి తండ్రిసామ్రాజ్యాధిపత్యము జ్యేష్ఠునకు రావలెను. కాని యీన్యాయ మిటఁ బనికివచ్చినదిగాదు. సామ్రాజ్యలక్ష్మి యపూర్వపూర్వపు నియమముల నన్నింటినుల్లంఘించెను. అవన్నియు నామెకుఁ గనుసన్యాయముగఁదోఁచెను. అక్కట తన నామె స్వయంవరణము నభిలషించెను. షాహజహానుని నల్వురుపుత్రులునుగూడ సామ్రాజ్యలక్ష్మిని మోహించిరి. సామ్రాజ్యలక్ష్మివారిలో నెవరినిఁ బెండ్లియాడవలెను? అప్పుడామె కేమియుఁ దోఁచినదికాదు. అక్కట తన నామెయొక యుక్తినిఁబన్నెను. సామ్రాజ్యలక్ష్మి కండచందములతోఁ బనిలేదు. మీలో నెవరుగొప్పవారో వారిని నేను వరించెదనని యామె ఖండితముగఁజెప్పెను.

ఆ నల్వురిలో నధికులెవరు? ఈసంశయ మెవరుతీర్పఁగలరు? వారిలో వారే

యీ విషయమును విచారణగావింపఁబూనిరి. ఈ రూపమున వారు తమ తమ శక్తి సామర్థ్యములను బ్రకటింపఁబూనుకొనిరి. ఆకాముకాగ్రేసరులలో నెవరఘనత నెవరంగీకరింతురు? ఈ వివాదము మాటలతోఁదీరినదిగాదు. కత్తులు పట్టవలసివచ్చెను. బుద్ధిబలమును, బాహుబలమును గూడ సంపూర్ణముగ నుపయోగింపవలసివచ్చెను. అప్పుడు న్యాయాన్యాయ విచారణమువలనఁ బ్రయోజనములేదు. అడ్డుపడిన వారినెల్లరను నఱికివేయవలసినదే. లేకున్న సామ్రాజ్యలక్ష్మీ నొసఁగల నాశ వదలుకొనవలసినదే.

ఆనల్వురిలో నొకఁడు గర్వి. ఇంకొకఁడు విషయలంపటుఁడు. వేఱొకఁడు కపటి. మఱియొకఁడు మూర్ఖుఁడు. వీరిలో వంశనాశనమునకు జంకువారెవరు? అపకీర్తి కడలువారెవరు? వెనుదీయువారెవరు? అందఱును గలసడిరి. అప్పుడౌరంగజేబు తన వైరాగ్యమునంతను బికటుపఱచి రాజ్యము నీకేయిచ్చెదనని తన తమ్ముఁడగు మురాదునిఁ దనలోఁ గలుపుకొనియెను. కుటిలస్వభావయగు [illegible] షనారా రాజభవనమున జ[illegible] ములన్నియుఁ దెలుపుచు నౌరంగజేబు [illegible] నకుఁ గుడిభుజమై వర్తింపఁదొడంగెను. [illegible] యౌరంగజేబు ననుంగుఁజెల్లెలు. అందఱును క్షత్రియుఁ క్షత్రియుఁ గలిపిరి. ఈ యుద్ధ మతిభయంకరముగఁ బ్రవర్తిల్లెను. ప్రథముఁడగు దారా ప్రప్రథమమున నౌరంగజేబుచేఁజిక్కిపోయెను. అంత నౌరంగజేబన్నగారినిఁ బట్టణవీథులలోఁ ద్రిప్పి యగౌరవపఱచి చంపించెను. తరువాత రెండవవాఁడగు సుజా నిర్జితుఁడయ్యెను. వాని నారాకాన్ దేశమునకుఁ బ్రవాసముఁ బంపి యచట సంహరింపించెను. పిదప రాజ్యాశతో నమ్మి తనమఱుఁగుఁజొచ్చిన మురాదునిఁ జెఱసాలలోఁ బెట్టించి చంపించెను. తుద కౌరంగజేబు చెల్లెలి తోడ్పాటువలన లబ్ధవిజయుఁడయ్యెను.

కాని యీవిజయమువలన నౌరంగజేబునకు వాంఛాసిద్ధియైనదికాదు. సామ్రాజ్యలక్ష్మి స్వాంగీకరించి స్వయంవరమును జాటించుకొని వరునేలుకొనెను. కాని ముసలివాఁడగు షాజహాను నామెను వదలినవాఁడుకాఁడు. అక్కటా! నామె దిగులువడి తన ప్రి[illegible]చెను. వెంటనే యౌరంగజేబధికోత్సా[illegible]హియై సామ్రాజ్యలక్ష్మి కొలఁదికాలము[illegible]లోఁ దన స్వాధీనము కావలసినదేయని [illegible] నాలస్య మమృతమ్ విష '' మ్మను నార్యోక్తిని బూర్తిగనమ్మి వృద్ధుఁడగు కన్నతండ్రిని జెఱసాలలోబంధించి

యత్నము జేపట్టెను.

కాని పారశీకపు రాజిదియంతయు విని రోషపరవశుఁడై "వృద్ధుఁడగు నీ తండ్రిఁ జెఱవిడిపించి రాజ్యమాతని కిమ్ము. లేకున్న నీమీఁదికి దండెత్తి వచ్చుచున్నా" నని కబురంపెను. అది యౌరంగజేబు భయపడి యీయాపత్తును దాటుటకుఁ దండ్రిఁ జంపింపఁ దలంచి తండ్రికిఁ బెట్టుమని యాగ్రాలోని సంస్థానవైద్యునకు విషమంపెను. కాని యాస్వామిభక్తిపరాయణుఁ డట్టి కృత్యమును జేయలేక యావిషమును దానే మ్రింగి యసువులుబాసెను. కాని షాజహాన్ చక్రవర్తి యెనిమిదిసంవత్సరములు కారాగారముననుండి తుదకు పుత్రుఁడగు నౌరంగజేబు చేతిలోనే ప్రాణములనువిడిచి సుగతిం బొందెను. సుపుత్రుఁడగు నౌరంగజేబు తండ్రికిఁ బారలౌకికక్రియల నపారవైభవములతో జరిపెను. ఔరంగజేబుచెల్లెలగు ముంతాజుమహాలాతని పదమూఁడవ యేటనే లోకాంతరగతురాలయ్యెను. పాపమామె యీసత్పుత్రుని చేతిలోఁబోయి ధన్యతంగాంచు నదృష్టమునకు నోఁచుకొనలేదు.

ఔరంగజేబునకు రాజ్యలక్ష్మి సంపూర్ణముగ స్వాధీనమయ్యెను. అదృష్టవశమున దండెత్తివచ్చెదనని బెదరించిన పారశీకపురాజు పరమపదించెను. ఔరంగజేబునకిఁక నెందు నెదురాడువారు లేకపోయిరి. అక్కతన నాతఁడు హిందువులనందఱను మహమ్మదీయులుగఁ జేయవలయునని చిన్ననాఁటనుండియుఁ గలకోర్కెఁ దీర్చుకొనఁదలఁచెను. తనరాజ్యములోని హిందూపాఠశాలలు, మఠములు, సత్రములు, దేవాలయములు మున్నగువాని నొక్కపెట్టున విధ్వంసము గావింప నాజ్ఞనొసంగెను. దేవాలయములయందలి పవిత్రవిగ్రహములను దెప్పించి మసీదుపునాదులలో వేయించెను. హిందువులు పండుగలు చేసికొనఁగూడదని శాసించెను. యాత్రలు సేయఁగూడదని నిరాకరించెను. హిందువులకు జుట్టుపన్ను విధించెను.

ఇట్లొకవిధమునఁగాదు. ఆతఁడు తన నిరంకుశాధికారమును నెఱపసాగెను. హిందూదేశమున నౌరంగజేబు చక్రవర్తియైన నందఱును బెదరఁజొచ్చిరి. ప్రపంచమున నింతటికౄరుఁడు, పాపాత్ముఁడు నగు మానవుఁడిఁక జనింపఁబోఁడని ప్రసిద్ధిఁగాంచెను.

మేమిప్పటికీవిషయము నింతటితో విరమించుచున్నారము. ఈ పై వ్రాఁతయందలి యభిప్రాయమంతయు మాది గాదు. చరిత్రకారు లౌరంగజేబు చక్రవర్తినిగుఱించి యట్లువ్రాసియుంచిరి.

నిక్కముగ వారాతనియెడల నెంతయుఁ గౌరవ్యము వహించినారని మాయభిప్రాయము. మా జీవితకాలములో నెప్పుడో యొకప్పుడు తీరికఁజేసికొని యీమహాచక్రవర్తికిఁ జరిత్రకారులవలనఁ గలిగిన కలంకమును దొలంగించివేయుటకుఁ బ్రయత్నించెదము. ఆతని బుద్ధికుశలత, పరాక్రమము, వైభవము మున్నగు వానినిఁ జక్కఁగఁ బ్రకటనగావించెదము. ఆతని యశశ్చంద్రికాలహరిచే బ్రహ్మాండభాండమునింపివేసెదము. కాని యిపుడుగాదు.

ద్వితీయ ప్రకరణము.

భారతీయులయెడల నౌరంగజేబు చక్రవర్తి యతిక్రూరముగఁ బ్రవర్తించుచుండుటచే ననేకహిందూరాజుల హృదయసీమలయందు రోషాగ్ని ప్రజ్వలింపసాగెను. రాజపుత్రస్థానమునందలియుదయపురదుర్గము నేలు రాజసింహుఁ డొక ప్రక్కను మధ్యహిందూదేశమునందలి బుందేలుఖండమును బరిపాలించు ఛత్రసాలుఁ డింకనొకదిక్కునను, మారాడుదేశమును శాసించు యశవంతసింహుని రాణియొకచక్కిని, మహారాష్ట్రమున వర్ధమానచంద్రుఁడై వెలుంగుచున్న ఛత్రపతిశివాజీ వేఱొకవైపునను మొగలుసామ్రాజ్యమును విచ్ఛిన్నముఁజేయఁ దలఁచి పనిసేయుచుండిరి.

కాని యౌరంగజేబుచక్రవర్తిపై వీరందఱిలో శివాజీయెక్కుడు పగఁబూనెను. పర్వతవాసులగు ననేక కిరాతకులను మహారాష్ట్రులను, మహమ్మదీయులనుగూడ సైన్యమునఁజేర్చికొని నేర్పరులగు నాయకులయధికారముల క్రింద ననేకభాగములుగా నేర్పాటుగావించి చక్రవర్తి పడమటనున్నపుడు తూర్పునను, దూర్పుననున్నపుడు పడమటను, దక్షిణముననున్నపు డుత్తరమునను, నుత్తరముననున్నపుడు దక్షిణమునను, నొక్కొక్కప్పు డాతని కంఠమెదుటనుగల దుర్గములను ముట్టడించుచు మొగలుసైనికులపీఁచమడఁచుచుఁగోటలంబట్టుచు నౌరంగజేబు ననేకవిధముల వేధింపసాగెను.

నలుదిక్కులనున్న ప్రతిపక్షులతోఁ బ్రతిఘటించుట యౌరంగజేబున కంత కష్టముగనున్నదని చెప్పఁజాలముగాని శివాజీయనిన నాతని వజ్రమయహృదయమునఁగూడ భయమున కొంకింత స్థలము దొరకుచుండెను. భారతదేశమునంతను నిరంకుశముగ శాసించు నామహాచక్రవర్తినిఁ జిన్నజమీందారుఁడగు శివాజీ ది

ద్దిమ్మని. నాట్యమాడించు వేయుచుండెను. సైన్యపరిమితిని దనకంటెఁ దక్కువవాఁడైన శివాజీని శాసింపకున్నచోఁ దనకీర్తికి మాలిన్యము కలుగునని పాపమా చక్రవర్తి భయపడుచుండెను. కాని యాపొట్టిమహారాష్ట్రరాజు చక్రవర్తి ననాయాసముగ గికురించివేయుచుండెను. తుదకు శివాజీ యనువాఁడొక్కఁడా లేక యాపేరుగలవారు పదుగురున్నారాయని భయపడు నవస్థగూడఁ జక్రవర్తికిఁ దటస్థించెను.

అంతకంతకుఁ జక్రవర్తికి శివాజీవలన నలజడి యధికము కాఁజొచ్చెను. ఒకదుర్గముతరువాత నొకదుర్గ మశ్రమముగ మహారాష్ట్రనాయకున కధీనమగుచుండెను. ఆతని శిక్షింపవలెనని చక్రవర్తి సైన్యములనంప నాసంగతి యెఱింగి మహారాష్ట్రవీరులు మార్గమున నేకొండగుహాలయందో డాఁగియుండి యమాంతముగ మొగలుసైన్యమును జీకాకుసేయుచుండిరి. మనకథ జరుగుసమయమున శివాజీ పక్షమువా రహమ్మదునగరప్రాంతప్రదేశమున ఘోరముగ దోచుకొనసాగిరి. ఈసంగతి చక్రవర్తికిఁ దెలిసెను. అంత నౌరంగజేబుచక్రవర్తి కఖండకోపమువచ్చెను. చక్రవర్తికి మహారాష్ట్రమునంతను హఠాత్తుగ దగ్ధము గావించివేయవలయునని నంత కోపమువచ్చెను.

ఢిల్లీనగరమునుండి శివాజీ చర్యలను గనిపెట్టుటకును బ్రతిక్రియ గావించుటకును నంతవీలులేదనితలంచి చక్రవర్తి యప్పుడప్పు డహమ్మదాబాదున వసించువాఁడుకయుండెను. అక్కడతనఁ జక్రవర్తి యాసమాచారము నాలకించి బ్రహ్మాండమగు సైన్యమును వెంటఁబెట్టుకొనివచ్చి యహమ్మదాబాదు నగరమునఁ బ్రవేశించెను. రసికశేఖరుఁడగు నాతనితో శుద్ధాంతకాంతాజనమంతయు వచ్చెనని వేఱుగఁ జెప్పనక్కఱలేదు.

నిర్జనములైయున్న యహమ్మదాబాదురాజభవనములకును, బూవుఁదోఁటకును నవీనశోభ యబ్బెను. పట్టణమున కఖండప్రకాశము కలిగెను. ఆ నగరమునందలి వారకాంతలును మధురసవ్యాపారమునుగావించువారును, శివాజీ తమపాలిటి దేవుఁడని భావింపసాగిరి. శివాజీ యాపనికిఁ బూనుకొనకున్నచోఁ జక్రవర్తి యహమ్మదాబాదునకేలవచ్చును? ఆతఁడు రాకున్న వారికంత ధనాగమమెట్లుకలుగును?

రాజభవనములన్నియు మదిరాపానమత్తలై యొడలెఱుంగక సంచరించువందలకొలఁది బేగములతోడను, దమతమ బేగముల వైభవములంగాంచియుఁ దమ భాగ్యముం దలంచుకొనియుఁ గ్రా

ట్లుకుక్కలవలెఁ దమలోఁదాము కలహించుకొను వేలకొలఁది పరిచారికలతోడను, నావిలాసవతుల మనోహరరూపములనారసి యానందమును బట్టఁజాలక మర్కటములవలెఁ జిందులు ద్రొక్కు కొజ్జాలతోడను రాజభవనములు నిండిపోయెను. మాకింక నౌరంగజేబుచక్రవర్తి యంతఃపురమును వర్ణింపవలయునని యెంతైననభిలాషమున్నది గాని మేమట్లు వర్ణింపఁజాలకున్నారము. ఇట్లే యొక గ్రంథకర్త యీ మహాచక్రవర్తి యంతఃపురమును వర్ణింపలేక విసిగిపోయి తుదకు సంగ్రహముగ "నా రాజసౌధములయం" దాస్వల్ప ప్రదేశములయందు నున్నంత ధనరాశి, రత్నరాశి, రూపరాశి, మఱియు నంతటి పాపరాశి యీభారతవర్షమునం దంతటను గూడలే" దనివ్రాసి యంతటితోఁ దృప్తిఁజెందియుండెను.

ఔరంగజేబుచక్రవర్తి యిట్లనంతసన్నాహముతోవచ్చి యహమ్మదాబాదునందు వసించెనను సంగతి దేశమెల్లెడలను వ్యాపించెను. అహమ్మదాబాదునకు ముప్పది క్రోశముల దూరముననున్న పల్లెయగు దేవీగ్రామమునఁ గూడ నీవార్త వ్యాపించెను.

తృతీయ ప్రకరణము.

ఇంతటితో మేమిప్పుడీ యహమ్మదాబాదునందలి యౌరంగజేబుచక్రవర్తి ప్రస్తావము గట్టిపెట్టి మఱల దేవీగ్రామమునందలి సమాచారమును దెలుపఁబూనుచున్నారము. ఎవరు ప్రకృతితత్త్వము నెఱుంగఁగోరెదరో వారికొఱకు మేమీగ్రంథమును వ్రాయుచున్నారముగాని కేవలము కథాకల్పనముఁగాంచి యానందింపఁదలంచువారికొఱకు వ్రాయుటలేదు. మేము వెంటనే దేవీగ్రామమునందలి సమాచారమును దెలుపఁ[illegible]కు మఱియొక ప్రబలకారణము గూడ నున్నది. ఏసాజీ భాస్కరుల వియోగమువలనఁగలిగిన చింతానలముచేఁ బాపమాముద్దరాండ్రగు కమలాసరోజినులెంత కృశించిపోవుచున్నారో? యెంత దురపిల్లుచున్నారో చూడకుండ నెట్లుండఁగలము? నారాయణరాయని కాఠిన్యమునుజూచియు శారద యుపేక్షను దలంచియుఁ, దమ జీవితములయెడల నిస్పృహఁజెందియున్న యా కుసుమకోమలులను జల్లనిమాటలతోనైన నోదార్పకుండ నెట్లుండఁగలము?

ఏసాజీభాస్కరులు పూనానగరమున

కరిగిన పిదపఁ గమలాసరోజినులు కడుపారభుజించియెఱుఁగరు. కనులార నిదురించియెఱుఁగరు. నోరారమాట్లాడియెఱుఁగరు. మనసారనానందముఁగాంచియెఱుఁగరు. కట్టిన పుట్టములు విడిచియెఱుఁగరు. కేశములు సుగంధతైలములురాసి నున్నగదువ్వుకొనలేదు. కలకలలాడు వారి ముఖచంద్రమండలములు దరహాసచంద్రికలనీనక వెలవెలఁబోవుచుండెను. ఆ మైదీవలు కృశించిపోయి వైవర్ణ్యమునందియుండెను. కమల వసారాయందలిశయ్యను, సరోజినిమేడమీఁదిశయ్యను విడిచి యెఱుంగరు.

ఈస్థితికిఁగారణము శారదకుఁదెలియనిదిగాదని మేమిట వ్రాయనక్కఱలేదు. శారదసైతము చాలవఱకిట్టియవస్థకేపాల్పడెను. ఆశ్చర్యమేల? కమలాసరోజిను లొక్కవియోగవ్యథవలన మాత్రమే పీడింపఁబడుచుండిరి. కాని శారదయో; వియోగవ్యథవలనను, కమలాసరోజినులు మంచముపట్టియుండుటవలనను గూడఁ బీడింపఁబడుచుండెను. అయినను నామె యొకింత వయసుగడచినదగుటచే నీదుఃఖముల నంతగ బ్రకటముగానీక, కమలాసరోజినుల యెడలఁ గడు మెలఁకువగలిగి వర్తించుచుండెను. యమున యింటికివచ్చి కమలను జూచుటతోడను, మఱల స్వగృహమునకువచ్చి సరోజినినిఁ జూచుటతోడను శారదకుఁ గాలము గడచిపోవుచుండెను. అక్కఱతన నామెకూడ నిద్రాహారములకు వాఁచిపోయెను.

నారాయణరాయనిస్థితింజూడ నాతనికిఁగూడ నొకింత విచారముకలిగినట్లే యుండెను. కాని శారదానారాయణరావుల దుఃఖము సజాతీయమని మేము చెప్పఁజాలము. అనుదినము కండ్లఁబడుచుఁ జేదోడువాదోడుగనుండు కొడుకును మేనల్లుఁడును దూరదేశమునకరిగి యుండుటవలన నాతఁడట్లుండియుండును. కన్నకూఁతురగు సరోజిని మంచముఁబట్టియుండుటవలనఁ గూడ నట్లుండియుండును. కాని కన్నకూఁతురు మంచముఁబట్టుటవలన విచారించు నాతఁడామెకట్టియవస్థను స్వాయముగనే తెచ్చిపెట్టఁగలఁడా? యని మీరు ప్రశ్నింపవలదు. అది వేఱువిషయము.

కమలయే తన సర్వస్వముగభావించి యామెకొఱకుఁ దనజీవితమును ధారవోయు యమున కమల కట్టియవస్థ తటస్థించినపు డెంతవిచారించునో, మతిలేనిదానివలె నెట్లుసంచరించునో, నిద్రాహారములులేక యెట్లునవసిపోవునో, మేమికఁ జెప్పనక్కఱలేదు. కమలకు స్వస్థతకలుగుట కెంతమంది దేవతలకు మ్రొక్కునో, యెందఱు వైద్యులకొఱకుఁ ది

రుగునో, గృహకృత్యవిషయములయం దెంత యశ్రద్ధవహించునో, చూడవచ్చిన వారితో నెంతయుదైన్యముగ మాట్లాడునో చెప్పనక్కఱలేదు. ఇన్నివేడి నిట్టూర్పులు బుచ్చుచు శయ్యపైఁ గమల యిటునటు దొరలునపు డెంతసంక్షుభిత మనస్కయగునో, భావరహితముగ నిటునటు చూచిచూచి విసుగుతోఁ బ్రక్కకుఁ ద్రిగిలి కమల కన్నులు మూసికొనియున్నపుడారసి మనమున నెంతవగచునో, బెంగటిల్లునేమోయను భయమున్ననఁ గమలకుఁ గాన్పింపకుండ నిరంతరముగ దొరలు నశ్రువులనట్లు తుడిచివేసికొనునో, చెప్పనక్కఱలేదు. చెప్పలేము.

కమల చెలికత్తెలు ప్రతిదినము నొకమాఱో రెండుమాఱులో వచ్చి యామెనుజూచిపోవుచుండిరి. అప్పుడప్పుడిరుగుపొరుగు గృహయజమానురాండ్రు గూడవచ్చి చూచిపోవుచుండిరి. అందఱును దమకుఁ దోఁచిన యౌషధములపేరులచెప్పి "వీనివలనఁ గమల స్వస్థతంగను" నని సలహా చెప్పుచుండిరి. అప్పుడపుడు చెలికత్తెలలోఁ గొందఱు కమల కౌషధపానము జేయించుటయందును, లలాటమున మంచిగంధ [illegible]యందును, వలసినపుడు చే[illegible]సంగి లేవఁదీయుటయందు, [illegible]రముదినిపించుటయందును యమునకుసాయపడుచుండిరి. యమున యొంటరికత్తెయనియు, నీసమయమున నామె హృదయము చాలఁగలఁగిపోయియుండు ననియుఁ దలఁచి వారామెయెడల దయార్ద్రహృదయలై యుండిరి.

వారందఱును బ్రతిదినము సరోజినింగూడఁ జూడవచ్చి కొంతతడవుప్రొద్దుపోకకామాటయు నీమాటయుఁ జెప్పిపోవుచుండిరి. శారద వారినందఱఁ దగినట్లు బుజ్జగించి యటకాక్షించుచుండెను. కాని కమలాసరోజినులకుఁ గాలముమాత్ర మతికష్టముమీఁద గడియ యొక యుగముచొప్పుననే గడచుచుండెను.

ఈ సందర్భమునఁ దనకెన్నివిధములఁ బరిచర్యచేయుచున్నను సరోజిని తల్లియెడల నించుక కోపించియుండెను. కాని యది కేవలము కోపమని చెప్పుటకు వీలులేదు. కోరినవస్తువులు తెచ్చిపెట్టక యేమాట మఱపింప మఱియొకవిధమున లాలింపఁ జూచు ప్రాణనాథునిపైఁగులకామిని చూపుకోపమెట్టిదో సరోజినికిఁ దల్లియెడఁగల కోపమునట్టిది "ఈ వ్యర్థపరిచర్యలనుమాని నాతండ్రితోఁ జెప్పి, భాస్కరునేలరప్పింపఁగూడదు? తానుగట్టిగఁజెప్పినచో నాతండ్రి యీమాట నెట్లు త్రోసివేయఁగలఁడు? అట్లుచేయుటకిష్టములేనియెడలఁ బ్రాణములు నిల్పు

టకుమాత్ర మిట్లేలప్రయత్నపడవలె ” నని యామెతనమనమున ననుకొనుచుండెను. కాని శారదయీస్థితిలో నరోజిని యిట్లనుకొనుచుండునని గ్రహింపకపోలేదు. గ్రహించినంతమాత్రమున నేమిప్రయోజనమున్నది? నారాయణరావుపతో నట్లుచెప్పుట కేమియడ్డంకులున్నవో;

ఈ సందర్భమునందలి కమలమానసికప్రవృత్తి మఱియొకరీతినుండెను. శారద తనస్థితింజూచి మఱలనేమనునోయని కమల యొకదెసజంకుచుండెను. ఆవృత్తాంతము తల్లికిఁదెలిసిన నేమనునోయని వేఱొకదెస యపడుచుండెను. తన్నరయుటకు [illegible]త్తైలును, వృద్ధలును నేమిప[illegible]ము చేసిపోదురోయని మఱియొకదెస నడలుచుండెను. తుదకొకనాఁడామె యాడలుచున్నట్లే నాడీజ్ఞానముగలదని పేరువడిన యొకవృద్ధస్త్రీ మెల్లఁగ మంచముచెంతకువచ్చి కమల చేయిఁబట్టి పైకిఁజూచుచు మందహాసముఁగావించి నలుగురు వినునట్లుగా యమునతో “ నీజ్వరము మనము వైద్యులనితలంచువారి మందులనలనఁబోదు. పెండలకడఁ పెండ్లికొడుకునరయు ” మని చెప్పివైచెను.

అప్పుడు శారదగూడ నచ్చటనేయుండెను. అందఱును దరహసితవదనారవింకలైరి. విషాదముద్రితంబగు యమున ముఖముఁగూడ మందహాసరమ తాండవమాడెను. శారద యేమియు మాట్లాడలేదుగాని యా చిర్నవ్వుతోఁ గమలదెసకు మాత్రముచూచెను. ఆమె తోడివయసువారెల్లరు “ కమలా! నిజమేనా? ” యని యడుగఁ దొడఁగిరి. కమల చెలికత్తెలలో నొకతె వేఱొకతె వెనుకనిలిచి “ యవ్వ బాగుగఁజెప్పెన ” దని పల్కెను.

ఆ మాట కమల కెంతోభారముగఁ దోఁచెను. ఇదంతయువిని యామె ప్రక్కకొత్తిగిలి యున్నని కండ్లుమూసికొని యూరకుండెను. ఎవరేమనిరనిన నంతవింతలేదుగాని కాలమంతెయుఁగడిచిపోయిన యా ముసలమ్మ యట్లుపల్కుట యెంతయు నాశ్చర్యకరమై యున్నది. ఆహా! పడుచువారినిఁజూచిన ముసలివారికట్లు వేళాకోళముసేయుటకు ముచ్చట యగుచుండును గాఁబోలు!

ఇదిజరిగిన రెండు మూఁడు దినములకుఁ గమల మేనత్తయగు భవాని తన కొమరుని వెంటఁబెట్టుకొని కమలను దన కొడుకునకిచ్చి పెండ్లిసేయుమని యమున నడుగుటకువచ్చెను. పాపమా యౌవనుఁడు తన మేనమామ కూఁతుం బెండ్లి యాడవలెనను గంపెడాసతోఁ దన తల్లితోఁ గూడవచ్చెను. ఏశార

ణమువలననైన యమున యందులకంగీకరింపకున్న బలవంతెముగనైన నీసంబంధము నిశ్చయించుకొని వెళ్లవలయునను పట్టుదలతో భవాని వచ్చెను. కమల మంచముబట్టియుండుటచే నామెతొలుత యీసంగతిఁ జెప్పుటకొకింత సంశయించెనుగాని "యిదియేమంత జ" బ్బని తుదకు సాహసించి శారద యటనున్నసమయమున యమునతోఁ దాను వచ్చిన పనినిఁ దెలిపెను.

మనస్థైర్యము లేకుండుటచే యమున తొలుతఁ దిన యోఁడుబిడ్డ యింటులకువచ్చినదని గ్రహింపలేకపోయెనుగాని పిలువనిపేరంటముగ భవాని కొడుకును వెంటఁబెట్టుకొని వచ్చుటచే నామె యభిప్రాయమును శారద గ్రహించెను. గ్రహించి యామె [illegible]నలోఁ దాను నవ్వుకొని యూరకుండెను. కమల కీధోరణి యేమిలేదు. ఆమె [illegible] మానసఁ దెలియనిదేమున్నది? తనమనో[illegible]బ[illegible]తమైన యేసాజీ దివ్యమంగళరూపము జూచి మాటిమాటికి నిస్పృహం జెంచుఁ బాపమాముద్దరాలు కిళవళపచుండెను. అన్నా! ఈస్థితి యెంతకష్టమైనది?

ప్రియజనులతోడి వియోగము నే[illegible] [illegible]బంధమునువృద్ధిజేయు ననుటకు [illegible] సమ్మతమేగాని యావియోగమభవించుట నెంతకష్టము. త్రిజగన్నిర్మాతయగు నవ్విధాత కీసంగతి తెలియకుండునా? ఆవిధాత యువయువతులయనురాగము వృద్ధియగుటకు దుర్భరమగు నీవియోగవ్యథనే కారణముగ జేయక కాముకీకాముకులకు బాధలేకుండునట్లు మతియొక కారణము నేలకల్పింపకూడదు? రాక్షసులవలనఁ బ్రజలకుఁగలుగు బాధలనుదొలంగించుట కీశ్వరునికొఱకుఁ దపముగావించి పరోపకారపారీణులని బిరుదములందిన యామహామహులెవ్వరును యువయువతులకీబాధనుదప్పించుటకేల తపముగావింపఁ దలంపరైరి.

వయువతుల కీ వియోగానల
రితెప్పులై పోవుచుండు[illegible]
నిచే శృంగభంగవ[illegible]
పువకు ముచ
కవ
స

ముున ప్రత్యుత్తరమిచ్చెను. ఎన్ని త
డవలడిగినను నిదియే సమాధానముగుట
చే విసిగి "నేను పయనమై సచ్చునపు
డు నీకు శృంగభంగమగునుజుమా" య
ని నాథ త్తయేచెప్పెను. కాని యము
న నామాటను గొట్టివేయునాయను గ
ర్వముతో వచ్చినందులకుఁ దగినట్లు జరి
గినది. నాతమ్ముఁడు విశ్వనాథుఁడున్న
నాకిట్టి పరాభవము గలుగకపోవునుగ
దా" యని యతిసుష్టమై కోపపడవ
లదనియు, నిఁక రెండుపూటలైనను౦డి
పోవలెననియుఁ, దనయభిప్రాయమదిగా
దనియు యమున యెన్నివిధముల బతి
[illegible]చున్నను, శారదయైతము నీ కీ
[illegible]ము తగదని యెంతచెప్పినను
[illegible]లతో "మా భాగ్య
[illegible] గాదట. క
[illegible]నున్నా"
[illegible]యూ
[illegible]ం

కలఁతపడెను. "తగిన మేనల్లుఁడుండఁ
బిల్లనీయ ననుటతగునా?" యని లోకు
లనుకొనెదరేమో యని యామెభయ
పడఁజొచ్చెను. మేనటికముపట్ల లోకులి
ట్లనుకొనుట మాత్రము నిజము. తటా
కముల చెంగట, నూతులచెంత మఱియు
నింక నెన్నియెడల గుమిగూడెదరో య
చ్చటనెల్ల స్త్రీ లేదో యొకమాటమీఁద
నిట్టిప్రస్తావము బ్రారంభించి విసుగు వి
రామము లేకుండ నందలి మంచి చెడ్డల
నందఱు నన్నివిధములఁ దీర్పుఁ జేయుదు
రు. కాని యందలి కష్టసుఖముల నొ
క్కరును విచారింపరు. ఏమికారణము
లున్నవో యని యెవరును జర్చింపరు.
"ఒకవేళ భాగ్యము లేదనుకొందము.
చక్రవర్తితోడి సంబంధమైన సంటును
సొంటును లేని మేనటికమునకు సాటియ
గునా?" యని యింకనేమేమో చెప్పు
కొందురు. ఇట్టిబాధలు తఱచుగ నం
దఱకును గల్గుచునేయుండును. కానిత
మమీఁదికి వచ్చినఁగాని తెలియదు.

తరువాత యమున యింటికిరుగుపొ
రుగుస్త్రీలు కొందఱు వచ్చి యంతయు
వినిరి. కొంద "ఱింత తొందరేమ
మ్మా!" యనిరి. కొందఱు "భ
వాస తీవ్రచిత్త" యనిరి. మఱికొం
"ఱది వింతగనున్న" దనిరి. తుదకొ
క వృద్ధస్త్రీ "యమునా! నీయభిప్రా

"యమే" మని యడిగివైచెను. కాని యమున యేరికిని ప్రత్యుత్తరమీయ లేదు. ఏమేమో చెప్పి వారిని మఱపించుచుండెను. కొంతతడవునకందఱుఁ దములోఁ దామేమో చెప్పుకొనుచుంబోయిరి. శారద యమున కొకింతచిత్తశాంతిఁ గలిగించి యింటి కరిగెను.

చతుర్థ ప్రకరణము.

మూఁడవ యంతస్తుపై గోడకఁజేర్చిమంచముమీఁద నొఱగుదిండియ నానుకొని సరోజిని మూల్గుచుఁ గూర్చుండియుండెను. ఆమె ముంగురులు చెదరి లలాటముపై మూఁగియుండెను. క్రొమ్ముడి విడిపోయియుండెను. కనులరమూఁత వడియుండెను. అప్పు డామె చెంత నామె చెలికత్తెలగు చంద్రిక, మృణాలిని కూర్చుండియుండిరి. కుటిలకుంతలములను మెల్లగసవరించుచు చంద్రిక యదనుగనిపెట్టి "తలనొప్పి తీవ్రముగ నున్నదా" యనిసరోజినినిఁబలుకరించెను.

నీరసమువలన మాటలాడఁజాలక సరోజిని మూల్గుచుఁ గొంచెముతలయూఁపెను. మఱలఁ జంద్రిక "ఇఁకనేమైన బాధయున్నదా?" యని యడిగెను. ఈ ప్రశ్నమునకుఁగూడ సరోజిని తలయూఁపియే యున్నదని చెప్పెను. ఈ రెండు ప్రశ్నములవలనను సరోజిని విసుగు జెందియున్నదని గ్రహించి చంద్రిక మఱల నామెను మాట్లాడింపక యటనున్న తాళవృంతమును దీసి వీవఁదొడఁగెను. సరోజిని ముఖకళనుబట్టి యదిగూడ నామెకసమ్మతముగనే యున్నదని గ్రహించి మానివైచి తదేకదృష్టితో నామె ముఖమువంకఁ జూడసాగెను.

అప్పుడు సరోజిని కన్నులుమూసికొని మూల్గుటమానివైచెను. మృణాలినీచంద్రిక లామెకు నిదురవచ్చెనని తలంచిరి. కానిమేమట్లుభావింపము. పరీక్షించువట్లు చంద్రిక తదేకదృష్టితోఁ జూచుటచేఁ దన గుట్టెవు బయల్పడునో యని లజ్జపెంపున నామెయట్లు కనులు మూసికొనెనని మేము తలంచుచున్నారము.

ఇంతలో మంచిగంధముఁబట్టుకొని శారద మెల్లగవచ్చి మృణాలినిని "సరోజిని నిద్రించుచున్నదా" యని ప్రశ్నించెను. ఇదివిని సరోజిని కండ్లుతెఱచెను. అదిచూచి శారద వెనుదిగ నామె ప్రక్కఁగూర[illegible]తలముల

నొత్తిగించి నుదుటఁ జందనమలఁదెను. అపుడు సరోజిని చూడ్కులొకింత తీవ్రముగనుండెను. అక్కడఁ తన శారద తన నొసటిపై గంధముపూయుట యామె కిష్టములేనట్లుమేమూహించుచున్నారము.

సంగతిసందర్భములన్నియుఁ దెలిసిన శారదయే యిపుడు సరోజిని ఫాలతలమున మంచిగంధముపూయ నిఁక మేము చెప్పవలసినదేమున్నది? ఈగంధపుఁ బూఁతవలన నేమయినఁ బ్రయోజనమున్నదా యని మాకు సందియము గలుగుచున్నది. దీనివలన సరోజినికి బాధ మఱింత వృద్ధియగుననికూడఁ దోఁచుచున్నది. మే మొకప్పుడొక సంస్థానోద్యోగినిఁ బిలిచి "ప్రాఁతమంత్రినిఁ దొలఁగించి యాస్థానమున మఱియొక మంత్రి నేర్పాటుసేయుటవలన మీప్రభువునకు నష్టముపోయి లాభమేమైనఁ గలిగినదా? యని ప్రశ్నింప వెంటనే యాపెద్దమనుష్యుఁడు "మంత్రిని మార్చుటవలనఁ బ్రయోజనములేదు. మా రాజుగారినిఁ దప్పించి మఱియొకరి నాస్థానమునఁ గూర్చుండఁబెట్టినచో నట్లుజరుగవచ్చు" నని ప్రత్యుత్తరమిచ్చెను. అట్లే భాస్కరునిఁ బూనానుండి రప్పింపక సరోజిని లలాటమున శ్రీచందనమలఁదుటవలన నేమిలాభమున్నది?

ఇంతలో నేదోమాట్లాడుటకు రావలసినదని క్రిందనున్న నారాయణరావుచెంతనుండి శారదకుఁ గబురువచ్చెను. అదివిని సరోజినినిఁ జూచుచుండుఁడని మృణాలినీచంద్రికలను వేఁడుకొని యదియేమైయుండునని యోచించుచు నామెభర్త చెంతకువచ్చెను. నారాయణరావు శారదంగాంచి మందహాసము గావించుచుఁ గూర్చుండుమని రెండుజాబు లామె చేతికిచ్చి చదువుమని చెప్పెను.

శారద చదువుటకుఁ బూర్వ మాజాబుల వృత్తాంత మొకింత చెప్పవలసియున్నది. కొలఁది దినములక్రిందట నారాయణరావు "మీ కెవరో పిల్లలనిచ్చెదమని వచ్చినారు. మీకీ సంవత్సరమునఁ బెండ్లిగావింపవలెననియున్నది. మీరు శివాజీ మహారాజు చెంత సెలవుగైకొనిరండు. పెండ్లియైనతరువాత మఱల మీరు పూనానగరమున కరుగవచ్చు" నని యేసాజీభాస్కరులపేర జాబులు వ్రాసిపంపెను. అతఁడిప్పుడు శారదకిచ్చిన రెండులేఖలు నేసాజీభాస్కరుల ప్రత్యుత్తరములు. శారదజాబు విప్పి చదువఁదొడఁగెను. భాస్కరుఁడిట్లు ప్రత్యుత్తరమిచ్చెను.

"మీ జాబు చూచికొనినాఁడను. అతిబాల్యమునందే తలిదండ్రులను గోలుపోయిన నన్నుఁ జేరఁదీసి నానాకష్టముల నంది పెంచి పెద్దఁజేసిన మీకు నాయం

దుఁగల యవ్యాజానురాగపరిమితి నింత వఱకు నజ్ఞానమువలన గ్రహింపలేకపో యినందులకు మన్నింపఁ బ్రార్థించుచు న్నాఁడను. నా మంగళమునుగోరి నాకుఁ బెండ్లిగావింపఁ దలఁచి నన్ను రమ్మని వ్రాసిన జాబు నారసి పరమానందభరితుఁడనైతిని. నాయందు మీకింతయనురాగమున్నపుడు నాకిఁకఁ బెండ్లియగుట కష్టకార్యముగాదని నమ్మితిని. కాని మీ కిప్పుడిట్లు వ్రాయవలసివచ్చినందులకు సిగ్గుపడుచున్నాఁడను.

మామగారూ! పెండ్లియనిన నొక కన్య కంఠమున తాళిఁగట్టి తలఁబ్రాలు పోసి వైభవముతో నూరేగుటగాదనియు, విధినియోగము ననుసరించి యొకసతినిఁ జేపట్టి ధర్మార్థకామమోక్షములను చతుర్విధ పురుషార్థములను సంపాదించుటకు సంసారమను మహాసాగరమున నీఁదుటకుఁ బ్రారంభించుట యనియు మీ యనుగ్రహమువలన నేను తెలిసికొనియున్నాఁడను. కనులైన బాగుగఁ దెఱచి యుండని నే నప్పుడే సంసార సాగరమునఁబడినచో నెప్పటికైన దరిఁజేరఁగలనా యని భయముగనున్నది. అంతేగాక నేను ధనికుఁడఁగాను. నాకు విశేషముగఁ బైతృకమగు నాస్తిలేదు. ధనసంపాదనమున నాకింకను బ్రావీణ్యమలవడియుండలేదు. అక్కతన నే నిప్పుడే పెండ్లియాడినచో నాసంగతి యెట్లున్నను బెండ్లామునకైనఁ గడుపునిండ నన్నముఁబెట్టలేనేమోయనిగూడ భయమగుచున్నది.

కావున నాకప్పుడే పెండ్లిప్రయత్నములను గావింపవలదని ప్రార్థించుచున్నాఁడను. నేనిట్లువ్రాసితినని మీరలిగినచో నేనిఁక నభివృద్ధినందఁజాలను. నాకుఁ బెండ్లిగావించు భారమెప్పటికైనను మీ మీఁదనేయున్నదని విన్నవించుకొనుచున్నాఁడను. మీరు నాపైనను గ్రహముబూని యిదిపూజ్యురాలగు నా మేనత్తకు వినిపించి యామెకుఁ గూడ నాపై దయగలుగు నట్లనుగ్రహింపఁ గోరుచున్నాఁడను. నాభావ్యభివృద్ధికొఱ కాశీర్వదించుచుండవలెనని మిమ్ముఁ బ్రార్థించుచున్నాఁడను. ఏసాజీయు నేను నిట క్షేమముగానున్నారము. శివాజీ మహారాజుగారు మమ్ముఁ బుత్త్రులవలెఁ జూచుకొనుచున్నారు"

శారద యిట్లు లేఖం జదివికొని "యౌరా! యెన్నటివాఁ డెంతగడుసుదనముగఁ బ్రత్యుత్తరమిచ్చె" నని యాశ్చర్యపడఁజొచ్చెను. అదిచూచి నవ్వుచు నారాయణరావు "శారదా! రెండవలేఖను జూడు" మని చెప్పెను. అంతఁ గొడుకేమనివ్రాసెనోయని యాత్రముతో శారద యాలేఖనందుకొని

చదువఁబోడఁగెను. ఏసాజీ యిట్లు వ్రాసెను.

"మీ జాబు చూచికొనినాఁడను. మీకు నాయందుఁగల పుత్త్ర ప్రేమపరిమితినిఁ దెలిసికొంటిని. అయినను నేనిప్పుడిట్లు వ్రాయవలసివచ్చినందులకు వగచుచున్నాఁడను. నేను కృతఘ్నుఁడననియు, గురుజనోల్లంఘనము గావింపఁదలంపుఁగొంటిననియు మీరు భావింపవలదు. నాయభిప్రాయమును గ్రహించినచో మీరు నన్నత్యాదరముతో నాశీర్వదింపకమానరు.

తండ్రీ! మీకుఁ దెలియనిదేమియు లేదు. తనువులు బుద్బుదప్రాయములు. క్షణభంగురములు. వైభవము లున్మాదకారకములు. ప్రాపంచికసౌఖ్యము లాభాసములు. పాపహేతువులు. నరకప్రదములు. సంసార మసారము. అనిత్యము. అపారపారావారమునకును దానికిని భేదములేదు. స్త్రీలు మోహనయంత్రములు. ఆ యంత్రములకు లోఁబడిన వారికిఁక సుఖమెక్కడది? ఆనందమెక్కడది?

తండ్రీ! మీకునాకుఁగలిగింపనెంచిన యానందమానందముగాదు. ఆసౌఖ్యము సౌఖ్యముగాదు. దిక్కటాహములు బ్రద్దలగునట్లు సేయు నాగంభీరభేరీభాంకరణముల నాలకించి చంద్రహాసముఁ జేఁబూని విజృంభించి సింహనాదముగావించుచు వైరివీరునిపై దుముకునపుడుగలుగు నాయానందమునకు సాటియెక్కడిది? విజయలక్ష్మి మందహాసముగావించుచు నపాంగవిలోకనములు మీఁదఁబఱపునపుడు గలుగు నాసౌఖ్యమునకుఁ బారమెక్కడది?

తండ్రీ! కావున నా హృదయాలవాలమున వివాహ వాంఛాబీజమును నాటఁ బ్రయత్నింపకుఁడు. నే నద్వితీయవీరుఁడను గావలెననియు సర్వదా విజయలక్ష్మీ ప్రేమపాత్రుఁడను గావలెననియు నన్నాశీర్వదింపుఁడు.

మీరును, బూజ్యురాలగు నాతల్లియు, నాయనుంగుఁజెల్లెలును నాకువివాహముగావించి కృతకృత్యులము గావలెననియు, నేమేమో ముద్దు ముచ్చటలు దీర్చికొనవలెననియుఁ గాంక్షించుచుందురు. కాని నాయందు దయయుంచి యీ కోరికలన్నియు మీరు నా కూర్మితమ్ముఁడగు మురళీధరునకుఁ బెండ్లిగావించి తీర్చికొనుఁడు. నే నిట్లు ప్రార్థించితినని మాయమ్మతోడను సరోజినితోడను నామాటలుగా సెలవిండు.

నే నిట్లువ్రాసితినని మీరును, మాయమ్మయు నాపైఁ గోపించితిరేని లేకున్న మఱియొకరీతిం దలంచితిరేని నవి నా యధఃపతనమునకుఁ గారణములగును.

కావున నాపైఁ గటాక్షముంపుఁడీ. నన్ను మన్నింపుఁడీ.

మహాత్ముఁడగు శివాజీమహారా[illegible] నాపై నత్యంతానురాగమును [illegible] న్నాఁడు. ఇట నేనును [illegible] ఖముగనున్నారము ''

ఇట్లుచదివి శారద [illegible] మానసికవృత్తినింతలోఁ [illegible]గ్రహించెను. కాని మేము [illegible]గ్రహింపఁజాలకపోయితిమి. శార[illegible]రాయఁను లిరువు

[illegible]రు [illegible]కరిదెసనొకరు చూచికొని నవ్వు [illegible]కొనసాగిరి. ఏసాజీ భావమేమి?

తరువాత నొకింత తడవునకు శారద "మీయభిప్రాయమేమి?" యని భర్తనడిగెను. "పిల్లలను బంపుఁడని శివాజీమహారాజుపేర వ్రాసెదను. నీవు సరోజినినిఁ గనిపెట్టుకొనియుండు" మని యాతఁడు ప్రత్యుత్తరమిచ్చెను. ఉత్తరములను రహస్యముగ నంపుఁడని భర్తకొనఁగి శారద మేడమీఁదకుఁబోయెను.

షష్ఠ ప్రకరణము.

శివాజీచే నియుక్తుం[illegible]సేనానియగు నేతాజీపాల్కారుఁడు [illegible]ము నం దహమ్మదునగరప్రాంతమున వీరవిహారము గావించుచుండెను. త[illegible] నెదిరించువారు లేకపోవుటవలన మఱింత విజృంభించి తనమహారాష్ట్ర సైనికులచే నాజ్ఞామాత్రంబున లక్షలకొలఁది [illegible]నమును గొల్లగొట్టించి సింహగడమున నున్న శివాజీ చెంతకుఁ జేర్చుచుండెను. ఔరంగజేబు చక్రవర్తి యహమ్మదాబాదుననున్న యీ సమయమునఁగూడ నాతఁడట్లు స్వచ్ఛందవిహారము గావించుచున్నందులకు శివాజీ యెంతయునానందించుచు నాతనికి మఱింత ప్రోత్సాహముగలుగునట్లు లేఖలువ్రాయుచుండెను.

నేతాజీపాల్కారు[illegible] నెదిరించుటకుఁ దగినంత సైన్యము దనచెంత లేకుండుటచే నౌరంగజేబు నేతాజీ నెదిరించి పట్టితీసికొని రావలసినదని పూనాలోనున్న శాహిస్తేఖానునిపేరఁ దీవ్రముగవ్రాసెను. సార్వభౌముని లేఖంజూచి ఖానుఁ డు[illegible]పోయెను గాని యిప్పుడు తనచెం[illegible] సైన్యములతో మహారా[illegible]దుట కాతఁడు జంకెను. చక్రవర్తి యాజ్ఞ నెఱవేర్పకున్నచోఁ దన [illegible]గుననిగూడ భయపడఁజొచ్చె[illegible]సింపలేకపోయెను.

ఇంతలో [illegible]కుశవంతసింహుఁడు [illegible]చె

చేరెను. ఆతని రాకవలన ఖానునకును గనుకు గట్టఁబడెను. ఆతనికి నూతనోత్సాహమొదవెను. ఇక నేతాజీపాల్కరు నరికట్టుట విలాసమాత్రమని యాతఁడుభావించెను. అక్కటా! ఆ చక్రవర్తి యాజ్ఞకు జీవకళయొదవెను. అదియశవంతసింహునకుఁ జూపి ఖానుఁడు యుద్ధమునకు సిద్ధముగావలెనని చెప్పెను. యశవంతసింహుఁడు ఖానుని యుత్సాహమునఁజూచి చంద్రోదయమైన జామునకు సముద్రము పొంగఁబోడఁగెనని భావించెను. తా నిప్పడురాకున్న ఖానుఁడు సార్వభౌముని యాజ్ఞాపత్రమును మూలఁబడవైచి యుపేమనాఁడేకదాయని తనలోఁదాను నవ్వుకొనియెను. తన ప్రతాపము ముందు ఖానుని ప్రతాపము నిస్తేజమని యాతఁడు గర్వించెను. ఈ గర్వమెంతసిగ్గుమాలినది!

తుద కిరువురునుగలసి నేతాజీపాల్కరు నరికట్టు నుపాయముల నాలోచింప సాగిరి. అనేకవిధములఁజర్చించిరి. ఈ యాలోచనా సందర్భమునందు వారొకరికన్న నొకరు తమ బుద్ధిబలమును జూపుకొనసాగిరి. తుదకు సార్వభౌముని యాజ్ఞను స్మరియించి యొక యుపాయమునుబన్ని యామహారాష్ట్రకేసరి నిమునఁషములోఁ దమచేఁజిక్కిపోవునని యా గర్వాంధులు భావించిరి. వెంటనే సర్వసిద్ధులైయుండవలెనని సైనికులకు సాటింపఁబంచి యశవంతసింహుఁడును ఖానుఁడును జైత్రప్రస్థానభేరిని మోయింపించిరి.

నేతాజీపాల్కరు నరికట్ట నౌరంగజేబు ఖానున కాజ్ఞాపించుటయు, యశవంతసింహశాహిస్తేఖానుల సమావేశమును జైత్రప్రస్థానప్రయత్నమును జారులవలన శివాజీ తెలిసికొనియెను. ఈ సమయమునఁ గొంత సైన్యము సాయమంపకున్నచో నేతాజీకపాయమువచ్చునని తలంచి యాతనికిసాయముగా నొకపటాలము దోడుకొనిపొండని యేసాజీభాస్కరుల కాజ్ఞాపించెను.

ఈ యాజ్ఞ కేసాజీభాస్కరులు మిఁదులనానందించిరి. శివాజీ తమయెడలఁ జూపిన యీపరమానుగ్రహమునకు వారాతని కనేకవందనముల నాచరించిరి. ఈయాజ్ఞ వినుటతోడనే యాయావనుల ముఖసీమలయందొక నూతనకళప్రతిఫలించెను. రక్తనాళములయందలి రక్తము కవోష్ణంబయ్యెను. యుద్ధరంగమున నామహమ్మదీయ యోధులపై నెప్పుడుఱికెదమని వా రాత్రపడసాగిరి.

ప్రయాణసన్నాహంబంతయును బూర్తియయ్యెను. సభాభవనమున కెదుటనున్న విశాలప్రదేశమున శివాజీ మహారా జున్నతాసనముపై నాసీనుఁడై

యుండెను. చేతులు జోడించికొనిచెంగటసేవకు లాజ్ఞలకై వేచియుండిరి. ఎదుట వేయిమంది సైనికులు బారులుదీరి గంభీరముగ నిలిచియుండిరి. ఒక్కొక్క సైనికునిమొలలో నొకకైజారును, నొకచంద్రహాసమును గొందఱ చేతులయందు విల్లునమ్ములును, మఱి కొందఱ చేతులయందు నిశితభల్లములును వేఱొక కొందఱచేతులయందుఁ దుపాకులు నుండెను. అందఱు నొకవిధమైన దుస్తులనుధరించి యుండుటచే నానాసేనాసమూహమెంతో రమణీయముగనుండెను. అందఱ ముఖములయందు నత్యుత్సాహము ప్రకటమగుచుండెను. సేనాగ్రభాగముననొకప్రక్క నొకయాశ్వికుఁడు కాషాయాంబర నిర్మితమగు ధ్వజమునుబట్టుకొనియుండెను. వేఱొకప్రక్క మహారాజు నాజ్ఞకొఱకు వేచియున్న భేరీనిమ్రోయించువారు నిలిచియుండిరి. శివాజీయెదుట నిరువురు యానను లశ్వముల నధిరోహించి యుండిరి.

ఇంతలోఁ గవచాయుధాదులను దాల్చి [illegible] వీరపురుషోచితమగు గంభీరగమనము [illegible] నేసాజీభాస్కరులు శివాజీ యెదుట [illegible] నిలిచిరి. సేనాసమూహమును [illegible]నే వారిశరీరములు గగుర్పొడి[illegible] రక్తనాళములుబిగెను. ఆసు[illegible]విశాలఫాలతలములపై నవీనశోభాకాంతినిని తాండవమాడఁదొడఁగెను. కాని యెదుటనున్న యాశ్వికులను జూచి యిదియేమని వారు మనిలో నేమోసందియంపడఁజొచ్చిరి.

శివాజీ తనయెదుట నిలిచియున్న నేసాజీభాస్కరుల నతిగంభీరముగఁ జూచి "యేసాజీ!" యనిపిలిచెను. వెంటనే వినయముతో నేసాజీ "యాజ్ఞకు వేచియున్నాఁడనని కరములు దోయిలించి పలికెను. భాస్కరుఁడు సావధానుఁడై యంతయుఁ జూచుచు వినుచుండెను. అప్పుడు శివాజీ యొకలేఖ నేసాజీకిచ్చి చదువుకొనుమనియెను.

ఆజ్ఞాప్రకార మేసాజీ లేఖనుజదువుకొనియెను. అతని యుత్సాహ మంతయుఁ డఱిగిపోయెను. కళకళలాడు నా ముఖము దైన్యముచే సుస్థిరమయ్యెను. నోట మాటరాకపోయెను. ఏసాజీ నిశ్చేష్టుఁడై నిలువఁబడిపోయెను. లేఖనుజేకొని చూడుమని శివాజీ భాస్కరునకుఁ గనుసంజ్ఞఁజేసెను. అంత భాస్కరుఁ డాలేఖను జదువుకొని యేసాజీవలెనే నిశ్చేష్టుఁడయ్యెను.


అంతశివాజీ యొక్కమాఱు సైనికులదెసకుఁజూచెను. వారిముఖములయందత్యంతోత్సాహమును వినయవిధేయతలు వ్యక్తమగుచుండెను. ఆజ్ఞకై వేచియున్నట్లుగూడఁ బ్రకటమగుచుండెను.

ఆశ్వికు లంగంభీరముగనుండిరి. శివాజీ భేరీమ్రోయించు వారిదెసకుఁ జూచెను. ఆచూపులయం దనుజ్ఞద్యోతకమయ్యెను.

వెంటనే భేరీధ్వానములు మిన్నుముట్టెను. సైనికుల మేనులు పులకరించెను. హృదయసీమలయందు వీరరసము పొంగిపొరలిపోయెను. తోడనే "భవానికి జయము, శివాజీ మహారాజునకు జయ" మని కోలాహలముతో హృదయోత్తేజకమగు గంభీర భేరీరావము నాలించుచు నాసేనాసాగరమటనుండికదలి దక్షిణాభిముఖమై వెడలెను.

అప్పు డేసాజీ భాస్కరులని సంబోధించి శివాజీయిట్లుచెప్పెను. "నేడిట్టులయ్యెనని మీరు నిరుత్సాహముసందవలదు. ఈయొక్కనాఁటితో మనపనిముగియలేదు. ఇంక నావగింజలోనగమైనను గాలేదు. మనమిందులకై పుట్టితిమి. ఇందులకై పెరిగితిమి. మనజీవితము లిందే వినియోగపడుఁగాక. భవాని యనుగ్రహమువలన నంతయు శుభముగఁ బరిణమింపఁగలదు. మీరిప్పుడు స్వగ్రామమున కరుగుఁడు. మఱల వెంటనే వచ్చెదరుగాక" ఇట్లుచెప్పి శివాజీ లోనికరిగెను. అరుగునప్పుడాతఁ డేసాజీభాస్కరులకు వలయుప్రయాణసన్నాహము గావింపఁ గొందఱని యమించెను.

ఏసాజీ భాస్కరు లేమియు మాట్లాడలేదు. వచ్చినవారు వచ్చినట్లుగ మఱల స్వనివేశమునకరిగిరి. శివాజీచే వారికిఁ బ్రయాణసన్నాహము సిద్ధపఱుప నియుక్తులైన సేవకులు వారి వెంట నరిగిరి.



షష్ఠ ప్రకరణము.

ఒక ప్రయత్నమున నపజయముగలిగినచో మనస్సు సంక్షుభితమైపోవును. కాని యప్పుడామనస్సును మఱియొకదానిపై మఱలించినచో నాదుర్భరావస్థ కలుగఁబోదని కొందఱు చెప్పెదరు. ఈ యుపాయము బాగుగనేయున్నది గాని యామనస్సు మఱియొకదానిపై మఱలుటమాత్రమబద్ధము. ఏసాజీభాస్కరుల స్థితియే మనకిందులకుఁ బ్రత్యక్షనిదర్శనము. వీరులగు నాయావనులు శివాజీచెంత వీరులలోవీరకృత్యములయందు మెలఁగుచున్నను వారికొక్కొక్కప్పుడా కమలాసరోజినుల దివ్యమూర్తులు స్మృతిపథమునఁ బ్రత్యక్షమై మనస్సునుగలంచి వేఁగుచుండెను. అట్టి సమయములయందెల్లవారేమియుఁదోఁపక యె

క్కొకప్పుడు శివాజీమూజ్ఞలనుగూడ మఱచిపోయి గడియలకొలఁది నిశ్చేష్టులై పోవుచుండిరి.

ఇట్లుండ "మీ కెవరో పిల్లలనిచ్చెదమని వచ్చినారు. కావున నింటికిరావలె" నని నారాయణరావు వ్రాసినజాబు వారికి మఱింతబాధాకరంబయ్యెను. మంచియో చెడ్డయో వారిరువురు నిద్దరు తరుణులకుఁ దమ మనస్సులనర్పించిరి. అట్టియెడల "మీకాకన్యలనుగాక మఱియొక కన్యలను బెండ్లిగావింతురునిన నెంత కష్టముగానుండును. అంతకంటెఁ బెండ్లిసేయకుండుట మంచిదిగాదో" ఇట్లుయోచించి యేసాజీ పెండ్లియాడననియు, భాస్కరుఁ డింకనుగొన్నిదినములు గడచినఁగాని పెండ్లియాడననియు నారాయణరావునకుఁ బ్రత్యుత్తరములువ్రాసిరి.

కాని యట్లు వ్రాసినంతమాత్రమున వారి హృదయముల కారాటము తప్పినదా? ఆ కమలాసరోజినుల మనోహరాపాంగవిలోకనములు వారికి మఱపునకువచ్చినవా? ఆ ముద్దరాండ్ర యెడల వారికి నిస్పృహ గలిగినదా? అట్లగుట యిఁకనీజన్మమున సంభవించునా? అది వట్టిభ్రమ.

అయినను దోడివీరులతో వీరకృత్యములంగావించుచుఁ దన్మయత్వముగాంచియున్నపుడు వారికీపూర్వస్మృతి లేకుండనుండవచ్చును. అంతియేగాని యీ విస్మృతి నిత్యముగాదు. గ్రీష్మకాలమునఁగూడ నొక్కొక్కప్పుడు ఢాకసమటనట మేఘచ్ఛన్నంబగును. కాని వాయువిక్షేపమువలన నామేఘశకలము లుద్ధూతములుకాకమానవు. అపుడు గ్రీష్మభానుఁడు భీష్మాతపంబున లోకంబు జీకాకుపఱుపక మానఁడు. అట్లే యొక్కొక్కప్పుడు డేకారణమువలననైన నావియోగవ్యధ కొంచెము విస్మృతంబైనను వెంటనే స్ఫురించి వారి హృదయకల్హారములను జింతానలతప్తములఁ గావింపకమానదు. ఇంతవఱకు వారికాయవస్థ తప్పలేదు.

షాహిస్తేఖానునిఁ బరాభవించుటకు నేతాజీపాల్కరునకు సాయముగ దక్షిణమునకరుగ శివాజీచే నరుజ్ఞాతులైనపు డేసాజీభాస్కరులు తమ పూర్వావస్థయంతయు మఱచిపోయిరి. అప్పుడు వారి భావనాప్రపంచమంతయు యుద్ధరంగముగ మాఱిపోయెను. అక్కతన వారికెంతో యుత్సాహముగలిగెను. సయనమై వరుసలుదీరియున్న సేనా సమూహమునుగాంచినపుడు వారియుత్సాహమినుమడించెను. కాని లేఖను జూచినవెంటనే యా యుత్సాహమంతయుఁ బటాపంచలైపోయెను.

జాబులోని గ్రంథమెంతయు స్వల్పముగనుండెను. “సరోజినికి జబ్బుగానున్నది. జీవించుననునాసలేదు. వెంటనే రావలె” నను మూఁడువాక్యములతో లేఖసమాప్తమైయుండెను. ఐననేమి? శైలసన్నిభమగు తూలరాశినిఁ గాల్ప నెంత యగ్నికణముగావలయును? ఈ మూఁడువాక్యముల లేఖ వారికి మూఁడువిచారములనుగలిగించెను. సరోజిని జీవించునను నాశ లేదా? తమజీవితము నంధకారబంధురముగఁ జేసివైచి సరోజిని యిహలోకమును విడిచిపోవునా? ఇదియొక విచారము.

ఇఁక రెండవ విచారమేమనఁగా? వారికిఁ బూర్వస్మృతి కలిగెను. అంతలో మఱల వియోగవ్యథ వారిహృదయములనలముకొనియెను. ఇది భాస్కరునకు మిక్కుటమయ్యెను. అక్కటా! ఏయువతి తాను పెండ్లియాఁడవలెనను నాశతో సరస్వతినిఁ బెండ్లియాడవలదని నిషేధించెనో, యేముగ్ధ యతితరంబగు లజ్జనంతను బోఁద్రోచి గడియలకొలఁది కౌఁగిటసుఖపరవశమైయుండెడిదో, యే తరుణి తనకొఱకిపుడు తీవ్రమగు విరహవ్యథ ననుభవించుచున్నదో ప్రియురాలగు నాసరోజిని బ్రతుకుననునాసలేదా? ఎంతకష్టము!

మూఁడవ విచారముత్సాహభంగము. మానవుని జీవితావస్థలలో నీస్థితి యెంతయు దుస్సహమైనది. ఉత్సాహభంగము వలనఁగలుగు ననర్థపరంపర కంతములేదు. దీనివలన నున్మాదావస్థలలోనైన వారనేకులున్నారు. తమ జీవితకాలమున మఱియొక వ్యాపారమునఁ బ్రవృత్తులుగాక విచారముతోఁ గాలముగడపిన వారెందఱోయున్నారు. ప్రాణములం గోలుపోయిన వారఁగూడ నున్నారు. ఓ నిరుత్సాహమా! ఓ ప్రళయాగ్నికీలాసదృశమా! ఓ ధీమణానవాంకురోన్మూలకమా! పురుషసింహులు జగదేకపూజ్యులునగు కవిసార్వభౌముల యున్నతభావనల నెన్నింటిని నీపొట్టంబెట్టుకొనుచున్నావో, తద్రూపమున లోకమున కెంతయుపకారమును గావించుచున్నావో.

అన్నా! విధాత నీకెంతటిశక్తి నొసంగెను! ఈ శక్తియంతయు లోకమునకపకారము గావించుటకే భగవంతుఁడు నీకొసంగెనా? భగవదాదేశమును నీవతిక్రమించుచుంటివా? అదియే నిజమైయుండును. నీజాతి యత్యంతనికృష్టము. నికృష్టజాతిలక్షణమునే నీవు వెల్లడి సేయుచున్నావు. ఉన్నతాధికారము గలిగినంతమాత్రమున నీ నైచ్యత పోవునా? నీయల్పబుద్ధికి మంచి చెడ్డలు తెలియునా? నీ పాదుకండ్లకుఁ జోరులు

మున్నగు నధమాధముల దుర్వ్యవసాయములును, సుకృతాత్ముల సత్ప్రారంభములు నొక్కతీరుగనే కాన్పించుచున్నవి కాఁబోలు! ఓ నిరుత్సాహమా! సత్పథసంచారులయెడల నీవు గ్రుడ్డిదాన వై పోదువుగాక. కుంటిదాన వై పోదువుగాక. నీ బుద్ధి పెడతలంబట్టుఁగాక. ఓ కాలదండ స్వరూపమా! ఓ జ్వాలాముఖమా! నీశక్తి యంతయు విధ్వంస మై పోవుఁగాక. ముమ్మాటికి విధ్వంశ మై పోవుఁగాక.

ఈమూఁడు విచారములవలన నేసాజీభాస్కరు లెంత పీడింపఁబడుచున్నారో మేము వర్ణింపఁజాలము. వారిచిత్తవృత్తు లెంతకలంగిపోవుచున్నవో, యెంత యయోమయస్థితిలోనున్నవో వర్ణింపఁజాలము. ఎట్టకేలకు వారు స్వగ్రామమునకుఁబయన మైరి. సేవకు లాయాస్థలముల నంచెగుఱ్ఱములు సిద్ధముగ నున్నవని చెప్పి సెలవుగై కొనిరి.

సప్తమ ప్రకరణము.

వీధిగుమ్మమున నిలిచియుండి తార తనదర్పమునంతనుజూపుచు రంగనాథున కేమో యాజ్ఞాపించుచుండెను. రంగనాథుఁడు వినయముతోఁ దార యాజ్ఞలనాలకించుచుండెను. నడుమనడుమఁ దార రంగనాథుని గద్దించుచుండెను. దాని కాతఁడు చేతులు జోడించుకొని ప్రత్యుత్తరమిచ్చుచుండెను. రంగనాథుఁడు పరిచారకుఁడు. తార పరిచారిక. ఇఁకఁ దారయెడల రంగనాథున కంతభయమేల?

ఇందేమియు వింతలేదు. తారారంగనాథు లిరువురుగూడ నొకరియింటఁ బరిచర్యఁజేయువారనుట నిజము. కాని తార యమ్మగారి పరిచారిక. రంగనాథుఁ డయ్యగారి పరిచారకుఁడు. ఇంతే భేదము. ప్రకృతిధర్మ మేమనఁగా? “ పవనపర్ణాంబుభక్షు లైనవసి యినుపకచ్చడా లట్టుకొను మునిముచ్చులు ” గూడఁ “ దామరసనేత్రలిండ్ల బందాలు. ” ఒక్కొకప్పు డమ్మగారి పరిచారికల కయ్యగారే యడలుచుందురు. ఇఁక నయ్యగారి పరిచారకులనుగుఱించి చెప్పనేల?

ఇంక ననుజ్ఞ ముగియలేదు. కాని యంతలోఁ దటాలున నేటికో తారలోనికిఁబోయెను. రంగనాథుఁడు కొంతతడవు దిగ్భ్రమఁజెంది కారణమే మైయుండునని యోచించి తటాకతీరమున కొకసారి దృష్టిఁబఱపెను. చూడఁగా

రంగనాథున కేసాజీభాస్కరులు కాన్పిం చిరి. వెంటనే యాతఁ డక్కడనుండక వారికెదురుగనేగెను.

అంతలో నమందానందకందళితహృదయారవిందయై శారద « యేరీ! యేరీ! » యని తాంతోవచ్చి యశ్వముల నవరోహించి లోనికిఁ బ్రవేశించు నేసాజీభాస్కరులను బ్రియమారఁ గౌఁగిలించుకొని లోనికిఁ దీసికొనిపోయెను. అప్పుడే బిందెను భుజముపై నిడుకొని స్నానార్థము తటాకముమెట్లుమీఁదనుండి దిగుయమున యేసాజీ భాస్కరులంజూచి వెంటనే వెనుకకుమఱలి బిందె నింటఁబెట్టి « యేసాజీభాస్కరులు వచ్చినారు. చూచి వచ్చెద » నని కమలకుఁజెప్పి నారాయణరాయని యింటికివచ్చెను.

యమున వచ్చునప్పటి కేసాజీభాస్కరులు కూర్చుండి శారదతో మాట్లాడుచుండిరి. శారద యమునం జూచి « యమునా! ఏసాజీయు భాస్కరుఁడు నిప్పుడేవచ్చినా » రని చెప్పుచు నామె చేయిఁబట్టుకొని తీసికొనివెళ్లి తనదగ్గఱఁ గూర్చుండఁబెట్టుకొని చాలఁదడ వేసాజీభాస్కరులతో క్షేమసమాచారములను గుఱించి మాట్లాడెను.

ఇంతలో నారాయణరావు వచ్చెను. ఏసాజీభాస్కరు లాతనికి నమస్కారములుగావించిరి. నారాయణరావు వారి నాశీర్వదించి క్షేమసమాచారముల నడుగఁబోడఁగెను. అప్పు డేసాజీభాస్కరులు శివాజీ తమయెడలఁజూపు ప్రేమను, దమ్ము నియమించిన కృత్యములను సవిస్తరముగ నాతనికిఁ దెలిపిరి. ఈ సందర్భమున శారద తనభర్తను గనుసన్నచేసి పిలిచెను. శారదానారాయణు లేకాంతమాట్లాడుకొనుటకు లోన కరిగిరి.

అప్పుడు యమున యేసాజీభాస్కరులనుద్దేశించి « మీరు శివాజీచెంత కరిగినతరువాత సరోజినికిఁ గమలకును విశేషముగ జబ్బు చేసినదనియు, నిజముగ నాకన్నియలు జీవింపరనుకొంటి మనియు, భవాని యనుగ్రహమువలన నింతవఱకుఁ బ్రాణములతోనున్నారనియుఁ జెప్పెను. ఈ మాటలు వినఁగనే యేసాజీభాస్కరుల హృదయములు జల్లుమనియెను. కమలకు విశేషముగ జబ్బు చేసినసంగతి యిదివఱకు వారికిఁ దెలియదు.

యమున యేమేమో చెప్పుచుండెను. కాని యేసాజీభాస్కరు లన్యమనస్కులై యుండిరి. ఆతనువల్లరు లెంత కృశించిపోయి యున్నవో, ఆముఖపద్మము లెంతవాడిపోయినవో, యాకనుఁగొలుకులనుండి గండఫలకముల మీఁదుగా నెంత బాష్పోదకము ప్రవహించిన

దో, [illegible] లంత ప్రశ్నప్ర [illegible] కమలా సరోజినులను గూర్చి యోచింపసాగిరి. ఆ ముగ్గురియలు తమకొఱకు వియోగానలమువలన నెంత వేఁగిపోవుచున్నారో, యెంతవలవంతం దురపిల్లుచున్నారో, జీవితములయెడల నెంతనిరాశ గావించుకొనియున్నారో యనియు వగవ సాగిరి.

అంతలో మఱల నారాయణరావు వచ్చి వారి ధ్యానమునకు భంగముగావించెను. ఆతనింజూచి వారొకింత చమకితులై చాలఁ బ్రయాసముతో నాతనికిఁ బ్రత్యుత్తరము లీయసాగిరి. ఊరకుండక నడుమనడుమ యమున గూడఁ బ్రశ్నించుచునేయుండెను. అపుడపుడు శారదయు నేమేమో యడుగుచుండెను. ఇంకఱకుఁ బ్రత్యుత్తరము లీయలేక యేసాజీభాస్కరు లుక్కిరిబిక్కిరి నందుచుండిరి. అయినను సమాధానముచెప్పకతీఱదు. ఏమిచేయవచ్చును?

గ్రామాంతరమునుండి స్వగృహమునకువచ్చిన పిదప నెల్లవారికి నిట్టియవస్థ తప్పనిదే. ప్రశ్నమీఁదఁ బ్రశ్న పౌనఃపున్యముగా నడిగినవారే మఱల మఱల నేమేమో యడుగుచుందురు. అడుగువారికి ముచ్చట. చెప్పువారికి విసుగు. ఆమధ్యగా నెవరైన వచ్చినచో "రెడ్డివచ్చె మొదలాడు" మనుటయే. అబ్బబ్బ! ఆమనస్థ దుస్సహము. అది యనుభవించి తీరవలసినదే గాని చెప్పలేము.

వీరిట్లు మాట్లాడుచుండ శారదవచ్చెను. కొంతవఱకు నామెయు నాసంభాషణమునందుఁ బ్రవృత్తయయ్యెను గాని వెంటనే యేసాజీభాస్కరులను వెంటనిడుకొని యమునను గూడ రమ్మని సరోజిని చెంత కరిగెను.

అప్పటికి సరోజిని ప్రక్కకొత్తిగిల్లి పరుండియుండెను. ఏసాజీభాస్కరులను జూచుటతోడనే యామె హృదయము జల్లుమనియెను. కన్నులు మూఁతపడియెను. ఇంతలో నేసాజీవెళ్లి యామె ప్రక్కలోఁ గూరుచుండెను. భాస్కరుఁడును, యమునాశారదలు నెదురుగఁ గూర్చుండిరి. ఏసాజీ నిమురుచు "సరోజినీ" యని మెల్లఁగబిలిచెను. సరోజిని కన్నులువిచ్చి యొకమాఱుచూచి యేసాజీ కంఠము నవలంబనము చేసికొని లేచికూర్చుండి యాతని భుజముపైఁ దన ముఖమునానించి "దీనస్వరముతో నన్నా! వచ్చితివా!" యని యేడువసాగెను.

అదిచూచి భాస్కరుఁడు నిర్విణ్ణుఁడయ్యెను. శారదాయమునలు కంటఁదడిపెట్టిరి. ఏసాజీకిఁగూడ నేడ్పువచ్చెను.

ఆతఁ డొకింత దుఃఖమునాపుకొని సరోజిని మోము నెత్తి కన్నీళ్లు తుడుచుచు "నీకేమిభయమమ్మా!" యని యోదార్పఁదొడఁగెను. యమునయు శారదయుఁగూడ నోదార్పఁదొడఁగిరి.

ఈ సంఘర్షమున సరోజిని యొకమాటు భాస్కరుని వంకఁజూచెను. అప్పుడే భాస్కరుఁడు నామెనుజూచెను. ఆ చూపులు రెండునైక్యమయ్యెను. కన్నులును గన్నులు నేమేమో మాట్లాడుకొనుచని వినుచున్నారము. కాని వారప్పు డేమిమాట్లాడుకొనిరో మేము చెప్పజాలము. భాస్కరుఁడుతలవంచికొని యేడువఁదొడఁగెను. ఈతడవ సరోజిని వెక్కివెక్కి యేడువసాగెను. అదిచూచి శారద యామె ప్రక్కలోఁ గూర్చుండి యామె నక్కునఁ జేర్చికొని యోదార్పఁదొడఁగెను.

వారిట్లచట నెంతతడవుండిరో మేము చెప్పఁజాలము. అంతట నేడ్పు మానిరి. సరోజిని కుంతలములను సవరించుచు శారద "కమల కెట్లున్న"దని యముననడిగెను. అదివిని నిట్టూర్పువిడుచుచు సరోజిని "యమ్మా! కమలకింక నారోగ్యముగలుగ లేదా?" యనియెను. "లేదమ్మా లేదు. నీవలెనే కమలయు బాధపడుచున్నది" యని శారద యామెకుఁ బ్రత్యుత్తరమిచ్చెను. యమున హృదయము విచారపరీతమయ్యెను. "శారదా! కమల యేసాజీభాస్కరులను జూచి చాల దినములైనది. వీరినిఁ జూచినయెడల నేఁడు కమలకొకింత హృదయాఘాతము తగ్గునేమో" యని దీనముగఁ బల్కెను. శారద యిది మంచియాలోచనమని సమ్మతించి యేసాజీభాస్కరులను జూచి లెండనిచెప్పెను. వారు యమున యింటికిఁబయనమైరి.



అష్టమ ప్రకరణము.

"కమలనుజూచుటకు నేనుగూడ వచ్చెద" నని సరోజిని లేవఁబోయెను. అదిచూచి శారద తటాలున నామెను వారించెను. "అమ్మా! నీవిప్పుడొచ్చినఁ జాలబాధగలుగును. జబ్బుకుదిరిన తరువాతఁ జూడవచ్చునులే" యని యమునబతిమాలి సరోజిని నాపెను. అప్పుడామెనాపుటకుఁ జాలఁ బ్రయాసమయ్యెను. సరోజిని హతాశయై పఱుల శయ్యపైఁబడి కన్పడునంతదనుక భాస్కరునిఁజూచి కనులు మూసికొనియెను. తరువాత వారు క్రిందికిదిగిరి. ఈ

సంకర్షమున నేసాజీ హృదయమావేగ పడుచుండెనని తోఁచుచున్నది.

చెరువుగట్టుపైఁ గనఁబడినవారెల్లరు నేసాజీభాస్కరులను గూర్చి ప్రశ్నములడిగిరి. అందఱకు భాస్కరుఁడే విశేషముగఁ బ్రత్యుత్తరములిచ్చెను. ఒక ముసలమ్మవచ్చి యేసాజీ భాస్కరులను జూచి "నాయనా! పెండ్లికొడుకులా?" యని పలుకరించెను. అది వినఁగనే యోచనాధీనమానసుఁడై యున్న యేసాజీకిఁగూడఁ జిన్నగవు వచ్చెను. కాని యాతఁ డేమియు మాట్లాడలేదు. [illegible]స్కరుఁడామెవంకకుఁజూచి యూరకుండెను. "ఔ" నని ప్రత్యుత్తరమిచ్చి శారద మఱల యమునతో మాట్లాడఁ దొడఁగెను. వారు గమ్యస్థానమును సమీపించిరి.

యమున ముందుగ నింటిలోని కరిగి కమలతో నేసాజీభాస్కరులు వచ్చుచున్నారని చెప్పెను. ఈ[illegible] వినఁగనే కమల ముఖమున నొక మాత్ర తేజము స్వల్పముగ నంకితమయ్యెను. కమల యదేరికిని గన[illegible]కుండఁ జేయుటకుఁ బ్రయత్నించెన[illegible]చున్నది. కాని యా ప్ర[illegible] నెఱవేఱలేదు. యమున య[illegible]యు గ్రహింపలేకపోయెను. [illegible]తో నేసాజీభాస్కరులును [illegible] లోనికివచ్చిరి.

చూచుటతోడనే కమల ముఖపద్మమొకింత వికసించెనని శారద గ్రహించెను. ఎట్లు గ్రహింపలేకుండును? చంద్రోదయ సమయమున సముద్రము పొంగునని యనుభవజ్ఞులేగ గ్రహింపలేకుందురు? ఈ [illegible] మునలకుఁ జా[illegible]న్నది. కమల మానసికవృత్తి [illegible]మాత్రము గ్రహించియుండని [illegible] గ్రహింపఁగలదు? కాని యేసాజీతోఁగూడ నున్నశారదను జూచినతోడనే కమలహృదయ మొకింత యారాటపడసాగెను. ఈశారద యొకమారు "వా ట్రిదానా! అంతిసిగ్గెందులకే" యనిన దేగాదా?

ఈమారాట మేసాజీకిఁగూడఁ గలిగెను. కృశించిపోయియున్న కమలను జూచుటతోడనే పాప మాతని మనస్సు చివుక్కుమనియెను. అప్పుడు కమలాయేసాజీ లిరువురును జూచుకొనిరి. కమల చూడ్కులయందెంతో దైన్యము ప్రకటమగుచుండెను. "ఓ యాదవనుఁడా! నీ దర్శనభాగ్యము తప్పిపోయిన తరువాత నే నిల్లైతిని. నామనస్సెంతయో పరితప్తమైపోయినది. నీకొఱకు నేను రాత్రింబగల్లు చాల బాధననుభవించితిని. నీరూపపటమును నాహృదయక్షేత్రమునవిడికొని పూజించుచుం

టిని. నీ గుణకీర్తనముగావించుచు నింతవఱకుఁ బ్రాణములతో నిలిచియున్న దానను. ఓ ప్రియుఁడా! దయారస శీతలంబులగు నీ సుకుమార బాహువల్లరులచే నన్నీ యాపత్సముద్రము నుండి యుద్ధరింపు" మని కమల చెప్పుచున్న క్లైరాజీ యామె చూపుల కర్థము చేసికొనియెను.

ఇట్లర్థము చేసికొనుటవలన నాతని కెంతో భయముతోఁచెను. ఓ ముద్దుగుమ్మా! నేను నట్టిస్థితికే పాల్పడితిని. నే నెంతయు నపదృష్టవంతుఁడను. పూర్వజన్మమున నే నెంతో పాపము నాచరించియున్నాఁడను. కావున నే నీసాన్నిధ్యము లేకుండ నిన్నిదినములు పరితపించితిని. కోమలీ! నావలన నీవనుభవించిన వ్యథకు నే నెంతో విచారించుచున్నాను. గుర్వాజ్ఞాబద్ధుఁడనై పోయిన నే నేమి చేయఁగల" నని యాతఁడు విచారింపసాగెను. శారద గంభీరవిలోకనములు కమలానేసాజీల స్థితినంతను గ్రహించుచునే యుండెను.

ఇంతలోఁ గమల లేవఁ బ్రయత్నించెను. అదికనిపెట్టి యమున యామెను మెల్లఁగ లేవఁదీసి కౌఁగిటఁబట్టుకొని కూర్చుండెను. శారద వెళ్లి రెండవప్రక్కఁ గూరుచుండెను. అది కమలకిష్టము లేదు. శారద యచ్చటఁగూర్చుండుటవలనఁ గమల యపాంగవిలోకనప్రసారమున కాటంకముగలిగెనని మేమూహించుచున్నారము. ఈ యూహయే నిజమగు నెడల శారద మంచిపని చేసినది గాదని మేము సాహసించి చెప్పఁగలము. అయినను నంతటితో నూరకుండక "కమలా! ఇప్పుడు బాధ యెట్లున్నది" యని ప్రశ్నించెను.

క్రీగంటి చూపుల కభ్యంతరముగఁ బ్రక్కఁగూరుచున్నప్పుడు కమల కంతకష్టముతోఁపలేదు గాని శారద యిప్పుడీ మాట పలుకుటవలనఁ జాలఁగష్టముదోఁచెను. దీనికర్థమేమి? "కమలా! ప్రియుఁడగు నేసాజీ తోడివియోగమువలన నీవిట్లు మంచముబట్టితివి. నీ ప్రియుఁడిపుడు కన్నులపండువుగ నెదుటనున్నాఁడు. నీకెంత యానందముగనున్నదో. మేమునీకుఁగాన్పించుచున్నామా?" యనిగదా? నిశితభల్లములవలె నీమాట కమలకు హృదయవిదారణము గావించెను. ఆమెకుఁ జాల విసుగుతోఁచెను. అక్కతన నామె తల్లిమెడను గౌఁగిలించికొని యామె భుజమునకుఁ దనమోమునానించి "తలనొప్పి వచ్చుచున్న" దని మూల్గసాగెను. ఇప్పటి యీబాధకంతకును దనతల్లియే కారణమని యేసాజీ తలంచెను.

శారదకు నవ్వువచ్చెను. కానియా

హేన మాటె ప్రకటన గానీయలేను. అయిన నానగవును బరీక్షించిన వారులేరు. యమున పట్టువేయుటకై మంచి గంధము తెచ్చెదనని లేవఁబోయెను. కాని కమల లేవనిచ్చుటలేదు. అది చూచి శారద తనలో మఱింతనవ్వుకొనియెను. "పట్టువేసికొనకున్నఁ దలనొప్పి [illegible]పోవు" నని యమూయిక యగు [illegible]మున కమల నొప్పింపఁజూచెను గాని యాప్రయత్నము విఫలమయ్యెను. నిజముగ మంచిగంధమువలన నేమి ప్ర[illegible]మున్న[illegible] శారద యక్కడనుం[illegible] [illegible] క్షణములో నా బాధ[illegible]పోవును. [illegible]మల హృదయాకాశముపై నిర్మలసంతోష చంద్రిక వ్యాపింపకుండ నడుమ శారద మేఘమాలికయై యున్నది.

శారద యీసంగతి నెఱుఁగకపోవ లేదు. అయినను గొంతతడవట్లు వేళాకోళము సేయకుండ నుండలేకపోయెను. ఇఁక నిక్కడనుండినఁ గమల చాలఁ జింతించునని తెలంచి లేచి "యమునా! ఇఁక స్వస్థతగలుగవచ్చును. కష్టములు కాఁపురములు సేయునా?" యని పలుకుచు నింటిదారిఁ బట్టెను. ఏసాజీభాస్కరులు గూడఁబయనమైరి. భాస్కరుఁడు యమునచెంత సెలవుగైకొనియెను. కాని యేసాజీ యేమియు మాట్లాడక తల వంచికొనియుండెను. కమలతో వారిని సాగనంపివచ్చెదనని చెప్పి యమున లేచెను.

దశమ ప్రకరణము.

[illegible]లాసరోజినులకు స్వస్థతగలిగెను. [illegible]ప్రతప్తములగు సుకుమారలతలు [illegible]కమమువలనఁ గోలుకొని నవనవలా[illegible]మన ఏసాజీభాస్కరుల తోడివియోగమువలనఁ గృశించిపోయిన కమలాసరోజినుల కోమలదేహములు వారి రాకవలన మఱల నిగనిగ లాడఁదొడఁగెను. ఆ ముద్దు మొగములయందలి వసంతశోభయు, నానిరీక్షణమాలికలయందు వాఁడితనము, నా కపోలములయందు ధాగధగ్యంబు, నా లలాటఫలకములయందు నైగనిగ్యము యథారీతినుపస్థితంబులయ్యెను. ఆహృదయకల్హారములు వికసించెను. ఆ యాశాలతికలు నవనవాంకురములతో రాగిల్లఁదొడఁగెను.

ఏసాజీభాస్కరులకును, గమలాసరోజినులకును బరస్పరము మోహావిర్భావమైనవెంటనే వియోగము సంభవించుటచే నామోహాంకురములు రూపుమాసిపోవునేమో[illegible] భయపడితిమి. కాని

యీ వియోగమువలనఁ బ్రయోజనమే గలిగినది. నిష్కలంకమగు ననురాగము ప్రవృద్ధముకావలయు ననినయెడల దానికి వియోగమే సిద్ధౌషధము. కాని యీ వియోగమువలనఁ గాముకీ కాముకుల కొంకింత కష్టమునంభవింపవచ్చును. ఆ కష్టమనునదియే యనురాగవర్ధనము. ఆ కష్టమునకు జంకినచో ననురాగమువలన సంపూర్ణ సౌఖ్యము కలుగఁజాలదు. అంధకారమువలనఁ బీడింపఁబడకున్న వెన్నెలవలని సౌఖ్యము తెలియునా?

ఒకనాఁడుభాస్కరుఁడొక్కరుఁడునొక పొదరింటఁగూరుచుండియుండెను. ఎన్నివిధములఁ బ్రయత్నించినను దలఁగక యీ వియోగమువలన నాతనికి సరోజినియెడల మోహానుబంధము దృఢతరమయ్యెను. "దీనివలననుండి తప్పించుకొనుటయెట్లు? ఈ మోహము కాలభుజంగముఁబలెఁ గడు నపాయకరమైనది" యని యాతఁడు యోచించుకొనుచుండెను. కాని యుపాయ మేమియుఁ దోఁచినదిగాదు.

ఇంతలో వెదకికొనుచువచ్చి సరోజిని యీపొదరింటఁ బ్రవేశించెను. అది చూచి భాస్కరుఁడు తెల్లవోయెను. "ఈ మోహానుబంధమును వదల్చుకొనుట యెట్లని యూహించుచుండ సరోజినియే ప్రత్యక్షమైనది. ఏమి కీడుమూఁడునో" యని యాతఁడు డొంకలపడి లోనికి రావలదని సరోజిసిని నిషేధించెను. కాని యామె మానలేదు. అప్పుడు వారికిట్లు సంభాషణము జరిగెను.

"భాస్కరా! నన్ను రావలదని నిషేధించెద వేల?"

"సరోజినీ! చూడుము. నీవు పెద్దదానవైతివి. యోగ్యుఁడగు నొకవరునకిచ్చి నిన్ను నీ తలిదండ్రులు పెండ్లిసేయనున్నారు. ఇంక నేకాంతస్థలముల యందిట్లు మనము సమావేశమగుట తగదు"

"భాస్కరా! ఇట్లు విపరీతములాడెద వేల?"

"ఇది విపరీతమెట్లగును?"

"కాదా? ఇంతకుమున్ను నీ సుకుమార బాహుబంధనమునఁ జేర్చి రహస్యముగఁ జెవిలో నేమేమోచెప్పి నన్ను మందానంద సాగరమునఁ దేలియాడించితివి. ఇప్పుడు ముంచివేయుటకుఁ దలంచితివేల?"

"సరోజినీ! నీవు పొరపడితివి. ఇది ముంచివేయుటకుఁ దలంచుటగాదు. నా దుశ్చర్యవలన నేమి జరిగినదో చూచితివికాదా? అశిక్షచాలదా?"

"భాస్కరా! అదిశిక్షగాదు. నా తలిదండ్రుల తలంపున నదిశిక్షగావచ్చును.

కాని నీవు నిజముగఁజెప్పుము. ఈ వి యోగకాలమున నెప్పుడైన నన్ను మ ఱచిపోఁగలిగితివా? ”

“ లేదు. కాని దానివలన నేను చాలఁ బ్రయాసపడితిని ”

“ భాస్కరా! నేను గూడ నిన్నట్లే విస్మరింపఁజాలకపోయితిని. నీమోహన రూపమును ధ్యానించుచు సుఖప్రత్యా శవలన నేనింతకాలము జీవింపఁగలిగితిని. నీయెడల నాయనురాగలహరి యెట్లుప్రవహించుచున్నదో చూడుము ”

“ నాయనురాగలహరిగూడ నీయెడల నఖండముగఁ బ్రవహించుచున్నది. కా దానిని నేను మఱలింపఁ బ్రయత్నిం చుచున్నాను. నీవు గూడ నట్లేచేయుము. సరోజినీ! లేనిపోని యాసలతోఁ బ్రయోజనమేమి? ”

“ నీ వక్రమునాచరించుచున్నావు. నాహృదయఫలకమున నీప్రణయరూప మంకితమైనది. ఇఁక నది నశించు టెట్లు? దానిపై మఱియొకటి యంకితమ గుటెట్లు? అది కలలోనిముచ్చట. భాస్కరా! కొనసాగనిదానికై ప్రయత్నిం పనేల? మన పరస్పరానురాగలహరులను మఱలించుకొనఁ బ్రయత్నింపనేల? ”

“ కారణమేమో యిదివఱకే చెప్పితిని ”

“ నీమాటలు సహేతుకములుగలేవు. మనపరస్పరానురాగము మాయమ్మకు సమ్మతమని నేను తలంచుచున్నదానను ”

“ అదివట్టిభ్రమ. నీవు దూరమాలోచింపఁజాలకున్నావు. సరోజినీ! ఏ సంపన్నురాలు తనయేకపుత్త్రికను బీద వాని కిచ్చి పెండ్లి సేయుట కంగీకరించును? ”

“ మాయమ్మ యట్టిదిగాదు ”

“ నీవెట్లు నిర్ధారణ సేయఁగలవు? ”

“ ఒకవేళ నది భ్రమయేయనుకొందము. నాతలిదండ్రులయిష్టము మ సల నేమిచేయఁగలదు? ఓవీరుఁడా! నీ వింత యధైర్యపడుచుంటివేల? ”

“ ఓబేలా! ఇది యధైర్యముగాదు. సాధ్యాసాధ్యవిచారము. తారతమ్యవి చారము ”

“ ఇది యసాధ్యముగాదు. నీవుచేయు తారతమ్య విచారము సరియైనది గాదు ”

“ న్యాయముచేఁ గాకపోవచ్చును. అయినఁ బ్రయోజనమేమి? ”

“ న్యాయమున కపజయము లేదు. మనయనురాగము దైవోద్దిష్టము. నిశ్చలము. యౌవనుఁడా! నీవీరత్వము ను బాయకుము. ధైర్యమును విడవకుము. న్యాయచింతనమును గావింపు

ము. భాస్కరా! నన్ను జంపుటకుఁద లంపకుము ”

దశమ ప్రకరణము.

కమల యస్వస్థతగనుండుటవలన నింతవఱకు యమునమనస్సుచాలఁగలఁతబాఱియుండెను. కమల యిపుడారోగ్యవతి యగుటవలన యమున కావిచారము తొలఁగిపోయెను. కాని కమలావివాహవిషయికంబగు చింత మఱలఁబొడసూపెను. కమలకనుదమ్ములయందలి సౌభాగ్యరేఖలుగాంచి, “ యీ మనోహర నిరీక్షణమాలికలయందలి భావమును గ్రహించి యనంతశోభాసదనమగు నాకపాలయుగళముపై. నశ్రులహరి ప్రవహింపకుండ నామెను దనియింపఁగల సుగుణమణియగు యీవనుఁ డెవఁడా ”యని యమున యోచింపఁ దొడఁగెను. కాని యీయోచనము సఫలముకాలేదు. అక్కతన నారాయణరావుతో మాట్లాడుట కామె బయలుదేరెను.

యమున వచ్చునప్పటికి నారాయణరావు భోజనశాలలోనుండెను. శారద సరోజిని, నేసాజీభాస్కరులుగూడ నందే యుండిరి. వంటలక్క వడ్డనగావించుచుండెను. నారాయణరాయఁడు నేసాజీ భాస్కరులును శివాజీపనులను గుఱించియు నౌరంగజేబు నక్రమపరిపాలనమును గుఱించియు మాట్లాడుకొనుచుండిరి. ఔరంగజేబు పరిపాలనమున మొగలుసామ్రాజ్యమువిధ్వంసమగు సూచనలు గాన్పించుచున్నవనియు, స్వమతావేశాంధుఁడగు నాతఁ డది గ్రహింపలేకున్నాఁడనియు వా రనుకొనుచుండిరి. భారతీయాంగనల కాయవినీతుఁడు గలిగించుబాధల నాలకించి శారద నిర్విణ్ణయగుచు మహమ్మదీయ సామ్రాజ్యమును శపించుచుండెను. సరోజిని యిది యంతయు నాలకించుచుఁ గూర్చుండియుండెను.

యమునవచ్చి కూర్చుండెను. కొంతతడవు వారు లోకాభిరామాయణము జెప్పుకొనిరి. వా రామాటయు నీమాటయుఁ జెప్పుకొనుచుఁ దుద కేసాజీ భాస్కరులకును సరోజినికినిఁ బెండ్లిగావించుటను గూర్చి యాలోచింపఁ దొడఁగిరి. ఈ సందర్భమున యమున కమలావివాహవిషయముగూడ వారికి జ్ఞప్తికిఁదెచ్చెను. ప్రప్రథమమున వారా నల్వురకు నీసంవత్సరమునఁ బెండ్లి గావించుట ముఖ్యమని నిర్ధారణముగావించిరి. పిదపఁ గన్యావరాన్వేషణమునఁ బ్రవృ

త్తులైరి. నల్గురైదుగురు కన్యలను గుఱించియు, నిరువురు ముగ్వురు వరులను గుఱించియుం జర్చించిరి. కాని వారికం దెవ్వరును మనస్కరింపలేను. ఈ యాలోచనవలన సరోజినికి నేసాజీభాస్కరులకును మఱల విచారముగలిగెను. సుఖప్రత్యాశవలన నవనవలాడు వారి యాశాలతికలు సందేహప్రభంజనహతిచేఁ బ్రకంపితములై పోఁదొడఁగెను.

ఇప్పుడు మూఁడువిధముల సంబంధములను గుదుర్చవలసివచ్చెను. ఏసాజీ సరోజ[illegible] దమతోఁ దుల్యసంపదగలవారి [illegible]న్వేషింపవలెను. భాస్కరున[illegible]సంబంధము కుదురుట కష్టము. కమలకు బీదవారినిఁ జూడవలెను. శారద, కమలకొఱకు యోచించిన వరులను దగరని నవ్వుచు వెంటనే తిరస్కరించివేసెను.

నారా— యమునా! కమలను నీమేనల్లునకిచ్చి పెండ్లిసేయరాదా?

యమున— ఆ ధూర్తునకు నేను కమల నంటఁగట్టఁజాలను.

శారద— అట్లు చేయకున్న లోకులు నిన్నేమందురు?

యమున— అవిచారమూ[illegible]ములగు లోకులనిందలకు బెదరినఁ గ[illegible] బ్రతుకేమగును?

ఇదివిని శారద మందహాసముగావించి యూరకుండెను. కాని యప్పుడప్పుడామె క్రీగంటిచూపు లేసాజీభాస్కరుల యెడను, సరోజిని పెనను బ్రసరించుచుండెను. అది వారుమాత్రమెఱుఁగరు. సంక్షుభితమనస్కులై శిరములు వంచికొని కూర్చుండియుండిరి. పాపమంతకంటె వారేమి చేయఁగలరు? మఱలనారాయణరావిట్లుసంభాషించెను.

నారా— యమునా! ఈవిషయమున నీతమ్ముఁ డేలపనిఁబూనుకొనఁడు?

యమున— నేనువలదంటిని. ఆభారమంతయు మీ మీఁద నేయున్నది.

నారా— విశ్వనాథుఁ డీభారము నా మీఁదఁబెట్టెననుసది నేనువిస్మరించియుండలేదు. అయినను నా యభిప్రాయము నీకు సమ్మతమగునో కాదో?

యమున— అన్నా! నీవెట్లుచేసినను నాకు సమ్మతమే. నా భర్త యాజ్ఞ యట్టిద.

అప్పుడు శారదానారాయణు లిరువురుఁ బరస్పరము చూచికొని మందహాసము గావించుకొనిరి. అది యమున కర్థము కాలేదు.

నారా— శారదా! నే నిప్పుడు యమున పక్షమున మాట్లాడుచున్నాఁడను. కమల నేసాజీకీయవలయునని [illegible] తలంచుచున్నాను. నీయభిప్రాయమేమి?

ఇదివిని శారద మఱల మందహాస

ముగావించి యాలోచింపవలెననియెను.

ఏసాజీ దైన్యమంతయుఁ దొలఁగిపోయెను. ఆతనిహృదయ మానందసాగరమున నీఁదులాడసాగెను.

యమున "యన్నా! ఈవేడుకమాటలవలనఁ బ్రయోజనమేమి?" యనియెను.

నారా— యమునా! ఇవి వేడుకమాట లేలయగు?

యమున— హస్తితో మశకమునకు బాంధవ్యమా?

నారా— యమునా! నీవు భ్రమపడితివి. శారదా! యోచించుకొనుము. కమల నీయింట సంచరింపనున్నది. వలదందువా? నీవు శారదవు.

శార— నేనుశారదనే. ఏసాజీ శ్రీమంతుఁడు.

నారా— కమల కమలగాదా?

శార— యమునకేనా?

యమున— శారదా! అదినిజము. కమలయే నాకుఁగమల. సర్వస్వమును.

శార— కావచ్చును.

నారా— శారదా! నీవుగర్వింపవలదు. కమల నీకునుగమలయే.

శార— సరోజినికి?

నారా— కొంగుబంగారము.

శారద యింతవఱకును జిర్నవ్వునవ్వుచు మాట్లాడెను. అపుడు యమునదెసకుఁజూచి గంభీరస్వరముతో నిట్లనియెను. "యమునా! నామాటలను నీవు మఱియొకరీతిం దలంపకుము. నేను మనస్ఫూర్తిగఁజెప్పుచున్నదాన. మీయన్నగారియభిప్రాయము నీవెఱింగియే యుందువు. నీకు సర్వస్వమునగు కమల నేసాజీకి సమర్పింపుము. మాకు మనఃప్రియంబుసేయుము. ఏసాజీకిభాగ్యమును గలిగింపుము"

ఇదివిని యేసాజీ యానందపరవశుఁడయ్యెను. ఆతని మొగమున నొకనవీనతేజము మెఱుపువలెఁ దళుక్కుమని మెఱసెను. సరోజినీభాస్కరులబ్బురంపడి శారదదెసకుఁ జూచిరి. యమున యాశ్చర్యచకితయై "శారదా! నీ మాటలయందలి యర్థమేమో నాకుబోధపడుటలే" దనియెను. అదివిని నారాయణరావు "నీవు సందియంపడవలదు. శారద సత్యముఁజెప్పినది. నీవట్లుచేసితివేనిఁ జాలమేలగును. లేకున్నఁ గష్టముసంభవించును. యమునా! మా యభిలాష యక్రమమని త్రోసివైచెదవా!" యనిపలికెను. ఇదంతయువిని యమున మాట్లాడలేదు. "లేకున్నఁ గష్టముసంభవించు" ననుమాటను గుఱించి యామెయోచింపఁదొడఁగెను. అందేమోపరమార్థమున్నదనియు, నది తాను గ్రహింపలేకపోవుచున్నాననియు

నామె భావి[illegible]సాజీ తనహృదయమునఁ దళి[illegible]లకు శతసహస్రవందనముల నర్పించుచున్నా[illegible]. నాఁడు తన తల్లి కమలనరసి[illegible]ని[illegible]. వెఱ్ఱిదానా! అంతసిగ్గెందులకే[illegible]టయుం దింత యర్థమున్నదని[illegible]ంప లేకపోయితి" నని యాతఁ[illegible]యెను. అప్పుడాతనిమనోదర్పణమునఁ గమలామోహనవిగ్రహము ప్రతిబింబించెను. ఆహా! ఎంతయానందము! ఎంతసౌఖ్యము! "[illegible]! నీయభీష్టమీఁడేరినది" [illegible] వినఁబడునా? ఇప్పుడ[illegible]యానందవార్తను గమలకుఁ దెలుపు పుణ్యాత్ములెవరు?

పిదప నారాయణరా విట్లుచెప్పఁదొడఁగెను. "యమునా! మేము సంపన్నుల మనియు, నీవు పేదదాన వనియు భావింపకుము. ఈభేదపరిగణనము వివేకము. నీవు సంపన్నురాలవు కానంత మాత్రమున మాతో వియ్యమందుట కర్హతలేనిదానవు కావు. కమల సాక్షాల్లక్ష్మ్యంశాసంభూత. శారద యనిన "యేసాజీ శ్రీమంతుఁ" డనుమాటలో నెంతోయర్థ మున్నది. నిన్నొక్కటి దీర్పుమని యడుగవలయునని శారద యెన్నిదినములనుండియో యువ్విళులూరుచున్నది. దీనికి నీవు మాఱు పల్కకుము. "కమలాయేసాజీ లితరేతరానురాగముతో భాగ్యభోగ్యములతోఁ జిరకాలము వర్ధిల్లవలె" నని యాశీర్వదింపుము. అట్లు ప్రసాదింపుమని భవానిని బ్రార్థింపుము. కమల యంతరిగుణగౌరవము, నామె సౌందర్యమును మమ్ము ముగ్ధులఁగఁ జేసినవి. యమునా! ఇంకను శారద యేమిచెప్పునో వినుము"


యమున యేమియు మాటాడలేక, ఆనందాతిశయమువలన నామెకంఠస్వరము గద్గదమైపోయియుండెను. అప్పుడు భాస్కరునితో శారద యిట్లనియెను.

"నీవు పసిబిడ్డవైయున్నపుడే నీతలిదండ్రులు పరమపదించిరి. నాఁటనుండియు నిన్ను బెంచితిమి. విద్యాబుద్ధులంగరప మాచేతనైనంతవఱకుఁ బ్రయత్నించితిమి. భవాని యనుగ్రహమువలన నీవు వివేకసహితుఁడవైతివి. నేఁటికిఁ బెద్దవాఁడవై వివాహయోగ్యుఁడవైయున్నావు. నీ సౌజన్యమునకు సంతసమగుచున్నది. సరోజినిని నీకిచ్చి నిన్ను మాయింటనే యుంచుకొనవలెనని మీమామగారు నిశ్చయించినారు. ఈ సంగతి నీకుఁ దెలుప నాకు మీమామగా రానతిచ్చిరి. భాస్కరా! నీ వీక మాఱుబల్కకుము"

ఇదంతయు వినునప్పటికి సరోజిని

యానందపరవశయయ్యెను. భాస్కరుఁడేమియు మాట్లాడక కృతజ్ఞతానూచకముగ శారదానారాయణులదెసకుఁ జూచి తలవంచికొనియెను. అప్పుడు యమున శారదానారాయణుల నుద్దేశించి యిట్లనియెను. "మీ యుదారభావనల కానందమైనది. భాస్కరుని యెడల మీరు చూపిన యాదరము, ప్రేమయు ననిర్వాచ్యములు! భవాని మీకిట్టిబుద్ధి పుట్టించినందులకు సంతసముగనున్నది"

అంతలో నారిభోజనము పూర్తియయ్యెను. అప్పటిసరోజినీభాస్కరుల చిత్తవృత్తులను మేము నిరూపింపఁజాలము. వారి యానందపరిమితిని మా లేఖినివివరింపఁజాలదు. ఏసాజీభాస్కరులను శ్రీవాజీ చెంత కనిపినపుడు నారాయణరాయఁడు పూర్తిగఁ బొరపడెనని తలంచితిమి. కాని యాతని మనస్సునందిట్టియభిప్రాయమున్నదని యపుడు గ్రహింపఁజాలకపోయితిమి. అట్టి నియోగము వలన సరోజినీభాస్కరులకును, కమలాయేసాజీలకును గలిగిన మోహానుబంధము గృఢము గునని నారాయణరావు భావించి యట్లు చేసెనని మేమప్పుడూహింపలేకపోయితిమి. ముగ్ధరాంగ్రగు కమలాసరోజినుల యనస్థను దిలకించుటవలన సంక్షుభితచిత్తులమై యప్పుడట్లు తలంపలేకపోయితిమి.



ఏకాదశ ప్రకరణము.

"శారదానారాయణు లిరువురును నిన్నే సాజీకిచ్చి పెండ్లిసేయు" మని రని యమున చెప్పినపు డిది యసంభవమని చెప్పనదియుంబోలె వినియు విననియట్లాలకించి కమల తటాలున నేనోపనియున్నట్లుదొడ్డిలోనికిఁబోయెను. కమలదొడ్డిలోనికరిగిన వెంటనే యట నొకమూఱు విద్యుత్ప్రకాశంబయ్యెను. తా నేవగకానిని గాఢముగ మోహించి తద్వియోగమువలనఁ బ్రాణములయెడల నాశవదలుకొని మఱల నాయాధవనుని ముఖచంద్రమండల దర్శనమువలన సంపూర్ణముగఁ గోలుకొనియుఁ దనవాంఛ యు విచారమూలకమనియుఁ, గొనసాగని దనియు సందేహించుచుండెనో యా యేసాజీకి బీదరాలగు తన్ననుపమ సంపదభిరాములగు శారదానారాయణులు పెండ్లిగావింపఁదలంచిరని యానందముతోవచ్చి తన తల్లియే చెప్పుటవలనఁ గమల యత్యానందపరవశయైపోయెను. ఆమె ముఖమండలము దరహాసభాసురమై శరచ్చంద్రమండలముకరణిఁ బ్రకాశించె

ను. కాని యామెకు వెంటనే రెండవ సారి పెండ్లియాడవలయునని కంపెంతో సిగ్గువచ్చెను. పెక్కుమంది స్త్రీపురుషులుగల సభలో నంకటమును దనవంకకే చూచుచుండఁ బినప నకసక్కెము లాడుటకుఁ బరీక్షతోఁ జెలికత్తెలు చూచుచుండఁ బెండ్లిపీటపై నెదురుగఁ గూర్చుండియున్న యేసాజీ శిరముపైఁ దలఁబ్రాలుపోయవలయునా? ఆతని వెంటనంటి పవిత్రమగు నగ్నిహోత్రమునకుఁ బ్రదక్షిణము గావింపవలయునా? ఆతనితోఁగూడ నేగి యనవరతము భర్తృసాన్నిధ్యమును బాయని యారంజోతి నిద్రించి నేనిట్లే యేసాజీ పాదపద్మములనారాధించుచుందునని శపథముసేయవలయునా! ఆయూనవునితోఁ బల్లకిలోఁ గూరుచుండి యూరంతయు మహావైభవముతో నూరేగివచ్చి ద్వారమునకడ్డ గట్టించి బలవంతపెట్టు చెలికత్తెలకు నాఁ బిడ్డకును ముసలమ్మలకు నాతని పేరు చెప్పవలయునా? ఆతనితో నొక శయ్యపైఁ గూరుచుండి తాంబూల చర్వణము గావించుచు మిథునములకువిడియములీయవలెనా! అయ్యో! సిగ్గుసిగ్గు! కానియేసాజీని పెండ్లియాడవలయునని కంపెంతో నువ్విళులూరుచుఁ బెద్దలు తన్నాతనికిచ్చి పెండ్లి సేయఁదలంచినపుడు కమల కంతసిగ్గెందులకు? ఇన్నిపనులు గాకుండఁ బెండ్లియగునా?

ఇందులకు వింతపడనక్కఱలేదు. ఇది ప్రకృతిధర్మము. లోకములో నెంతయరమరలేక సంచరించుచున్నను కన్యకయు, వరుఁడును బెద్దలు తమ కిరువురకుఁ బెండ్లిసేయ నిశ్చయించినపుడా కన్య యా యౌవనునితో మోమెత్తి మాటలాడుట కట్లుండ నెదుట నిలచియుండుటకుఁగూడ మిక్కుల సిగ్గుపడును. ఇట లోకములో నసఁగా హిందువులకోనని మాయభిప్రాయము. నలువది సంవత్సరముల వయస్సుగల స్త్రీనైన నత్యంత సంతోషముతోఁ బెండ్లియాడుననాంగ్లేయునివలెఁగాక ముసలివాఁడైనను భారతీయుఁడు లజ్జావతియై క్రీగంటి చూపుక్కులు తనపైఁ బ్రసరింపఁ జేయు కన్యను బెండ్లియాడుటకు ముచ్చటపడును. కవితాసారస్యాసంవేదియగు మహారాజు భోజుఁ డిట్లువాక్రుచ్చినాఁడు.

"తలఁచిచూడ జగంబునం ♦ దయును నీప
దార్థములు మూఁడు నాహృద ♦ యంబు సొచ్చెఁ
గవులమతములు; నిక్షువి ♦ కారములు; స
భావముగ్ధాంగనాపాంగ ♦ భంగితములు"

రామకృష్ణకృతభోజచరిత్రము. 30 పుట.

ఇంతలోఁ గమలా! యను సంబోధనము కమలకు వినవచ్చెను. అది శ్రుతిపథము నధిగమించినతోడనే యామె మనస్సు జల్లుమనియెను. ఏమో తొట్రుపాటు సంభవించెను. ఆ పిలిచినయామె శారద, అక్కతనఁ గమల యధికలజ్జాభరంబున స్వాయముగఁ నాచిన్నిదొడ్డిలోఁ దాను పెంచికొనిన పూలమొక్కలచాటునకుఁ బోయి డాఁగుకొనియెను. కాని యంతలో శారదయే యచ్చటఁ బ్రత్యక్షమయ్యెను. చెట్ల యాకులసందులనుండి శారద కాన్పించినపుడు కమలకుఁ దొట్రుపాటు మఱింతవృద్ధియయ్యెను. ఏల? పరిహాసశీలయగు శారద మఱలనేమనునో?

చెట్లచాటున డాఁగుకొనినంతమాత్రమునఁ గమల సఫలీకృతమనోరథ కాలేదు. ఈ రహస్యమును గనిపెట్టి శారద యా చెట్లసందులనుండి కమల కెదురుగ నరిగి నిలిచెను. ఆమెను జూచి కమల శిరము వంచికొని యొక పల్లవమును గోసి ముక్క ముక్కలు గావించివేయఁ దొడఁగెను. శారద యూరకుండక మందహాసముగావించుచు నిట్లనియెను.

“కమలా! ఇక్కడ నేమిచేయుచుంటివే?”

“పూలకు నీళ్లుపోయుచున్నా” నని కమల తత్తరముతోఁ. ప్రత్యుత్తరమిచ్చెను.

“పూలకా పూలచెట్లకా?”

“చెట్లకు”

“బిందె లేకుండ నెట్లు నీళ్లుపోయుచున్నావే?”

“తెచ్చిపోసెద” నని కమల తటాలున నామెను తప్పించుకొని యింటిలోనికి వచ్చి యొక కలశము గొని జలముకొఱకుఁ బుష్కరిణికిఁ బోయెను. శారద యక్కడనుండి యింటి కేగునంతవఱకుఁ గమల మఱలి రాలేదు. కలశముఁ గోముచు నామె పుష్కరిణీతీరమునందే యుండెను.

కమలకృత్యమంతయుఁ జూచి శారద తనలోఁ దాను నవ్వుకొని తటాకతీరమున నున్న కమలభావమును గ్రహించి యమునను బిలిచి “నీతల్లిని, మాధవరాయని నీమఱఁదలిని నిటకొకసారి రావలెనని నారాయణపురము కబురంపుము. రంగనాథుని పిలిపింపెద. ఏమి చెప్పవలయునో చెప్పిపంపు” మని చెప్పి శారద వెడలిపోయెను. పోవుచుఁ బోవుచు నామె తనకగ్గమునకును కొలఁకుఁ జూచుచు తటాకముచెంతనున్న కమల దెసకొకమాఱు చూచి దరహాసముగావించి మఱిపోయెను. మఱియు మార్గమున నెదురైన యొక చెలికత్తెతో సరోజినీ భాస్కరులకును, గమలాయోసాజీలకును

పెండ్లి యగునని చెప్పిపోయెను.

క్షణములో నీవార్త యూరంతయు వ్యాపించెను. ఇది వినినవెంటనే కమల చెలికత్తెలెల్లను నొక్కమారుగ యమున యింటికివచ్చిరి. "కమలా! మేమెవరిమో జ్ఞాపకమున్నదా?" "ఇదిగోఁజూడు. నాపేరు కుముదిని. చిన్నతనమున నేనునీకుఁజెలికత్తెను. మఱచలేదుగదా?" "కమలా! నన్ను మఱచితివా!" "నన్నెకంటఁ జూచుచుంటివా!" "కమలా! నేను [illegible]ందని. చిన్ననాఁటి నెచ్చెలి [illegible]దపుడు దర్శనమిచ్చెనా?" "[illegible]! నాపేరు మృణాళిని. నా మాటలు వినుపించుచున్నవా?" "నేను నీమేనత్తకుఁ జెల్లెలినగుదును. నా పేరు చంద్రిక. నా పేరెప్పుడైన వినినట్లున్నదా?" "కమలా! చూడు. నాపేరు మోహిని. మా తాతయు మీతాతయుఁ జిన్నప్పు డొకపాఠశాలలోఁ జదువుకొనినారఁట! నీకు నాకు నంతటి దగ్గఱిచుట్టఱికమున్నదిసుమా!" "కమలా! నాపేరు జానకి. నాయత్తవారియూరు నీ తాతగారి యూరేసుమా!" "ఇదిగో! నేను పూలుగ్రుచ్చుట మీయమ్మదగ్గఱనే నేర్చుకొంటిని. జ్ఞప్తియందున్నదా?" యని యెల్లరును గమలచుట్టును జేరి యొక్కమారుగ నొకతె కుడిచేయిపట్టుకొని, వేఱొకతె యెడమచేయిపట్టుకొని, యింకొకతె వీపుపై మెల్లఁగఁదట్టుచు, మఱియొకతె గడ్డముబట్టి మోముపైకెత్తుచు, నింకొకతె యెదుటనిలిచి చేతులు జోడించికొనియు నిట్లెందఱు నన్నివిధముల నామె నెకసక్కెములాడఁదొడఁగిరి. ఇంతయుఁ జూచి కమల యచ్చెరువడి ఱెప్పవాల్పక చూచుచు నిలువఁబడిపోయెను.

అపుడు చెలికత్తెలెల్లరును గమలను గూర్చుండఁబెట్టి తామామెచుట్టును గూర్చుండిరి. "కమలా! చూడు. దయార్ద్రములగు నీ యపాంగవిలోకనములకొఱకుఁ గనిపెట్టుకొనియున్నాము" "మేమాశ్రితులము. మావలన నేమయిన నపరాధమయిన క్షమింపవలయునుజుమా!" అని యెల్లరు నామెను మఱలమఱల నెకసక్కెము లాడఁజొచ్చిరి. కాని కమల యిప్పుడును బ్రత్యుత్తరమీయలేదు.

లోపల నేదో పనిచేసికొనుచున్న యమున యీ కలకలంబంతయు నాలకించి వాకిటిలోనికి వచ్చి సఖీజనపరివృతయై, మందహాసాంచిత వదనయైయున్న కమల నరసి యొక్కమారుగ నానందము నాశ్చర్యమునంది చెలులతో "నదియేమియాగడ" మని చిర్నవ్వుతోఁ బలికె

ను. అదివిని కుముదిని మొదలగు జవ్వను లొక్కమాఱుగ నవ్వుచు "యమునా! చిన్ననాఁటి చెలికత్తెలమగు మమ్ము మఱచిపోకుండఁ గమల కపుడపుడు జ్ఞప్తికిఁ దెచ్చుచుండుమా!" యనిరి. యమున మఱల మాటలాడలేదు. తనలోఁ దాను నవ్వుకొనుచు నిలిచియుండెను. చెలికత్తెల మాటల నాలకించియు, నిర్జరాంగనాపరివృత యగు క్షీరసాగరతనయవలె సఖులనడుమ నలరు కమలం గాంచియు, నామెభావివైభవములం దలంచికొని యమునయొకింత గర్వించెను.

తరువాత మఱికొంద ఱిరుగు పొరుగు స్త్రీలువచ్చిరి. యమున వారి నెల్లరఁ గూర్చుండుఁడని చెప్పి గౌరవించెను. వారెల్లరు యమున భాగ్యమునుగుఱించియుఁ, గమల యదృష్టమును గుఱించియుఁ బ్రశంసింపఁసాగిరి. వారిలో నొకవృద్ధస్త్రీ యిట్లుపలికెను. "యమునా! కమల మొగము జూచునపుడెల్ల నామె కిట్టిసంబంధము కుదురునని యేనేను భావించుచుండెడిదానను. కమలకుఁ దగినసంబంధము కుదిరినది. శారదానారాయణులు వివేకమహితు లగుటవలనఁ దమ యఖండసంపదను విస్మరించి సుగుణాతిశయమును జూచి రూపరాశియగు కమలను దమపుత్త్రునకుఁ బెండ్లి సేసికొనఁదలఁచికొని వారిసౌజన్యమును బ్రకటించిరి. వధూవరులు ననురూపగుణవతులై యున్నారు. ఈ వార్త నాలకించినపుడు మేమెంతయు నానందించినారము."

యమున వారికిఁ దగినట్లు ప్రత్యుత్తరమిచ్చెను. ఇంతలో రంగనాథుఁడువచ్చి నారాయణపురమున కరుగుటకుఁ బ్రయాణమై వచ్చితిననియు నటఁ జెప్పవలసినమాట లేమో తెలుపవలయుననియుఁ గోరెను. కమలకుఁ బెండ్లి కుదిరినదనియు, వరుఁడు నారాయణరాయని పుత్త్రుఁడగు నేసాజీయనియు, మీరు వెంటనే రావలెననియుఁ జెప్పుమని చెప్పి యమున రంగనాథు నంపివైచెను.

ద్వాదశ ప్రకరణము.

యమునతల్లియుఁ, దమ్ముఁడును, మఱఁదలును నాఁటి సాయంత్రమునకే వచ్చిరి. యమునసోదరికూఁతురగు దుర్గనుగూడ వారు వెంటఁబెట్టుకొనివచ్చిరి. వారెల్లరు యమునవలన సంగతి సందర్భములన్నియుఁ దెలిసికొని మిఁవుల నానందించిరి. "కమలా! భవాని నీవత్తమునన్నది. ఆమెయనుగ్రహము

వలన నీకీగొప్పసంబంధముకుదిరినది. నీవదృష్టవంతురాల" వని వారెల్లరును గమలను బ్రశంసించిరి.

పిదప యమున తనతల్లిని, దమ్ముని, మఱఁదలిని, దుర్గను వెంటఁబెట్టుకొని నారాయణరాయనియింటికేగెను. తమతోఁ గూడ రమ్మని మాధవరాయని గృహిణి కమలను జాలబలవంతపెట్టెను గాని యాప్రయత్నము కొనసాగినదిగాదు. వీరి సందఱఁజూచి శారదానారాయణులు మిన్నులపార్ణించి సముచిత మర్యాదలం గావించిరి. మాధవునిభార్యయు, దుర్గయు నేసాజీనిఁ జూడవలయునని ముచ్చటపడిరి. ప్రతిదినము సూచుచున్న యమునయుఁగూడ నొకమాఱాతనిఁజూడఁగోరెను. కానివారెవ్వరు నేమియు [illegible]డలేదు. వారి యభిప్రాయమును గనిపెట్టి యమునతల్లి యీ[illegible]ను [illegible]తోఁజెప్పెను. వెంటనే శారద యేసాజీనటకు రప్పించెను.

ఏసాజీనరసి వారందఱు నానందించిరి. అప్పుడు శారద యమునతల్లితో నిట్లనెను.

" పిల్లవాఁడు మీకిష్టమైనాఁడా ?"

" శారదా! నీప్రశ్నమున కేమని ప్రత్యుత్తరమీయవలెనో నీవే చెప్పు " మని యమునతల్లి నవ్వుచుఁ బలికెను. వారప్పుడు చాలఁదడవు ముచ్చటించిరి. ఆరాత్రి వారికి శారదానారాయణులు విందు గావించిరి.

కమల నేసాజీకిచ్చి పెండ్లిసేయనిశ్చయించిరనువార్త విని యూరివారుఁ జాలసంతసించిరి. కాని యిది విని దుఃఖించి దురాలాపము లాడినవారు గూడఁ గొందఱు లేకపోలేదు. ఎనుబది సంవత్సరములు గడపినయొకతె " యమునకంతోపమిప్పుడుగాదు. పెండ్లియైనపిదప బంధువులు నలుగురు బీద పిల్లనేల పెండ్లియాడితివని మాటిమాటికిఁ బ్రశ్నింపఁదొడఁగినపుడు విసిగి సిగ్గుపడి యేసాజీ కమలనువిడిచిపెట్టినప్పుడు చూడవలె " నని రుసరుసలాడుకొనుచుఁ దనవారితో ననియెను. మఱియొకతె " యీసంబంధముకొఱకే యమున మేనత్తకమును దిరస్కరించినది. మేనల్లుఁడుండఁగాఁ బైవానికిఁ బిల్లనిచ్చుట యేమిధర్మమమ్మా? అపారభాగ్యముచేఁగండ్లు మూసికొనిపోయియున్న శారదానారాయణులతో వియ్యమంది యమున యేమిసుఖపడునో చూతము. ఈకండ్లకీ రెప్పలు దూరముగావుగదా? " యని విసుగుకొనియెను. " తనతాహతు నెదుటివారితాహతు నాలోచించుకొనకుండ యమున కిట్టిపరుగేల? " యని వేఱొకతె యనెను. " దరిద్రురాలగు కమల యాసంపదయంతయు ననుభవిం

చినపుడు చూచితిమి లే" యని యింకొకతె యనియెను. ఇట్లనేకులనేకవిధములనిరి. తెనుసామ్మెమోహోయున్నట్లు వారు విచారపడఁజొచ్చిరి. లోకములో విధాత యిట్టినాతి నెందులకుఁ బుట్టించెనో దేనికిఁ దెలియదు.

గణేశభట్టును బిలిపించి నారాయణరావు వివాహముహూర్తముల నేర్పాటుసేయించెను. ముహూర్తమిఁక పదిదినములకంటె నెక్కుడు లేదు. నారాయణరావు వివాహప్రయత్నములను గావించుటకు మాధవరాయని నచ్చట నేయుండుమని యింకను గొందఱాప్తబంధువులను రప్పించెను. దుర్గాభర్తయు మాధవరాయఁడును నచ్చటఁ బ్రయత్నములు సేయించుటకుఁ బెద్దలుగ నియమింపఁబడిరి. ఇంతవఱకును గమల యేయింటఁ బెరిగెనో యాపర్ణకుటీరమునందే తరలివెళ్లి కమలానారాయణులకుఁ బెండ్లిగావింపవలయునని నారాయణరావు నిశ్చయించెను. వివాహసమయమున నాయింట వందలకొలఁది స్త్రీపురుషులు సభలుదీర్చుటకు వీలులేక పోయినను, వందల కొలఁది బంతులుదీరి యందు భుజించుట కనువుగ లేకపోయినను, యమున తనముద్దుల కూఁతురగు కమలకు స్వకీయమగు నాపర్ణకుటీరమునందే పెండ్లిగావింప ముచ్చటపడుచుండుననియు, నామె యభిప్రాయము నెఱవేర్చుట శుభప్రదమనియు, నింతవఱకుఁ దనయనుంగుఁగూఁతుఁడలగు కమలకు శరణ్యమైన యాచిన్నయింటికట్టి సౌభాగ్యము గలిగించుట యుక్తమనియు నాతఁడట్లుభావించెను. మఱియుఁ గొడుకునకు స్వగృహమునఁ బెండ్లిసేయుటకన్నఁ దరలివెళ్లి వధువుపుట్టినింటఁ బెండ్లిగావించినచో నందముగ నుండుననియు, నిట్టికోర్కె శారదానగరజనులకు మెండుగనుండుననియు, యమునవైపువారందఱును నట్లే వాంఛింతురనియుఁగూడ నాతఁడట్లుభావించెను. భాస్కరునివైపువారందఱకు విడిదిగ మఱియొకగృహము నేర్పాటుచేయించెను.

పెండ్లిప్రయత్నములన్నియు ముగిసెను. ముహూర్తము సమీపించెను. శారదా నారాయణుల బంధువులును, యమున చుట్టాలును, భాస్కరుని బంధుగులును జాలమంది విచ్చేసిరి. యమున మాఁదుబిడ్డయుఁ గమలకు మేనత్తయునగు భవానీమాత్రము కోపమువలనఁ బెండ్లికి రాలేదు. పయింబయిగఁ బిలువఁబల్కినవారిచెంత నక్కసుతీరఁగ యమున ననేకవిధములనిందించెనఁట! నారాయణరావాదుల మిత్రులు నాశ్రితులుమున్నగువారు వందలకొలఁది వచ్చిరి. తనయామోదమును దెలు

వుచు శివాజీతనయుద్యోగస్థులగు గ్రాం గ అనంపెను. అయిదు దినములు మహోగ్రవైభవముతో గమలా గానా జీలకును, సరోజినీభాస్కరులకును పెండ్లిండ్లు జరిగెను. భూదదక్షిణలందు బ్రాహ్మణోత్తములు దంపతులకనే కాశీర్వాదనములు గావించిరి. బంధువుల కెల్లరకును నారాయణరావు దిలి సత్కారములను గావించి యలరించెను. ఆ యయిదుదినములు నాదెవి గ్రామము జనసంఘముతో నుక్కిరిబిక్కిరియై యానం దపరీతము స్వాంతట్టుముగ తెలియనగుచుండెను.

చతుర్దశ ప్రకరణము.

బంధువులెల్లరును వెడలిపోయిరి. ఇంతవైభవముగ జరిగిన వివాహములనుజూచియుండలేదని యెల్లరుగొనియాడిరి. ఈ వివాహములకైనవ్యయము పదివేలకంటె నెక్కుడు కాదనిరి. మిత్రులు ముప్పదివేలగునని. నారాయణరావు పెండ్లిండ్లకైన సొమ్మంతయు వారి వారిసొమ్మె తెచ్చెననియు, కట్నమైన బదునైదువేలకు [illegible] చియుండెను [illegible] సియు [illegible] వచ్చె. అన్నికర్చు [illegible] లెక్కజూచి లెకములు [illegible] కర్చు [illegible] లయినవని చెప్పిరి.

ఇ[illegible] నతరువాత నొకనాడు మధ్యాహ్న[illegible] శారదానారాయణులు మేడపై [illegible] చుండియుండి యమునకును [illegible] గబురంపిరి. ఏసాజీ భుజించి [illegible] వారింటనుండి యప్పుడే వచ్చెను. సరోజిని చెంగటనే యుండెను. భాస్కరుడు విశ్వేశ్వరపురం, చారముగాపి చుచు జూడవచ్చిరి. [illegible] సేమియా ముచ్చటించుచుండెను. ఇంతలో జానకమ్మ శారదానారాయణులు [illegible] చెప్పి యూతిసిని మేనమామకిక్కి [illegible] యిపోయెను.

నారాయణరావు మంచముపై గూర్చుండి తాంబూలచర్వణము గావించుచుండెను. శారద రెండుకుర్చీపై గూర్చుండెను. సరోజిని చెంతనే కూర్చుండియుండెను. ఏసాజీభాస్కరుడు తెదిండుగ నున్నతాసనములపై గూర్చుండిరి. అంతలో యమునాకమలలు వచ్చిరి. శారద యమునను గూర్చుండుమని చెప్పి కమల [illegible] దిక్కొనగూర్చొనియెను. ఆమె [illegible] దుమని చెప్పెనుగాని కమల [illegible] యుక యత్తగారిచెంత నిలు[illegible] యుండెను. శారద యప్పుడొక [illegible] మునుదీసి యి

చ్చి కమలను జదువుమనియెను. ఆ జాబేసాజీవ్రాసినది.

అదియేమని యమున యడిగెనుగాని శారదమాట్లాడలేదు. ఆమె చిఱ్ఱునగవుతోఁ గమల ముఖమువంకఁ జూచుచునూరకుండెను. ఇంతలో జాబువిప్పి కమలయైదారుపంక్తులుతనలోఁదానుజదువుకొని లజ్జాభరమ్మున నత్తగారి యొడిలోఁగా నైచి శిరమువంచికొని యూరకుండెను. "అదియేమే" యనియడుగుచు శారద యుత్తరమునుదీసెను. నారాయణరావుగూడ "నేఁజదువ" వనియెను. యమున "చదువుమన్నా!" యనియెనుగాని కమలనూమాట్లాడలేదు. బంగరుబొమ్మవలె నామె యట్లే నిలువఁబడియుండెను. కమలనరసి మందహాసముగావించి శారద యాజాబు జదువుమని సరోజినికిచ్చెను. ఏసాజీయాజాబునప్పటికిఁబోల్చుకొనియెను.

ఆలేఖను సావధానముగ వినుమని యమునకుఁజెప్పి శారద కమలచేయి పట్టుకొని మందహాసముగావించుచు నేసాజీవంకకుఁజూచెను. అదిచూచి యేసాజీ నవ్వియూరకుండెను. భాస్కరుఁడు శారదచెంతఁ బానువ్రాసినజాబుకూడ నున్నదేమోయని రహస్యముగఁజూడసాగెను. అప్పుడు సరోజిని యాజాబునొకమాఱు తనలోఁజదువుకొని పిదప నందఱకు వినిపించునట్లుచదివివైచెను. అదివిని కమల తనలోఁదాను నవ్వుకొనియెను. ఏసాజీ యమునదెసకొకసాఱుచూచి మునిమునినవ్వులునవ్వి యూరకుండెను. యమునదెసకు గంభీరముగఁజూచుచు నారాయణరావు "నీయల్లుఁడెంతవిరాగియోచూచితివా?" యని యడిగెను. యమున నవ్వుచు "విరాగికాకున్న నేలపెండ్లియాడడు?" నని ప్రత్యుత్తరమిచ్చెను. పిదప శారద కమలంజూచి "నాకొడుకు చాలవిరాగియై యున్నాఁడు. కమలా! ఏమిచేసెదవో జాగ్రత్తసుమా! భారమంతయు నీపై నున్నది. అడవులఁబట్టి పోనీకుమా?" యని మేలమాడెను. అంతఁగమల తటాలునఁ జేయివిడిపించుకొని తల్లి చెంతకుఁ బోయెను.

శారద మఱియొకజాబుదీసి సరోజిని కిచ్చి చదువుమనియెను. ఈ తడవ భాస్కరుని గుండెలు తటతటఁ గొట్టుకొనసాగెను. సరోజిని మందహాసముతో జాబంతయుఁ దనలో నొకమాఱు చదువుకొని భాస్కరునిపై నొక్కతడవ తన వాఁడిచూడ్కులఁ బ్రసరింపఁజేసి క్రిందికిఁజూచుచు నూరకుండెను. అదిచూచి నారాయణుఁడు "సరోజినీ! సిగ్గుపడకు" మని కూఁతునకు ధైర్యముచెప్పెను.

యమున— సరోజినీ! మేనత్తకొడుకు గ్గఱ నీకు సిగ్గెందులకే?

సరోజిని— అత్తా! కమలకువలె నాకు సిగ్గు లేదుసుమా?

"సరోజిని సిగ్గులేనిది" యని నవ్వుచుఁ బలికి కమల మఱలఁ దలవంచుకొనియెను. సరోజిని యింక మాట్లాడఁజాలక "పోని" మ్మని జాబు చదువఁబోయెను. శారద వారించి కమల దెసకుఁజూచి "నీకు తెలుసునా?" యని నవ్వెను. అప్పుడు కమలకుఁ దానే [illegible]జీకంఠమునఁ బూదండ వేయుట జ్ఞప్తి [illegible]చ్చెను. కమల మఱల మాట్లాడలేదు. సరోజిని జాబంతయుఁజదివి తల్లి కిచ్చివైచి యొకమాఱు భాస్కరునిఁ జూచెను. అప్పుడు శారద "భాస్కరా! నీవు బీదవాఁడవు. మాపిల్ల బీదతనమువహింపలేదు. ఏమిచేసెదవో" యని యెత్తిపొడిచెను. భాస్కరుఁడు "మీకూఁతునకు సంపదకేమి కొదవ? బంగరుటుయ్యేలల నూఁగవచ్చును. దేహము బంగారుముతో మలాము చేయించుకొనవచ్చును. ఇఁకలేనిదే" మని నారాయణుని యెడకుఁ జూచుచుఁబలికెను.

శారద— నీవు చేయించెదవా?

భాస్కరుఁడు— అభ్యంతరమేల?

నారా— నీచెంత ధనమేదీ?

భాస్కరుఁడు— ధనవంతులపుత్త్రికకు ధనముతనకేమిలోపము?

శారద— భాస్కరా! ఇదియా నీగడుసుఁదనము?

భాస్కరుఁడు— ఇందుగడుసుఁదన మేమున్నది?

తెరువాత కొంతతడవు వారట్లేవేళా కోళములాడికొనిరి. పిదప ఫలహారము లుగావించుటకుఁ గ్రిందికరిగిరి. యమున కూఁతునల్లుండ్రను దనయింటికిఁదీసికొనిపోయెను. ఆ కమల వెంటనంటి యేసాక్షి వింటారగింప యమున పర్ణకుటీరమునకుఁ బోయెను.

చతుర్దశ ప్రకరణము.

దేవీగ్రామమునందుఁ బుష్కరిణికిఁ దూర్పుదెస నొకింత దూరమున విష్ణుదేవాలయమున్నది. పూర్వము దేవీగ్రామ మక్కడ నుండెడిది. కాని విశాలమగు పుష్కరిణివలని సౌఖ్యమున కాశించి యందలి వారొక్కరొక్కరుగ గ్రామమువదలివచ్చి తటాకమునకుఁ జుట్టునువసింపఁజొచ్చిరి. కొంతకాలమున కందఱు నటనుండి లేచివచ్చిరి. కాని విష్ణుదేవాలయము మాత్ర మచ్చటనే

యుండెను. అయినను దేవీగ్రామవాసులా దేవుని దర్శనముగావించుట మానుకొనలేదు. కాని వారు పూర్వమువలె నంతవిశేషముగ నా దేవుని దర్శించుచుండిరనుటకు వీలులేదు. తిరుపడినయెప్పుడు కేవలము పెద్దలుమాత్రమే యాతని దర్శనమునకుఁబోవుదురు. పూర్వమట్లుకాక పిల్లలు స్త్రీలుగూడఁ బోవుచుండువారు.

వైశాఖ బహుళైకాదశినాఁ డాగోపాలకృష్ణునకుఁ బ్రతిసంవత్సరము కల్యాణమహోత్సవము జరుగును. నాఁ డా దినమగుటవలన నా దేవాలయము చక్కఁగనలంకరింపఁబడియెను. ఆ యూరివారందఱు నా మహోత్సవ వ్యాపారములం బ్రవృత్తులైయుండిరి. పిల్లలందఱు నటఁజేరి యాపనికి నీపనికి సాయపడుచు నత్యుల్లాసముతో నుండిరి.

ఆ గ్రామమున వైష్ణవులు లేరు. అందఱు నద్వైతులు. అయినను గోపాలకృష్ణునకేమియు లోపము కలుగుటలేదు. భవానీభక్తులగు వారెల్లరు నాతనికిఁగూడ భక్తులేయైయుండిరి. ఇందేమియువింతలేదు. శైవులకును వైష్ణవులకునువలె నద్వైతులకు శివకేశవ భేదములేదు. శివకేశవులయెడల భేదబుద్ధి నవహించి కలహించుట కద్వైత మత సిద్ధాంతమంగీకరింపదు.

సంపన్నుఁడగు నారాయణరావు ధర్మాధికారియై కల్యాణ సన్నాహములను గావింపించుచుండెను. పిన్నలు పెద్దలు సకల గ్రామవాసులెల్లరు నాతని యాజ్ఞచొప్పునఁ బ్రవర్తించుచుండిరి. సూర్యాస్తమయసమయము సమీపించుచుండెను. ముహూర్త సమయము సమీపించుచున్నదని యొక్కొక్కరుగ దేవాలయమును జేరుకొనుచుండిరి. ఈ సందర్భమునఁ బుష్పమాలలను జేతఁబట్టుకొని కమల దేవాలయమునకుఁ బయనమై వచ్చుచుండెను.

దేవాలయమునకును తటాకమునకును నడుమ దక్షిణోత్తరములుగ నొక ఘంటాపథముండెను. కమల ఘంటాపథము మీఁదికి వచ్చునప్పటికిఁ దురుష్కుఁడగు నొకయాశ్వికుఁ డామె కెదురయ్యెను. అశ్వికుఁడు కమలను బాగుగఁజూచి మెల్లగముందునకుసాగెను. కమలవానింజూచి తత్తరముతో మఱింత వేగముగ నడువఁ జొచ్చెను. అప్పుడే యేదోపనిమీఁద రంగనాథుని వెంటఁబెట్టుకొని శారద దేవాలయమునుండి యింటికివచ్చుచుండెను. నూరుగజముల దూరమునఁ గమల శారదను జూచి యొకింత ధైర్యమును వహించెను. కాని యత్తురుష్కునిఁజూచినప్పటినుండియు నామెహృదయము తటతటమనికొట్టుకొ

నుచు నేయుండెను.

ఇంతలో శారద కమలను సమీపించెను. "కమలా! త్వరగఁ బొమ్ము. నేను నూతనవస్త్రములు గొనివచ్చెద" నని చెప్పి శారద వేవేగ నడచిపోవుచుండెను. కమల మఱింతవడిగ నడచుచుండెను. హఠాత్తుగ గుఱ్ఱపుడెక్కల టకటకధ్వనికర్ణపుటవివరణముగావించుటచే నామె వెనుదిరిగి చూచెను. చూడఁగా నతిరయమునవచ్చుచున్న యాయా[illegible]మెకంటఁ బడెను. వానింజూ[illegible] తొలఁగి దేవాలయమునకుఁ బోవు కాలిబాటదెసకుఁ బరువెత్తఁదలఁచెనుగాని యంతలో నమాంతముగ వచ్చి యా యధమాశ్వరూఢుఁడు వైనతేయుఁ డమృతభాండము నెత్తికొనిపోయినట్లామె నెత్తుకొనిపోయెను. భయభ్రాంతయై హా యని యార్చి కమల యమపాశసన్నిభములగు వాని పాపపు బాహువులలో మూర్ఛిల్లెను. అశ్వికుఁడు శరవేగమునఁబోఁదొడఁగెను.

కమలయార్తధ్వనినాలకించి యడలుతో శారద వెనుదిరిగి యాశ్వికుఁడు కమలనెత్తుకొనిపోవుటంగాంచెను. అంత నామె మనఃఫలకము బ్రద్దలై పోయెను. విచారాతిశయమువలన నిలువలేక "హా" యని మొదలునఱికినతరువు వలెఁ గూలఁబడి ఘోరాతిఘోరముగ విలపింపసాగెను. ఇదియంతయుఁ జూచికొంతతడవు నిర్వ్యాపారుఁడై యుండి రంగనాథుఁడు పిదపనారాయణరావుమున్నగువారి కీసంగతిఁదెల్ప దేవాలయముదెసకు వెడలెను. ధావనవేగమునవగర్చుచు, విచారాతిశయమువలన రొఁజుచుఁబోయి యేదో మాట్లాడుకొనుచున్న యేసాజీనారాయణుల కీసంగతిఁదెలిపెను.

పిడుగువంటి యీ వార్త వినఁగనే యేసాజీనారాయణులకు విచారమును క్రోధము నొక్కమాఱుగఁ గలిగెను. వారికన్నులు నెత్తురుముద్ద లయ్యెను. అధరములు కంపింపసాగెను. నాసారంధ్రములు విరళితములు కాఁజొచ్చెను. ఇరువురు నొక్కమాఱుగ "నెవఁడురా వాఁ" డని గర్జించిపలికిరి.

ఈ గంభీరభాషణములచే దేవాలయము ప్రతిధ్వనించెను. ఆధ్వని నాలకించి యటనట నేవేవో పనులు జేయించుచున్న భాస్కరుఁడు మున్నగువారందఱు నటకువచ్చి యగ్నిహోత్రములవలె దుర్నిరీక్షులై యున్న యేసాజీనారాయణులంగాంచి తెల్లపోయిరి. పిదప నెల్లరకును రంగనాథుఁడు జరిగినసంగతినంతనుదెలిపెను. అప్పు డందఱును మండిపడుచు ఘంటాపథమువైపునకు బయలుదేరిరి. ఇదంతయు నొక్కక్షణములోజరిగెను.

అందఱును వచ్చునప్పటికి శారద ఘంటాపథమునఁబడి ఘోరముగ విలపించుచుండెను. ఇంతలోఁ గార్చిచ్చువలె నీవార్త గ్రామమునఁగూడ వ్యాపించెను. గుండెలు బాదుకొనుచు యమున వచ్చి వారినందఱఁజూచి కంటికిమంటికి నేకధారగా విలపింపసాగెను. తారభుజముపై నానుకొనివచ్చి సరోజిని తల్లిపైఁబడి యేడువసాగెను. ఏసాజీయు వారు నొకరినొకరు చూచికొనినంతనే యట విచారార్ణవము తరంగితమైపోయెను.

ఇంతలో నేసాజీ మిత్రులు కొందఱు వచ్చిరి. వారుకూడ విచారించిరి. ఈ సందర్భమున నారాయణరావు వారిదెస శోకమూఱు గంభీరముగఁ జూచెను. ఆచూపునందలి యర్థమును వారు గ్రహించి యందఱుఁ గూడఁబల్కుకొని యాదురాత్ముని వధించి శవమును దీసికొనివచ్చెదమని నారాయణునితోఁ జెప్పిరి. అందులకాతఁడు వారిని మెచ్చుకొని భాస్కరుని మఱికొందఱు నౌకరులను దోడిచ్చి పొండని చెప్పెను. అది చూచి యేసాజీయును బ్రయాణమయ్యెను. "నాయజమానుని ప్రాణమును హరించిన యీ పాపాత్ముని ప్రాణములను హరింపకుండ నేను నిద్దుర వోఁజాల" నని యాతఁడు పయనమయ్యెను. ఆతని వారించుటకుఁ జాలఁగష్టంబయ్యెను. గుఱ్ఱములను సిద్ధముచేయించి తీసికొని రమ్మని రంగనాథు నంపి యేసాజీని యమునా శారదా సరోజినులను భద్రముగ నింటికిఁ గొనిపొండని కొందఱకు నియమించి నారాయణరావుగూడఁ బ్రయాణమయ్యెను. కాని యీ యవసరమున నీవింటికడ నుండకున్నఁ జాలఁజిక్కులు సంభవించునని యందఱు నాతని వారించిరి. ఇంతలో గుఱ్ఱములువచ్చెను. వాని నధిరోహించి భాస్కరుఁడును మిత్రులును నౌకరులును దుష్టుండరిగిన దెసకు శరవేగమునఁ బఱవసాగిరి.

పంచదశ ప్రకరణము.

తొలిపుట్టువున నెట్టినోములునోఁచిన దోగాని పాపమాకమలకన్నియు నిట్టిదురవస్థలే తటస్థించుచున్నవి. బాల్యమునందే జనకునిఁగోల్పోయెను. అదివిస్మృతంబైపోయెను. జవ్వనము బ్రాపించినపుడు చోరులచే నపహృతయయ్యెను. ఆదురవస్థయుఁ గడచిపోయెను. కానివెంటనే మఱల నపహృతయయ్యె

ను. అడియుఁ గడచెను. ఇఁక కష్టములు లేవనుటకు సూచనయుఁబోలె నఖండ సౌఖ్యము ప్రాపించెను. పెండ్లియై నెలయైనను గాలేదు. నూత్నాశ. నూత్నసౌఖ్యము. కమల న్యాయముగ బీదరాలు. అయిన నఖండైశ్వర్యము నకధికారిణియైనది. ఇంతకంటె నదృష్టమునకుఁ బరమావధియేదీ? కానియా నూత్నాశయు, నా నూత్నసౌఖ్యము, నా యఖండాదృష్టము నింతలో నిట్లు విధ్వంసములై పోయిన వేల?

కమల యత్యంతసౌందర్యవతి. ఆమె సౌందర్యమును వర్ణింప నొక ప్రకరణమును వినియోగింప నందులకు మీరు మాపై నలుగవలదు. అదినిజముగ మాయపరాధమేగాని లక్ష్యము నొసంగకుండ నామె సౌందర్యమును వర్ణించినచో ననుభూతముగాదని మానితిమి. సౌందర్యవర్ణనముకొఱకుఁ దమశక్తినంతను వినియోగించి పేరంద నెంచు కవులవలె మాకెప్పుడును దర్శనమొసంగని రతీదేవినిఁగాని, పార్వతీదేవినిఁగాని, లక్ష్మీసరస్వతులనుగాని మేము కమలకుపమింపఁజాలము. అకృత్రిమముననే మే మామె నత్యంతసౌందర్యవతియని చెప్పి యంతటితోఁ దృప్తివహించితిమి.

కమల యెంతసౌందర్యవతియో యంత సౌజన్యవతి. అవిరెండే దరిలేనియామె బీదతనమును దొలఁగించి వైచినవి. అవియే యామె నేసాజీ యర్ధాంగలక్ష్మిగఁ జేసినవి. అఖండసౌఖ్యమును గలిగించినవి. కాని వేఁచే నా యఖండసౌఖ్యమొసఁగినవో వానిచేతనే యాయఖండసౌఖ్యమంతయు విధ్వంసమైపోయినది. ఇఁక సౌందర్యసౌజన్యములు సౌఖ్యప్రదములా దుఃఖప్రదములా? వానివలన నేమియుఁగాదా? ఈ సమస్య తేలునది గాదు.

కమల నేసాజీ కరముఁ బూనం డఁగీకరించినప్పుడరసి యామె నేసాజీకిఁ బెండ్లిగావించవలెనని శారద పడిన ముచ్చట యింతయు నంతయునని చెప్పలేము. ఆ సంగతియంతయు నాలకించి హృదయమున నారాయణుఁడనుభవించిన యానందముగూడ నింతయని చెప్పఁజాలము. కమలా నేసాజీల యనురాగలతను వృద్ధిసేయఁదలఁచి వియోగవ్యథకోర్చి వారిరువురకును వియోగము నొడఁగూర్చి మనోదార్ఢ్యమును బరికించి వారిరువురకుఁ బెండ్లిగావించి వారందిన యానందపరిమితిని భావించుటకే మేము చాలము. వారి యా యపరిమితానందమిట్లు శీఘ్రాంతమైపోనేల?

కమల తనదేవేరియగుటవలన నీశ్వరనిర్మితమైన యానంద మెంతయో యంతయు నేసాజీయొక్కఁడే యనుభవించెను.


కాని దానికిఁగూడ విఘాతముగలిగినది. ఇఁక యను నవిషయము చెప్పఁక్కఱ లేదు. కేవలమేమిట్లు చెప్పెఁగము. వారికండఱకు నడిమింట నఖండతేజముతో వెలుంగు ప్రచండభాస్కరుఁడమాంతముగ నపరాంబుధిలోఁ గ్రుంకిపోయినట్లుతోఁచెను. ఆకాశము విరిగిమీఁదఁ బడిపోయినట్లు తోఁచెను

పాంచభౌతిక ప్రపంచము గతియే యిట్టిది. ఇఁక క్షణమునకుముందేమిజరుగునో మనము చెప్పఁజాలము. మనము జీవించియుందుమో యిహలోకమును విడిచిపోవుదుమో కూడఁ చెప్పఁజాలము. ఇంకను చిరకాలము సుఖముగా జీవింతుమనుకొందుము. అట్లు కోరుదుము. కాని యాతలంపు, నా కోర్కియు నేమగునో? గోపాలకృష్ణుని కల్యాణమహోత్సవమునకుఁ గుసుమమాలికలను గొనిపోవు కమలను దురదృష్టము డొకఁ డెత్తుకొని పోవునని యెవరికిఁ దెలిసినది?

ఏసాజీ! నీ యదృష్టము విభ్రష్టమై పోయినది. నీ యఖండసౌభాగ్యారామము భస్మీభూతమైపోయినది. నీ యానందసాగర మింకిపోయినది. గాఢప్రహారమూర్ఛితుఁడవై నీ విసుకతిన్నెపైఁ బడిపోయియున్నపు డేయంకతలము నీకుపధానముసేయఁబడినదో యాకమలోత్సంగము నీకింక లభింపదు. గాఢనిద్రాముద్రితుఁడవై కంఠమునఁ గుసుమమాలం గీలి చానె. మున హాయి నంటుటచేఁ ప్రబోధితుఁడవై యేకరగ్రహణమువలన క్షణకాలము నీ వానందపరవశుఁడవై పోయితివో యా కమలాకరగ్రహణమిఁక నీకు సంభవింపదు. ప్రేమభరితములు నానందపరితములునగు నే చూపులు నీచూపులతో నైక్యమై యానందసాగరము నుచ్ఛలితము గావించివైచుచుండెడివో, యేగాఢపరిష్వంగమున గడియలకొలఁది నీవు పరవశుఁడవై పోయి యుండెడివాఁడవో, యే ముద్దుమొగమును జూడకున్నను, నేమధురభాషణముల నాలకింపకున్న నీకు నిముసములు యుగములవలెఁ దోఁచుచుండెడివో, ముద్దరాలగు నా కమల మనోహరవిలోకనములు, నాగాఢపరిరంభము, నాముద్దుమొగము, నామధురభాషణములు నిఁక నీకుఁ గలలోని ముచ్చటలైపోయినవి. ఓ యౌవనుఁడా! అతితీరంబగు లజ్జవలన మనోగతంబగు నభిలాషమును దెలుపుటకుఁజాలఁగోఁకి యెట్టకేలకు క్షణికములగు వాఁడిచూపులతో వ్యక్తముగావించుచు, నీకంఠమునఁబెనఁగొని యతృప్తహృదయయై, యనిమిషలోచనయై, నీ సుకుమారాధరోష్ఠపుటమునుండి వినిర్గతంబగు మృదుమధుర వచనామృతము

షోడశ ప్రకరణము.

ను ననివారంగ్రోలుచు ననవరతము నీ సాన్నిధ్యము నభిలషించియుండెడి కుసుమకోమలియగు నాకమల నీకిఁక లభింపదు. అనుపమసంపదభిరాముఁడవయ్యు బీదకాలను సందియమువాని సౌజన్యమును సౌందర్యమునుగాంచి విమోహితుఁడవై మహానందముతో నీ వేమెను బెండ్లియాడితివో రమణీమణి నై, యాకమల యిఁక నీజన్మము యింటికి రాదు. ఏసాజీ! ఆకూఁతును నీవు వదలుకొనుము. ఆ సౌఖ్యమును విస్మరింపుము. అయ్యో! నీ వట్లు విచారించుట వలన నేమి ప్రయోజనము?



షోడశ ప్రకరణము.

నాలుగుదినములు గడచిపోయెను. కమలను వెదకఁబోయినవారు మఱలివచ్చి ఎల్లరు నామెకాన్పింపలేదనియు, నామెను హరించుకొనిపోయినవాఁడెవఁడైనదియుఁ గూడఁ దెలియలేదని చెప్పిరి. ఇదివిని నారాయణరావింకను వెదకవలెనని చెప్పెను. కాని శారదాసరోజినులు యమునయుమఱింతవిచారించిరి. ఏసాజీ మతిపోయినవానివలె నుండెను.

ఇఁక రెండుదినములు గడచినతరువాత భాస్కరుఁడు వచ్చెను. కొంచమాలస్యముగవచ్చుటచే నాతఁడేదో విశేషము గ్రహించియుండునని నారాయణరావు తలంచెను.

" కమలజాడ యెక్కడనైనఁ దెలిసినదా? "

" లేదు. చోరుఁడెవఁడోగూడ నేమియుఁ దెలిసినదిగాదు. కాని నాకొక యూహతోఁచినది "

" ఏట్లు? "

" ఏడెనిమిది దినములకుఁబూర్వము మహమ్మదాబాదున నున్న యౌరంగజేబు మనవైపునకు వేటకువచ్చెనని వింటిని. కమల నెత్తుకొనిపోయిన తుచ్ఛుఁడౌరంగజేబో వాని యనుచరుఁడో యైయుండవచ్చును "

" ఈ యూహ విశ్వాసయోగ్యముగనున్నది. కాని పాదుషాహ వేటనుండి మఱలెనేమో తెలిసినదా? "

" తెలిసినది. పాదుషాహ వేటచాలించి యహమ్మదాబాదుఁ జేరినాఁడు "

" ఎన్ని దినములైనది? "

" మూఁడు దినములో నాల్గు దినములో యైనది "

" నీకిది యెట్లు తెలిసినది? "

" ప్రజలట్లు చెప్పుకొనుచున్నారు

"అట్లయిన నహమ్మదాబాదున కరిగి రహస్యము తెలిసికొనఁగలవా?"

"రహస్యము తెలిసికొనుట సిము సము"

"ఆ యుద్యానవనమునందలి యంతఃపుర సమాచారములు నీకెట్లు తెలియును? కొజ్జాలనుదాఁటి వెళ్లఁగలవా?"

"కొజ్జాలేమియుఁ జేయఁజాలరు"

"ద్వారరక్షణముగావించు తాతారదాసీల చికిలీకత్తు లతి నిశితములు సుమా!"

"కావచ్చును. నాచూపు లంతకంటె నిశితము" లని భాస్కరుఁడు గర్వముతోఁ బలికెను.

భాస్కరుని తెలివితేటలకు సంతసించి నారాయణరావాతనికిఁ దగిన యనుచరులను వెదకఁజొచ్చెను. భాస్కరుఁడు గూడ విఫలమనోరథుఁడై వచ్చుటఁజూచి యేసాజీ కమలయెడల నిస్పృహ వహించెను.

మఱునాఁటి ప్రొద్దున నారాయణరావు భాస్కరుని యహమ్మదాబాదు ప్రయాణమునకుఁ దగిన సన్నాహమును గావించుచుండునపు డేసాజీవచ్చి వీధి తిన్నెపై నటునిటు పచారుచేయసాగెను. నాలుగైదుసారు లటునిటు ప్రచారము గావించినపిదప నాతని కేమితోఁచెనో యరఁగుదిగి తటాకతీరమునుండి దిన్నఁగ నుత్తరమునకుఁదిరిగి కాననమునఁ బ్రవేశించెను. ఆతని నెవ్వరుఁజూడలేదు. ఆతఁడును వెనుదిరిగిచూడక తలవాల్చికొని యాయరణ్యమునఁబడి పోవుచుండెను.

ఆతఁడట్లొక పావుక్రోసుదూరమరుగునప్పటికి వెనుకనుండి "యౌవనుఁడా! నిలువు" మనునొక మృదువాక్యము వినఁబడియెను. ఉలికిపడి యేసాజీ వెనుదిరిగిచూడ నొకయాశ్వికుఁడు వచ్చుచుండెను. ఆశ్వికుఁ డేసాజీని సమీపించి యశ్వము నవరోహించి నిలిచెను. అప్పుడు వారిరువురు నిట్లు మాట్లాడుకొనిరి.

"అయ్యా! నీ దేయూరు?"

"అహమ్మదాబాదు"

"నీవెవ్వఁడవు?"

"నేనొక రాజపురుషుఁడను"

"రాజపురుషునకు నాతో నేమిపని? నీ పేరేమి?"

"నాపేరు పిదపఁ జెప్పెదను. నాకు నీతోఁ జాలఁబనియున్నది"

"ఆపని యేమి? నీ విప్పుడెక్కడనుండి వచ్చుచుంటివి?

"ఈ యరణ్యమునుండియే వచ్చుచుంటిని. ఏకాంతముగ నిన్ను గలసికొనుటకు రెండుదినములనుండి కనిపెట్టుకొనియున్నాను. నేఁటికదిలభించినది"

« ఎంతు దినములనుండియు నీ యుద్యానమునందే యుంటివా? »

« ఒకచోఁగాదు. నీకొఱకు వచ్చి నిన్నరాత్రి మీ యరఁగుమీఁద నే శయనించితిని »

« నన్ను బిలిచితివిగా వేల? »

« నన్నందఱుఁ దెలిసికొనరా? »

« అయిన బాధయేమి? »

« నా చెలి యాజ్ఞయట్టిది »

ఈ మాట యాతఁడనునప్పటి కేసాజీ హృదయమున నేదోయొక నూత్నాందోళనముగలిగెను. ఆతఁడాపురుషు నెగాదిగఁజూచి సంశయముతోనిట్లడిగెను.

« నీ వాఁడుదానవా? »

« ఔను »

« నీ పేరు? »

« జుమేల్. నేను తార్తారదాసీ స్త్రీని »

« నీ చెలిపేరు చెప్పెదవా? »

« నేను చెప్పనక్కఱలేదు. ఈ లేఖం జూచికొనుము »

ఏసాజీ యాలేఖను జేకొని చూచెను. దానిమీఁది వ్రాఁతఁజూచి సంశయించుచు: « గమలను నీ వెఱుఁగుదువా? » యని యడిగెను. కాని జుమేలు మాట్లాడక యాతనివంకఁజూడఁ దొడఁగెను. ఆమెచూపు లాలేఖం జదువుకొమ్మని యాతనిం బ్రబోధించుచుండెను.

ఏసాజీ జాబువిప్పెను. ఆతని దేహమాపాదమస్తకము వడఁకసాగెను. అక్కఱతన నిలువలేక కూర్చుండి యాతఁడు జాబు చదువఁజొచ్చెను. అందిట్లు వ్రాయఁబడియున్నది.

« నాథా!

నే నొక పేదవారియింటఁబుట్టితిని. మొన్నటివఱకును నేను బీదతనమునే యనుభవించితిని. కాని నాయదృష్టవశమున నతులిత సంపన్నుఁడవగు నీ యర్థాంగినైతిని. నా బంధుగులెల్లరు నానందించిరి. నా తల్లి యానందసాగరమునఁ దేలియాడెను. నాకిఁక కష్టములు లేవనియు, నాకంటె భాగ్యవంతు లెవరును లేరనియు నేను భావించితిని. కాని యింతలో నా పాపమువలన నాయదృష్టమునకు విఘాతము గలిగినది. నాసౌఖ్యమునకు వినాశముగలిగినది. నా యభాగ్యవశమున నేను క్రూరుఁడగు నౌరంగజేబు హాతకునివలన నపహృతనైపోయితిని.

నాసౌఖ్యమిట్లు విద్యుత్తువలె క్షణములో మెఱసిపోవునని నేను కలలోనైన భావింపలేదు. హఠాత్తుగ నాకీయవస్థ తటస్థించినది. అద్దురాత్ముఁడు తీసికొనివచ్చి నన్నీయుద్యానవనమునందలి సౌధమున నునిచి ప్రతిదినముదయము

ను సాయంకాలమును వచ్చి యనుగ్ర
హింపుమని బతిమాలుచున్నాఁడు. ఆ
మాటలువినునప్పుడు నాహృదయమువ్ర
క్కలై పోవుచున్నది. కాని నేనాదురా
త్మునేమిచేయఁగలను?

ఆత్మహత్యఁ జేసికొనిన నాకీబాధనిమి
షమునఁ దొలఁగిపోవును. కాని నాకది
యిష్టములేదు. నాకధికారముగూడ లే
దు. ఈశరీరము నాదే. కాని నామ
నస్సు నాది కాదు. అది చిన్ననాఁడే
మీస్వాధీనమైపోయినది. అక్కతన నే
నాత్మహత్యఁ జేసికొనుటకు సాహసింపఁజా
లకున్నాను.

నేను నీపాదసేవకర్హురాలనుగానప్పుడే
కేవలపారమార్థికచింతవలనను, నామీఁ
దియనుగ్రహమువలనను జోరాపహృత
నైనన్ను రెండుమాఱులు రక్షించితివి.
ఇప్పుడట్లుగాదు. నేను నీపదదాసినైతి
ని. నన్నుద్ధరింపవా?

కాని మునుపటివలె నేనిప్పుడీ ఔ
రంగజేబుబారినుండి తప్పించి దేవీగ్రామ
మునుజేర్పుమని నిన్ను బ్రార్థించుటలేదు.
నేనిఁక దేవీగ్రామమునకు రాఁజాలను.
అందలియేరిముఖమును నేనిఁకఁజూడఁజా
లను. ఇంతవఱకును నేనునామానము
ను గోలుపోకున్నను నన్నుజూచినవారె
ల్లరుఁ బరోక్షముననైన వేలుపెట్టి న
న్నుఁ జూపుచుఁ డమలోదా మీమెను
దురకవాఁడు తీసికొనిపోయినాఁడని య
నుకొనకమానరు. అట్టి యవస్థను నే
ను భరింపఁజాలను.

ఇఁక నే నిప్పుడు నిన్ను బ్రార్థించు
నదియేమనఁగా? నాకిప్పుడు మరణమే శ
రణ్యము. నాకిక్కడ క్షణమొకమహా
యుగమువలెఁ దోఁచుచున్నది. ఔరం
గజేబు హాతకుఁ డేసమయమునవచ్చి న
న్ను బలాత్కరించునోయని భయమగు
చున్నది. వానిచే బలాత్కృతనైనపిద
ప నీకుఁ జచ్చినను బ్రతికినను నొకటే.
కావున నాథా! నీ వొకసారి యిచ్చట
కు రమ్ము. వచ్చి నాయీతుచ్ఛశరీర
మునుండి నీసొత్తగు నామనస్సునుగొని
పొమ్ము.

జీవితేశ్వరా! నీవు పురుషసింహుఁడ
వు. నీప్రేమకుఁ బాత్రురాలైన య
బలకు— నీ ధర్మపత్నికిఁ గిరాతతుల్యుఁడ
గు నొకమహమ్మదీయహాతకుఁడు మాన
భంగము గావింపనున్నాఁడని తెలిసికొని
యు నీవు సహించి యూరకుందువా?
యోచించుకొనుము. నీవు శూరశిఖా
మణివి. వివేకమహితుఁడవు. భారతీ
యుఁడవు. నీకుఁ దెలుపవలసినదేమియు
లేదు. అన్నియు నీవెఱుఁగుదువు. నీ
ధర్మపత్ని విపదంబుధిని మునింగిపోనున్న
ది. ఇంకనుమించిపోలేదు. ఉపేక్షిం
చిన మునింగిపోవుట నిజము. అవ్వాఁ

జీవించినఁ బ్రయోజనము లేదు. నాథా! నీపౌరుషమునకుఁ గళంకమును దెచ్చిపెట్టుకొందువా? నీలో నీవే చర్చించుకొనుము. నీవారికిఁ దెలిసినఁ బిఱికిమందువోయుదురేమో యని యీ సంగతి యేరికిఁ దెలియకుండనుంపుమని నాచెలికిఁ గట్టడి సేసితిని.

అదియుఁగాక నేనౌరంగజేబువలన నపహృతనైతినని తెలిసినయెడల నీతలిదండ్రులు చాలవిచారింతురు. ఇంతవఱకు జీవించియేయున్నయెడల నాతల్లి యిదివిని యాత్మహత్యఁజేసికొనును. నేన పహృతనగుటవలననే వారు విచారార్ణవమున మునిఁగిపోయి యుందురు. అట్టివారి నేనౌరఁగజేబువలన నపహృతనైతినని తెల్పి మఱింతముంచివేయనేల? కావున నీసంగతి యొకనేరికినిఁ దెలియనీయకుము. నిన్నుదక్క నింకెవరినిఁ జూడవలెనను వాంఛనాకు లేదు. ఎవరినిగుఱించియు వినవలెనని గూడ లేదు. కేవలము నేను కుసుమాంజలివోలె నాప్రాణాంజలిని నీకు సమర్పింపవలయునని కోరుచున్నాను. నాథా! నా యీకడపటి యభిమతమును దీర్పవా?

ఇది నీకుముఖ్యముగ నెఱవేర్పవలసిన ధర్మము. నీ వింతవఱకు ధర్మచ్యుతుఁడవు కాలేదు. ఇఁకముందునుగాకుము. రమ్ము. వచ్చునప్పుడొక తీక్ష్ణమైన కటారినిఁ దీసికొనిరమ్ము. ఆలసింపకుము. నాయీచెలి, నామానరక్షణము సేయఁబూసిన యీ జుమేల్ నీకెచ్చటఁగాన్పించునో, యక్కడనుండియే, యాక్షణమునందే, వెనుదిరిగి చూడక, మనమున సందియింపక శరవేగమునరమ్ము.

ఓ ప్రాణేశ్వరా! నీవే నాకుదిక్కు. నీకన్న నాకిఁక దేవుఁడు లేఁడు. నీవే నా పాలిటిదేవుఁడవు. ఓ దేవాదిదేవా! ఓ కరుణామయా! త్వరగ రమ్ము. వచ్చి నాకు సుగతిం బ్రసాదింపుము.

ఇట్లు
విన్నవించు నీపదదాసి
కమల"

ఈ జాబును బూర్తిగఁ జదువునప్పటి కేసాజీ కండ్లెఱ్ఱవడియెను. అధరము ప్రచలితము కాసాగెను. నాసారంధ్రములు వికళితములయ్యెను. హృదయమున రోషాగ్ని ప్రజ్వలించెను. ఎడతెగని నిట్టూర్పుఁబొగలు బయల్వెడలెను. మొగము జేవురుముద్దవలెఁ గందిపోయెను. కంఠమున గద్గదికవొడమెను. ఒక్కమాఱు పండ్లు పటపటఁ గొఱుకుచుఁ బ్రలయహుతాశనుని పగిది మండిపడుచు "నేమీ! యిట్టిపనిఁ జేసినవాఁ డౌరంగజేబు హతకుఁడా?" యని హూంకరించిపలికెను. అదిచూచి జుమే లాతని చేయిఁ బట్టుకొని యి

ట్లనియెను.

“ యౌవనుఁడా! ఈ కోపమువలనఁ బ్రయోజనము లేదు ”

“ సఖీ! ఔరంగజేబుహంతకునిఁ బరిమార్పకుండ నేను నిద్రాహారములు గొనను ”

“ అట్లేచేయుము. కాని ప్రథమకర్తవ్యమది గాదు ”

“ నీవేమందువు? ”

“ నీప్రియురాలి నుద్ధరింపుము ”

“ అయిన నుండుము. నేనొకమాఱింటికిఁ బోవలయును? ”

“ ఏల? ”

“ కత్తినిఁ దీసికొనిరావలెను ”

“ ఎందులకు? ”

“ నా ధర్మపత్నినిఁ బాపపంకమునుండి యుద్ధరించుటకు ”

“ అయినఁ గత్తియేల? ”

“ సంహరించుటకు ”

“ అబ్బా! నీవంతకఠినుఁడవా? ”

“ జుమేల్! ఇది కాఠిన్యము గాదు. ధర్మకృత్యము ”

“ నీవట్లు నమ్మితివా? ”

“ ముమ్మాటికి నమ్మితిని ”

“ నెనుదీసెదవేమో? ”

“ జుమేల్! నీవట్లుతలంపకుము. ఈ కంఠమునఁ బ్రాణములుండఁగా నావలన నట్టిపని జరుగునని తలంపకుము ”

“ ఇవి బీరములు కావుగదా? ”

“ చూడుము ”

“ అయినఁ గత్తికొఱకు నీ వింటికిఁ బోవలదు. నే నిచ్చెదను ”

“ నాకు రెండవ గుఱ్ఱమేదీ? ”

“ ఇదిచాలును ”

అదివిని యేసాజీ గుఱ్ఱము చెంతకేగి తట్టుచు “ మనకిసువురకు నీ యొక్కగుఱ్ఱమే చాలును. ఇది చాలమంచిది. జుమేల్! రమ్ము. నీవు నావెనుకఁగూర్చుండి నన్ను గట్టిగఁ బట్టుకొను ” మని తటాలున నశ్వారోహణము గావించెను. వెంటనే జుమేలుకూడ నెక్కి యాతనిం గట్టిగఁ బట్టుకొనియెను. “ జుమేల్! జాగ్రత్తసుమా! ” యని యామెను బ్రబోధించి యేసాజీ గుఱ్ఱము నడలాయించెను. అశ్వము శరవేగము నఁ బఱవసాగెను.

షష్టాశ ప్రకరణము.

ఇంకను నాలుగు గడియల ప్రొద్దుండ వనోద్యానవన మా వృద్ధభానుకిరణ ప్రజ్జెను. అహమ్మదాబాదునగర రాజభ సారము కలిమి మాత్మశోభా భాసమాన

మైయుండెను. మాలతీ మల్లికాదిలతలు పుష్పితములై యలరారుచుండెను. వసంతకోకిలలు దిక్కుసారములు ముఖరితములు సేయుచుండెను. రసాలశాఖల మీఁది లతాడోలికలపై నుయ్యాలలూఁగుచు శుకశారికాదులు వ్యక్తకలరవంబులు సేయుచుండెను. మయూరకేకారములును, బంభరఝంకారములును గర్ణపేయముగ వినవచ్చుచుండెను. మలయమారుతము హాయిగ వీచుచుండెను. కుసుమసౌరభములు ఘ్రాణేంద్రియములను దనుపుచుండెను.

వనవిహారమున కయ్యదిసమయము. వసంతమున యువయువతులీసమయముకొఱకుఁ బ్రతీక్షించుచుందురు. ఈ సమయమున వారత్యానందముతో నంతఃపురము వెలువడి యితరేతర కరగ్రహణముగావించుకొని మందహాసాంచితవదనులై సరససల్లాపము లాడుకొనుచుం జేటేదనములు వెం[illegible]రా నుపవనముఁ బ్రవేశించి [illegible]రింతురు. కుసుమాపచయము గా[illegible]. తీఁగె టుయ్యెల లూఁగుచు[illegible] [illegible]ఁగిలిమూఁత లాడుకొందురు. [illegible]తు లాడుకొందురు. కృతకాద్రు లెక్కుదురు. నికుంజములఁ జేరెదరు. [illegible]ముద్దుముచ్చట లాడుకొందురు. కో[illegible]ల కాంతలనాలకించి ముదమందుదు[illegible]కౌఁగిళ్ల నసఁగి పెనఁగుదురు. ఏమేమో మాట్లాడుకొందురు. ఇంక నేమేమో గావించుకొందురు. ఎంతో యానందింతురు ఎంతో సుఖింతురు. ఆహా! ఇదెంత హృదయాహ్లాదకరమైన సమయము!

ఆట్టిసమయమున నా యుపవనమునందలి యొక సాంద్రనికుంజాంతమున నొక యావనుఁడు పొంచి కూర్చుండియుండెను. ఆతని ముఖమున నత్యంత గాంభీర్యము విరాజమానంబగుచుండెను. మొలనున్న రత్నఖచితమగు కటారిపైఁ గుడిచేతి నానికొని యాతఁడేదో యోచించుచుండెను ఆతఁడే రాజీ.

ఇంతలో నికుంజమునకు వెనుకనుండి యందెలచప్పుడు వినవచ్చెను. అది విని యేసాజీ వెనుదిరిగి దట్టముగ నల్లుకొనియున్న తీఁగల నొత్తిగించి చూచెను. అతిరయమ్మున నికుంజముల వెనకు గంభీరముగఁ జూచుచు వచ్చుచున్న కమల యాతనికిం గాన్పించెను. వెంటనే యాతఁ డాపాదరిల్లు నెలువడి యెదుటకువచ్చి నిలిచిన కమల నాలింగనముఁ జేసికొనఁ జేతులు సాచెను. అది చూచి కమల "నాథా! నన్నంటకుము, మహమ్మదీయుని యింట నుండుటచే నేనపవిత్రనైతి" ననికొంచము వెనుకకుఁదగ్గెను. కాని యేసాజీ యామాటవినక "కమలా! నీవు పరమపావనివి.

నీపాతివ్రత్యము కలంకితము కాలే" దని యామె నాలింగనము గావించి లెక్కలేని ముద్దులు గొనసాగెను. కమలయు నాతనికౌగిటనొకింతతడవు పరవశయయ్యెను.

ఆశ్చర్యమేల? ఇంకఁ దమజీవితకాలమునఁ బరస్పరసమావేశము లభింపదని నిస్పృహఁ గావించుకొనిన ప్రేమభరాలసులగు యువదంపతులు చిరకాలమునందే యట్టిసమావేశము సంభవించినపుడు అన్యోన్యాలింగితగాత్రులు కాకుండ నెట్లుండఁగలరు? ఆయాలింగనము వలనఁ బరవశులు కాకుండ నెట్లుండఁగలరు? "నాథా! నన్నంటవల" దను కమలమాట నిరాశవలన వెడలినదేగాని వేఱుగాదు.

పిదప నిరువురు నేడువసాగిరి. కమలకన్నులనుండి ధారలు కన్నీటిచే నేసాజీవక్షము తడిసిపోవుచుండెను. ఏసాజీకన్నీటిచేఁ గమలమూర్ధము తడిసిపోవుచుండెను. ఇట్లొకింతతడవైన తరువాత నేసాజీకన్నులు తనచేలాంచలమునఁ దుడుచుచుఁ గమలయిట్లనియెను.

"నాథా! ఇట్లు విచారించుటవలనఁ బ్రయోజనము లేదు. మన దురదృష్టమువలన నిట్టియవస్థ తటస్థించినది. అనుభవించుటతక్క నింకఁ గర్తవ్యము లేదు. కావున నాలసింపక నీపని గానిమ్ము."

"ప్రాణేశ్వరీ! పురాకృతమనుభవింపకతప్పదు. ఏమి చేయఁగలము? కాని నాయర్ధాంగివగు నిన్నంతమొందించుటకు నాకరము కంపించుచున్నది"

"జీవితేశ్వరా! అది తగదు. నీవు శూరశిఖామణివి. నీరక్తనాళములయందు వీరరక్తము ప్రవహించుచున్నది. నీవు భయపడవలసిన యవసరము లేదు. పాపపంకములోఁబడిపోనున్న భార్యనుద్ధరించుట భర్తకుఁ బరమధర్మము. నన్నుద్ధరించుటకిప్పుడిది తక్క వేఱొకదారి లేదు. దీనివలన నీవు ధర్మపాలకుఁడవగుదువు. నాకు సుగతి ప్రాప్తించును. అదురాత్ముని ప్రొద్దుటిమాటలవలనఁ బట్టి చూడఁగా నీరాత్రి నాకుమానభంగము తప్పనట్లు తోఁచుచున్నది"

"ఏమీ! కమలా! నేనుజీవించియుండఁగ నీకుమానభంగమా?"

"నాథా! అదియెన్నటికిని సంభవింపఁబోదు. మానభంగము కాకుండ భర్తచేతులలోఁ బ్రాణములు సమర్పించుచున్న నాకంటె ధన్యాత్మురాలింకనొకతె యుండఁబోదు. ప్రాణేశ్వరా! మహాపుణ్యప్రదమగు పాతివ్రత్యరక్షణ మను నీమహావ్రతమును జేయుటకుఁ దడయకుము. ఆలసించినఁ గీడుమూడును. నీచేతులలోఁ బ్రాణములను విడుచుటకంటె నాకుఁ గాంక్షింపఁదగినది వేఱొకటి లేదు. నీకంఠములోఁ బ్రాణములున్నంత

కాలము భారతీయకాంతామణులకిట్టియవస్థలను గలిగించుచున్న దురాత్ముఁడగు నౌరంగజేబు నాశనముకొఱకుఁబనిచేయుము. భారతకాంతలపాతివ్రత్య మీయౌరంగజేబుహాతకునివినాశమునకును, మహమ్మదీయసామ్రాజ్యవిధ్వంసమునకును హేతుభూతమగుఁగాక. మువ్వాటికి నగుఁగాక. ఓదేవా! ఇఁక నాలసింపకుము. నన్నుద్ధరింపు" మని యొకమాఱు భర్తృపదములను గన్నులకద్దుకొని పయ్యెదఁ దొలఁగించివైచి కమల పడగ యెత్తియాఁడు నురగకాంతవలె నిలిచి యేసాజీవెనకు గంభీరముగఁ జూడసాగెను.

అతినిశితములగు నాకములచూపుల వలన నేసాజీమస్తిష్కము కలంగిపోయెను. వివేకము తొలంగిపోయెను. ప్రపంచమంతయుఁ గల క్రిందుగఁదిరిగిపోవుచున్నట్లు కాన్పింపఁదొడఁగెను. హృదయ మావేగపడఁజొచ్చెను. ప్రకృతిధర్మమేమనఁగా? ఖడ్గవ్యాపారావసరమున రక్తమత్యుష్ణంబగును. ఆవేడి నెత్తుటివలనఁ బ్రాపంచికస్మృతితప్పిపోవును. అట్లుగాకున్న మానవుఁ డొరనుండి ఖడ్గమును బైటికి యెదుటివారిపై విసరఁగలఁడా?

ఇప్పుడేసాజీ కట్టియవస్థ తటస్థించెను. ఒక్కతన నాతేఁడు తటాలున నొరనుండి ఱిఁబైటికి కమలహృదయమును విదీర్ణము గావించుటకుఁ జేయెత్తెను.

కమల యాకటారిపోటునకెదురుచూచుచుండెను. ఆమెకుఁ గూడ నిప్పుడు ప్రాపంచికజ్ఞానము తప్పిపోయెను. కేవల మిప్పు డామెహృదయఫలకమున ననంత పతిభక్తియు, స్వర్గసౌఖ్యమునందలి యఖండాశయుఁ దాండవమాడుచుండెను. మఱియొకస్త్రీయైనచో నట్టిస్థితి సంభవించుట కష్టము. పుణ్యభూమియగు నార్యావర్తమున జనించిన భారతీయస్త్రీరత్నముల కట్టిస్థితి చింతామాత్రమున సంభవించును. ఆసేతుసీతాచలమగు నీభారతభూమియందు లేని సుగుణము లేమియున్నవి?

తరణికిరణప్రసారమువలన నెత్తంబడిన యేసాజీచేతియందలి కటారి తళతళలాడుచు మిఱుమిట్లుగొలిపివేయుచుండెను. అన్నా! కసుమకోమలమగు నాకమలదేహ మాకటారివాతం బడి పోవలసినదేనా? సుగుణరాశియగు నాకమల కప్పుడే నూఱేండ్లును నిండిపోయెనా? "కమలా! కాచికొనుము. ఈశ్వరుని పదకమలములను స్మరింపు" మని ప్రానికతో నేసాజీ కటారితోఁ బొడువఁబోయెను.

కాని యంతలో నొక కొజ్జావాఁడు హఠాత్తుగ నాగుమాగు మని వెనుక నుండివచ్చి కమల హృదయముపైఁ బ


డఁబోవు నేసాజీకడిచేతిం బట్టుకొనియెను.

వెంటనే కమలానేసాజీలకు స్మృతి కలిగెను. ఇరువురును బెదరిరి. కాని తోడనే ధైర్యముఁదెచ్చుకొని యామెను సింహమువలెగుఱ్ఱుమనుచుఁ గమలముఱచుఱఁజూచుచు “మన్సూర్! నేనెవ్వతెనో యెఱుఁగుదువా?” యని గర్జించి పలికెను. మనుసూరు రెండుహస్తములు జోడించి “ఎఱుఁగుదును. మహాఫుల్‌జానీబేగము గా” రని ప్రత్యుత్తరమిచ్చెను. ఫుల్‌జానీబేగమనది కమల కొరకుఁగ జేబు పెట్టినపేరు. మఱలఁ గమల యిట్లనియెను.

“ఏమీ! బేగములనుగూడ నెదిరించుచుంటివే? మన్సూర్! దానిని వదలెదవా లేదా?”

“నేను బేగముల నెదిరించుటలేదు. బేగములను జంపఁజూచు వారినిఁ బాదుషాహా కప్పగింపఁ గలఁచితి” నని వాఁడు ప్రత్యుత్తరమిచ్చెను. ఈసందర్భమున నా కొజ్జానాని పట్టునుండి వదలించుకొనుట కేసాజీ ప్రయత్నించెను గాని ప్రయోజనము లేకపోయెను. అప్పుడు కమల మఱింతమండిపడుచు “నట్లయిన వీనినిఁ గైదుచేయు” మని తనకత్తికొలఁది నక్కడ భూమి నొక్కితన్నఁగన్నె ప్రక్కకుఁ దొలఁగెను.

ఆతన్నులో నేసాజీ నిలిచియున్న చోటు బ్రద్దలై పోయెను. ఏసాజీ భూమిలోనికిఁ బోయెను. మఱల నా భూమి యథారూపమును దాల్చెను. కమల తన మందిరమునకుఁ బోయెను.



అష్టాదశ ప్రకరణము.

ఇది యంతయుఁ జూచి మనుసూరు తెల్లవోయెను. ఏసాజీ ఫుల్‌జానీబేగమును జంపఁబోవుటయుఁ, దా నడ్డుపెట్టుటయు, బేగముకోపపడుటయుఁ, దానువలకనుటయుఁ, నామె నేలపైఁ దన్నుటయు, భూమి బ్రద్దలై యేసాజీ భూవివరమునకుఁ బోవుటయు, బేగము భవనమునకుఁబోవుటయు మెఱపు మెఱసినట్లు క్షణములో నగుటవలన వాఁడు కొంతతడవు నిశ్చేష్టుఁడై యుండెను. కాని యంతలో నొక ముసలికొజ్జా వచ్చి వాని నిశ్చేష్టతకు భంగము గలిగించెను.

తరువాత మనుసూరు జరిగినసంగతి యంతయు వానికిఁ దెలిపెను. అది విని ముసలివాఁ డెంతో యాశ్చర్యపడెను. పాదుషాహాగారి బేగము నొరుఁ హో యొకఁడు చంపఁబూనుట:

దుల కాంచె యంగీకరించుటయు వింత గాదా? ముసలివాఁడు కొంతతడవేమో యోచించి "ఇక్కడనుండి యీతోఁట మూర్ఖునైపునకు దారిగున్నది. నీవచ్చుటకుఁబోయి యీ మహారాష్ట్రియావనునిఁ బట్టుకొను" మని మనుఁరా నంపివైచి యతిరయమ్మున రాజభవనము వెసకుఁబోయెను.

ఇట భూవివరముఁ బ్రవేశించిన నేసాజీ యా కటికచీఁకటిలోఁబడి [illegible] తెలియక, [illegible] వోల్కొనుచుండెను. "కమల సా[illegible]త్రము తనకు మానభంగముతప్పదని చెప్పినది. ఈ సంగతి తెలిసిన నౌరంగజేబు తప్పక యామెను జెఱచితీఱును. కొజ్జా కండ్లఁబడిన యీసంగతి యౌరంగజేబున కేట్లు తెలియకుండును? మానభంగముగాకుండఁ గమల నుద్ధరించు [illegible] మాతని మనస్సును [illegible]చివేయఁదొడఁగెను.


[illegible]సందర్భమున నెవరోవచ్చి నేసాజీవీఁపుపై మెల్లఁగఁజఱచిరి. ఉలికిపడి యాతఁడు వెనుదిరిగిచూచెనుగాని యా గాఢాంధకారమున నేమి కాన్పించును? కాని వెంటనే "యీవనుఁడా! త్వరపడుము. చిన్నఁగఁబొమ్ము. ఈదారి నిన్నీ తోఁట [illegible] దీసికొనిపోవును. అట నొక [illegible] సిద్ధముగనున్నది. దానిపై నెక్కి యథేచ్ఛంబొమ్ము. లేకున్న నపాయము వాటిల్లును. బ్రతికియుండినఁ గమలను మఱియొకసారి చూడవచ్చు" ననుమాట లాతని చెవింబడెను. ఆమాటలనుబట్టి యావ్యక్తి స్త్రీవ్యక్తియనియు, నా స్త్రీ జమేలనియుఁ దెలిసికొని వెంటనే తడవుకొనుచు నేసాజీ సకాలమున నుద్యానవన బాహ్యప్రదేశమును జేరెను. చేరి యట [illegible] తురంగము మనోవేగంబునఁ బరు[illegible]త్తుచుండెను. ధావనవేగంబున నేసాజీకి మార్గంబున కిరుకెలంకులనున్న వృక్షములు గిఱ్ఱునఁ దిరిగిపోవుచున్నట్లు కాన్పించుచుండెను. చూపులు చెదరిపోవుచుండెను. ఖురపుటహతిచేఁగలిగిన టకటక ధ్వనులవలనఁ జెవులు గింగురుపోవుచుండెను. ఇట్లొకింతతడవరిగిన పిదప నేసాజీ వెనుదిరిగిచూచెను.

నాలుగైదుగురు రౌతు లేసాజీనిఁ బట్టుకొనుటకు వెనుకనుండి యతిరభసంబున వచ్చుచుండిరి. వారినిఁజూచి యేసాజీ వారి కందకుండుట [illegible] యత్యంత పరునెత్తించెను. [illegible]కవచ్చు నాశ్వికులుగూడ శీఘ్ర[illegible] వచ్చుచుండిరి. ఏసాజీ మఱల [illegible]ను మడమలతోఁదాఁకెను. అ[illegible] వెనుక

టివారుగూడఁ గశాఘాతములుగావించి యశ్వములను మఱింత పరువెత్తింపసాగిరి. ఏసాజీ కాందోళన మెక్కువయ్యెను. ఇంతలో వెనుకనుండి రివ్వుమని రెండు బాణములు వచ్చి యొకటి గుఱ్ఱమునకును వేఱొకటి యేసాజీ ముంజేతికిని నాటెను. గుఱ్ఱము పరువెత్తలేకపోయెను. విశేషముగ రక్తము స్రవించుటవలన నేసాజీ కన్నులుదిరిగి గుఱ్ఱముమీఁదనే మూర్ఛిల్లెను.

"అంతఃపుర ద్రోహియగు దురాత్ముని బొడువుము" "దొంగను నఱుకుము" "పట్టుకొనుము" "కట్టుము, కొట్టు" మని యడావుడిఁ గావించుచు రౌతులు క్షణములో వచ్చి యేసాజీ చుట్టునుమూఁగిరి. పాప మేసాజీ కిదియంతయు నేమి తెలియును? ఒకరౌతు గుఱ్ఱము వెనుకటికాలునకు గ్రుచ్చుకొనియున్న శరమునులాగివైచెను. వేఱొకఁడు కళ్లెమును బట్టుకొనియెను. మహాస్మదీయుఁడగు నొకరౌతు శక్తికొలఁది నేసాజీ వీఁపుపై నొక గ్రుద్దు గ్రుద్దెను. కాని యేసాజీ కింకను స్మృతి కలుగలేదు. తక్కినవా రామహాస్మదీయు "నిట్టియపుడా నీప్రతాపముఁజూపెద" నని నవ్వుచు నెత్తిపొడిచిరి.

అదివిని మఱింతమండుచు నత్తురుష్కుఁడు "నవ్వనేల? ఇట్టిహాని నుప్పాఁతిజ వేయువలయు నని కురాను విధించుచున్న" దని యొత్తిపలికెను. తక్కిన వారికి మఱింత నవ్వువచ్చెను. "సఖుఁడా! ఔను. అట్లే చేయవలయు" నని చెప్పుచు వారు వెనుకకు మఱలిరి. అందొకఁ డేసాజీ గుఱ్ఱపుఖలీముఁబట్టుకొని వచ్చుచుండెను. హంతకుఁడు దొరకెనని బాదుషాహకుఁ దెలుపుటకు వేఱొకఁడతిరయమ్మున ముందు బయలుదేఱెను.



ఏకోనవింశ ప్రకరణము.

కార్చిచ్చు క్షణములో వనమంతయు నెట్లు వ్యాపించునో యట్లే కమలాసంహార ప్రయత్నవార్త క్షణములో నారాజభవనమంతయు వ్యాపించెను. ఇతర బేగములెల్లరు నాశ్చర్యచమకితులైరి. "మొన్నమొన్నవచ్చినపిల్ల యెంతనిరంకుశాధికారమును నెఱపఁబూనినది! ఆ హంతకుఁ డెంతసాహసించె" నని వారు ముక్కుపై వ్రేలిడికొని యనుకొనసాగిరి. వెంటనే కొందఱు పరిచారికలు కమలయున్న మేడకువచ్చి యంగణమ్మున నిశ్శంకగ శయ్యపైఁగూర్చు

డియున్న కమలనుగాంచి తమలోఁ బ్రా "మీపిల్ల యెంతటిదమ్మా!" యను కొనసాగిరి. కాని వారిసరసి కమల యేమియు మాట్లాడ లేదు. ఆమె నిర్భయముగ నట్లే శయ్యపైఁ గూర్చుండి యుండెను.

అప్పు డౌరంగజేబు పాదుషాహా, మదిరాపానమత్తుఁడై యొడలిమీఁది వస్త్రమైన నెఱుంగక వెండితీఁగవలె హంసతూలికాతల్పముపైఁ బడియుండి కన్నులు దేలవైచుచు నేమేమో సగమున [illegible] నుదయపురి చెంగటఁ గూర్చుండి [illegible] యానందించుచుండెను. అట్టి [illegible] సమయమునఁ బిడుగువంటి యీ వార్త మెల్లఁగ వానిచెవులం బడియెను. వెంటనేతోఁకఁ ద్రొక్కిన త్రాఁచువలె మండిపడుచు "నెవఁడురా వాఁ" డని గుండె లవియునట్లఱచెను. ఆయార్పువిని దద్దరిల్లి లేచికూర్చుండి, యుదేపురి క్రోధాగ్నికీలా విస్ఫులింగములు రాలు ప్రియునిముఖము నవలోకించి గడగడ వడంకిపోఁదొడఁగెను. ఔరంగజేబు క్రోధభరమ్మున మాట్లాడఁజాలక నిలువఁబడిపోయియుండెను.

ఇంతలో [illegible] "దొంగదొరకె" నను [illegible] కలకలము ప్రారంభమయ్యెను. [illegible] రాణియగు తార్తారదాసీసుందరి [illegible] ర్తువచ్చి విస్మయముతో "నేలినవారినౌకరులా హంతకునిఁ దోడి తెచ్చి హజారమునఁ దమకొఱకు వేచియున్నా" రని మనవిచేసి ప్రక్కకొదిగెను. అది విని మఱింత మండిపడుచు "మూర్ఖురాలగు ఫుల్ జానీని గూడఁ దీసికొనిర" మ్మని గద్దించిపలుకుచుఁ జక్రవర్తి కొలువుకూటమున కరిగెను.

అప్పటి కేసాజీ సింహాసనమున కెదుట నిలువఁబెట్టఁబడియుండెను. అతని చుట్టును విచ్చుకత్తులందాల్చి యమకింకరులవలె ఘోరాకారులగు నలువురు తురుష్కభటులు నిలుచుండియుండిరి. ఏసాజీ సభాభవనమునకు రాకమున్నె మూర్ఛఁదేలెను. ఇప్పు డాతఁడు బెదరులేక గంభీరముగనిలువఁబడియుండెను.

అంత నౌరంగజేబువచ్చి సింహాసనముపై నాసీనుఁడయ్యెను. దాసీసుందరులు కమలను దీసికొనివచ్చి సింహాసనమునకుఁ బ్రక్క నిలువఁబెట్టిరి. బాణప్రహారమువలన రక్తము స్రవించుచున్న నులెక్కసేయక విచ్చుకత్తులుబూనియున్న కఱకుదొరకల నడుమ గంభీరముగ నిలిచియున్న భర్తనరసి క[illegible] కింతయుచ్చెరువడెను [illegible] ఖాతిశయమువలనఁ [illegible] కొనసాగెను. అప్పు డేసాజీ య[illegible] దెస కొకమాఱుచూచి కనుసన్నఁగావిం

చెప్పు. అందేమియర్థమున్నదో మేము చెప్పలేము గాని కమల విచారమును మాని సింహాసనముఁ బట్టుకొని ధైర్యముతో నిలువఁబడెను. అప్పుడు పండ్లు పటపటఁ గొఱుకుచు నేసాజీ వెనకు రూక్షేక్షణములం జూచుచు "నేమి చేసితివిరా?" యని చక్రవర్తి గద్దించి పలికెను.

అదివిని యెంతమాత్రమును బెదరక యొకమాఱు మందహాసముగావించి యేసాజీ యిట్లుపన్యసింపఁదొడఁగెను.

"అభిమాన నిధానుఁడగు భారతీయుఁడు చేయవలసిన పని నేఁడు చేయఁగలఁచితిని. తగినంత మెలఁకువతోడనే ప్రయత్నించితిని. కాని దైవ ప్రాతికూల్యమువలన విఫలమనోరథుఁడ నైతిని అయినను చింతలేదు. అధమాధముఁడవగు నీకు జంకనేల? నేను మరణించుట నిక్కువము. నీ కొకింత హితబోధగావించి మఱిచావఁదలఁచితిని. ఓ దురాచరణుఁడా! నీవు చేయని పాపములు లేవు. నీకంటెఁ బాపాత్ముఁడు లేఁడు. నీవనుపమానుఁడవు. ఓ బుద్ధిహీనుఁడా! సచరాచరమగు నీ ప్రపంచమున కంతకును నీవే నియంతవని యుబ్బకుము. అందఱను శాసించు దేవుఁ డొక్కఁడు వెలుంగుచున్నాఁడు. నీవు గావించిన పరస్త్రీహరణమునకును దక్కిన యకృత్యములకును నీ వాతనికి సమాధానము చెప్పకతీరదు. కాని మున్ముందుగ నీ వొకటియోచించుకొనుము. నీ పెండ్లాము నితరుఁ డెవఁడైన హరించుకొనిపోయిన నీ కెట్లుండునో యోచించుకొనుము. ఇహలోకమున నీ కాయొక్క శిక్షయుచాలును. నీ కట్టి ప్రాయశ్చిత్తము గావించువాఁడు నీ జాతియందే యుద్భవించుఁగాక"—

ఇట్లు చెప్పునప్పటికిఁ బ్రక్కనున్న యుద్యోగీయులు కాట్లుకుక్కలవలెఁ గసకుచు మాట్లాడవలదని నిషేధించిరి గాని యేసాజీ మానలేదు. ఆతఁ డట్లే మర్మభేదకములగు మాటలతోఁ జక్రవర్తిని వేధించుచుండెను. చక్రవర్తికి రోషాగ్ని యధికంబయ్యెను. అయినను "నోరీ! నీ వెవతెకొఱకీ తోఁట లోనికివచ్చితివో చెప్పుము. అట్లయిన బ్రతికిపోదు" వని మఱల నఱచెను. యేసాజీ మఱల నిట్లుచెప్పసాగెను.

"ఓమూర్ఖుఁడా! శునకమువలె నీవట్లఱచుటవలనఁ బ్రయోజనము లేదు. అవినీతుఁడవగు నీవుచేయు ప్రాణదానమునకు నాకాశగూడ లేదు. వజ్రమయంబగు నీపాడుహృదయఫలకమును భేదించుటకువచ్చితిని. పాపనిలయములగు నీ కన్నులు పెఱుక వచ్చితిని. క్రూరములగు నీచేతులను ఖండింపవచ్చితిని. నీ

[illegible]గారించి [illegible] తుచ్ఛభోగములకై కాలించి, పవి[illegible] [illegible]అగారములను మంటఁగలిపి పాడుదేహములను నీకువిక్రయించుకొనిన యధమరాండ్రగు క్షత్త్రియకాంతలను జీవనములతోనుండఁగనే యుప్పుపాఁతరవేయుటకువచ్చితిని. తక్కిన భారతకాంతలను భస్మము సేయవచ్చితిని. నీ సామ్రాజ్యమును విధ్వంసము సేయవచ్చితిని. కాని నీ కులకాంతల భాగ్యలేశవశమున నీ కట్టియవస్థ తప్పిపోయినది. నీచుఁడా! ఆపత్తునుండి యిప్పుడు దాఁటిపోతినని పొంగకుము. నీ యంతము సమీపించినది. నీ కులకాంతలు ముసుఁగులు దొలఁగించుకొని గుండెలు బాదుకొనుచు దిక్కులేక యడవులంబట్టిపోవు కాలము సమీపించినది. సిగ్గుమాలిన నీ యుంపుఁగత్తెలు గాడిదలపై నెక్కి పురవీధుల నూరేగుకాల మాసన్నమైనది "—

అని యింక నేసాజీ తనయుపన్యాసమును జెప్పుచునేయుండెను. చక్రవర్తి కాగ్రహము రెట్టించెను. అక్క తన వెంటనే "తెగవేయుఁడు. [illegible]అంతఃపురద్రోహమును జేయఁబూనిన [illegible]ఘ్నునిఁ దెగవేయుఁడు. వీనినిఁ బె[illegible]చు దాసి వీనిని సంహరించుట చూచి సంతసింపఁగలము. తెగవేయుఁ" డని ఘోరముగ నఱచెను.

[illegible]టనే చుట్టునున్నభటులు లోనుసా రాష్ట్రీయానానుని శిరము ఖండించుటకై నిశితములగు తమ విచ్చుకత్తులను బైకెత్తిరి. నేసాజీశిరముపై నానాలుగు కత్తులు తళతళలాడుచుండెను. భటులలో కమాలుకాజీ చూచి వారలుఁగత్తులపైకెత్తి రెండవతడవ చక్రవర్తి యాజ్ఞకుఁ బ్రతీక్షించిరి. అది చూచి చక్రవర్తి యుఱలఁ "దెగవేయుఁ" డని పలికెను. భటులామాటవిని ప్రాణికోఁత కత్తులు విసరిరి. కాని యంతకుముందే యచటను నొకగంభీరశబ్దము వినవచ్చెను. ఆశబ్దమువలన నందఱిచెవులు గింగురువోయెను. ఔరంగజేబు నేసాజీదెసకుఁ జూచెను. చూడఁగాఁ గమల నేసాజీబాహుబంధమునఁ జిక్కియుండెను. అదిచూచి తెల్లవోయి యధమాధముఁడగు నౌరంగజేబు గద్గదకంఠముతో "పుత్ జాన్! ఏమి చేసితి" వని ప్రశ్నించెను. కమలా నేసాజీల ప్రాణము లింకను బోలేదు. చక్రవర్తి ప్రశ్ననాలకించి భర్తృపరిరంభమునన్న కమల స్పర్శసుఖపరవశయుంబోలె మందహాసముగావించుచు "భారతీయ కాంతామణుల కుచితముగు కృత్యముగావించితి" నని ప్రత్యుత్తరమిచ్చెను. అది యాలకించి నేసాజీ యానందాతిశ[illegible] మందహాసముగావించెను. [illegible] ఎంతయానం

దము! కమలాయేసాజీ లింతటిఖా లంకడవ్రులు మహదానందము గాంచిరి. కాని యీ యానందమునకు నీయానందమునకును జాలభేదమున్నది. అది సావధికము. ఇది నిరవధికము! ఈ యానందమున కింక నంతేములేదు. కమలాయేసాజీల యాత్మల వెంతవఱకుండునో యీయానంద మంతవఱకుండవలసినదే.

ఆనందము పవిత్రమగు నొకమహాశక్తి. ఇహపరజీవితము లానందావధికములు. ఎవరిహమున నానందముఁ జవి చూచియుండరో వారు పరమునఁ గూడ నానందమనుభవింపఁజాలరు. అట్టివారిజీవితములు నిరర్థకములు! నీచాతినీచములు! అత్యంతహేయములు! అధమాధమములు! కమలాయేసాజీల జీవితము లట్టివిగావు. ధన్యతమములు. ఉత్తమోత్తమములు. ప్రకాశమానములు. నిరుపమానములు. అట్టి మహదానందముతో నా సమయమునఁ గూడఁ బరస్పరాలింగితులై యుండి యే యీ యనుపమాన దంపతులు ప్రాణములు విడిచిరి. పవిత్రములగు వారియాత్మలు సూర్యమండలమును భేదించుకొనిపోయి తేజోరాశియగు పరమేశ్వరుని యం దైక్యమైపోయెను.

మిథునానురాగ మెంతయు నాశ్చర్యకరమైనది. భిన్నప్రదేశములంబుట్టి భిన్నప్రదేశములం బెరిగిన యువయువతులు పెద్దలచే భార్యాభర్తలుగఁ జేయఁబడినవెంటనే మహోత్కృష్టమగు మిథునానురాగమునకు లోఁబడిపోవుచున్నారు. స్వగ్రామములను, స్వమతములను, తమదకు జన్మభూములగు స్వదేశములనుగూడ నీమహాశక్తివలనఁ బ్రేరితులై విడిచిపెట్టుచున్నారు. అభిరుచులు మార్చుకొని, తలంపులు మార్చుకొని భావైక్యతనంది యొకరికొఱ కొకరు ప్రాణములగూడ నానందముతో విడిచిపెట్టుచున్నారు. అద్దిరా! ఇదియెంతఘనమైనది! ఎంతమనోహరమైనది! ఎంతయానందమయమైనది! ఎంత పవిత్రమైనది!

ప్రపంచమునందలి యెల్ల దేశముల సనాతనాధునాతనేతిహాసములను జదివిన బుద్ధిమంతులు ముఖ్యముగఁ బరమపవిత్రమగు నీ మిథునానురాగము విషయమున భారతదేశమున కగ్రస్థానము నొసంగక మానరు. సీతా, సావిత్రీ, దమయంతీ, ద్రౌపద్యాదులనుబోలు స్త్రీరత్నములును, శ్రీరామ సత్యవంతాదులనుబోలు పురుషసింహులు నీ దేశమున నెందరు జన్మించిరో లెక్కలేదు. ఏకపత్నీవ్రతులైన పురుషు లెందఱుగలరో, పతులతో సహగమనములు గావించిన స్త్రీ లెందరుగలరో చెప్పఁజాలము. ఇట్టి యదృష్టమింక నేదేశము

ననుబట్టియుండలేను. ఇంకముం బట్టను. నిజముగ నిట్టిఘనత కృష్ణా గోదావరీ గంగాది మహానదీజలముల వలన బరమపావనమైన యీ భారతదేశమునకే తగును! పుణ్యభూమి యగు నీ యార్యావర్తమునకే తగును!

మహాభాగ్యసంపన్నుఁడయ్యు నేసాజీ సోదరాలగు కమలను మోహించి తుదకామెనె వివాహమాడి యామెతో అకే ప్రాణమును విడిచెను. కమలయుఁదన యనుపమాన సౌజన్యసౌందర్యములవలన దుర్లభుఁడైన యేసాజీకర్ధాంగియై యఖండానందముతో నాతనితో అకే యాతనికౌఁగిటియందే ప్రాణములను విడిచెను. ఆహా! వారిజీవితము లెంత యుత్కృష్టము లైనవి! ఎంతపవిత్రము లైనవి!

గీతము.

ఓ యనుపమాన దంపతు ♦ లుర్వి మీరు
సిరుగు లన్నియు నేటితోఁ ♦ దొలఁగి పోవ
పాంచభౌతిక దేహముల్ ♦ బాసి, భాస
మానములు, నాశరహితంబు ♦ లైన సూక్ష్మ
దేహములఁ గాంచి, యెంతేనిఁ ♦ దేజరిల్లు
నట్టి, యితరేతరార్ధాంగు ♦ లైన మీకు
నెట్టి వాఁడైన నిఁక మీఁద ♦ నించుకేని
గష్టములఁ గూర్పఁ జాలఁ; డో ♦ కృపుమఁగూడ
మిమ్ము నెడఁబాపఁ జాలఁడు; ♦ మీర లధిక
యాతనాపూరితం బైన ♦ యట్టి యీ భ
వాబ్ధిఁ దాఁటితి; రాపద ♦ లంటఁ బోవు;
మనుజదుర్లభ, మానంద ♦ మయము నౌ గృ
హమ్ము లభియించె మీకుఁ బు ♦ ణ్యమున; మీదు
జీవితంబులె యత్యంత ♦ పావనములు
దంపతులకెల్ల మీ జీవి ♦ తములె మార్గ
దర్శకము లగుఁ [illegible]; మ ♦ త్యంతమైన
శాంతి నొసఁగుత మీ కట ♦ సంతతంబు.

పరిశిష్టము.

పాఠకమహాశయులారా!

కమలా యోసాజీల పావనచరిత్ర మింతటితో ముగిసినది. ఈచిన్నిగ్రంథము గూడఁ బూర్తియైనది. అయినను మా లేఖిని సత్యత్రము నలంకరించుటకుఁ బూర్వము మఱియొకటి చెప్పవలసియున్నది. మేమిక దేవీగ్రామమునందలి వారిసమాచారమును దెలుపఁదలఁచికొనలేము. విచారపూరితమైన వారిసమాచారమును మే మిఁకఁ దెలుపఁజాలము. అహమ్మదాబాదు [illegible]ఉద్యానవనమునందలి తరువాతిసమాచార మొకింత ప్రస్తావము. కమలా యోసాజీ లాం[illegible]తోఁ బ్రాణముల నువిడిచిన వెంటనే యౌరంగజేబున జగము యహృదయఫలకముపై తొత్తుగ సహస్రధా విదారితంబై పోయెను. కమల తన కెంతసులభముగ దొరకెనో [illegible] గురించి తనకండ్లయెదుటనే నాథుని కౌఁగిటఁ బ్రాణములను విడుచుటవలన నాకఠినహృదయుఁడు మఱింత విచారింపసాగెను ముఖమున వైవర్ణ్యము తోఁచెను. దర్బారంతయుఁ గూడఁ జల్లవోయెను. ఇది విని చక్రవర్తిభార్యలు నంతఃపురకాంతలు, దాసీసుందరులును మిగుల నిర్విణ్ణులైరి. ఔరంగజేబు కొంతతడవు నిశ్చేష్టుండై యుండి తెలివి తెచ్చుకొని గద్గదస్వరముతో నిట్లు చెప్పెను.

“అహమ్మదాబాదునందలి యెల్లవారు నీదంపతులకొఱకు కొన్నిదినముల వఱకు సూతకచిహ్నములను ధరింపవలయును. మందిరమునకు వెలుపల వీరినిద్దఱ నొకటనే పాతిపెట్టి దానిపైఁ జక్కనిగోరి కట్టవలెను. చెంత నొక మనోజ్ఞమైన తొట్టికట్టి యందొక గొట్టము నమర్చి దాని నుండి యెప్పుడును గోరిపైఁ బన్నీటితుషారము గిరిపడుచుండున ట్లేర్పాటు గావింపవలెను”

ఈయాజ్ఞ క్షణములో నగరమంతయు వ్యాపించెను. ఏడుదినములు గడచిపోయెను. ఈయేడుదినములును బాదుషాహా విచారముతోఁ గడపెను. గోరి మున్నగునవన్నియుఁ దయారయ్యెను. ఏడవనాఁడు బాదుషాహా గోరిమీఁద స్వయముగ నొకగులాబీచెట్టు నాటెను. చక్రవర్తి యంతఃపురస్త్రీలందఱు నొక్కొక్కకుసుమ[illegible]ముంచిరి. పుష్పవర్షము నగూడఁ గురిసిరి. అప్పు డచటనున్న స్త్రీల దెసకుఁ జూచి చక్రవర్తి “దీనిపై నొక పద్యము వ్రాయవలెను. ఎవరు రచియించెద” రని ప్రశ్నించెను. స్త్రీలెల్లరు నూరకుండిరి. ఒక్క దాసీసుందరిమాత్రము ముందునకు వచ్చి “ఫుల్ జానీ ప్రియదాసియగు జమేల్ తక్క నిఁక నెవరు నా పనికి సమర్థులుగా” రని చెప్పెను. ఇది విని బాదుషాహా జమేల్ వంకఁ జూచెను. అ[illegible] యందఱకు వినుపించుచున్నా[illegible] పద్యము రచించి యిట్లు చదివెను.

* “ఇట్టి యనుపమప్రేమ ♦ మే నెఱింగి
యున్న నీ పుష్ప మిటఁ దెచ్చి ♦ యుండ నెపుడు”

ఈపద్యము నాగొట్టముమీఁదఁ జెక్కుఁడని శిల్పులకానతిచ్చి యాస్త్రీబృందముతోఁగూడఁ బాదుషాహా రాణివాసమునకుఁ బోయెను.